C API-128

C 9

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము-౧౪

శ్రీరస్తు

చంద్రభాను చరిత్రము

ఇది

తరిగొప్పుల మల్లనమంత్రి విరచితము

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

1954

వెల. రు 1-0-0

All rights reserved

B

PMC01C130

విషయసూచిక

విషయములు.	పొరటులు,
1. పీఠిక - - - - - -	- ౧
2. గ్రంథావతారిక - - - - -	- 1
3. షష్ట్యంతములు - - - - -	- 9
4. ద్వారకాపురవర్ణనము - - - -	- 10
5. శ్రీకృష్ణుఁడు సత్యభామసౌధమున కేగుట - - -	15
6. నారదాగమనము - - - - -	18
7. నారదుని పక్షపాతము - - - - -	21
8. చంద్రభానుఁడు వేఁటకేగుట - - - -	28
9. చంద్రభానునికడకు సిద్ధుఁడు వచ్చుట - - -	34
10. కావేరీవర్ణనము - - - - -	41
11. శ్రీరంగపురవర్ణనము - - - - -	42
12. భరద్వాజాశ్రమవర్ణనము - - - -	44
13. మదనసైన్యము భరద్వాజుని గడియుట - - -	46
14, జలకేళీవర్ణనము - - - - -	80
15. కుముదినీవ్యాదులు మన్మథపూజఁ గాపించుట - -	83
16. కుముదినీవిరహావర్ణనము - - - -	84
17, సంధ్యాకాలవర్ణనము - - - - -	86
18. వెన్నెలవచనము - - - - -	89
19. మన్మథాద్యుపాలంభనము - - - -	91
20 తరళిక చంద్రభానుకడకేగుట - - - ..	94
21. చంద్రభానుని పరితాపము - - ... -	95
22. తరళిక చంద్రభానునకుఁ గంకణమిచ్చుట - - -	97
23. వర్షాకాలవర్ణనము - - - - -	104
24. తిరుమలయాత్రావర్ణనము - - - -	106
25. సాయంకాలవర్ణనము - - - -	113
26. కుముదిని లక్ష్మీనుందిరమునకు వచ్చుట - - -	114
27. విజయులోలుఁడు పద్మినితో భాషించుట - -	115
28. ద్వారవతికిఁ జంద్రభానుఁడు శెబుని బంపుట - -	118
29. కృష్ణుఁడు చంద్రభానున కైమిత్తి చనుట - - -	119
30. వైవాహికయత్నము .. - -	121

సవరణలు.

పుట	పంక్తి.	ఉన్నది.	దానిసవరణ.
17	5	బొత్తులోఁ	బొత్తులలోఁ
19	26	దీపించియుఁ గువలయ	దీపించి కువలయా
31	21	(క్రీళ్ళ)	(కేళ్ళ)
34	18	యూరగించె	యూరగించి
35	8	యడఁచినారలు	నడఁచినారలు
35	23	సంయమిమినీ	సంయమినీ
36	16	రామకోరుఁడు	రాకొమరుఁడు
"	26	(మొకటు)	సీ.
37	12	గురుఁడు	గురుఁడుఁ
"	13	కవియు	గవియు
"	24	శ్రుత	శ్రుతి
38	2	రొయరఁగు	రొయరగు
"	20	తపయుఁదధిక	తపయుఁడధిక
"	23	కిసలయు	కిసలయు
39	6	కడుపలో	కడుపులో
"	10	సి...చను	స్థితి, . లేమిచను
42	5	రొయరఁగంబడి	రొయరగంబడి
"	6	బీటలనందు	బీఁటలనందు
43	9	శైత్రిక	శైత్రిక
"	22	స్థాయిల్	స్థూణాల్
44	16	మేహారలో	మేహారలా
"	23	పుండరకంబు	పుండరీకంబు
"	29	బ్రహ్మన	బ్రహ్మకైన
45	12	బోలె	నోలె
47	3-4	గంధనహుఁ డుజె	గంధవహుఁ డుఁజె
47	14	నకర్కన	నకొర్కన
48	25	లించి	గీలించి
51	28	నోఁపనిలజ్జ	నోపనిలజ్జ
52	3	వెఱగంద	వెఱఁగంద
"	11	గారులు	గాములు
62	27	మాలినిని	మాలిని
67	27	సభోపీధ	సభోవీథి
70	16	నేర్పుచుండె	నేర్పుచుండె
76	16	కేకనీ	కేకని
78	14	నమ్మగద	నమ్ముగద
79	18	గాఁనేతెఁ	గానేతెఁ
97	20	భవద్రుచిం	భవద్రుచి
98	11	గదెయ్య	గదయ్య
109	17	తీర్థపరక్తుల	తీర్థపంక్తుల
112	23	మెట్టు	మెట్ట
113	1	యసదుదీవియ	యసమఁదీవియ
"	25	నంతట	లంతట
115	23	తోఁభాషించుట	తోభాషించుట
117	16	కృధావ్యగ్రా	క్రుధావ్యగ్రా
"	18	మరలెఁ	మరలెం
126	10	బ్రాధితసాంగ	బ్రాధీతసాంగ

పుట	పంక్తి	ఉన్నది	
2	2	దర్పసాదాప్తికిన్	వీనికిగీటుక్రింది పాఠములేవాడుట లెస్స
3	20	5 పారంబున	
6	17	గోత్రతేషర	

శ్రీరస్తు.

పీఠిక.

చంద్రభాను చరిత్రమును రచించిన కవి తరిగొప్పుల మల్లనమంత్రి. ఈతఁ డాఱువేల శాఖలోనివాఁడు. మధ్వమతస్థుఁడు. స్వతంత్రకపిసగోత్రుఁడు తండ్రి నృసింహుఁడు. తల్లి తిప్పాంబ. జన్మస్థాన మేదియే తెలియదు గాని కృతి రచించుకాలమునఁ జంద్రగిరి నివాసముగా నున్నవాఁడు. తనకృతిని మాహుక పురమునందు వెలసిన దత్తాత్రేయదేవున కంకితముచేసెను. ఈదేశమం దిప్పు డాఱువేలవారి నాఱువేలవియోగు లనుట యాచార మై యున్నది. ఈశాఖ వారు కొందఱు పూర్వము కర్ణాటదేశమునకు వెళ్లి యచ్చట రాజకీయాది పదవ్రు సంపాదించి ప్రసిద్ధినఁబడసిరి. వారిలోఁ గొందఱు మధ్వమత మనలంబించిరి. కావున వీరి నాఱువేలమాధ్వు లనవచ్చును. క్షత్రియా దిస్థుడును మైసూరు రాజ్యమునం దనేకులు గలరు. సుప్రసిద్ధు లగు దివాను పూర్ణయ్యగారి కుటుంబము కూడ నిట్టిదే. వీరు వేఱు నాఱువేలసియోగులు వేఱు ననుగ్రహింపనది.

కాలనిర్ణయము :—మల్లనకవి రాయసముగను నీతని యన్నయగు దత్త నామామాత్యుఁడు ప్రధాని (కార్యకర్త) గను గర్ణాటప్రభువగు వేంకటపతిరాయల యాస్థానమం దనియుక్తు లయి యున్నట్లు గ్రంథమువలనఁ దెలియుచున్నది. ఈవేంకటపతిరాయలు క్రీ. శ. ౧౫౭౨ మొదలుకొని ౧౬౧౪ వ నంవత్సరము వఱకు రాజ్యముచేసెను. ఈగ్రంథము ౧౬౧౦ వ సంవత్సర ప్రాంతమున రచింపఁబడిన దని యూహింపవచ్చును.

వేంకటపతిరాయలకు వీరవేంకటపతిరాయు లను పేరు గూడఁ గలదు. ఈతఁడు ఏసుచరిత్రకృతిపతి యగు తిరుమలరాయల చతుర్థపుత్రుఁడు. తిరుమల రాయలు కృష్ణదేవరాయని యల్లుఁ డయిన యళియరామరాజు తమ్ముఁడు. వీరికి వేంకటాద్రి యను నొక తమ్ముఁ డుండెడివాఁడు. వీరుమగ్గురును దుళువవంశపు రాజులలోఁ గడపటివా రవు సదాశివదేవరాయల మంత్రులును గార్యకర్తలుగ నుండిరి. క్రీ. శ. ౧౫౬౫ వ సంవత్సరమునఁ జరిగిన తాళికోట యుద్ధములో

రామరాజు మృతినొందెను. పిదపఁ దిరుమలరాయలు సదాశివదేవరాయుని ముఖ్యమంత్రిగ నుండి క్రి. ౧౫౭౦-వ సంవత్సర ప్రాంతమందు సదాశివదేవ రాయలు మరణింపఁగాఁ దానా రాజ్యము నాక్రమించుకొని రా జయ్యెను. క్రీ. ౧౫౭౮-వ సంవత్సరములోఁ దిరుమలరాయుని ద్వితీయపుత్రుఁడు రా జయినట్లు శాసనములవలనఁ గనఁబడుచున్నది. కావునఁ దిరుమలరాయలు మూఁడుసంవత్సరములకంటె నెక్కువకాలము రాజ్యము చేసినట్లగపడదు, తాళికోటయుద్ధానంతరము తురుష్కులు కర్ణాటరాజధాని యైన విజయనగరముపై దండెత్తి వచ్చి యానగరమును బాడుచేసి యుండుటచేఁ దిరుమలరాయలు, అనంతపుర మండలములోని పెనుగొండను దన రాజధానిగాఁ జేసికొనియెను. తిరుమలరాయనికి రఘునాథరాయలు, శ్రీరంగరాయలు, రామరాయలు, వేంకటపతిరాయలు నని నలుగురు కొడుకు లుండిరి. రఘునాథరాయలును రామరాయలును రాజ్యము చేసినట్లు కనఁబడదు. తిరుమలరాయుల పిదప శ్రీరంగరాయలును నాతని తరువాత వేంకటపతిరాయలును రాజు లయిరి. శ్రీరంగరాయల రాజ్యకాలములో విజాపురపుఁ దురుష్కరాజులు పెనుగొండ నాక్రమించుకొనుటచేఁ జిత్తూరుజిల్లాలోని చంద్రగిరి కర్ణాటరాజ్యరాజధాని యయ్యెను. వేంకటపతిరాయలు రాజ్యమునకు వచ్చినప్పటి కిదియే రాజస్థానిగా నుండెను గాని,

> "తనకు వేలూరు నిజరాజధానిగాఁగ, వీరవేంకటపతిరాయవిభుఁడు మిగుల ధరణిఁ బాలించె ధర్మతత్పరతఁ జెలఁగి"

అను రామరాజీయ పద్యమును బట్టి యాతనికాలములో రాజధాని యుత్తరార్కాడు మండలములోని వేలూరునకు మార్చఁబడినట్లు కనఁబడుచున్నది. ఈహేతువుచేతనే యీపట్టనమునకు రాయవేలూ రను పేరు వచ్చినది.

వసుచరిత్రకాలమునకును జంద్రభానుచరిత్రకాలమునకు నంతర మెంత గలదో నూహింతము. క్రీ. ౧౫౭౮-వ సంవత్సరమునకుఁ బూర్వమే తిరుమలరాయుల రాజ్యకాలము ముగిసినందున నాతని కంకితము చేయఁబడిన వసుచరిత్రము క్రీ. శ. ౧౫౭౨-౩-వ సంవత్సరప్రాంతమందుఁ బుట్టియుండె ననియు దీనిపిదప నించుమించుగా ముప్పదిసంవత్సరములకుఁ జంద్రభానుచరిత్రము పుట్టియుండుననియు నూహించుట సమంజసముగాఁ దోఁచుచున్నది.

వసుచరిత్రములోని కృతిపతి వంశావతారవర్ణన పద్యములంబట్టి తిరుమలదేవరాయల రాజ్యకాలమందు శ్రీరంగరాయలు యువరాజుగ నుండె ననియు,

రామరాయలు శ్రీరంగపట్టణ రాజ్యమును వేంకటపతిరాయలు చంద్రగిరి రాజ్యమును బాలించుచుండిరనియుఁ గాన్పించుచున్నది. మఱియును శ్రుతి రంజని యను గీతగోవింద వ్యాఖ్యలో—

> "జయతి తిరుమలేంద్ర స్తేషు విఖ్యాతకీర్తిః
> నమదరినృపమాళిస్తోమనీరాజితాంఘ్రిః
> సుగుణ నుతచతుష్క స్వస్తరాజ్యాతిభారః
> కృతబుధవర విద్యాగోష్ఠిరత్యూర్జితశ్రీః"

అనియున్నది. ఈపద్యముల నాధారము చేసికొని శ్రీరంగరాయలు రాజ్యము తరువాతఁ గూడఁ దిరుమలరాయలు కొంతకాలము జీవించియున్నాఁడనియు వసుచరిత్రము క్రీ. ౧౫౬౮-వ సంవత్సరము తరువాతనే పుట్టినదనియుఁ గొందఱు ఊహించుచున్నారు. కాని, యిది యుక్తము కాదు. శ్రుతిరంజనీపద్యభావము తిరుమలరాయలు రాజుగా నుండియే రాజకార్యములఁ గొన్నిటిని గొడుకులచేఁ జేయించి తాను విద్యాగోష్ఠియం దెక్కువకాలము వినియోగపఱుచుచుండెనని యే కాని రాజ్యమును వదలుకొన్నాఁడని కాదు. "నమదరినృపమాళిస్తోమనీరాజితాంఘ్రిః" అనువిశేషణ మీయూహను బోషించుచున్నది. తిరుమలరాయలు రాజ్యము వదలుకొన్నమాటయే నిజమైనయెడల నారాజ్యమొక్కకొడుకునకె గాని నలుగురకు సంక్రమింపదు. వసుచరిత్రపద్యము లీయర్థమునే దృఢపఱుచుచున్నవి. తిరుమలరాయలకాలములో శ్రీరంగరాయలు యువరాజుగను రామరాయలు శ్రీరంగపట్టనరాజ్యాధికారిగను వేంకటపతిరాయలు చంద్రగిరి రాజ్యాధికారిగ నుండిరని యున్నది. వారు రాజ్యకార్యములను తిరుమలరాయల యాజ్ఞానుసారముగనే నెఱవేర్చుచుండిరని నిర్ణయింపవలసియున్నది. యువరాజు రాజగునా? కాఁబట్టి తిరుమలరాయలు క్రీ ౧౫౬౮-వ సంవత్సరమునకు ముందే చనిపోయినాఁడనియు వసుచరిత్ర మంతకుఁ బూర్వమే పుట్టిన దనియు సిద్ధాంతీకరింపవచ్చును.

వేంకటపతిరాయల యాస్థానమం దనేకులు పండితులుఁ గవులు నుండిరి. తిరుమల తాతాచార్యులు, కందాళ అప్పలాచార్యులు నను వైష్ణవాచార్యులు వేంకటపతిరాయల మతగురువులుగా నుండిరి, సుప్రసిద్ధుఁడగు నప్పయదీక్షితులు గూడ నీకాలపువాఁడే. ఈయన వేలూరు సామంతుడైన చినబొమ్మనాయఁకుని యాస్థాన విద్వాంసుఁడుగా నుండి రాయలచేతఁ గూడ గౌరవింపఁబడు చుండెను

ఈయన కువలయానంద మను నలంకారగ్రంథమును వేంకటపతిరాయల నియోగముచేత రచియించిన ట్లాగ్రంథమందలి

"అపుం కువలయానంద మకరో దప్పదీక్షితిః
నియోగా ద్వేంకటపతే ర్నిరుపాధికృపానిధేః"

అనుశ్లోకమువలనఁ దెలియుచున్నది. తెనాలి రామకృష్ణకవి, చిన్ననారనకవి, మట్లి అనంతభూపాలకవియు నీకాలమువారే.

కృతివిషయము :—శ్రీకృష్ణునకు సత్యభామయం దుదయించిన చంద్రభానుఁడు రుక్మబాహునికూఁతురగు కువుదిని యను కన్యకను వివాహమైనకథ యిందు వర్ణింపఁబడినది. ఈకథకు మూల మేపురాణమం దున్నదో. జటప్రోలు సంస్థానాధిపతి యగు శ్రీసురభిమాధవరాయ లను కవిరాజు చంద్రికాపరిణయ మను నొక ప్రబంధరాజమును రచియించెను. దానికిని జంద్రభాను చరిత్రమునకును బోలికలు విశేషముగా నుండుటచే మాధవరాయల గ్రంథమును జూచి మల్లన కవియో మల్లనకవి గ్రంథముక జూచి మాధవరాయలో నిర్మించి యుందు రని తోఁపకమానదు కృతినామమునఁ జంద్రపదము రెంటను గలదు. చంద్రికా పరిణయము నందలి నాయకుఁడు సుచంద్రుఁడు. చంద్రభాను చరిత్రము నందలి నాయకుఁడు చంద్రభానుఁడు. అందలినాయిన చంద్రిక, యిందలినాయిక కువుదిని. చంద్రిక పూర్వభవమునఁ జిత్రలేఖ యను నచ్చర; వసంతుఁడను మునివరు తపంబునకు భీతిలిన నలువ పంపునఁ దపోవిఘ్ను మొనరింప నేగి పోవిన పని సేయఁ జాలక యామునిచే శప్తయై మానుషలోకంబున జనించినది. కువుదిని పూర్వజన్మమునఁ చంద్రకళయను నచ్చర; భరద్వాజముని తపోభీతిచేఁ ద్రస్తుఁడగు సురరాజు నానతిని దపోంతరాయం బాపాదించి శపింపఁబడి నరలోకమునఁ జనియించినది. చిత్రలేఖకు శతసహస్రవర్షంబులు మాత్రమే మనుష్యజన్మము బిమప దేవత్వమును ముని నిర్ణయించెను. చంద్రకళ కట్లు మనుష్యజన్మమోక్ష మనుగ్రహింపఁబడలేదు, కావుననే కువుదినికి వీణనేర్ప సురరాజు తుంబురు సంపి దివ్యగానము నేర్పించుటయే గాక స్వర్గవాస వరఫల మగు పారిజాత తరుపునకు నిలయ మగు సత్యభామకుఁ గోడలిగా ఘటియించెను. చంద్రభాను చరిత్రములోని నాయకుఁడొకపరి మృగయావినోదంబు సలుపుచున్న తఱి దుంబురుని స్నేహితుఁడు సిద్ధుఁడొకఁ డేతెంచి మార్గమధ్యమం దున్న చంద్రభానునికిఁ దుంబురునియుఁ గుముదినియు వృత్తాంతముల వర్ణించి పోయెను? చంద్రికాపరిణయ నాయకునకు శౌండిల్యుఁడను మునిని దేశమ్మునఁ దమిస్రాసుర

విభూతిమ్మున కేగువూర్గమునఁ గుముదుఁ డనుశాపోపహతగంధర్వుఁడు చంద్రి కాపూపాతిశయమును వర్ణించుటయే కాక తాను వసుచరిత్రమున జటివిన వాఁడుం బోలెఁ దనతో రాజును జంద్రికకడకుఁ దోడ్కొనిపోయి నాయికా నాయకులకుఁ బరస్పరానురాగము సంఘటించెను. చంద్రభానుఁడు లోక సామాన్యముగ విద్యార్థివేషమునఁ దుంబురుపరిచర్య. సేయుచు నొకనాఁడు కార్యనిశమున నేతెంచిన నాయికం జూచి మదనపరతంత్రుఁడై తుద కామె పాణి గ్రహించెను. సుచంద్రుఁ డట్లుగాక యకారణబాంధవుం డగు నాముని వాక్యములు వినినంతనె కామపరవశుఁ డై యెక్కడనో యున్న నాయికం జూడ వేడుకపడి వానివిమానమ్మున నాయికోద్యానముం జేరి తుదకుఁ దద్దర్శన లాభము ననుభవించెను.

చంద్రికాపరిణయమునందలి నాయికతండ్రి నైషధీయచరితముం జదివిన వాఁడుఁబోలెఁ దనకూఁతుమనంబు సుచంద్రులగ్న మయ్యె నని యెఱింగియు సాటికి స్వయంవరము చాటించెను. స్వయంవరకాలమునఁ జంద్రికకు భూపా లురప్రతాపాటోపాదికమును వర్ణింపఁ బార్వతిని నియోగించెను. పార్వతియు నైషధీయభారతిం బోలె భువనేశ్వరమంత్రమును సుచంద్రున కుపదేశించి యంత ర్హితయయ్యె. చంద్రభానుచరిత్రములోని నాయికానాయకులు రుక్మిణీస్వయం వరము నెఱింగినవారు గనుక మాయవలన నేమి యేవిధముననైన నేమి సద్వా వస్థలను వారినే యనుకరించిరి. రుక్మబాహుండును దనతనయను శిశుపాలుని తనయునకే యెసంగ నిశ్చయించి వియ్యమును రావించి యతనికి ద్వితీయప రాభవమును గూడ సంఘటించెను. చంద్రభానుఁడు కాదంబరీరసాస్వాదన పరవశునట్లులు తనకు సాత్యకితనూభవు నొకని దోడుచేసికొని యడవిలో మృగ యావ్యాపారమునఁ జంద్రాపీడుఁడువలెఁ దాను గానవిద్యాభ్యాసమిషంబున స్వజనులఁ బాసి దుర్వాసశ్శాపగ్రస్తుఁడై యాతండు కిన్నరమిథునమున్ బట్టఁ బోయి, యేకాకియై గానపరవశయగు మహాశ్వేతం గాంచి తద్ద్వారమునఁ గాదం బరీలాభము నందినయట్లులు వనమయూరములం బట్టఁబోయి శాపవశమున నేకాకియై గానాచార్యుం దుంబురుం గని తన్నికటమున విద్యనభ్యసించుచుఁ గుముదినీలాభముం బొందెను. కాదంబరిలోని పుండరీకునట్లు నిందు విజయ లోలుఁడు శాపతాపితుఁడై యొకవత్సర మెట్లో చరించి తుద కనుచూప కాంతాసమాగమమును బ్రధాననాయకునితో సమముగ నందెను.

ఇట్లేరించుగ్రంథములకు భిన్నభిన్నగ్రంథానుకరణములును సాధగఁ

మైధర్మ్యంబులును గలవు. కేవలసాధర్మ్యములనే యాలోచించినచో నీయిరువురు కవులలో నొకరి నొకరు తప్పక యనుకరించి రని నిశ్చయింపకతీరదు. ఇరువురిలో నెవ్వరు ప్రాచీనులో వారినర్వాచీను లనుకరించి రనుట సమంజసము గదా! మల్లన పూర్వుడనియు మాధవరాయుడర్వాచీనుడనియు మాయభిప్రాయము.

ఎలకూచి బాలసరస్వతి తాను రచించిన యాంధ్రశబ్దచింతామణి భాష్యములోఁ దనవంశావతారము నీక్రిందిరీతి నిచ్చియున్నాఁడు:—

౧. తిప్పన, ౨. వల్లభసోమయాజి, 3. తిప్పన, ౪. భైరవార్యుఁడు, ౫. తిరుమలార్యుఁడు (రామయ), ౬. భైరవుఁడు, ౭. కృష్ణకవి, ౮. బాలసరస్వతి. వీరిలో నైదవపురుషుఁడగుతిరుమలార్యుఁడు "అళియరామావనీంద్ర దత్తయెడ నిల్లిముఖ్యసద్గ్రామవిభుఁ" డని వర్ణింపఁబడియెను. ఈతిరుమలార్యుఁడు ౧౫౬౨ వ సంవత్సర ప్రాంతమున నున్నను నతనిమనుమని కొడు కగు బాలసరస్వతి మతి యఱువదిసంత్సరముల పిదప, ననఁగా ౧౬౧౭ ప్రాంతమందుండి యుండవల యును. ఈబాలసరస్వతిచే మల్లభూపాలీయమును గృతిఁగొన్న పెద్దమల్లభూపాలుఁడు నాకాలమందే యుండునుగదా. చంద్రికాపరిణయకర్త యగు మాధవనాయుఁ డీమల్లభూపాలుని కొడు కని కొందఱును మునిమనుమఁ డని కొందఱును జెప్పుదురు. కొడు కనుకొన్న నాతనికాలము క్రీ. ౧౬౨౨ సంవత్సరప్రాంత మగును. కావున నితఁడు తరిగొప్పుల మల్లనకంటె నర్వాచీనుఁడే.

గ్రంథములపోలికలు.

చంద్రభానుచరిత్రము—ద్వితీయాశ్వాసము.

సీ. నిడుచాలు వెనుచాయ నడకనిద్దపుఁ దేఁటిగమివీరజడలతో గంధవహుఁడుఁ
జెలువంపు మైకప్పుజిగిసురమా వింతవగ జగబిరుదుతో మృగధరుండుఁ
జొక్కంపుఁ దుదితెక్క సోఁకుపుప్పొడిరేక పసుపుఁ బావడలతోఁ బక్షికులముఁ
దొగరువన్నియమావిచిగురుమొత్తంబుక్రొంబగలుపంజులతోడమాధవుండుఁ
బ్రకటగతి వచ్చి యహమహమికల మాక
మాక యుత్తరు వనుచు సంభ్రమ మొనర్ప
వారిఁ గరుణార్ద్రదృష్టిచే గారవించి
మునివరునివిూఁద సెల విచ్చి పనుపుటయును.

ఉ. చొక్కపుఁబుప్పొజొంపములసొంపున ప్రాఁకులు విజృంభీఁగ నల్
దిక్కులసావితావి నెలఁదేటులపాటల నీటుసూపఁ బ
ల్పిక్కలకాకలీకలకలధ్వని మీఱఁ జకోరి కోరికల్
నెక్కొనఁ బండువెన్నెలలు నిండె యథోచితవృత్తి నయ్యెడన్. 132

కం. కనుఁగవ మోడ్చి నిదిగ్ధా
సనతశ్వరుఁ డగుచు మస్తచంద్రసుధాసే
చనమునఁ దను దా నెఱుఁగని
మునిఁ గనుఁగొని యేము దాము ముం దని కడఁకన్. 133

సీ. ఉడురాజు నిజనిశితోత్తాలకిరణసంఘముపేరి బలుచిప్ప గడలఁ జిమ్మి
మధుఁడు శాఖానోద్యన్మర్మననిష్పతజ్జాలకావళిపేరితాలు ఱువ్వి
పవనుండు పేఱెంబువాతి గంధాయాతభృంగనిధ్యానంబుపేరఁ బిలిచి
శుకపికాదులు గయత్ప్రకటధ్వనులపేర వివిధవాద్యంబుల రవళిఁ జూపి
కేశవపదాబ్జచింతారసాశయాంత
రాళగతమౌనిహృదయశుండాల మవశ
మగుట వెలి దార్వఁగాలేక హస్తి యిట్లు
లమితనిజశక్తివిూఱఁ బోరాడుసప్పుడు. 134

చంద్రికాపరిణయము—ద్వితీయాశ్వాసము.

సీ. అరిరాజచిత్తభీకరకరికాండప్రచండిమ మను రాజమండలంబుఁ
గ్రొందళంబులఁ జాలఁ గూర్చుక హరివితానములతో జైత్రసేనావిభుండుఁ
గన్నుల నెఱిమంట గ్రక్కుచుఁ గలరుతుల్ బెరయ నానావనప్రియబలంబుఁ
గనకరజోరేఖ గనుపట్టు పరగంధపటిమరాజిలు మహాబలకులంబుఁ
దొలుదొలుత దీప్రవిస్ఫూర్తి దొడరి నడువఁ
జిలుకమేల్పుక్కపై నెక్కి యులరువింటి
దంట యమ్మానిగదిసె దుర్దాంతశౌరి
కాళి యూఱెక బిసువపవ్యములు చదువ. 76

ఉ. అప్పుడు ఋణోత్సుకుం డగుసితాంబుజనాయకుకంటిసన్నఁ గీ
రపటీలి చల్లగాడ్పు తోసరాయఁడు కోయిలపాఁజఁ జైత్రుఁ డి
చ్చపుఁదెలితెక్కపుల్గు లనిసల్పఁగఁ జాలుదు నేనె నేని యం
చపరిమితాగ్రహాస్ఫురణ నమ్మునిఁ జుట్టిరి సన్వికంబుగన్. 77

సీ. వైత్యవత్కరకుంతచటులధారారేఖ శమినేత నాటించెఁ జలుపమిన్న
తళుకుతళుక్కన వేగ బళిపించి మావిక్రొంనళపుఁగత్తిని మాని నటకెసురభి
కడుఁ జంచరీకసంఘము మ్రోయ ఘనజాలకంబులయతిమొత్తె గడుసుగాడ్పు
కటురజోగ్నికణాళి గ్రమ్మఁ జెంచొవసుందు తిత్తుల మునిగప్పె హత్తి యంచ
యిడ్డలాదిట్ట లందఱుఁ జుట్టు ముట్టి, గట్టితన ముట్టిపడ నురుతొంతికవచ
ధారి జడదారి నొప్పించి ధైర్యలీల, నపపలేకున్కిఁ గని మరుండప్పుడుగడఁగి.

చంద్రభానుచరిత్రము-ద్వితీయాశ్వాసము 168 పద్యము.

సీ. అరయ ననగ్నికుండాహుతిస్తోమమై బూదిఁగూడె సుమాస్త్రుపోడి మెల్లఁ
జల్లింప నూషరస్థాపితబీజమై ధూళిగూడె సమీరుహాళి యెల్లఁ
జింతింప వఱివఁగూర్చిన చింతపండయి నీటఁగూడె హిమాంశునేర్పు లెల్లఁ
గనుఁగొన నడవిని గాచినవెన్నెలై చెట్లఁగూడె వసంతుచెల్వ మెల్ల
నకట చక్రాతిప్రైవాన యగుచుఁ జెవరి
పఱిచె నలువంకలకుఁ బక్షీబలము లెల్ల
విశ్వేభూనాథ విను పదివేలమంది
మన్మథులకైన వానిఁ దెమల్ప నశమె.

చంద్రికాపరిణయము-ద్వితీయాశ్వాసము 114 పద్యము.

సీ. తసక్రొందళములమన్నన చెట్లపాలుగాఁ జనియె సూనశ్రీలనెనసి మధువు
తనతనూగరిమ మెంతయు ధూళిపాలుగా నరిగె వడంకుచు నసదుగాడ్పు
తనమహాస్ఫూర్తి తోల్తనె యగ్నిపాలుగాఁ బఱిచె వెల్వోలఁబొతి పద్మవైరి.
తనపాత్రవృత్తి తోడ్తనె మింటిపాలుగా నడఁగెఁ గొమ్మలఁ బికాన్యభ్రగాళి
తనపురారాతిభీకరోదగ్రవిగ్ర, హస్ఫురణ భూతిపాలుగా నతనుఁ డేగెఁ
జాపళతజాతములు పనస్థలిని వైచి, యమ్మహామౌని కోపాప్తి నడరునపుడు.

చంద్రభానుచరిత్రము-ద్వితీయాశ్వాసము.

సీ. జాతరశిఖిశిఖాజాతధూమంబులచాడ్పున నల్లనిచాఱి లెసఁగఁ
గ్రోధద్రుమాగ్రసంరూఢపల్లనముల చెలువున నిక్కిన చెవులు గనర
సకలమృగానీకశాసనోద్ధతవేత్రవల్లికచందాన వాల మమర
నాస్యగహ్వారరసనాహీంద్రవిషలతాచ్ఛటలునాఁ గఱికొమాసలు నడంక
నావులించుచు గబ్బున కడరునీఁగ
మూఁకఁ గమియుచు సెలవులు నాకికొనుచు

భూరిభీకరభాంకృతు ల్బొనరఁగ గొన్ని
పొదల నడుమ నక్కి బెబ్బులి గదిసె నొకటి. 39

కం. ఆపులి నిజతురగదిక్కృ, తాపరత న్నిగుడ దాని ఘనపదనఘరుషా
చాపగలతం దూపు భుజా, చాపలతం దొడిగి శౌరిసంభవుఁ డశిరా. 40

చంద్రికాపరిణయము.-ద్వితీయాశ్వాసము.

సీ. అఖిలజంతునిఖానసాక్షిమైఁ బోలె నతివిస్తృతంబైన యాస్య ఘుమర
నాశేభములఁ జీర్పనట్టి సిబ్బితిఁబోలె నతిగన్ననఖరసంతతి వెలుంగ [పర
స్వమృగహింసావిహారముఁగాంచురతిఁబోలెఁ దల్పై నెగయు వాలదండము
నిగుడుకోపాంకురనికరంబగుటఁబోలె సితకేసరముల కెంజిగిఁ జెగుర్ప
వక్రదంష్ట్రలు శతకోటివాదు గెలువ
నక్షులపుఁగన్నుఁగవ భానువాసిఁ గేర
ఘుటఘుటార్భటి ఘనకోటిపటిమఁ దెగడ
నొక్క సింగంబు వడిఁ బొదనుండి వెడలె. 27

కం. వెలలి జిష్ణుతాగౌరవ, కలనక్ లంఘించునృపతిఁ గన్గొని నిజని
స్తులచంద్రహాసధారం, దలద్రెవ్వఁగ నేసె నద్భుతంబుగ నంతక్. 28

ఇట్టిపోలిక లనేకములు గలవు గాని గ్రంథవిస్తరభీతి నిట నుదాహరింప లేను. ఇట్టులీయుభయగ్రంథములకు సాదృశ్యమున్నను వైసదృశ్యము గూడఁ జాలఁ గలదు. మల్లన తఱచుగా వర్ణనములందు మనుచరిత్రము ననుకరించి మృదులమృదులము లగుపదముల నేర్చి కూర్చువాఁడు. మాధవరాయఁ డన్న నో వసుచరిత్రానుకరణుఁడై శ్లేషాద్యలంకారముల గుప్పించుటకై కొంచెము క్లిష్టపదప్రయోగము గావించువాఁడు. మల్లనకవి యు శ్లేష నతిమాత్రముగ నుపయోగించెను. పదకాఠిన్యమున కంతగా సహించువాఁడు కాఁడు. మాధవ రాయలు పదలాలిత్యము నాలోచింపక శ్లేషాద్యలంకారగరిమకే ప్రాధాన్య మిచ్చువాఁడు. మల్లనకుఁ గథాభాగమధికముగా నుండుటయుఁ గార్యవశమునఁ గొంచెము కొంచెము గా వర్ణనలఁ బెంచుటయు నభిమతము. మాధవరాయని గ్రంథమందుఁ గథాభాగ మత్యల్పమైనను వర్ణనలచే గ్రంథము పెంచఁబడినది. ఈయిరువురుకవులు నసాధారణపాండిత్యప్రకర్ష గలవారు. శాస్త్రమర్యాదఁ జక్కఁగ నెఱింగినవా రనుటకు వారిప్రయోగములే ప్రమాణము. ఇతరగ్రంథ ములందుఁ గానరాని సంస్కృతపదములు వీరిగ్రంథములం దగపడును. మల్లన తఱచుగాఁ గన్నాటాదీతరదేశ్యపదములను బ్రయోగింపనలవాటుపడినవాఁడు.

మాధవరాయలట్లొర్చినట్లు కానరాదు. రెండుత్తమప్రబంధములం గొని తార
తమ్య విచారము చేయుట కష్టము. ప్రస్తుతచంద్రభానుచరిత్రమునకు వత్తము.

కథావిమర్శనము.

చంద్రభానుచరిత్రమునం గథానిర్మాణము విచిత్రముగ నున్నది. ఈకవి
క్రొత్తమార్గముం ద్రొక్కినాఁడు. ప్రథమమున రుక్మిణీవైభవాసూయచే సత్య
భామకుఁ జంద్రభానూదయమును వర్ణించినాఁడు. పిదప నారదాగమనమున
సంగీతాభ్యాసమును కథాబీజమును నాటెను. కలహాశనముని కుముదనీలాభ
మునకు మార్గదర్శకుఁ డయ్యెను. అడవిలో వేటాడుచున్న చంద్రభానునకుఁ
దుంబురుని చెలికాఁ డొకసిద్ధుఁడు కుముదినీజన్మప్రకారంబును నామెకుఁ దుంబు
రుఁడు గానవిద్య నేర్పుటయుఁ దెలిపి కుముదిని యందుఁ జంద్రభానుని మనం
బొకింత లగ్నమగునటులు వర్ణించి యంతర్హితుం డయ్యె. చంద్రభాను చెలికాఁ
డగువిజయలోలునితోఁ గూడ వనమార్గముం బోవుచు నొకచో బడలి నిద్రిం
చుచుండ నొకజింకజంట వారిమీఁది నొక నిద్రాభంగవ్యాకులమనస్కులై
వారు హరిణపోతమ్ముల జెదరించిరి. ఈపనికై కోపించి దుర్వాసోముని వీరిరువురకు
వియోగముగలుగ శపించెను. పిదపఁ గాఱడవి నొకయుద్ధసాధనసన్నద్ధమగురథ
మీయిరువురకు గోచరమగుడు నీరథికమగు నాతేరు వారధిగమించిరి.
ఇంతలో నెక్కడనుండియో యకాండజలదాగమంబుం బోలి యొక్కరక్కసుం
డరుదేరఁ జంద్రభానుఁడు ఘోరముగఁ బోరి వాని నుక్కడించెను. ఈయుద్ధ
వర్ణనము చదువుట కెంతయు మనోహరముగా నున్నయది. కూలిన యాదాన
వుండు శాపవిముక్తుండై కుముదినీలాభప్రధానసాధనం బగు మాయ నాయిరు
వురుబాలకుల కిచ్చి యథేచ్ఛం జనియె. పిదప శాపవశంబున వియుక్తుండైన
విజయలోలుఁడు తిరుపతికిని జంద్రభానుఁడు కుండినమునకు నేగిరి. చంద్ర
భానుని చరిత్ర మింకఁ బై నంతవిశేషములు కలది గాదు. విజయలోలునికథ
ముఖ్యమైనది. విజయలోలుని పాత్రము శేషశైలవర్ణనమునకును గడపటగుము
దినీవేషముం దాల్చి ఫలమును సులభము సేయుటకునే కల్పింపఁబడినది. తిరు
మలయందు దాతనికిఁ గూడ ఫలప్రాప్త్యాశ యుదయించినది. కాని తుద కాతని
ఫలప్రాప్తి ప్రధానము కానందునఁ గవి దాని నంతగా వర్ణింపక చంద్రభానుని
వలె విజయలోలుఁ డనువిందుని కూఁతు వివాహమయ్యె నని తేల్చివేసినాఁడు.
ఇది కొంతవిరసముగ నగపడుచున్నది కాని యిట్లు తేల్చివేయుట యుచితమే
రామాయణమున రామపట్టాభిషేకము వట్లు విభీషణుని లేక సుగ్రీవుని పట్టాభి
షేకములు వర్ణింపఁబడియెనా.

ఇందు గ్రంథాదిని నారదవృత్తాంతము వర్ణింపఁబడినది. ఇదియే ప్రబంధ మెల్లఁ గల్పించుట కనువుపడినది. కలహాశనుఁడు రుక్మిణీసత్యాకుమారులకుఁ గయ్యము పెంప నూహించి చంద్రభాను ననాపరించెను. దానిచే నాతఁడు నారదునిపైఁ గినిసి తుంబురునినఁగన విద్యనేర్చి రా నుద్యక్తుఁడై యట కేగి గానవిద్యతోపాటు కుముదినింగూడ సంగ్రహించుకొని వచ్చెను. తుదకుఁ దా నభ్యసించివచ్చిన గానవిద్య హరికిని బ్రద్యుమ్ననకును వినిపించి మెప్పునందెను. గానవిద్యయే కుముదినీప్రాప్తిహేతు వగుటచే దానినే బీజస్థానమం దనువు పఱిచెను. విజయులోలుని పాత్ర మంతసార్థకముగ లేదు; మాయాకుముదినీ రూపమున్ దాల్చి వాస్తవకుముదినిం జంద్రభానునితోఁ బంపుట కుపకరించినది. అసురయుద్ధమున గథచోదనమున కనువుపడినది. కాని శేషశైలవిశేషములఁ దెల్పి తన్నుఁ దా సార్థకపఱిచికొన్నది. వనములో నసురుఁడు యుద్ధమును గుముదినీలాభమునకు సాధన మగుశౌంబరీవిద్యనేర్చుటకై కల్పింపఁబడినది, యుద్ధము లేనిచో మహాకావ్యలక్షణానురోధ మని కల్పించిన నుండవచ్చును. విజయులోలునికొఱఁత తీర్చుటకుమాత్రమే యనువిందునికూఁతును కల్పింపఁ బడినది. ఇంకను దరళికాదిపాత్రములు యథోచితకార్యసాధనమునకై యూహించి నాలోచించి కల్పింపఁబడినవి.

అందందుఁ గొన్ని నెరసు లగపడుచున్నయవి. రసపోలుపుల కవి పాటింపఁదగనివి. ఈయుత్తమగ్రంథ మెల్లర కవశ్యాదరణీయ మని నొడువు టయే శివము.

కట్టి సాంబమూర్తిశాస్త్రి.

శ్రీరస్తు.

చంద్ర భానుచరిత్రము.

ప్రథమాశ్వాసము.

— గ్రంథావతారిక. —

*శా. శ్రీలీలావిభవాప్తి కాశ్రితజను ల్చింతింపఁగాఁ జేరుచే
సౌలభ్యం బనుచు న్నిజాగమనసంజాతస్మృతిం బొల్చుభ
క్తాలిం గోరుక లొసంగి ప్రోచుటకు దత్తాత్రేయదివ్యాకృతిఁ
శ్రీలాలిత్యము గన్ననిత్యకరుణాసింధుఁ హరిం గొల్చెదఁ. 1

సీ. తొడవులఁ దనరూపు దోఁప నేవాసన్నకాంతాంతరమనీష [1]గప్పకరణి
జగదంబ గాన భూజనుల కవ్యయసౌఖ్యవిభవంబు లిమ్మని వేఁడుకరణి
బలిబంధవేళ సంధిలు[2]ననంతాచంక్రమణభూరివిశ్రాంతి మడఁపుకరణి
నన్యాబ్జములు మాని యమృతకరప్రకాశోన్నతాబ్జములు గైకొన్నకరణి
నభినవదుకూలచేలాంకితాంకపాళి
నంబుజోదరుపదపల్లవరబు లుంచి
యెలమి సంవాహ మొనరించు కలిమిచెలువ
• చిరతనైశ్వర్యములు మాకుఁ [3]జేయుఁగాత. 2

చ. కమలదళాక్షభక్తుల కగాధభవార్ణవ మింతబంటి యు
ద్రమణఁ గటిస్థలంబునఁ గరం బిడి రాముఁడె సర్వదైవతో
త్తముఁ డని చాటుచుండెడి విధంబున దక్షిణపాణి నెత్తి ని
త్యమును ప్రభావముద్ర నలరారు సమీరకుమారుఁ గొల్చెదఁ. 3

మ. పరమప్రౌఢి నశేషవర్ణరచనాపారీణుఁ డౌ భర్త హృ
త్సరణిం డాయుదు నేన యేన యనునోజ్జ్వ వర్ణసంధానభా

క-పరిషత్పుస్తకభాండాగారములోని 14 సంఖ్య గల తాళపత్ర పుస్తకము.
చ-రాజకీయప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని 12-7-8 సంఖ్యగల పుస్తకము. (తాళ)
ట-రాజకీయప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని 14-4-4 సంఖ్యగలపుస్తకము. (కాగిత)
• ఇదిమొదలు 15 పద్యములకడ ఎఱుకు క-ప్రతిలోఁబత్రములు విఱిగిపోయినవి.
1. చ-గఱపుకరణి, 2. చ-ననంతాధ్వసంక్రమణ భూరిశ్రాంతి కఱపుకరణి, 3. చ-జేర్చుఁగాత.

స్వీరవృత్తి స్సమమూర్తులై యొరయు నాసంగీతసాహిత్యబం
ధురవక్రోజము లూను తల్లిని భజింతుం [1]దత్పిసాదాప్తికిఁ. 4

సీ. శారదోన్మేషంబు జగతి సంధించియుఁ బరమ[2]నారదమైత్రిఁ బరఁగునుక్తి
నుపమైక ధన్యుఁడై యొనరియు ననుపమప్రఖ్యాతిఁ గాంచినభవ్యచరితు
ననమబాణాంకత నలరారియు నలికనేత్రు మెప్పించిన నిర్మలాత్మ
ఘనశబ్దవిన్యాసఁ దనరియు హంససమాగమశ్రీఁ గాంచు ననఘశీలు
మతీయు నగణితసుమనస్సమాజమునకు
నతిరామ్యతధారాసారసార్వణమున
నామెతల నిచ్చలు నొనర్చు నలఘుమహిమ
నెఱిపినవిచిత్రసత్కళానిధులఁ దలఁతు. 5

గీ. ఏమహత్తులుమువ్వురనిలఁద్రిమూర్తులట్లగుటఁజైత్రిలింగభాషాహ్వయముయ
థార్థమొనరించియలరించిరట్టిశబ్ద, శాసనునిదిక్క-మఖిశంభుదానుఁదలఁతు. 6

చ. నరనవిశుద్ధవర్ణగుణనంపదయు న్నుచి[3]వృత్తి భావభా
స్వీరగరిమంబుఁ బూనని యసారవుమిను-కఁగరఁట్లు సాహితీ
శరనిధిగర్భశోభన[4]కళావిముఖు ల్పచరింప వాని నె
ల్లరుఁ జెవిఁబెట్ట రింతయు నలంకృతివై భవధన్యతానిధుల్. 7

వ. అనియిష్టదేవతాపదాంభోజపూజనంబును నుకవినభాసభాజనంబును గుకవిజ
నోద్వేజనంబునుం గావించి విరించిగురుకరాంపలనంచాలితామందమందరేమ
థ్యమానదుగ్ధాంభోనిధానసంజాయమాన నవీనతర సుధారసమధురతాబం
ధురనవరసభావానుబంధంబును జతురజనశ్లాఘనీయచంద్రభానుచరిత్రవిచి
త్రానల్పచమత్కి-యానిబంధంబును నగు[5]నొక్క-ప్రబంధంబు నిర్మింపంబూ
నుసమయంబున. 8

ఉ. కావ్యము సత్క-విప్రకరకర్ణసుధా[7]పరిపూరణక్రియా
భవ్యముగా నొనర్చుట తపఃఫల మిర్వీఁ దలంప నట్టిస
త్కావ్యమ్ము సిద్ధమై వతవతంసున కిచ్చి కృతార్థుఁడైన యా
యవ్యయభాగ్యరాశిఁ గొనియాడఁ దరంబె జగత్త్రయంబునన్. 9

---

1. చ-దద్రసావాప్తికిఁ. 2. ట-సోదరమైత్రి. 3. చ-వృత్త. 4. చ-దశా. 5. చ-మై చిత్రికరానల్ప. 6. చ-నొక్క-మహాప్రబంధ. 7. చ-రస. 8. చ-మభీష్టమై వ.

మ. అని యూహించి మదిష్టదైవతము భక్తాభీప్సితార్థోపపా
దనకారుణ్యకటాక్షశాలియు రమా[1]ధామావతారాగ్రగ
ణ్యనవోన్మేషపవిత్రమూర్తియును దత్తాత్రేయుఁడే కాన నా
ఘను నస్మత్కృతినాఘుఁజేయుఁగ నమోఘప్రీతితో నున్నెడన్. 10

సీ. దివ్యజరాజకార్మ్యకు ల్దీర్చు నీవిభుకీర్తి దివ్యజరాజకార్మ్యకు ల్దీర్చు టరుదె
యతిసురభిఖ్యాతి నలరునీఘనునీగి యతిసురభిఖ్యాతి నలరు టరుదె
చంద్రగోత్ర[2]శ్రీఁ బూసంగు నీపతికల్మి చంద్రగోత్ర[3]శ్రీఁ బూసంగు టరుదె
యనుచు బుధు లెన్నవెలయు రాజాధిరాజ,రాజపరమేశకలకర్ణాటకాంధ్ర
రాజధౌరేయతిరుమలరాయతనఁయు,చంద్రుఁడగు వేంకటపతిక్షితీంద్రమణికి.

చ. అనుపమకార్యకర్తయును నగ్రజుఁడు న్మహనీయసత్కళా
ఖనియు నఖండకీర్తికళికానురభీకృతసర్వదిఙ్ముఖుం
డును నగుదత్తనార్యుఁడు నను న్వినయాన్వితుఁ బార్శ్వవర్తిఁ గ
న్గొని పలికె న్సుధారసనిగుంభనజృంభితవాక్యవైఖరిన్. 12

మ. గురువిద్వచ్చరణారవిందభజనాంకూరన్మహోదారధీ
గరిమ న్నీ వొనరింపఁబూనుకృతికిం గైవల్యలక్ష్మీమనో
హరు నస్మత్కులదైవతోత్తముని దత్తాత్రేయయోగీశ్వరు
న్వీరుఁ గావింపఁ దలంచి తెన్నఁ దరమే వత్సా భవద్భాగ్యముల్. 13

క. ఈపరమయత్న మఘని,ర్వ్యావణ[4]మనఘాస్మదీయవంశగురుతప
స్యాపారంబున నీమది, దీపించెఁ బళికులప్రదీపక యనినన్. 14

ఉ. సంతసమంది యెను బిత్యసన్నిభుఁడుఁ హితదేశికుండు న
శ్రాంతశుభప్రదుండు నయి రంజిలుదత్తనమంత్రివాక్య మ
త్యంతవినీతిఁగైకొని కృతార్థుఁడనై బవరుపుణ్యగణ్యత
ల్గాంతు నటంచుఁ గౌతుక[6]విలాసవిభాసితమానసంబునన్. 15

క. శ్రీమద్దత్తాత్రేయమ;హామునిముద్రావిభూషితాత్మీయకృతి
శ్రీముఖభూషణముగ మ,త్సాన్వయమిగుణస్తుతి గొనఁగర్త సమధికభక్తిన్. 16

---

1. క-ధారాప్రధారాగ్రగణ్యనగోన్మేష. 2-3. చ-శ్రీలూసంగు. 4. చ-ఘున మస్మదీయ. 5. చ. పూరంబున. 6. చ-వికాస.

సీ. కోరి కన్నులనొత్తికొనుఁ బలితాభోగి యెదనుంచు సకలక ళేశ్వరుండు
శిరమునఁ దాల్చు భాషితదేవి యడు గెడఁబాయంగనీఁడు కల్పకగురుండు
పూను నుత్కటమైత్రి బుధకుంజరముముఖంబుననుండఁ జూపుసత్పుంగవుండు
కంతభూషణముగాఁ గావించు సర్పేఁడంక మొందించు శేషాంశజాతుఁ
డట్టియహిరవిఖ్యాతినెనసెనో య,ఖండజయ మూరురాయరగండబిరుద
వీరతిరుమలరాయపృథ్వీత లేంద్ర,తనయుఁ డగువేంకటక్ష్మాధవుని కీ ర్తి. 17

మ. క్షితి మత్తాత్మ సహాయశూన్యుని గృహాచ్ఛిద్రంబువాని న్నమా
హతతారుం గికురించి వేంకటపతిక్ష్మాధీశ్వరుం జెందఁ ద
ద్గత రేణుల్ తదధిష్ఠితాంబువులుఁ దద్గంధానిలంబుం దదం
చితభూజంబులు గాంచి యుండుదురు విశ్లేషార్తి వా రెప్పుడున్. 18

సీ. సర్వతోముఖవృత్తిఁ బర్వునౌర్వమహాగ్నియుదు ల్లె ల్ల సింధుదేశోద్భటంబు
దీర్ఘకాలస్ఫూర్తి దీపించువిలయాగ్ని బెడిద మెల్లను సమాపితశకంబు
భీమరోషోద్వృత్తిఁ బెనుపొందుఫాలాగ్ని పెం పెల్లను విదేహభీషణంబు
బహుసత్త్వభీకరప్రౌఢిఁ బొల్చుదవాగ్ని తేజ మెల్లను విమర్దితవనాయు
వహహా యవి సింధుశకవిదేహకవనాయు, లాదిగాఁగలనిఖిలదేశాళినెల్ల
రాయిడించునె తిరుమలరాయవేంక,టావనీంద్రభుజప్రతాపాగ్నికణి. 19

ఆ. రమణీయాత్మకప్రపూఢవసుధారాలాభనందన్ధబ్ధో
త్తమనితాన్యన్నవితీర్ణి సర్వసుమనోదైన్యంబు వారింప భూ
రమణీధేనుగజేశ్వరాత్మకబహుశ్రీలిచ్చుశ్రీవేంకటే
శమహీవల్లభుసాటియే విభుఁడుఁ దజ్జన్మక్రియాకర్తయున్. 20

సీ. మిథ్యాభిమానసమ్మిళితుల వివరణకలితోత్తరంగులఁగా నొనర్చుఁ
గలనైన ధర్మకౌశలము నేమటినివారలకు హేమాద్రిమార్గంబుఁ దెలుపు
నతినయజల్పాభిరతుల వీక్షించి చింతామణి హస్తగతంబు నేయుఁ
బ్రబలతంత్రవిచారపారీణులగువారి దొరసి ప్రాభాకరసరణిఁజూపుఁ
గ త్తదధికారులకు నిట్ల[1]తదుపయోగ,గతులఁగఁ బెనుగురువై యఖండసమర
విజయవేంకటపతిరాయ భుజకృపాణ,మఖిలదర్శనాద్భుతశక్తినతిశయిల్లు. 21

ఉ. ధీరవతంసవేంకటపతిత్రుటితారిసితాతపత్రముల్
భూరిజవంబునం దిరుగుఁ బోరులఁ దజ్జయలక్ష్మికిం దిగం

---

1 చ-తదుపయోగ్య

భోరుహనేత్ర లెత్తు తెలిము త్తెపుటారతిపళ్ళెరంబు లై
చారుతదీయ హేమకలశంబులు దీపము[1] లై వెలుంగఁగన్. 22
ఉ. వేంకటభూవరుం జెనకువీరులు తూఱిఁగనైన గంటితోఁ
బంకరుహా ప్తబింబము విభాసిలు నాజి నస్మ్యగ్గరంబులఁ
సంకులవృత్తిఁ దద్వరణసంభ్రిమసంభ్రిమదాది తేయ తా
టంకపతీపదాంబుజహరచ్యుతనూపురరాజమోయన్. 23
క. ఆవేంకటపతినృపతి ద, యాపీఠాగారవమున నతిశాశ్వతల
క్ష్మీవైభవంబుఁ గాంచిన, నావంశం బభినుతిఁ తు నవమధుకోక్తిన్. 24
శా శ్రీవిద్యావిభవాస్పదం బయిన యా శ్వేలాన్వవాయంబునం
బావిత్ర్యాభినుతస్వతంత్రకపిసన్మోనీంద్రగోత్రుల్ ధరా
దేవోత్తంసులు మించి రందు బెడఁగొందెఁ భూజనశ్రేణి నం
భావింపం దరిగొప్పలాంకుఁ డగు శ్రీమల్లప్రధానుం డిలన్. 25
చ. విముఖతఁ బూను మిత్రునెడ వే ఘసులం గని డాఁగు శుద్ధవ
హ్నిమున వసుచ్ఛట ల్విడువఁజాలఁడు సారెఁ బ్రకాశితాంశుఁడై
తమి వెలయించుఁ గాని తనుదానమునం గడుఁ గుంగు నేగతిం
గుముదహితుండు సాటి తరిగొప్పల మల్లనమంత్రి కీగులన్. 26
[2]క. ఆతరిగొప్పల మల్లను, ధీతిలకుఁడు గాంచె నరసధీనిధి నతిశ
ద్యోతద్యుతి నతులితవి, ద్యాతతి నతిసుకృతి నాగమాంబికయందున్. 27
సీ. తననిశాతకృపాణి యును బాణియును బతిశ్లాఘాధురానిరాసము ఘటింపఁ
దనకరుణాసారమును సారమును నరిశాసనస్థయవివాసనము చలుపఁ
దనసద్గుణనికాయమును గాయమును సుధాకిరణవిస్ఫురణ ధిక్కృతి యొనర్పఁ
దనమనీషాభోగమును భోగమును సుధాంధ్రప్రధానావధూననము దెలుపఁ
దనప్రభావంబు భావంబు ధర ననంత
ధృతిసమాసాదనంబునఁ దేజరిల్ల
వఱలు నాశ్రితబాంధవావనపరుండు
మంత్రిమాత్రుండె నరసయామాత్యవరుఁడు. 28
చ. చతురాస్యాననపాళిక స్నెలఁగు నంచత్పాంచమపద్మాసన
స్థితి దీపించు వినిర్మలాంబరరుచిశ్రీ మించు హంసాళి న

---

1. చ దీవియు. 2. ఇదిమొదలు "యాదవాగ్రజు" నను పద్యమువఱకు ట-ప్రతిలోలేదు.

ప్రతిమానోన్నతిఁ [1]దోలియాడుఁ దిలకింప నుజ్జ్వలవర్ణాధిదే
వత గాదే నరసప్రధానమణిదీవ్యత్కీర్తి యభ్రాంతమున్. 29

చ. నరసామాన్యచరిత్రుఁడే ధర బుధానందప్రదానూనదా
నరసామాన్యయశోవిశోభితదిగంతశ్రేణి గంధర్వకి
న్నరసామాత్యభిరామశుద్ధతర [2]గాంధర్వైకసంస్తుత్యుఁ డౌ
నరసామాత్యవరుం డనంతపదచింతాపావనుం డెంతయున్. 30

గీ. వెలయు నాతనిదేవేరి విజితభర్తృ
దేవతాజననికురుంబ తిప్పమాంబ
బహుమహాభోగముల నుంచుభర్తఁ దల
వంపు లొనరించినధరిత్రిపెంపుఁ దెగడి. 31

సీ. సకలసన్నుతచర్య సద్గురుపరిచర్య పావనయదువర్యపదసపర్య
యన్నదానఖ్యాతి యనఘసాధ్వీనీతి నియతార్యజనతాతిశయవినీతి
బంధురశ్రౌతి పరమధర్మాసక్తి నిత్యసూన్నతయుక్తి నిర్మలోక్తి
యాభ్రితాశ్రాపూర్తి యలఘుశీలస్ఫూర్తి బహుసతీముఖనుతిభవ్యకీర్తి
యార్తసంరక్షణంబును నతులభాగ్య, లక్షణంబును గారుణ్యవీక్షణంబు
సహజసిద్ధంబు లీపుణ్యచరిత కనిను,తింపఁబొగడొంకు నరసయతిప్పమాంబ.

చ. గురుపరిభూతి లేనిసతి గోత్రాధరస్థితి లేనియుర్వి సో
దరపరిపాలనావిముఖధామవిహారము లేనికల్మిబి
త్తరి యని బాంధవాశ్రితవితానము సన్నుతి సేయఁ బొల్చు నా
నరసయతిప్పమాంబ భువనస్తవనీయగుణావలంబ యై. 33

శా. అత్రిప్రాభవుఁ డాత్మసింహుఁ డనసూయాత్యంతసంస్తుత్యచా
రిత్రశ్రీసిధి తిప్పమాంబవలనం బ్రీతిన్ బుధానీకని
త్యత్రాణైకధురీణు నప్పవిభు నేత్రానందపూర్ణేందు ద
త్తాత్రేయాహ్వయు మల్లికార్జునుని నార్యానక్తుఁ గాంచెన్మహిన్. 34

శా. తారారాజి గణించుఁ జుల్కఁగఁ గళాధామాంశుమాద్యత్సుధా
పారావారతరంగరేఖలఁ దృణప్రాయంబుగాఁ నెన్నుఁ దా
నారా యప్పయమంత్రిశేఖరుని సంఖ్యావత్త్వేముద్రామహా
ధారంధర్యనిరూఢనిర్మలయశోధారాపరీవాహముల్. 35

---

1. చ-దోఁపనాడు. 2. క-గాంధర్వేశ. 3. చ-ధర.

చ. అనవరతాన్నదాననిధి యౌనరసప్రభునప్పనార్యునీ
డనఁ దగునే నుతా[1]పరిణయంబున వేల్పుల కొక్కనాఁడు భో
జన మత్యితలం బిడినసాగరరాజుఁ బదింట నైదిటన్
ఘనరుచి దక్క నొక్కొకనిగ్రాస మొసఁగుతుషారభానుఁడున్. 36

సీ. తనదిక్కుఁ జేరుమిత్రునకుఁ దేజము మించఁ దగుసర్వమంగళోత్పాదకుండు
ఘనుల నానాదిగాగతులఁ గైకొని పూర్ణజీవనం బొసఁగులత్కృగురుండు
వరధర్మమున గోత్రవర్గంబుఁ [2]దగుతావు లెనయించి నిలిపినపృథుసమాఖ్యుఁ
డాశ్రితద్విజనాయకావనుం డై తదిష్టైకసంపదఁ గూర్చులోకబంధుఁ
డరయఁగఁ బ్రధానమాత్రుఁడే యఖిలవినుత
మాధ్వదర్శనధౌరేయమానని,ముమ
పరమహరిగురుచరణాబ్జభజనపరుఁడు
మంత్రినరసయ్యయప్పనామాత్యవరుఁడు. 37

చ. తదనుజరత్న మై వెలయు దత్తనమంత్రి మహోవిపక్షదు
ర్మదబలమర్మదారణధురంధరసంగరచాతురీవిశా
రదుఁ డగువేంకటక్షితిపురందరునప్రతిమానరాజ్య సం
పదలు [3]ఫలింప నాకు లిఖుభవ్యగతిశ్రితపారిజాత మై. 38

సీ. వర్ణంబులనె కాదు వరవృత్తతాస్ఫూర్తి సన్నుతోభయవంశజనులయందుఁ
బత్రంబులనె కాదు పంక్తిశోభ సదాప్రదీయమానాన్నభుద్విజులయందు
వాచికోక్తినె కాదు సూచితార్థబహుత్వ మతులసత్కవిబుధాశ్రితులయందు
లిఖనక్రియనె కాదు లీలాశుభావనం బానతారాతిప్రధానులందుఁ
బొరయఁదిర్మలరాయేంద్రభూరిపుణ్య, రాశియగువేంకటోర్వీశ్వరాయసములు
వ్రాయుచాతుర్యమున నిజస్వామిహితవి,ధాననరమంత్రినరసయదత్తమంత్రి.

మ. అరుదార న్వరవత్రవృత్త యయి దత్తాత్రేయసంస్పర్శనా
ద్భరయోగోన్నతిఁ గన్న లేఖని మహాగర్వాంధసామ్రాజ్యసం
హరణం బున్నతరాజ్యసంభృతియు దీప్తాంతర్నృపాకర్షణ
స్ఫురణంబుఁ బహుదేశవస్తుభరణంబుం గాంచు నంచద్గతిఁ. 40

సీ. యాదవాగ్రజునిపటాటోప మెల్ల [4]గారీవరసుగ్రీవభావమెల్లఁ
గుముదాప్తమండలక్రమణచిహ్నం బెల్ల నుడుపరంపర నుండునునికి యెల్ల

---

1. క-పరిచయంబున. 2. చ-తనతావులెనయించినిగిపినఘనసమాఖ్యు. 3 క-భరింప. 4. చ. గారీవిభు,

సిరిఁగన్నతండ్రియాంతర మెల్లఁ బలుకులకొమ్మయుఁ దలయెత్తికొనుట యెల్ల
శేషపన్నగమునున్మేషవైఖరి యెల్లఁ జదలుత్రొక్కానికడిందిచాయ యెల్ల
నగి తెగడిమిూటికేరి తృణంబొనర్చి, యడఁచి కారించి వారించి యడరు నేవి
వేకనిధికీర్తియతఁడొప్ప[1] వేంకటేంద్ర, దత్తసామ్రాజ్యవిభవుండు దత్తమంత్రి.

మ. ఘనగోత్రోద్ధరణం బసంఖ్యసుకవిగ్రామపదాన్నైకసా
ధనసద్భావధురంధరత్వము మహోదర్పోద్ధతారిప్రథా
ననిరాసోద్భటపాటవంబు నిరవొందఁ దత్తనార్యుండు శ్రీ
దనరు వేంకట[2]రాయదక్షిణభుజాదండావిశేషస్థితిన్. 42

క. ఆదత్తమంత్రి యనుజుఁడ, శ్రీదత్తాత్రేయయోగిశేఖరసేవా
మోదితుఁడ సుధారసధా, మోదితుఁడ న్మధ్వమునిమతోద్ధారకుఁడన్. 43

[3]సీ. వరగంధచర్చిక ల్వాగ్వి స్తరమచర్చికలు, సూరిహృదయభాగములఁ గూర్చుఁ
గర్పూరమయపీటికవనాశుపదఘాటికలు రసజ్ఞసుహృన్ముఖములఁ జేర్చు
నతిచిత్రనేత్రముల్ యమకాదిచిత్రము ల్మాన్యసత్కవిజనాత్మలఘటించు
మహితసువర్ణము ల్మధురసందర్భవర్ణములు ప్రాజ్ఞమహాశయముల నించు
గండభేరుండబిరుదవిఖ్యాతమతికి
రాయసము మల్లనికిఁ గవిరాయనికిని
మహిని గవిమానులును మంత్రివర్యాత్రులును న
మానమేయన వెలసినమానఘనుఁడ. 44

ఉ. నాకుపకర్త నాకుఁ జెలి నాకు సహాయుఁడు నాకుఁ బ్రాపిల
న్నాకు బహుప్రదుం డని మనంబున వేంకటరాట్సభాజనా
నీకము సంస్మరింప మహనీయగుణోన్నతిఁ గన్న యుత్తమ
శ్లోకుఁడ మల్లనాహ్వయుఁడ సుప్రతు మత్కృతినాథు నెన్నెదన్. 45

*సీ. నిజగర్భగతజగన్నిచయ మారయులీల నంతర్ముఖాపాంగుఁ డైనవాని
నలినజాండావృత్తి నాభివీథికి నేర్పురీతి నతిసరంబుఁ ద్రిప్పువాని
శ్రుతు లాత్మయంద నిల్పుటఁ దెల్పుతెఱఁగున నవరుద్ధనిశ్వాసుఁ డైనవానిఁ
దనపూనినధరిత్రికి నలోలత ఘటించుపగిది [4]జటిలవృత్తిఁ బరఁగువాని
బ్రాక్తనస్వీయదామోదరత్వ మెఱుఁగఁ
జేయుగతి యోగ[5]పట్టికఁ జెలఁగువాని

---

1. ట-వేంకటాద్రి. 2. చ-ట-రాజ. 3. ఈసీసము ట-లో లేదు. * ఈ సీసము మొదలు, "ఏతాదృశ" యను షష్ఠ్యంతపద్యమువఱకు ట-లో లేదు. 4. చ-నిశ్చల. 5. చ. పట్టియ.

యోగముద్రైకసూచితాచ్యుతచరిత్రుఁ
డైనవాని దత్తాత్రేయమూనిఁ గొలుతు. 46

మ. యతిలీలాయితదత్తచిత్తుఁ డగుపద్మాక్షుండు విశ్వావన
స్థితికిఁ రాజు నొనర్చి యాత్మభుజహేతిఁ సర్వసౌభాగ్యయో
గ్యత లెల్లం గరుణించు నాఁగఁ గృతవీర్యక్ష్మాపసూతి న్నిరా
హతచక్రేశ్వరవృత్తి గా మనుచుదత్తాత్రేయుఁ గీర్తించెదఁ. 47

మ. కమలాకాంతుని కెంతసత్కృపయొ లోకశ్రేణిపై బ్రహ్మశ
క్రమహేశాదుల నవ్వి కీడగుయోగక్షేమముం గాంచునె
య్యమునం దానె చరించు నెల్లెడల దత్తాత్రేయయోగీంద్రవే
షమునఁ దీనులఁ బ్రోచుచుఁ ఖలులయుచ్ఛాయంబు వారించుచుఁ. 48

సీ. ఈమునిమునిశ్రేష్ఠు నెనయునట్టిసరంబు పద్మాక్షవిన్యాస్తిఁ బరిఢవిల్లె
నీయతి యతివుణ్యధృతిఁ గాంచుకుండిక తీర్థపదఖ్యాతిఁ దేజరిల్లె
నీయమి యమితసత్కృపఁ గన్న యజినంబు నీలవర్ణనిరూఢి నివ్వటిల్లె
సీశమి శమితాఘవృత్తి నూనినదండ ముదుతరానంతవైఖరిఁ దనర్చెఁ
దనపరికరంబు లెల్ల ని ట్లనుపమాచ్యు
తప్రభావంబు లై మించఁ దా ధరిత్రి
నరుదె యోగీశ్వరేశ్వరుం డగుట యనఁగఁ
బొలుచుధన్య దత్తాత్రేయుఁ బొగడఁ దరమె. 49

మ. అను వొప్పం బరమాచలాత్మఘటితోద్యత్కుండలిన్యాస్తిచే
ఘనవంకాబ్ధి మథించి నిత్యతరయోగశ్రీనితాంతోపగూ
హనరోమాంచసమంచితాంగుఁ డగుదత్తాత్రేయనారాయణుం
డనవద్యామృతసారము న్నిబుధలోకాధీనముం జేయుఁడే. 50

— షష్ఠ్యంతములు. —

క. ఏతాదృశభవ్యచరితున, కాతారకనిత్యనిజశుభాచరితునకుఁ
శ్రీతనయాధూతనయా, [1]పాతనయాపితభవర్షిపరిచరితునకుఁ. 51

క. అస్మత్కులదేవత కన,ఘస్మరఘస్మరవిరించిఘటితచటుశ్లో
ఘాస్మృగున కస్మయపర, మస్మృతి[2]గోచరునకును నమత్ఖచరునకుఁ. 52

---

1. చ-పాతనయాభితభవర్షి ; ట-పాతనయాపీతవర్షి, 2. చ-రోచనునకును

[1]క. సద్యోజితతాపత్రయ, సద్యోజిత[2]భద్రమననచాతుర్యనకున్
ఃద్యోతితవిద్యోచిత, హృద్యోదితబోధితార్యహితచర్యనకున్. 53

క. మావూరపురకృతవసతి క, సీహానుతోన్నతికి నఖిలనిర్జరశుభసం
దోహదవరదోహదవగ, దోహదయాశిశిరమతికి ధుతసంస్కృతికిన్. 54

క. తత్తాదృశవిస్తాభృశ, కృత్తాదృశరాగయోగికృతచిత్తమహో
దాత్తమతిధ్యేయునకును, దత్తాత్రేయునకు నాశ్రితవిధేయునకున్. 55

వ. [3]అంకితంబుగా నాయొనర్పంబూనినచంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధం బునకుం బ్రారంభం బెట్టి దనిన. 56

—* ద్వారకాపురవర్ణనము *—

మ. సిరికిం బట్టయి యెప్పు ద్వారవతి యక్షీణాబ్జరాగోజ్జ్వల
ద్వరణాధిష్ఠితహీరకేసరికరద్వంద్వప్రభిన్నాభసిం
ధురనిర్యన్నవమౌక్తికచ్ఛలసుమస్తోమంబులం గేతనో
త్కరము ల్నారెకు సాఁచి విష్ణుపద ముద్యల్లీలఁ బూజించుచున్. 57

మ. పరిఖావారిధి కూఁతు లైనసిరి కబ్జాతంపుటిం ట్లొక్కెడ
న్నిరియు న్మోహ్మ్చ నొకప్పు డంచు మది వానిం జాల నిందించి సు
స్థిరతం బన్నిన సంతతోన్నిషిత మౌ చెందమ్మిచందమ్మునం
బరఁగుం బంగరుకోట వీటఁ బయికొమ్మల్ ప్రేకు లై మించఁగన్. 58

క. ప్రోల న్మత్స్యవ్యూగొమ్మల, చా లింపగు నమ్మృగపూరసంగతపరిఖా
వాలయుతకర్బురాహిత, సాలంబునఁ జెడనినట్లు జనియించె ననన్. 59

మ. వరణేంద్రోపలకాంతిశర్వరి నిజస్వర్ణంబు లెల్లం బయో
ధరముల్ మ్రుచ్చిలి మారుతత్వరఁ జనం దత్తేయవారాశి గో
పురకేతుచ్ఛలన న్మహోర్మికరంబుల్ సాఁచి వేయఁ గళ
త్కరకాదంతము లై భజించు నవి యుద్యన్నీరదాఖ్యానమున్. 60

క. నరవరమణిహర్మ్యవిభా, కరబంధురకనకవరణకైతవజాగ్ర
త్పరిధియుతమధ్యతలమై, పరిఖాపుష్కరము తేటపడు నవ్వీటన్. 61

ఉ. ఆపురి నిండువెన్నెలల నగ్రవిధూపలసంభవాంబుధా
రాపటలచ్ఛలామరతరంగిణి ఖేయపయోధిఁ గూడరాఁ

---

1. ఈపద్యమును దీనికింపిపద్యమును ట-లోలేవు. 2. చ-మననభద్ర. 3. ట-సమర్పితంబుగా.

ప్రాపుగ గచ్చునిచ్చెనలు వన్నినకైవడి గోపురావళుల్
కైవువహించె మెట్టుపలకల్వలె వాకిళు లుల్లసిల్లఁగన్. 62

ఉ. సారెకుసారెకుఁ గపిసందుల నప్పరి సొచ్చి యేగువాఁ
డైన రజనీకళత్రుఁడు తదగ్రతలస్థితరక్షివర్ణమున్
జేరి మెయిన్ సికాగుటుతు చేకొనఁబోలును గాకయున్నచో
బేసనవెన్నవంటిశశిబింబమున న్నెఱి[1]కందు దోఁచునే. 63

చ. కురుఁజులు సారె లచ్చమణికుట్టిమభాగము లింద్లు మధ్యగో
పురము పణంబుగా నిడినభూదిసువర్ణము[2]గాఁ జతుర్దిశా
సరసిజనేత్ర లర్థిఁ జవుసారెల నాడఁగ నుత్కటాక్షసం
చరణము మీఱఁ బూ న్నగడసాల యనం జవువీథి చెల్వగున్. 64

చ. అలుగక దంపతు ల్గదిసి యర్ధసతీశ్వరుపెక్కుమూర్తు లై
యలరఁగఁ జూచి యాత్మవిశిఖావళు లొక్కెడ జైత్రకార్ముకం
బు లొకకడ న్మరుఁడు వెఱవ్రూని కలంగుచుఁ బాఱివై చె నా
నలరులు నిక్షుదండములు నప్పరవీథుల నొప్ప నెప్పుడున్. 65

ఉ. సోరణగండ్లవెంట వెలజోటులు వీథులయెప్పుఁ జూచునో
య్యారపుఁజూపు లింపెసఁగు హార్మ్యపతాకలు రాయిడింప బృం
దారకదీర్ఘి కాంబుజవనంబులు పంపిన దూతు సెప్పఁగాఁ
గోరి పురాబ్జగేహకడకుం బఱతెంచునళివ్రజం బనన్. 66

మ. రయగచ్ఛత్కమలాప్తఘోటకఖురాగ్రత్పుణ్ణకేళీహార
ణ్మయసౌధాగ్రగళత్పరాగములు గస్పట్టుం బురీనీరజా
లయ యత్యున్నతసంపద న్నురపురీలక్ష్మిం దుటారించి తా
జయముం గాంచిన మెచ్చి బ్రహ్మ కనకస్నానంబు గావించె నాఁ. 67

చ. తళతళ మించు మాడువులఁ దాచినవజ్రపుఁజెక్కడంపుఁగీ
ల్గలజలయంత్రహేమమయకాండను లింద్రునిపీటఁ బొల్చు, మే
డలు నురసౌధము ల్గలిచి ఢాకగ నచ్చట గెల్పుఁగంబము
ల్నిలిపినరీతిఁ బై కెగయు నీరు యశోవిభవంబుఁ జూపఁగన్. 68

చ. చక్కనిమింట నేగునెఱిచందురుజింక నవేందుకాంతవుం
జక్కటిఁ[4] దోఁచు రత్నమయసౌధములందుఁ గిరీటిపచ్చకా

---

1. చ - ట - కప్పు. 2. ఇక్కడనుండి "దానముగల్గి"యను పద్యమువఱకు క-లో లేదు.
3. బూనఁగడసాలె 4 ట-నున్న.

మొక్కలడాలుపేరిససిమొత్తము నిచ్చలుఁ జొచ్చి మేఁతకై
ద్రొక్కుచునటంచుఁ బందిచొరఁదోలెఁ బురేందిర నాఁగ రాకలన్. 69

ఉ. ఆనినవేడ్క సారసవనౌఘవివర్ధనకృత్కటాగ్రసం
దానితనిర్మలామృతము నాకుల కిచ్చుచు నాత్మవల్లభుం
డైనకళాధినాయకునియట్ల మెలంగుఁ బురద్విజాళి రా
జానుమతంబు ధర్మ మనునర్థము డెందమునం దలంచుచున్. 70

చ. పురినరపాలనందనులభూరిభుజాభుజగాసిధారచే
నరిధరణీధవుల్ నిహతులై తనబింబముఁ దూతిపోవఁగాఁ
దొరఁగినక్రొత్తనెత్తురులఁ దోఁగి సరోరుహిణీమనోహరుం
డరుణత పూని కాదె చరమాంబుధిఁ గ్రుంకెడు మాటివాటికిన్. 71

చ. వెలయుఁ గిరాటకోటి గృహవీథుల మేటికిరీటిపచ్చరా
మళిగలకంబముల్ శుభరమారమణీయసమూగమంబునం
బొలుపుగ నిడ్డరంభ లన బోదెకుఁ గట్టినరత్నగుచ్ఛముల్
గెలలుగ నగ్రసంఘటితకేతనముల్ చిగురాకులై తగన్. 72

చ. అలవికి మీఱఁ బండి పురిహాలికవర్యులు వైచి కొల్చుతి
ప్పలతుదధాన్యము లెఱులనఁ బర్వువిభావసుహేతిఁ జిట్లి క్రకే
వలఁ జెదరు న్వసుంధర నవగ్రహదోషహతాద్విరామముం
డెలుపఁగఁ జాలి సారె నలుదిక్కుల రాలునుడుప్రజం బనన్. 73

చ. తెలియక యావిమానములఁ దెచ్చి యమానము లంచు నెల్లరుం
బలుకుదు రింతెకా కవి సమానములై మహిమాఁద నెచ్చట
న్నిలఁగుట గాన మంచు నిజనేమిరవార్భటిఁ జాటిచెప్పుచు
న్వలదభిజాతకేతుభుజవల్లరు లెత్తుఁ బురీశతాంగముల్. 74

ఉ. ఆనగరంబుకోట యిడునప్పుడు లోపలఁ జిక్కఁ బోవఁగా
లేనిఘనౌఘము ల్కరటిలీలఁ జరింపఁగఁబోలుఁ గానిచో
దానముగల్గి పుష్కరము దాల్చి ఘనాఘనతావిజృంభణం
బూని ప్రభిన్నపద్మకసముజ్జ్వలభావమున న్వసించునే. 75

ఉ. ఆశుగతాగ్రహం బెనయు నమ్ములుఁ దెమ్మెరలుఁ స్వవేగవీ
థ్యాశుగతాగ్రహంబు లయి హత్తి నిజోభయపార్శ్వవర్తితా

కౌశలిఁ జామరగ్రహణకర్మములూన జనాత్మ లన్భతా
వేశమునం దముం బొగడ వీటిహరుల్ నెఱపు [1]న్నుధారలన్. 76

చ. అరుణుఁడు సైంహికేయునకు నల్క మణీమయఖేటకాకృతిం
గరముల వాల నుగ్రతరఖడ్గమిషంబునఁ బట్టి తెచ్చి యా
సరసిజబంధుశౌత్రవుని సారెకు నప్పరిమేటిజోదు ల
య్యిరువురఁ బంతమొప్పఁ గలయింతురు దండకుఁ [2]బూంచి సాములన్. 77

సీ. ఒకప్రొద్దుబిగిగూడియుండుచక్రములెంతయొకవంకఁబొగడొందుశకులియెంత
యొకవేళఁగాంతిచే నొప్పువిద్రుమమెంత యొకమూలఁదగుకుందవికర మెంత
యొకపూఁటనివసించునుమసమూహంబెంతయొకచాయఁదీపించుముకుర మెంత
యొకతటి*సిరిగూడనొదవినసుధ యెంత యొక†పక్షమడరుచంద్రకళ యెంత
గరిమ వీరల గుబ్బలు కన్ను లధర
ములు రదంబులు నఖములుఁ దళుకుఁజెక్కు-
లలఁతినగవులు[3]మొగములుఁ దలఁచునెడల
ననఁగ వెలయుదు రచటిపణ్యాబ్జముఖులు. 78

సీ. లలితప్రవాళజాలపయోనిధానముల్ ధారిణీమృగమదద్రవరచనలు
నవ్యపతంగమండలనభస్థలములు రోదసీసురభి[4]ధూపోదయములు
నంవలచ్చపలాళిజలదనందోహంబు లలఘుపురాబ్జగేహకచములు
చలదుదగ్రపలాశజాలతమిస్రముల్ హరిదేణనేత్రాసితాంశుకములు
కలితసుమధూళిసుమధూళి[5]వలయమాయ
నికటఘటమానపవమానకరసుకర
చలితఘనసారఘనసారసహితమహిమఁ
దనరు నవ్వీట వాసనావనులు వనులు. 79

సీ. తావులు లేకున్నఁ దతరత్నశృంగచయంబులో లేమాపు లరయు నెట్లు
మ్రోఁతలు లేకున్న ముగ్ధోదుకాంతమార్గములలో సెలయేళ్లు గనుట యెట్లు
చలువలు లేకున్న శాతమన్యవమణిస్థలులలోఁ గొలఁకులఁ దెలియు నెట్లు
మలయుట ల్లేకున్న మరకతోన్నతశిలాప్రతతిలో ననఁటు లేర్పఱుచు నెట్లు
జనము లన గొజ్జఁగుల[6]జాతి చఱులదమికి
దొనలఁగ్రేళ్లుబ్బి కోనలఁదూఁటి జంత్ర

---

1. క-చ-నువాలముక్ 2. ట-జూచి *క-గిరిగూడ. †క-ట-యాళన 3. చ-ట-మోములు 4. ధూపోదయ 5. ట-పలయవలయ. 6 చ-జాఁది, ట-జూచి.

ముల నిగిడి తుంపురుల్ చల్లు ప్రూవునీటఁ
దనరువలిగొండ లనఁ గేళిధరము లచట. 80

ఉ. పచ్చనిరాజనంపుమడిపజ్జ బలాకలు చుట్టు నుండఁగా
నచ్చపుఁజెందొవ ల్వెలయు నాపురలక్ష్మికి భూతధాత్రి దా
నచ్చులపేరిహస్తముల నంచులముత్తెము లుంచి యెత్తుకొం
బచ్చలపల్లెరంబునమమం దగునారతిదీవెలో యనఁ. 81

సీ. తనసమీరణవృత్తి తథ్యంబు గావింప గణికావశీకారగరిమఁ బూని
తనగంధవహరూఢి తథ్యంబు గావింప నలసయానప్రౌఢి నలవరించి
తనజగత్ప్రీణత తథ్యంబు గావింప జనుల కామోదంబు సవదరించి
తనపృషద్వాహాఖ్య తథ్యంబు గావింపఁ జలువ లంతఁతకు సంతరించి
తనమరున్నామకంబు తథ్యం బొనర్ప, నసమసాయక [1]సాయకాత్యంతశాంత
విగ్రహులమోఁదనవపుష్పవృష్టిగురిసి, యాపురంబునమెలఁగు [2]మందానిలంబు.

క. ఆనగర మేలు [3]దానవ, మానవతీకుచకురంగమదమకరీసం
తానతిరోధానవిధా, మానితతరవారి శౌరి మహిమోన్నతుఁ డైన. 83

క. ఆవనమాలికిఁ బట్టపు, దేవేరులు గలరు మదవతీమణు లెనమం
డ్రావెలఁదులలో మెఱుఁగుం, దీవెలవలెఁ దనరు రుక్మిణీసత్యలకున్. 84

గీ. శౌరి మిక్కిలి చనవిచ్చి సంతరించు, సవతు లందఱు లోఁగి యిచ్చక మొనర్ప
రందురుక్మిణి గనియె ముకుందుకరుణఁ, జెఱకువిలుకాని నురలు జేజేలువెట్ట. 85

ఉ. [4]ఇక్కఁగ ముద్దగంబు నుతియింపఁగ బంధులు గారవింపఁగాఁ
జక్కనిముద్దులూని నెఱిజాణని తెక్కమెఱుంగుఁబచ్చఁబా
పక్కెరతేజి నెక్కు [5]నవపంచశరుం గని భోజకన్య యు
మ్మక్కయనంగఁ జాలు విభవాతిశయంబున విఱ్ఱివీఁగుచున్ 86

ఉ. ఆచెలిఁ జూచిచూచి కడుపారఁగ ముద్దులపట్టిఁ గానఁగా
నోచనియింతిజన్మము గనుంగొన [7]రత్త యటంచు సత్యభా
మాచపలాయతాక్షి పలుమాఱును దాఁ దను దూఱుకొంచుఁ జిం
తాచలచిత్త యై యదవద న్మదిఁ గుంచుచు [8]నుండ నత్తఱిన్.

---

1. (సంగరా), 2 ట-ముందానిలుండు. 3. క-దుర్మదమానవతీ 4. చ-ఇక్కరణిం
జగంబు 5. ట-నజభవ్యతరు చ-రతిభవ్యతరు. 6. చ-ట-వీఁగఁగన్. 7. ట-బింత
8. చ-నుండునయ్యెడన్.

—* శ్రీకృష్ణుఁడు సత్యభామాసౌధమున కేగుట. *—

క. ఒకనాఁడు నందకులనం,దకుఁ డాసత్యావధూటిధామంబున నా
హ్నికకృత్యంబులు దీరిచి,యకలంకామోదమానసాంభోరుహుఁ డై. 88

సీ. ఒకకొంత యొరఁగినసికమీఁది ముడివువ్వు కెత్తులదొరయుఁదాయెత్తులఁజుట్టి
పన్నీటిచినుకులఁ బద నైననికరంపుఁగస్తూరి వరతిలకంబుఁ దీర్చి
గంబూర మించి కదంబంబు చేసినపలుచనికుంకుమకలప మలఁది
చెక్కుటద్దములపైఁ జికిలివెన్నెలసోన లొలికెడుకట్టాణియొంట్లు దాల్చి
మెఱుఁగుఁజంద్రిక[1]గోణముచెఱఁగుడాలు
వలిపె[2]వలెవాటునుప్పటివెలికిఁ గ్రమ్మ
మినుకురవకెంపుఁబావలు మెట్టి యొక్క
యతివ కైదండ యొసఁగ నొయ్యార మెసఁగ. 89

చ. పవడపునిల్వోఁగంబములపై నెలకొన్నపసిండిబోదెలం
జివురుచుకెంపుడా ల్మదనచేతులఁ దార్చినవేల్పురాచక్రా
నవరనికేలుఁదామరలచాయలు సోరణగండ్ల ధూపపుం
బొవలుగమించుకేళిగృహముం బ్రమదంబున డాసి యచ్చటన్. 90

చ. అలఁతిగ నంటినం బొలుచునారజపుఁజగజంతరీరొదల్
గులుకుమెఱుంగుఁగెంపుతటిగోళ్లనమర్చిననాగవాసపుం
గొలుకుల జాళువాగొఁబుసుగోళ్లఁ దగులొక్కని వ్రేలుపచ్చటా
చిలుకలతూఁగుమంచమున శ్రీరమణుండు వసించునత్తటిన్. 91

చ. చికిలికిటిపచ్చరపిచెక్కడపుంబని కీలుఁజిల్కతో
రక మగుపైఁడియాసుపదరంబున నుంచినపండుటాకులి
చ్చకపుటొయారము లెల్వేలయ సత్య కరంబునఁ బూని వేడ్క నా
కొకమడు పొయ్య నిచ్చుచు మృదూక్తుల ని ట్లనియె న్మురారికిన్. 92

సీ. పినపినయపరంజిబిరుదులయడపంబు గట్టఁ బొండ్యఁడుమాకాంతతనయ
కళ గలపచ్చకంకణములకాళాంజి దాల్పఁ గోసలమహీధవసుమారి
చకచక మించువజ్రంపుటీనెలకుంచె వీవఁ గర్ణాటభూవిభుతనూజ
తళతళ వెలుఁగురేవెలుఁగుఛాసునుగిండి.పూన మాళవధరాజానిపుత్రి

---

1. ట-గోణాము. 2. చ-దుప్పటివలెవాటు.

యఖిలవైభవములమించినట్టినాకు, వాంఛిత మొకండులేదైన [1]వలయుఁదెలుప
విన్నవింపఁగఁ [2]దగినట్టిచిన్న దొక్క–, మనవి గల దాలకింపుము మనుజనాథ.

క. అని పలికి తెప్పతుదల, న్ననుసిగ్గు దొలంకఁ దనుఁ గనుంగొనుసత్యా
వనితతలఁ పెట్టేఁగి చూడ్కు–ల, ననుపమ వాంఛితము లొదవ హరి కరుణించెన్.

క. జలజాతాక్షికి నంతట, నెల మసలెం జన్ను మొనల నీలిమ దోఁచెం
దెలు పెసఁగె మేనఁ గోర్కు–లు, దలఁకయ్యె న్నిదురమిగులఁదావలమయ్యెన్.

క. నవలావణ్యాకర మగు, నవలానెన్నడుము బల్సె నడ జడనయ్యెన్
లవలీపల్లవలీలల, నవలీల జయించెఁ జెక్కు– లవదాతరుచిన్.

96

ఉ. నిద్దపుసన్న నెన్నడుము నింగి పరిస్ఫుటవృత్తిఁ బూనె లే
నిద్దుర [3]పైకొనందొణఁగె నిర్మలలోచనవారిజాతముల్
గద్దఱిచన్నుజక్కు–వ మొగంబులఁ గప్పు దొలంకనాగె న
మ్మ్రుద్దియ చంద్రభాను నవమోహనసంపద మేనఁ దాల్పఁగాన్.

97

గీ. అంతరస్థితరాజహంసాగ్ర్యకాంతి, గాంతమానస ముత్కలికలు వహింప
[4]నార పద్మిని సరసాంతరంగసంసి, సరణి కాందోళనము గల్గె నరుధుమెఱయ.

గీ. చంద్రభానూదయము సమాసన్నమైనఁ
బ్రాచిఁగనుపట్టుకాంతివైభవ మనంగఁ
జంద్రభానూదయము సమాసన్న [5]మైనఁ
బడఁతి మొగమునఁ గనుపట్టెఁ బాండిమంబు.

99

[6]శా. లోకప్రస్తుతచంద్రభానుకలితాలోకాత్మనాథానురా
గైకప్రౌఢిమఁ జంద్రభానుకమనీయాలోకసంపన్న యా
నాకళ్యాణికి సత్యకున్నరియె నిర్వ్యాజైకచంద్రప్రభా
సాకల్యంబును బూనలే కెసఁగునాశర్వాణియు న్వాణియున్.

100

మ. ఒకనాఁ డంతట యాదవేంద్రుహృదయం బుబ్బంగ సౌభాగ్యసూ
చకనిర్వ్యాకృతిఁ శుభ్రగ్రహము లుచ్చస్థంబు లై భానుచెం
తకుఁ బోకుండెడుసన్మహూర్తమున నాతన్వంగి గాంచె న్నుతు
న్నుకుమారు న్నురలోకదుంచుభిరవస్ఫూర్తుల్ విజృంభింపఁగన్.

101

మ. కమలాధీశ్వరుఁ డంత గర్గమునియుక్తప్రక్రియన్ జాతక
ర్మము గావింపఁగ నాత్మసూతి కఖిలప్రహ్లాదకాక్షిణధా

---

1. చ-స్వామికిపుడు. 2. చ-ట.తగినది 3. చ.ట-గైకొనం 4. ట-ఓరపరపద్మినీరసనాంత రంగ, చ-ఓరపురపద్మిని. 5. చ-ట-మగుట 6 ఈపద్యము ట-లో లేదు.

మముకల్పిం దగఁ జంద్రభానుశుభనామం బుంచె ధాత్రీనుతో
త్తము పుత్రప్రియబంధువర్గహృదయోత్సాహంబు దీపింపఁగన్. 102

క. తలయంటి జలకమార్చి కలకంఠీమణులు నుదుటఁ గాటుక సడి పొ
త్తులలోన నుంచి కూరిమి, చెలఁగఁగ నానాఁటఁ బ్రోదిసేయుచుఁ బెనుచన్.

ఉ. భూరమణాత్మజుండు నుసుఁబొత్తులలోఁ దలయెత్తి యూఁచుచున్
బోరగిలంగ నేర్చెఁ బువుఁబోఁడులు జోలలు వాడ వీనులం
జేరుప నేర్చె నన్నొసలిచెక్కడపుంబసి రావిరేక చే
సారెఁ దెమల్పనేర్చెఁ గనుసన్నల నవ్వఁగ నేర్చె నల్లనన్. 104

[1]చ. పొలఁతులు మోవి గుల్కఁ గనుబొమ్మల సిక్కులు దోఁపఁ జూత్కృతుల్
చలిపి యదల్చిన న్నగు నెలం జెయిసన్నలఁ బిల్వఁ దొట్లపైఁ
గాలఁదిగఁ ద్రేలురత్నమయగుచ్ఛముఁ దప్పక చూచు నక్కనం
గలవులిగోరు లాల దోలఁక న్వదనంబున నుంచు నెంతయున్. 105

శా. కేలం బట్టినకెంపుటాగోలుసులం గిండిచ్చలోనోజదో
ర్మూలచ్ఛాయలు కుందసంపురివగుంపు చిల్లంప ప్రాలు స్వా
లాలిత్యంబున సిద్ధహాస్యసుమఁ బొట్లంబెట్టి జోకొట్టుచున్
లాలోలాలి యటంచు నూఁపుదురు జోలల్పాడి లీలావతుల్. 106

[2]మ. అలసక్రోనితఁ బోయ్యనోయ్యఁ గమనీయావ్యాజవాగ్వైఖరుల్
చిలుకన్నేర్చె ధరాప్రసాదమునై చెన్నొందుపాదాంకిసి
ర్మాంలీలం దగఁ జంద్రభానుఁడు చరింపన్నేర్చె సద్వర్ణితో
జ్జ్వలవృత్తిం గళలెల్ల నేర్చె విధుసంజ్ఞుండు సౌమ్యస్థితిన్. 107

శా. నానాఁటం బురియక్క సంగముల నందింపై యురఃపీఠి వి
ష్ణ్వానం జేతులఁ గండెముల్ దిరుగలో నూహించె శృంగారలీ
లానందంబుల మానసంబు నడనౌద్యోగంబు దీపించెఁ గ
న్గోసల్ వింతలు[3]పూని రాసుతునకు న్మామాఁగుఁ బ్రాయంబునన్. 108

మ. కలుకుంజంద్రికపూనుమాలుకోనచుంగు ల్దారం బంగారుచి
ల్కలగోణాముచెఱంగు మించుకటిసేలాదుప్పటిం గట్టి పొం

---

1 2. ట-లో లేవు 3. చ-ట గోరి

గళుకున్నాజపుఁగీలు చేసకపణిం గన్పట్టి నారామపీ
థులలోఁ దాళము వూని యాకొమరుఁ డాప్తు ల్వెంటరాఁ దివ్మసున్.
[1]చ. ఉడిగపువారు చే సగతు లూనుఁచుఁ బజ్జలఁ జేరి పాద పా
వడియలెరా గెనాంగదలెస్వామి యహో జతనయ్య యంచు నెం
బడిఁ బలుమాఱు నెచ్చరిక వల్కఁచుఁ గుల్కఁచు రా హుషాయిత
త్తడి దుమికించుచుం జను నతండు వయూళి హాయాళి గొల్వఁగా. 110
క. తనకూర్మిసఖుఁడు సాత్యకి,తనయుం డగువిజయుఁ డోలుఁ దగఁగూడి జగ
ద్వినుతుఁ డతఁడట్లు మాధవు, నెనసినమగరాంకు[2]వగిది నింపొందుతఱిన్.
సీ. సర్వాంగీముఖమార్గ సంచారియగువాఁడుతన ప్రజల్ దనివొందఁ దలచువాఁడు
భూదారవిఖ్యాతి భూషితుండగువాఁడుహితునియక్కఱ యిచ్చునై యెసఁగువాఁడు
బలిగర్వసర్వస్వభంజనుండగువాఁడు పూర్ణదప్పని గూఢిఁబొల్చువాఁడు
ధర్మాభివర్ధనతత్పరుండగు వాఁడు వరుపీటిసిరు లేఁబఱిపువాఁడు
వినుతసర్వజ్ఞ తాసూత్రదినెలయువాఁడు, హరిదువాళింప నేర్పరియైనవాఁడు
దనులోకాభిభూతి సంతతజీవిభూతి,నని యేలుచు నొకనాఁడహర్ముఖమున.
మ. పలుమాఱు న్నమిళా యిటఁచుఁ బలుదబ్బ ల్వానిఁ వేర్వేఱ ది
క్పలరాజన్యుల నెల్లఁ గంచుకులు వికాణింప సాత్రాజితీ
లలనాభర్త జగాహజారమున బాళ్యాసింహపీఠంబుపైఁ
గొలువుండెం గురుపాండుపప్రభులు కంకుర్వాణులై యుండఁగన్. 113

—♦ నారదాగమనము ♦—

సీ. స్వర్గాపవర్గము ల్వనవరించినబిళ్ళము వాఁగ మహితి యుంసముసఁ దవర
నమితితపోనిధానముఁ గాదుభుజగనాయకుఁడు నా యోగపట్టిక యెపంగఁ
దనుకాంతి వెడఁదిహస్తమున వాలినసిశానేత నా స్ఫటికకుండిక చెలంగఁ
గంజవిభాంఘ్రిఁ జెంగట డాయుతేజ్లు వా నలకేల సలినాక్షినలయ మమర
నారదుఁడు గానఁ జెవఁగొన్న నవ్యచంచ,లాలతిలకైవసి జటాకలాప మెసఁగ
నపుడు దివినుండి యుట్టిపడ్డట్లు వచ్చె,దివిజరుంయమి హారిసభావనముఁకు.
క ఈతీతి సరుగుదెంచిన,నారదునకు నెదురుగాఁగ నడతెంచి నమ
స్కారి మొనరించి యుచితా,చారంబుల నతిథిపూజ సలుపుచు నంతన్.

---

1. ట-లో నీపద్యము లేదు. 2. చ-కరణి 3. చ-వర్ణన 4. చ-పీఠంబు
నన్ 5. చ-పాండవాధిపులు. ట. పాండవాదికులు.

సీ. స్వర్ణమయపీఠమున ముసీశ్వరునినుచి, యతసయనుమతిఁ దానున్నాసనమును
నధివసించి కృతాంజలి యై మురారి, ప్రబలజలధరధీ[1]రవాక్పటిమఁ బలికె
సీ పహానిమార్తాండనీమహాతివాదవిచేవ మామకపంకసమ్మర్ద మడఁచె
యతశక్ర నీమకళ్యాణధామప్రసంగతి సుధర్మానా ప్తిఁ గఱపె నాకు
ప్రతిలోకచంద్ర నీరాక మద్వీక్షణోత్సలముల కానోదములు ఘటించె
ముసిసార్వభౌమ నీఘనహా స్తలాలనం బసమదానసమృద్ధి నొసఁగె నాకుఁ
భారి కాంక్షి.హర్యక్ష నీభాసమాన, గుణసమున్నతి యున్నతకుంభినీశ
గర్వాపహ్వాసణఘురీణుఁగా నొనర్చె, [2]నన్ను భవదీయవైభవం బెన్నఁదరమె.
క. అన విని నారదుఁ డిట్లను, వసజోదర నీవు[3] నొరుని వైఖరి నీచో
ప్పున నన్ను వినుతిసేయం, జనునే సినుఁ బొగడఁ గమలసంభవువశమే. 118
గీ. అఖిలసంయమివరులు బ్రహ్మర్షిసురులు, ప్రస్తుతింపఁగ వసుమతీభార ముడుప
యాదవాన్వయమునఁ బుట్టినట్టినీవు, మాఁదలంచిన నారమాపతివి గావె. 119
[4]మ. స్తనపానం బొనరించుచో శిశువునోజం బూతనాస్త్రీరజో
వసకీలాలవిషంబు లొక్కఁ డెయిగి దుర్వారస్థితి న్నీవు గ్రో
లిన నేకార్ణవిబోధకంబు లయి పొల్చెం గాదె తత్పీరజీ
వసకీలాలవిషంబు లన్నదము లవ్యాజప్రభావోదయా. 120
మ. సురలోకేంద్రనియుక్తకల్పజలదస్తోమంబు లొక్కుమ్మడిం
గుయ్యఁ ధేనులఁ బ్రోవ నెత్తువపు డాగోవర్ధనోద్ధర్తరా
ధర మింపొందదె నీభుజార్గళమునఁ ధారాధరప్రక్రియఁ
[5]హరి నీవెప్పుడు నాదివర్ణము గుఖ్యాతిం గటాక్షించుటఁ. 121
ఉ. క్రుంగినకాళియోరగము [6]చూఁకటివేరు భుజార్గళంబు లు
త్తుంగతరప్రకాండములు మోరపునవ్వులు పూలు నర్తనా
సంగచలచ్ఛిరోజములు షట్పదసంక్తులుగా సుభద్రులీ
లం గమలాక్ష కోరనఘలంబు లొసంగవె [7]యెట్టివారికిఁ. 122
[8]క. ఏపట్టునఁ గువలయపీ డాపహృతి యొనర్తు ననుచు యదువంశమునఁ
దీపించియుఁ గువలయపీ. డాపహృతి యొనర్చి జెల్లునయ్య మురారీ 123

---

1 ఖ-ట-వాక్పణితి. 2. ట-నన్న. 3. నమునివైఖరిలెస్స. 4. ఇదియు దీనిక్రిందిపద్యమును-టలోలేవు. 5. క. హరినీ వెప్పుడునాదివర్ణ గుయఖ్యాతిఁ 6. ఖ. కొమ్మనీదు. 7. చ. ట. శత్పిరియాళికిఁ 8. ట-లో నీపద్యము లేదు.

క. అని విన్నవించి యతఁ డో, జనార్దనా యిప్పు డేను సవసవగా నే
ర్చినపాటి యొక్క గీతము, వినిపించెద నంచుఁ జేతి[1]వీణె చెలంగన్. 124

క. సరిగమపధనిసమాఖ్య, స్వరసందర్భంబు మెఱయ నా రెలమీఁదం
గరమిడి గమకము లేర్పడ, మొరయించుచుఁ గొన్నిగీతములు పలికింపన్.

సీ. ఒకలేమ యతనికి నుద్ది లేదని యిచ్చకరము నా మను పొందుకడకుసాఁచె
గేయ మాఁ గాదన్న గెలుపఁగొంగిచ్చెనాఁ బావడయొక యింతిబయలొసంగె
నువిద యొక్క తె మెచ్చి యొసఁగూ నెనాఁ జామరంబెత్తి నంచ నేరకవసించెఁ
బరులవిద్యలు బరాబరిసేయు తెఱఁగు నా సుదతియొక్క తె మోడ్పుసురటివిసరె
నిట్టుకొలువుననున్న పూర్ణేందుముఖులు, సమహితాశ్చర్యపరవశస్వాంత లైరి
హరియుఁ గన్నుల చెవులుగా నాలకించె, నాతపోధను సుమహతీరవామృతంబు.

శా. జోరా మీటు బళీరె కంపిత మహా యాందోళితన్యాప్తియో
హోరే మూర్ఛన బాపురే శ్రుతులు మే లుల్లాసితప్రౌఢి మ
ఝ్ఝారే లీనము చాఁగురే స్ఫురితముల్ శాబాసు ధా లంచు న
త్యారూఢప్రమదోన్నతి న్మురహరుం డాలించి వర్ణించుచున్. 127

గీ. హృద్యతరతద్విపంచికావాద్యవిద్య, [2]నభ్యసింప మనఃకుతూహలము పూని
తనదు చెంగట [3]నలరువైదర్భికూర్మి, సుతుని సత్యా[4]తనూభవుఁ జూపి పలికె.

క. ఓవాచంయమి కొన్నాళ్లీవిక్కడ నధివసించి యీబాలకులం
దావకశిష్యులుగా దయఁ, బ్రోవు మన స్మితసరోజమున నగవొలుకన్.

శా. అంగీకార మొనర్చి [5]మౌనివరహర్యక్షుండు వా రిర్వురన్
సంగీతాభ్యసనైకతత్పరులఁ జెంతం జేరఁగాఁ బిల్చి త
న్మాంగళ్యాచరణం బొనర్చి కవవీణ ల్గూర్చి కౌతూహలో
త్తుంగప్రౌఢి నుపక్రమించె శుభదప్రఖ్యాతలగ్నంబునన్. 130

సీ. సప్తస్వరములమూర్ఛనలు తప్పకయుండ కఱుతుపట్టుటకునై కొన్నినాళ్ళు
నూళాదితాళము ల్సొగియ న్నలంకారగుంఫం [6]బొనఁగూర్పఁ గొన్నినాళ్ళు
వాగ్గేయకారవిరచితగీతంబులు [7]గుక్కపట్టుటకునై కొన్నినాళ్ళు
గౌళనాటవరాళికాముఖ్యరాగము లొక్కదిలేక పలికింపఁ గొన్నినాళ్ళు

---

1 చ. ట, వీణెవుచెలఁగన్ 2 చ. ట అభ్యసింపఁ గుతూహలమాత్మఁ బూని. 3. చ. ట. నడరు. 4. చ.ట. తనూజుని 5. చ-ట యామునికులాధ్యక్షుండు 6. ట. బొనరింప. 7 చ-ట గొంకులేక పఠింపఁ గొన్నినాళ్లు.

వన్నె యప్రబంధములు మీఁటఁ గొన్ని నాళ్ళు
[1]గౌరి గాయంబు లొనరింపఁ గొన్ని నాళ్ళు
గాఁగ వారల కాజగ రాగతపసి
నిరుపమ ప్రపంచికాప్రౌఢి నేర్పె[2]నపుడు 131

శా. ఆలేఖ్యవతి మున్ను రుక్మిణికి సత్యాత్మన్వికం బాలకై
కైలాటంబులు నా నొనర్చుట మొదల్గా నెక్కడన్ జాతర
జ్వాలాశాంతి యొనర్ప కుక్షి మిగుల న్నంతప్పఁడై యప్పుడు
బ్బాలుర్ దత్సుతులౌట నెమ్మనమున న్భావించి సోత్కంఠుఁడై. 132

ఉ. ఆహారినాను లిద్దఱు మహామతిమంతులు గాన సంతసో
త్సాహముతోడ నొండొరులచందము మెచ్చక వల్లకీకళా
దోహలులై చెలంగఁ గని తోడనె వారికి వాదు వెట్టఁగా
నూహ యొనర్చి యందు మఱి నొక్కనిఁ గైకొని వీణ నేర్పుచున్. 133

— నారదుని పక్షపాతము —

గీ. అకటుకు గూటిపఱచి గయ్యాళితపసి, యెంత్రప్రియములు సెప్పిన నియ్యకొనక
చంద్రభానుని పేరన్న సైప కట్లు, పక్షపాతంబు మీఱి నుపేక్ష సేసె. 134

సీ. సారెలు బెళకనఁ జక్కఁజేయు మటన్న సిబెవత్తు నిలుమని వదికి నేగుఁ
దంత్రు లూడినయవి తగఁ గట్టి యిమ్మన్న జపవేళ యనుచు నిశ్చలతనొందు
శ్రుతులెల్ల డిగ్గినచోఁ గూర్చి యిమ్మన్న దేవపూజావిధి దీర్చవలను
నాలాపరక్తికి మేళవింపు మటన్న ధ్యానవేళ యొకింత తాళు మనుచు
నుఱియు నేమాట యడిగిన మమత లేక, చెంగిచెంగి చరించు నాచేష్టలెల్ల
హాసవను పక్షపాతంబుగా నెఱింగి, చంద్రభానుఁ డసూయావిచారుఁ డగుచు.

క. ఒకనాఁ డామునిసాగర, సికతాస్థలి నొంటి జపము సేయఁగఁ దనలోఁ
దుకతుకఁ దాళఁగలేక చ, టికి సత్యాత్మజుఁడు చని నోడివెను మృదూక్తిన్.

శా. అయ్యా నీవు లతాంతనాయకునిపట్టి వల్లకీనాగ్యముల్
నెయ్యంబు ప్రమదంబు నేసుపడ నిర్నిద్రస్థితిం దెల్పిన
స్సయ్యాటంబుల నిద్రపుచ్చితి సహాస్యం బేమియుం దెల్పవే
దయ్యా యేనపకారినే తెలుపరాదా నాకు నాచందముల్. 137

1. ఈచరణము క-లో లేదు. 2 చ-ట నేర్పె నేర్పి. 3 చ-ట నిర్నిద్రుండనై తెల్పి.

సీ ఎమట్టఁ బిమ్మట నైన నెప్పుడేనియు భక్తి సేయునే నన్నింతి సేయునేల
యేయెడ నీ వానతిచ్చినదాస్యంబు సేయనే నన్నింత సేయునేల
[1]నిత్యకృత్యంబుగా నీపాదసంసేవ సేయునే నన్నింతి సేయునేల
కలనైన నీమూర్తిఁ గనుగొన్న వినయంబు సేయనే నన్నింత సేయునేల
భావవాక్కాయకర్మము ల్నీవశంబు. సేయునే నివు నన్నింత సేయునేల
సవతిబిడ్డల కిల్లు మన్నారముఁ బెంచి.చిన్న యొనరింప నింత సేసితివిగాక.

క. అని యిట్లు పలుకుపలుకు, ల్వసి తనయత్నంబు కడుఁగలించె ననుచు న
మ్మునిఁ యలరి రిత్తబొమముడి.గొని యప్పుడు తెచ్చికోలుకోపముఁ గొడన్.

మ. తగు నయ్యా నను నిట్లు పల్కఁటకు సత్యానందనా నీవుము
న్నుగ నీపేణియు మీఁటి యీశ్రుతులసంధు ల్గూర్చి యీశుద్ధసా
ళగభేదంబు లెఱింగి యీసకలమేళప్రాప్తము 2వ్వెర్చియుం
టిగదా పెక్కఁలు పల్కనేల బళిరే నీశిష్యతల్ చేకుఱెన్. 140

[3]మ. మరుఁ డెంతేసియుఁ దెల్విసం దెలియు నీమార్గంబు నీఁదంకె మా
సరవిఁ బొమ్మున నప్పుగట్టుకొని యీసాయంప్రభాతంబు ని
ద్దురయుం గూడును మాని తెల్వినను నీదుబ్ధి యిట్లయ్యె నెం
తురె మానేరమి గాఁగ నిట్టి వకటా ధూర్తస్వభావంబునన్. 141

క. తగ నెఱుఁగలేక యిటువలెఁ, దెగువరి పై పలుక నీకె తీరెనో కుసుమా
శుగునకును నీకు నిపుడీ, జగడంబులు సేయఁగా నిచట నిల్చితినే 142

సీ చెల్లఁబో నీచేతివల్లకీగత్నదండమా దాల్వ యోగదండంబె మాకు
[4]నయ్యయో నీచేతియుసమవిపంచికగవిసెన ల్కాపాయముఁ బె మాకు
నక్కట నీచేతియలపరివాదనీ[5]తంత్రీలతలు జిన్నిదముఁ బె మాకఁ
గటకటా నీచేతికప్పవీణియుకాయ సలిలపూరితకమండలుఁ నె మాకు
బాపురే నీకు విద్య నేర్పంగ పలసి, పడినపా ట్లెల్ల నుగ్రతపంబె మాకు
హరిహరీ నిన్ను నిట్టిదుష్టాత్మఁ డౌట, నెఱుఁగలేనైతి విదువు మిదేడగొడవ.

క. ఆనలినాక్షుఁడు నేర్పము, గానమ్మని ప్రేయము చెప్పగా[6]బాలుఁడుగా
పోసమ్మని యే సించుకుఁ, బూనినఫల మచ్చోఁ జూలుఁ బోపొ మ్మునినర్.144

---

1. చ.లో నీచరణమునాల్గవదిగా నున్న ది ట-లో నీచరణమునకుపమాయు 'పోరామిచెడకుండ గారాముతో భక్తిసేయనే నన్నింతసేయునేల'అని క్కలదు. 2 చ. చూచియుం 3. క-లో నీపద్యము లేదు. 4. ట. నయ్యాో. 5 చ-తంత్రిక ల్పులుజన్నిదముఁ బె 6 ట. మొకమోటఁ.

ఉ. ఆయదురాజసూనుఁ డెదురాఁడగ సుల్కుచు విన్నఁబాటుతో
నాయెడ నుండఁగా నళికి యల్లన నై జనివాసనీసుకుర్
డాయఁగ వచ్చి యాత్మనికటస్థితుఁ బాణిసఖాగ్రిగన్యు నై
నేయతనూజుఁ గాంచి మది నిండిన నెవ్వగతోడ నిట్లనున్. 145

ఉ. లోకమునందు నోవిజయలోల కటా యిటువంటిదిట్టవ
ర్గాకి[1] మునీశ్వరు న్వాదకళంటెవు యే నిపు డేఁ గానము
న్నా కొకయింత తెల్పు మనిన [2]న్మును జేసినపక్షపాతముం
గాక పొకాలు మంచుఁ గలఁకం బలికెం బనిలేనిపాటకున్. 146

మ. అరయ న్స్వారోచుఁ దానె బ్రహ్మకొడుకే హంకారము ల్గాక తుం
బురు విశ్వావసు శంబళాశ్వతరు లుద్భూతప్రభావోన్నతు
ల్పరికింపం దనుఁ బోలలేరె యిఁక నేలా యీవితాజ్ఞోప్తి యే
వెరనైనం గని కాంతు సిందొంకరిచే వీణాప్రవీణత్వమున్. 147

క. అని సాత్యకితనయుఁడుఁ దా,నును దుంబురువలన నఖిలనుతవీణావా
దనవిద్య నభ్యసింపం, జనుటకు మార్గంబు[3] వెదకుసమయమునందున్ 148

సీ. కాసారతిప్తోర్మికానారపరిఖిన్నసారసం బున్నాళినాళసంబు
భానుజ్వాలనోగ్రభానుజ్వాలవార్త్తకువలయం బాస్లానకువలయంబు
ఘనసారసౌరభఘనసారరతవల్లవీజనం బుద్భ్రాంతిజనంబు
వారణాసైంధవారణక్షుభితసీరాశయం బలసనీరాశయంబు
పాటలలతాంజమంజరీపాటలంబు, దారుణాధరాపరాగసదారుణంబు
ధూమలలితాటవీవహ్నిధూమలంబు, దగ్రతపనాతపము మించె నాతపంబు.

[4]చ. పుడమి మహోగ్రతాపమునఁ బొక్కఁగఁ బాదము లూఁది త్రొక్కఁగా
జడియుచు భానుఁ డేఁగ దివసంబులు దీర్ఘము లయ్యె నర్థితో
నడరె మరీచికాచయము లయ్యనునార్త్రికహింపలేక వే
యమగులకు న్మకుంగు లెరయన్ దినలక్ష్మి యొనర్చెనో యనన్, 150

[5]క. బీరెండల జలజంతులు, దారిన యాందోళరుతు తహాతహచే ని
ట్టూరుపు పుచ్చెనన సెగం, బేరినప్రత్యగ్రిశాసమీరము విసరెన్. 151

1 ట. తపస్వియు న్వాదకి. 2 క. ట. న్మునిచేసిన. 3. చ, ట. నరయు
4 5. ట-లో నీపద్యములు లేవు.

క మిటమిటనికటికియొండం. [1]బటపటపటఁ బగిలి పాయపడినవెదురులం
బుట మెగయుచు ముత్తియముల్పిటిలినగతి నాడె శాల్మలీతూలంబుల్. 152

[2]చ. అనలుఁడు రే లినప్రముద యైనప్రభం [3]గెడగూడి యుండి వే
గ నతఁడు దారుణాశుగముఖంబుల వేఁడిమిచూప భీతిచేఁ
గనలుచు ధూమదామమిషఁ గైశికము ల్చెదరంగఁ గానకుం
జనియె ననం దనర్చెఁ దరుసంధులఁ దావపావకశికీలముల్. 153

చ. సవితృమయూఖము ల్మెఱలసందులఁ దూఱుట యొప్పె దేహసం
భవ మగునట్టిడప్పి యడఁచన్ ధరఁ గల్గుమహానదీనదాం
బువు నెడఁ గ్రోలియుం దనివిఁబొందక భానుఁడు ధారిణీతలం
బవిసిచి భోగవత్యుదక మానఁ గరంబులు సాఁచెనో యనన్. 154

[4]మ. తరణిగ్రాహము తాపహేతి ఫణిపూత్కారార్చిఁ గాంతారదు
స్తారవైశ్వానరకీలఁ దప్తపథికశ్వాసాగ్నిన ర్కాంశువి
స్ఫురణం గ్రూరతపంబు సైఁచి యచలాంభోజాక్షి వాత్యావిసృ
త్వరధూళీపరిపాటి విష్ణుపద[5]పద్మం బొందె నందంబుగన్. 155

చ. వికచముఖాబ్జము ల్పొనుగల వేణులు దూలఁగ నూర్పుకాంచిహాం
సకవితతు ల్డొలంగ రవిబారి నజీవనవై తరంగిణీ
ముకురకుచాల లెలెడ సముద్గతతాపము నొందఁ గ్రమ్మఘ
ర్మకణికలో యనంగఁ జెలమ ల్దగు నధ్వగకల్పితంబులై. 1.6

మ. ఘనతాపంబున జంతువు ల్పొగులు మేఘశ్రేణి [5]తే కెందును
జనునే పినమునాస్తి యంచు విధి తత్సామగ్రిఁ గల్పించె నాఁ
దనరుల్ దాహమునం బొగ ల్వ్యజనబృందవ్యాప్తి వాతూలముల్
మనుజాంగంబుల ఘర్మతోయము లివామ్మశ్రేణికం దేజముల్ 157

శా. ఆవాప్తాసిలముల్ పంక్తిభమణావిశ్వాప్రపౌషీ సద్మార్గము
ధ్యావాసంబులు గాంచుట న్దెలిసి యీశ్వాప్తిస్మసహ్యోపవం
శావిర్భూతవిచిత్రభవ్యపవనుం దావిద్య సాధింపఁగా
నావేశించినరీతి నుందపనమూనాంకూరముల్ ద్రిమ్మరుల్. 1;8

1. చ పటపటమని 2 ప-లో లేదు. 3 చ. జతగూడి 4. 154, 155, 156, 157, 159, 160 పద్యములు ట-లో లేవు 5. చ గా కేమిటన్.

క. ధారాగారప్రతిమా, కారార్పితయంత్రవారికణములు దనరెం
బేరెండ నచేతనులన, నీరములను జెమటజడి కురియుచందాన్. 159

సీ. అతికాల సెగ సోకి చుఱుకనఁగాఁ జెట్లబడి క్రోవ నడిచిరి పథికు లెల్ల
బలుదప్పిచే నాలుకలు వెల్వడఁగఁజూచి దగదొట్టి వడియుంజె మృగము లెల్లఁ
బొదలలోఁ దలఁ దూర్చి యొదిఁగి సారెకు శీకరములుచీఁ దెడుసింధురమ్ము లెల్లఁ
దరుకోటరములలో సురిఁగి కన్నులమోడ్చి తలనిక్క రవిఁజూచెఁబులుఁగు లెల్ల
నుప్పరము లేచుకెంధూళిచప్పరములఁ
బాటలవిభావిభాసితాంబరము మెఱయ
నురిదిబలుగాడ్పు వేఁడిగిట్టూర్పు లొలయ
శ్రాంతలై యుండి రధ్వగు లక్కాంత లెల్ల. 160

ఉ. చక్కెరచింతపం డొడిని సందిట నేలకిచ్చద్ది మూళ్ళపైఁ
జెక్కినకానుగాకు వలచే జలకుండిక వీజనంబు వే
ఱొక్కకరంబునందుఁ బదయుగ్మమునం బిగివాళ్లు గల్గి న
ల్దిక్కుల నధ్వగు ల్బడలి త్రిమ్మరి రట్టెకడిందియెండలన్. 161

చ. పరఁటులపేరిపెన్బడియపట్టుల నీరము లుంచి యచ్చటం
దరుణులపేరిదీమములు దార్చి తదీక్షణరాజిపేరిపే
రురులు ఘటించి పాంథమృగయూథము లోపఱుపం దలంచి క్రో
ధ్వీరివిలుబోయ తావుకొను వేటపొలంబు లగున బ్రపావళుల్. 162

చ. ఇరుగడఁ జిమ్ముధూమపటయిం దొలఁకం బువ్వునీరు పచ్చక
ప్పరమును మేళవించి మెయిఁ బూసి చలద్వ్యజనానిలచ్ఛటల్
నెరయుఁగఁ గేళికృత్రిమధునీతటులం గలవట్టివేరుచ
ప్పరములఁ బవ్వళించి నరపాలురు నిద్దురఁ జెందిరయ్యెడన్. 163

శా. ఆవేళ న్మురవైరినందనుఁడు శైత్యాకాంక్ష నంభోధివే
లావిస్తీర్ణలవంగికాలవలికైలామాగ్ధవీకాయమా
నావాసాంగణసైకతస్థలములం దాలోలకల్లోలడో
లావిశ్రాంతమతిన్ శోరజనితోల్లాసాప్తి నుండెన్ బ్రహిన్. 164

మ. ప్రణతాభవ్యవిదార దానకనకారజ్యత్పరీవార వా
రణసంరక్ష్యవతార తారధరధ్యోప్రౌఢిమాధార ధా

రణవన్మానససార సారససుహృద్రమ్యోజ్జ్వలాకార కా
రణపూనోక్తివిహార హారహారవిభాజిదవ్యశ్రోవైభవా. 165

క. దహరాభితరాజితచి,ద్గ్రీహరాజ హరాజనుత జరాజసనరుబా
రహిత యజరహితయతిజను,రహితల్ప యనల్పధృతిజితాబహిరహితా.166

పృథ్వీ. సదాశయ నదాశయాంబురుహానంస్ఫురత్తుండికా
మదచ్యుతిమదచ్యుతశ్రుతిశమప్రసన్నాత్మకా
పదానతపదాసతత్పర యపారబోధోర్మికా
ముదాత్తసముదాత్తసత్త్వగుణ ముక్తికన్యాభికా. 167

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్రచంద్ర చరణారవిందవందనసమాసాదిత
సర్గసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్యప్రణీతం బై
నచంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

చంద్ర భానుచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమావరనగరోన్నత, భూమీధరశిఖరనిలయ భూరిసుగుణ లలా
మ్మీమహనీయాభ్యుదయ సు, ధామధురకథాభిధేయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున.

సీ. చిలు కంపపొదికిఁ దార్చిననెమ్మిపుఁజల్లి చేనెక్కి డినచేగ సెలసువిల్లు
గట్టిగా దట్టిగాఁ గట్టినవులితోలుఁ గుడివంక దోఁపినకుఱుచపిడెముఁ
[1]బేరెదఁ జేర్చినపికిలివ్రావులచేరుఁ గుడిసంది గురిగింజకుట్టుదండ
జుంజుఱుసికవిూఁదఁ జుట్టినతలముల్లు దట్టిలోపల నటఁపెట్టుచుట్ట
కోరవిూనలువిడిగ్రుచ్లుగునుకునడువు, బెదరుఁజూపులుఁగతిమేనఁగదురుకంపు
వలుదయోరచ్చులునగల్గివచ్చెనెఱుకు పాళెగాఁడొక్కఁడాచంద్రభానుకడకు.

గీ. వచ్చి సాష్టాంగ మొనరించి తెచ్చినట్టి, కానికలు గ్రమ్మాలనిల్పి దాగలుగనిలిచి
సారె నవి యెల్ల వేర్వేఱఁ బేరుగ్రుచ్చి, ఘనఘటాఘుర్ఘురధ్వానగరిమఁ బలికె.

సీ. ఈవచ్చిబదనిక లేపాటి నూపినఁ దఱుముసింగం బైన వెఱచి పోవు
నీపీలిగతికోల లేపాటి కాఁడిన గడమ్ములైనను జూఁపకట్టు గుఁలు
సీపాఁవతలకెంపు లేపాటి గన్నను గబ్బిబెబ్బులి యైనఁ గళవళించు
నీపెద్దవిలుగ్రమోఁత లేపాటి విన్ననుఁ రొప్పకోలం బైనఁ దప్పనుఱుకు
దేవ యీతకుఁ వానిలో నేవిపేరు, గ్రుచ్చినను జాలుఁజనుఁగలగుండువడుచు
గండభేరుండవాహారిగనయశరభ, ఖడ్గములు నాఁగఁ గలుగుమెకంబు లెల్ల.

శా. సామీ దేవరపేరు సెప్పికొని యీసంద్రంపుఁ బెన్గోనలో
గీముల్ గైకొని చుట్టపక్కములతోఁ గీ డెన్నఁడు న్లేక మూ
భూమిం గల్గినవేఁటతోడఁ గడుపు ల్బ్బారింతు మింతేనియుం
బూమె ల్మామదిలో నెఱుంగక దినంబుల్ ద్రోతు మిచ్ఛాగతిన్. 6

క. దేవరకు వేఁట వేడుక, గావలసిన నిపుడ రమ్ము కానలఁ దఱిచై
యేవఁకఁ జూచినను దగఁ, బోవఁగలే కాడనాడఁ బొరలుమెకంబుల్. 7

---

1. ట, ఫిరిదండఁజేర్చిన.

[1]ఉ. ఏమని చెప్పవచ్చు జగతీశ్వర యీశ్వరుఁడే యెఱుంగు న
య్యామనిఁ బంటచేల [2]డిగి హావళినేయు మహామహీజముల్
భీమనిశాతదంష్ట్రికల బిట్టగలించుచు నేకలంబు లా
హా మనవచ్చునే యవి మహారభటిన్ సెలకొట్టి రొప్పినన్ 8

క. మిలమిలనిగోళ్లఁ జిలుపలు,గులగులలుఁగ గొట్టునచటిక్రోల్పులు గవిం
బొలవొలయ నెఱిఁగి యెఱుకులు,పులిపులియన్నపుడకవిసిపులిపులినేయున్.

ఉ. త్రెళ్లవు వాఁడిడొంకెనలఁ దీటవు చిల్కలకోరికోలలన్
డొల్లవు బల్లకోలల ముష్టుగవు మేటికటారిపోటులం
జెల్లవు చీప్పకత్తుల నశింపవు వ్రేకవు బాకుతాకులన్
భల్లము లచ్చటన్ హృదయభల్లము లై తగు భిల్లకోటికిన్. 10

[3]క. తటివి పయి నంటుకుక్కలఁ,గటిచు న్వేఁడఁ దిరిగి యెముకుగవిసినకుండే
ళ్లటిముటి నే మని చెప్పుదు,నటి నెటియలనూఱునాఱు నెలవై యుండున్.

గీ. చేత డేగఁబట్టి సెలకట్టె గైకొని,ప్రొద్దపోక పొలముఁ జోయెనేని
దినము వలసినన్ని తేవచ్చుఁ బులుఁగుల,వానితఱచుఁ జెప్ప వశమె నాకు.

సీ. మోటుదప్పకయుండ మూఁకనిల్పినఁజాలుఁబలుతీవియ లెయురు ల్పన్నఁగలవు
తెరువులఁ గుక్కల నిరవుకొల్పినఁ జాలు నెఱులె యోదంబులై నిలుపఁగలవు
జెంతల దీము లుంచినఁ జాలు సుడిగాలి నెగయుదుమ్ములె తెర లెత్తఁగలవు
మొనసి మూఱిమ్ము లొడ్డినఁ జాలు నెండమావ్రలెపోతనీరులై మలయఁగలవు
చో పిడినఁ జాలుఁగార్చిసోఁకికనలి,మిగులుకోయ్యలై వసులయి మించఁగలవు
నీవు వచ్చినఁ జాలు ధాత్రీవరేంద్ర, వేఱ తనుదానె వేఁటఁ గావింపఁగలదు.

—చంద్రభానుఁడు వేఁటకేగుట—

క. అన వాని నరిదియొసఁగుల,ననిపి గృహంబునకు వచ్చి హరికి మృగయపై
ననురక్తిఁ దెలిపి యాతన్,యనుమతిఁబ్రియసఖునిఁ గూడి యధికోత్కంఠన్.

సీ. సవరని కెంబట్టుచల్లడంబు ధరించి గట్టిగాఁ [4]బై సూపుదట్టి గట్టి
సరిగెక్రొంబనికందుసాలెయంగియఁ బూని చలువచెంగావిపచ్చడము గప్పి
జిలిబిలిజల్లుపచ్చలక్రోఁగులు వహించి కమ్మఁగస్తురిఁ దిలకమ్ము దీర్చి
కుడివంకఁ బవడింపుఁబిడివంకి సవరించి యఱుతఁ గెంపులతాళి యలవరించి

---

1. ఈపద్యము ట-లో లేదు. 2. చఁబడియూఁగి 3. ఇది ట-లో లేదు 4. క-బై నపుదట్టి.

బెళుకుడాల్ జాళువావాఁతవేరొజంవుఁ
దళుకువన్నెకుళాయి యూదల నమర్చి
వేత్రధరహోంకృతు లెలర్వ విజయశంఖ
వితతులు సెలంగ సదనంబు వెడలుటయును. 15

1సీ. అడుగంటఁద్రొక్కినయహితప్రతాపకీలముల నాఁ బసిఁడిలాళములుమెఱయ
జవభీతనిజమృగసంరక్షణకుఁ బూన మొందిన శశి యన నందె సెలఁగ
మహనీయుగళదేవమణిపార్శ్వఘటితముక్తాపాళి యన గవ్వదండ దనర.
ఘనతార్క్ష్యకాదష్టకవికాహినిర్మోకఖండంబు లన ఫేనకణిక లొలుకఁ
బట్టుపల్లంబుఁ గేడెంబుఁ బట్టియంబుఁ,దరకసంబును సింగిణి సిరిమితఱిటు
జిగిదొలఁకులేవ పాలాసి మొగసరియును,బూని సాహిణియొకక త్తలూనిఁదెచ్చె.

గీ. తెచ్చినఁ దదీయముఖసముత్థితనితాంత,భద్రసూచకహేషకఁబ్రమద మంది
ఫణిహారతురంగసుతుఁడుసాహిణులు సారె,2ధీరెయనిపఁ స్తరింపఁగఁ దెజినెక్కి.

క. అపు డెత్తినవబర్హా,త్తపత్ర మవతంసబింబితంబుగ సత్యా
ధిపతనయుఁడు బాల్యాక,ల్పపరిస్ఫురితాత్మగుణవిలాసముఁ దాల్చెన్. 18

గీ. త్రోపుత్రోపాడియతనికుర్వీపతనయు, లెలమిఁగత్తులతోఁ జేతులెత్తిమ్రొక్కఁ
బసిఁడిపరుఁజులు కోటీరపటలిఁబోలెఁ,దత్పితాపంబుశిరములఁదాల్చిరనఁగ.

గీ. సకలసేవలు గొల్వ నాచంద్రభానుఁ,డిట్లు వేఁటకుఁ జనుదేర నెఱిఁగి పురము
నలుగడలనంతవెడలిరినల్లప్రజలు,గాఢమృగయూమహోత్సాహకలకలమున.

చ. వలలు నురుల్ సిడుల్ పిసులు వంకరదుడ్డులు పందిపోట్లు దీ
ములు గొరక లైరల్ జిగురుమోకులు బోనులుఁ గాలియుర్లుఁ 3బో
గులు మిడివిండ్లు 4బండగులుఁ గొమ్మ్రలుఁ బాదులు వల్లెతాళ్లుఁ జ
వ్వలతడికెల్ ధరించి యిరువంకలఁ జేరిరి కొంద ఱుద్ధతిన్. 21

గీ. కొమ్మటురులుఁ గాలిగుండములు చిలుమోర,లఱుతగవ్వదండ లలఁతిగంట
లమర సారెఁ బెదవు లల్లార్చి గురగుర,మనుచు వేఁటయిట్టు లరుగుదెంచె.

చ. వెనుకరూమాలు లాసముల ప్రేలెముకొంచెపుఁజల్దిచిక్కము
ల్పనుపయి కావిబొట్లుఁ బదిలంబుగఁ గట్టినదట్లు రొండ్లఁ జే

---

1. ఈ సీసము మొదలు ("కొమ్మటురు"లను పద్యమునకు ట-లో లేవు. 2. న-ధీరెయనుచు స్తరింపఁగ 3. చ-బొంగులు 4. చ-బందగులు

ద్విసతరిసిల్పు[1]దండలును జే నణుజు ల్గలజేగవేఁటరుల్
గునుకుచు రాజుమ్రోల సెలగోలలు నైకోని వచ్చి రుబ్బుసన్. 23

ఉ. జాతర పుట్టచెండు నెఱిజాణ గయూళి కరాళి దిట్ట చిం
బోతు తుపాకి జోగి సుకబోగి తుటారి తల్వారి మూరి సం
గాతి లకోరికోల యనఁగాఁ జనుకుక్కలఁ గేలఁ బూని య
త్యాతతశృంఖలాఘులఘులార్భటి మించఁగ వచ్చి యుద్ధతిన్. 24

సీ. బోటుమూటలుగావు పొదరొప్పసింగంపుఁగొదమనైననుగూలఁగ్రుమ్మఁగలము
వట్టిమూటలు గావు పుట్టకూటికిడాయు నెలుఁగునైనను బట్టినిలుపఁగలము
పెకుఁమూటలుగావు గ్రక్కునఁ బైకొన్నపులినైనఁ జేయిచ్చిపొడువఁగలము
రిత్తమూటలుగావు హత్తికొమ్మునఁ జిమ్ముకిటి నైనఁ జొరఁబాటి కెడపఁగలము
వదరుమూటలుగావు దేవరపొలానఁ, గలుగుపులుఁగులనన్నింటిఁబిలువఁగలము
చిత్తగింపుము మమ్మి సెలసువింట్లుఁ, బలుకగొడ్డంట్లుఁగలబోయపొఁజుగొలువ.

క. రయలటహపటహఢక్కా, జయకాహళ భేరిపణవశంఖహుముక్కా
భయదార్భటి దెసలద్రువం, బయనం బయి యేగి చంద్రభానుం [2]డంతన్.

సీ. ప్రబలగంధావేశభద్రభేదిమృగేశమస్రణకేసరమంజుమంజరితము
కుపితోగ్రచిత్రాంగఘోషభీతకరంగపటల[3]చారుకుమంగపంజరితము
ఘనఘనాఘనలీలగాఢకాంతిస్థూలకఠరశిలాజాలకుంజరితము
దంష్ట్రిదంష్ట్రాభోగదళితపృథ్వీభాగపృథువిచిత్రపరాగపింజరితము
చటులఝుంఝూప్రభంజనజపవికీర్ణ, [4]శాల్మలీకుజపుంజసంజాతతూల
[5]చక్రపలితపరీణాహసంజరితము, నైనవార్ధితటారణ్య మచటఁ గాంచె. 27

క. కాంచి యలయటవిఁ జొచ్చిన, చెంచులు మునుగలుగ నచటు సేరి నలుగడం
బొంచి వెలివెడలుకడ లూ, హించి మృగాఘముల నిగ్రహించుకడంకన్. 28

గీ. దుష్టమృగచయంబుఁ దూలించి వనసీమ, నాత్మవశము సేయనాటవికులు
చుట్టుతోరణంబు గట్టినచందాన, బ్రమద మొదవఁ బ్రోవువారి రపుడు. 29

క. తమగజముల నచ్చటిసిం, గము లారడిపెట్టు ననుచుఁ గలుషించి దిశా
సముదయము వనముఁ జుట్టిన, క్రమమునఁ దెర లడరె లుబ్ధకనిబద్ధము లై. 30

---

1. గుండులు. 2. చ-టు. ఎదుట. 3. క-ఛార 4. క-శాల్మలికుజాత 5. ఖ-చక్రపరిధిర పరిణాహ.

గీ. నలుగడల నెత్తుటేఱ్ఱతాటివలలు సెలఁగ, నపుడు పటుపటహోద్భటినదరిచుక్క-
వెండిచీలలు రాలఁ బైనుండి కిటికు,డాసినసరంధ్రగగనఖండము లనంగ 31

గీ. వనవరాహంబు లెదురుగా వని తలంచి,యాదికిటిపతిఁ బట్టుటకై కడంగి
తెరువు లెల్లెడఁ బలువుగఁ దీర్చిరనఁగ,రవ్వవేఁటరు లోదముల్ ద్రవ్విరపుడు.

వ. అత్తఱిఁ దండతండంబులై పండి రాలిన చింతపండు మెసవి నకతంబున మెండుకొనుకండక్రొవ్వులు దండిపేరెండలఁ గరంగి పడియఁ బడియపట్లకు వచ్చియచ్చటనీరు గానక ఘోరఘుర్ఘురధ్వానంబులు గర్జితంబులును నెత్తురు లొలుకుచు తత్తరంపుఁజూపులు దట్టిత్తులును నాస్యగళత్ఫేనఖండంబులు కరకలును గాఁ గఱకునెఱిమెఱుంగు దొరయునురవడి ధరియింపలేక ధరణివివరంబుఁ జొరఁబూను ఘనంబులగు ఘనాఘనంబులకరణి ఖనిత్రక్రూరపోత్రకోటికల వీటికలు వడినవంచుపెల్ల లెగనెత్తి యుల్లన నూరుచిలుపచిలుపకలఁకనీట నాలుకలు తడుపు[1]సూకరనికరంబులకు నావాసదేశంబులగు నెడ నలుదిక్కులఁ జట్టువలలు గట్ట నియమించియు మఱియు, దట్టంబుగాఁ బుట్టిన పొట్టచిచ్చుమట్టుపెట్టుటకునై పుట్టలకుఁ జేరి దట్టంబు లగుఖరనఖర ధట్టంబుల నఱట్లు త్రవ్వి నెఱసు లేఱు తెఱంగున నభంగఫూత్కారభీషణాభుజంగంబులఁ దివిచివైచి మధుచ్ఛత్రాకావిభక్తంబులగు తదీయభక్తంబులు బుగ్గలకు నగ్గలంబుగా మెసవి బుసకొట్టుచు నుసురుకొనుచున్నఁ గన్నుఁగానక నిజనిలయనికుంజవలయంబుల నిదురింపుతఱి సుసురుఁ దిసుగు సురకరువలిపరువులఁ దరువుల రవులు నెరగలిసెగలు దిగదిగఁ దగుల గగనమణికిరణములనిగనిగలు వెనుదగుల గవుల వెలువడు బెడిదంపుటెరుల గుంపులన మొల్లంబులై వెళ్లఁబాఱు భల్లూకతల్లజంబులు క్రీల్లుఱుకు దెసల వసులొడ్డ నియమించియు, మఱియు నుజ్జృంభితగండప్రదేశప్రవేశంబులును నుదారదంతవిశంకటంబులు నుచితరపాద ప్రకాండంబులు నున్నతవంశ దండంబులుం దనర దవదహనదందహ్యమానతాపంబుల కోర్వలేక పర్జన్యదేవతకు నాక్రోశించు గిరీశంబు లనఁ బ్రచండంబు లగునెండల మెండున బెండువడి తుండంబు లెత్తి ఘోషించుచు నీరాశ నీరాశయంబులకుం గ్రమ్ము[2]కొమ్ముటేనుఁగు పదువులు మొదలుపదవుల నోదంబులు ద్రవ్వ నియమించియు, సకలమృగపాళిణవా

---

1. చ-నేకచరానీకంబులకు. 2. కొమ్మేనుఁగని యన్నిప్రతులలోను.

తూలంబులఁ గ్రోలఁ దివురు విషమవిషవిస్ఫుటస్ఫటావంతంబు లన వాలం
బులు దూల నఖర్వగర్వోత్తరంగంబు లగుసరంగంబులపైఁ జెంగునదాఁటి
వడిఁగెడపి మెడల వెడలునుమకునెత్తురు కుత్తుకలబంటి గ్రోలి యఱగొని
గిరిదరులఁ దరలకయుండి మఱునాఁడు పేరాఁకట నేకటంబమచుఁ బబలత
మతమోగుణరేఖావిమిశ్రితోదారసశరీర వీరరసంబులచందంబున మురుబూం
దులయెఱచి కఱచి పఱచు భద్రాలసంఘాతంబులసంకేతంబులఁ గ్రూరమ్మ్మ
లగు మాఱుమ్మ్మ లునుప నియమించియు మఱియుఁ గారుపోతు కణఁతి మ
నుబోతు దుప్పి మొదలగు మృగంబులకుఁ దెనుఁగు లగునిరవ్వులఁ దత్తదుచిత
సాధనంబులు సవరింపంబంచియు, గాలి పరికించి యెగువదిక్కునకు నడిచి
యక్కడక్కడ మీటు గలపొదలచాటునఁ బోటరుల నెదురుపాటు గా
కుండ నిలిపి పార్శ్వంబుల జాగిలంబులతోడిమాగుటికుల నునిచి పటవాఢ
కాదివాద్యంబులు చఱపించియుఁ దుపాకి మొదఁగు నగ్నియంత్రంబులు
ముట్టించియుఁ జోపుడువెట్టించి తాను దగుపట్ల నుచితక్రమంబుల నాఖేట
కార్థసాధనసన్నద్ధుండై విజయలోలుఁ డెడఁగూడి సంచరించుచుండె నట్టి
యెడ. 33

శా. త్రస్తైణంబు పతద్వలీముఖము నృత్యత్ఖడ్గ మత్కాహితం
గ్రస్తక్రోడము శోకమానశశ మాక్రందన్మృగేంద్రంబు వి
స్రస్తద్వీపి పరాయుమానకరి నిర్భగ్నాహవిద్వేషి వ్యా
త్యస్తక్రోష్టృక ముద్భటిమద్గవయమై యకాననస్థూర్ణ్యఁగన్. 34

[1]సీ. జాగిలాలపసిండిసరిపెణ ల్నడలించి పట్టెడ ల్దుయుముడి గట్టువారుఁ
జాటునఁ గనుఁగొని మోటు తప్పకనిల్చి తెగనిండఁగా విండ్లు దిగుచువారుఁ
నదలించి బిరుదున నెదురేగి పందిపో ట్లుగ్గుటంబులచాయ నొడ్డువారుఁ
దెరలకు డాయ నిబ్బరపుబొబ్బల వేఱునత్తిచి యోదములకుఁ దఱుమువారు
[2]నగుచు నానావిధమృగప్రహారఘోర
సన్నహనసావధాను లై శబరభర్త

---

1. ఇదియు దీని తరువాయిపద్యమును క-లో లేవు. 2. చ-నగుచు నానావిధమృగవ్య వ్యసను లగుచు, విపినతల మెల్లఁ దామయై వెల్లివిఱిసి యొకనినొకఁ డీరుచు నోహటించి, యురుపరాక్రమోద్యుక్తులై మెరసి రఘుడు.

లధిప మముఁ జూడు మనుచు మహామృగవ్య
విపినతలు మెల్లఁ దామ యై వెలసి రపుడు. 35

సీ. పక్కునఁ జొరఁబాతి పాలచేఁగులు వట్టి బలిమిమ్మై జదికిలఁ బడఁగఁదిసుచు
దిగుచుచోఁ గ్రక్కునఁదిరిగి కొమ్మ్రోఁజిమ్మఁ దొలఁగియల్లంతనె నిలిచివదరు
వదరి పోవఁగనీక వచ్చి యడ్డము చేరి కెరలి [1]యల్లంతనె తెరువు గట్టుఁ
గట్టి యన్నియు మాలెగట్టిరొప్పకమున్నె కనుపులోఁజొరఁబడిచెదరఁద్రోలుఁ
ద్రోలిగుబ్బనవెనుకొనితోఁకఁగఱచుఁ,గఱచి వెనుద్రొక్కిపెడతలగంటిసేయుఁ
జేసియిటు లేకలఁబులఁజిక్కువఱచు,శబరులాకారయనఁగొన్నిజాగిలములు.

గీ. దట్టికొంగు మెడకుఁ జుట్టి మెల్లన పొద,చాఁటుబడిన తెచ్చి శబరుఁడొకఁడు
బయలురొప్పుపందిపైఁ గాటు మరిగిన,వేఁటకుక్క నంటపిడిచి పొడిచె. 37

క. వడి నెక్కిఁ డేకలము వెం,బడిఁ జనుచో వెనుకఁ గవిసి పైఁ బడినపులిం
బెడమురలి కెరలి తనమొల,పిడియమ్మునఁ గడుపు చించి పెళపెళ సార్చెన్

[2]సీ. జాతరశిఖిశిఖాజాతధూమంబులచాపున నల్లనిచాఱి లెసఁగఁ
గ్రోధద్రుమాగ్రసంరూఢపల్లవములచెలువున నిక్కినచెవులు దనర
సకలమృగానీకశాసనోద్ధత వేత్రవల్లికచందాన వాల మమర
నాస్యగహ్వరరసనాహీంద్రవిషలతాచ్ఛటలు నాఁ గఱికుమీసలు వడంక
నావులించుచుఁ గబ్బునకడరునీఁగ,మూఁకఁగమియుచు సెలవులునాకికొనుచు
భూరిభీకరభాంకృతు ల్వాదలఁగొన్ని,పొదలనడుచుకిఁ బెబ్బులిగదిసె[3]నొకటి.

క. ఆపులి నిజతురగదివ్య,క్షాపరత న్నిగుడ దానిఘనపరుషరుషా
చాపలతం దూపు భుజా,చాపలతం దొడిగి శౌరిసంభవ్యుఁ [4]డడిచెన్. 40

క. కూలమ్మున నొకఁడు సరి,తూలమ్మున ఖడ్గి నేసి కో యని యార్చెన్
వాలమ్మున నొకచమరీ,వాల మ్మటుఁజేసి యొకఁడు వడిఁ బొగడొందెన్. 41

గీ. కడిమిఁ గదియుకుక్కఁ బడఁగొట్టి యొకకిటి,మోటువెట్టి రొప్ప నోటినురువు
సెలవులందుఁ బొలిచెఁ దళుకుదంష్ట్రికలకు,సరవి నిడ్డబియదుజల్లులనఁగ. 42

గీ. ఒకఁడు పొదలుతూటి యుటికెడుకుందేటిఁ,గూడనేయ బల్లకోల దనరి
గలిమినుండి కృశతఁగడకేగె నిది యని,యలుకఁదఱుముచంద్రకళ యనంగ.

క. హరిసుతుఁ డొకహరిణముపై,హరి నడ్డమునూఁకి యేయ నాశుగ మధిక
త్వరఁ బటివఁజేసె దానిం,జరమాంగకమై నిజాఖ్య [5]సఫలతఁ బొందన్. 44

---

1. చ-యంతంతనె. 2. దీనిఁతోగ్రింది 4 పద్యములు ట-లో లేవు. 3. చ-నొకఁడు. 4. చ-నే
సెన్. 5. చ-సఫలముగాఁగన్.

[1]గీ. గాలివంక గాలు గని యీరములు చేరి,తారుగాగలెల్ల మూరుకొనుచుఁ
గాలుద్రవ్వియునికిఁగనికొమ్మటుదుములఁ,గఱచితిగిచెఁగొన్ని మొఱిసడములు.
గీ. యమునిగదనిడ్డలోహళిడ్డమువిధమునఁ,జేతఁదగుతోఁచిగానికిఁజెమటప్రాత
యెత్తుగా ముష్టి నమరించియొకఁడువైచెఁ,గట్టెఁబొదసోపివెలిచెపైగజ్జెగదల.
గీ. పొట్టిగుట్టులు గుట్టుగా [2]మట్టిమట్టి, గట్టిపట్టులు ముకుఱ్ఱనఁ గుట్టికుట్టి
యిట్టునట్టును కెట్టలఁ గొట్టికొట్టి,పట్టెఁ గుందేటి నపుడొక్క దిట్టలగుడు.
గీ. ఇట్లు తాము నిగ్రహించినమెకముల,నెల్లఁ దెచ్చి యెదుట నిడినఁ జూచి
చంద్రభానుఁ డపుడు చాల మెచ్చి పుళింద,వరుల కొసఁగె నుచితవస్తునమితి.
క. అట్టియెడఁ గఱకుమేనులఁ,బుట్టినబడలికలతోడ బోయలు వేఁటల్
మట్టుపటిచి యాచెంతల,పొట్టెము లగుపొదలఁ జేరిపొదలెడువేళ్ళన్. 49
సీ. కొందఱు మునుమున్ను గూలినమెకములఁ గాల్చేనికర్పింపఁ గడఁగి రపుడు
కొందఱు మనుబిళ్లఁ గోసి కుప్పలువైచి పాలు దప్పకయుండఁ బంచి రపుడు
కొందఱు బలునెల్లికొయ్య నింగలములు గల్పించి కఱకుట్లు గాల్చి రపుడు
కొందఱు తేఁకుటాకులఁ దొప్పగమిలోనఁ బస గలనంజుడు లైనవి రపుడు.
విపినతలమున నీరీతి వేఁటకాండ్రు
నుచితోత్సాహములు మించ శౌరినుతుఁడు
ధీవిఁ బురినుండి బోనపుట్టికలురా ని
జాప్తపరిజనయుతుఁ డయి యూరగించె. 50
చ. చలువలు చిందుకందువలఁ జంద్రశిలోపలసాంద్ర[1]వేదికఁ
జలజలఁ జాలుగా సెలలు జాఱునొకానొకకోనలోనఁ బా
టలపటుకోరకోదరవిటంకనటత్పవమానకంధుల్
చెలఁగెడునొక్కపూవుఁబొదఁ జేరి సుఖంబున నుండె నయ్యెడన్. 51

—చంద్రభానునికడకు సిద్ధుఁడువచ్చుట.—

సీ. ముడివీడుకుఱుచకెంజడలతో నిచ్చొందుకటిపట్టుకుచ్చలిగంతతోడ
వలచేతిజలకమండలువుతోఁ బేరెద నిట్టలం బగుయోగపట్టుతోడఁ
బెఱచేతి బెత్తముమురువుతోఁ గళమునఁ దాల్చినసింగినాదంబుతోడ
[4]మూలికె ల్లలకకపాలతో సందిటఁ గదియు కేదారకంకణముతోడ

---

1. ఇదియుఁ గ్రిందిపద్యమును క-లో లేవు. 2. చ-ముట్టిముట్టి 3. చ-ట-సీమలన్ 4. క-మాలికల్.

భసితచర్చికతో నిమ్మపటిచాయ,దొరయునెమ్మోముతోడ సిద్ధుం డొకండు
మిగులవేడుకఁ జెట్టున దిగినయట్టు,వచ్చె గొబ్బున నయ్యదువర్యకడకు. 52

గీ. వచ్చుటయుఁగాంచి యెదురేగి తెచ్చి యొక్క-
సితకరోపలసీమ నాసీనుఁ జేసి
యర్ఘ్యపాద్యాదిసత్క్రియ లాచరించి
యతిలలితవాక్యముల నేమ మరసి పలికె. 53

సీ. తటిమినారలు నిరంతరతమఃపటలంబు మస్తనంద్రప్రభామర్మనమున
యడఁచినారలుమహోదగ్రరజోరాశి విజ్ఞానధారాభివృష్టికతన
నాఁగినారలు సముద్యద్భావ్యయువలనంబు లీలమ్మెఁ గుండలి మేలుకొలిపి
తొలఁచినారలు తనూమిళితపంకచయంబు లనితరసాధ్యామృతౌఘమహిమ
గణుతికెక్కి తపస్ఫూర్తిఁ గాంచినార,లనఘతరశీలహంసు లీ రగుటఁజేసి
యట్టిమిముబోంట్ల వినుతినేయంగఁ దరమె,భవునికైనను బద్మసంభవుని కైన.

కి. భూచక్రభరణమదకృత,నీచతచేఁ జాల నెఱిగొనినమాదృశుల్ల
వాచంయమి మీరు కృపం,జూచినఁ గా కేల కలుగు శుభవైభవముల్.

1గీ. అనిన మందస్మితము కనుంగొనలఁ దొలఁక,సర్వసర్గసంహారసహనదక్ష
భావశాలికి నాసత్యభామసుతున,కనియె యతి మత్తకేసరిస్వనము మీఱ.

సీ. ప్రతిమానసాంభోజసతతవికాసశీలనవిచక్షణుఁ డైన్న నినుఁడు గాఁడె
యభ్యుపగతోత్తమోహంక్రియావిదారణసమర్థుం డైన్న రాజు గాఁడె
జటిలాపదహిగర్వసర్వస్వవిదళనధుర్యుఁ డైన్నఁగ నరేంద్రుండు గాఁడె
శమిరాజనిర్వ్యాజసౌఖ్యవాసవిధాయకుం డైన్న నచలేశ్వరుండు గాఁడె
యఖిలయతిమానసోత్తరాశావలంబ,ముఖ్యుఁ డైంచిన సార్వభౌముండుగాఁడె
కాన మముబోంట్ల నీవును గారవింప,వలయు ననవిని యదువంశవల్లభుండు.

సీ. సంయమివిమోకటాక్షమున నెచ్చో టతిసౌమ్యమై రమ్యమై గమ్య మయ్యె
మాని నీసంస్థానమహిమ నెచ్చో టస్తదైన్యమై మాన్యమై ధన్య మయ్యె
యతి నీపదాబ్జసంగతుల నెచ్చోటు సత్సేవ్యమై దివ్యమై భవ్య మయ్యె
ప్రతి నీమనఃప్రసన్నతల నెచ్చోటు వరేణ్యమై పుణ్యమై గణ్య మయ్యె

---

1. ఈ పద్యము పెక్కులు "జాంబవాగోణపుఁజెఱంగు" ఆనువానికి క-లో లేదు.

జటిలశేఖర నీకృపాసక్తి నెచటు,పాత్రమై చిత్రమై యఘుదాత్ర మయ్యె
నట్టినెలవులఁ గలవింత లానతిచ్చి,ననుఁ గృతార్థుని గాఁ జేయు మన నతండు.

ఉ. భూవర సర్వపుణ్యపురము ల్దిలకించుచుఁ గుండినంబునం
గేవలరూఢి నారదుని గెల్చినగద్దతఁ దుంబురుం గళా
కోవిదుఁ గాంచి యంచు నొకకొన్నిదినంబులు నిల్చి రంగధా
త్రీవిభుఁ గొల్వఁ భోవుచు సుధీజనసేవిత నిన్ను గాంచితిన్. 59

చ. అన హరినూనుఁ డద్భుతమునంది మునీంద్ర సుధాశనాధినా
థునినెఱమెచ్చుగాణ యగుతుంబురుఁ డిత్తఱిఁ గుండినంబునం
దనిశము నున్కి కేమికత మానతియి మ్మన సావధానత
న్వీను మని పల్కె సంయమి నవీనవచోరచనాచమత్కృతిన్. 60

మ. కలఁ డున్నిద్రజయప్రయాణపటిమాగ్రగ్రాహ్యవాహ్యాళికో
త్కళికాభంగతరంగసంఘపటురింఖావుంఖసంఘూతని
ర్దళితక్షోణిరజోవ్రజావిలసముద్రస్వర్ధునీవ్యక్తదో
ర్బలసన్నాహుఁడు రుక్మబాహుఁడు కుభృత్పర్జన్యవాహుం డిలన్. 61

క. అతనికి సుతుఁడును సుతయును,వితతయశుఁడు వీరసేనవిభుఁడుఁ గుముదినీ
సతియును గల రామకొరుఁడు,శతమఖముఖవినుతనిజభుజాబలుఁ డనఘా.

సీ. పుష్కరప్రౌఢిమ పొలఁతికేలన కాదు బెళుకునెన్నడుమునఁ గలిగియుండు
నబ్జవిభ్రమము తన్వంగిగ్రీవన కాదు కలికినెమ్మొగమునఁ గలిగియుండు
విషధరప్రఖ్యాతి వెలఁది వేణిన కాదు మెలఁతలేయారునఁ గలిగియుండుఁ
జక్రవిలాసంబు సతిగుబ్బలన కాదు ఘనజఘనంబునఁ గలిగియుండు
నలప్రవాళప్రభావంబు చెలియపాద,ములన కా దధరంబునఁ గలిగియుండు
ననుచు వినుతింపఁదనరునయ్యధిపుపుత్రి,దివ్యవనితావతారైకభవ్య గాన.

క. ఆరాజబింబవదన క,వారితసంగీతవైభవము నేర్పు సుధాం
థోరాజు వనిచె వీణా,సారస్యధురంధరాగ్రసరుఁ దుంబురునిన్. 64

గీ. అనిన విని మహోత్మ యారుక్మబాహుభూ,కాంతమణికి నెట్టు కన్య యయ్యె
నమరకాంత యిదిమహాద్భుతంబెఱిఁగింప,వేయటన్న సంయమీంద్రుఁడనియె.

వదరువట్టువహరివాణంబు గలమేటిబండికం డ్లేయూరిపారిబంట్లు
లిబ్బిరాచూలి నేలినచాన మొదలైనపడఁతుక లేయూరిపడుపుఁగొమ్మ

లెడకాఁవురమువానికుడియఁగుండమ్మి తేనియ యేయూరి తేటచెలమ
జేజేలకోరికల్ చేఁపెడిసిచ్చయామనిగిడ్డి యేయూరిమందపసర
[1]మిచ్చమానిక మేయూరిరచ్చతాయి
పెట్టెఱుఁగుమ్రాఁకు లేయూరిపెరటిచేట్టు
లట్టిసుర[2]పురి యేలుచునమరపతి మ
హోన్నతైశ్వర్యధుర్యుఁ డై యొక్క-నాఁడు. 66

చ. సిరులఁ దనర్చుదివ్యసభఁ జేరఁగవచ్చి పరాకు జియ్య యె
చ్చరిక యహో యటంచు సరసధ్వనితో నిరువంకలఁ బరా
బఱ లొనరించుచుం బసిఁడిబ్రద్దలవారలు దెల్ప వేలుపుఁ
దొర లిరుగేలుఖడ్గములతో మకుటంబుల నుంచి [3]కొల్వఁగ. 67

గీ. వచ్చి మించులు వెదచల్లునిచ్చమాని
కములగద్దియఁ గూర్చుండి యమరగురుఁడు
కవియుఁ బార్శ్వద్వయంబునఁ గదిసి బహుమాన
యస్థితులు దెల్ప నాలించునవసరమున. 68

సీ. సేనాని చిత్రవాజివిహారములఁ జేరె వలమాన హేతియై వహ్ని వచ్చెఁ
జండాంశుతనయుఁ డుద్దండవైఖరి డాసె ఘనతమస్స్ఫూర్తి డగ్గఱెఁ బలాశి
వాహినీశ్వరులతో వరుణుండుసను దెంచెబహువాసనలగంధవహుఁడుగదిసెఁ
జెంది మహారాజసేవ్యుఁ డై ధనపతి గౌరీశుఁ జేతెంచెఁ గళ దొలంక
వెండియును దక్కినయ శేషవిబుధవరులు,నిర్మి మేమ్రప్రభావసందీప్తి లగుచు
సరుగుదెంచిరి సకలలోకాధిరాజ్య,రమ్యవిభవాభిరాము నుత్రాముఁగొలువ.

సీ. బహులలక్షణానురూపప్రభావంబులఁ గనుపట్టుసుకవివాక్యములచేత
నరిదరకరమహిమాధ్యాయకంబు లై తనరెడుగురునిమంత్రములచేత
శాస్త్రాధికరణచర్చాభీతవిమతమై కొఱలునూతనబుధగోష్ఠిచేత
శ్రుతహితవర్ణవిస్ఫారణమాధురిఁ జాల సొగయువిద్యాధరస్తుతులచేత
నుబుసుపోవఁ బురందరుఁ డూర్వశీశ
శిప్రభాహారిణీశృతాచీతిలోత్త
మాప్రధానాప్సరోవధూమణులు గొలువ
నొనరి యెయ్దోలగరబయి యుంచునపుడు. 70

---

1 ట-ఇచ్చమానిక. 2. ట-పురమేలుచు 3. క్రొక్కఁగ.

గీ. చారుఁ డొకఁడు వేగ సముఖమ్మునకు వచ్చి,నమ్రుఁ డగుచు నాననమునఁ గేలు
దోయిచేర్చి యెరఁగు డాయంగఁ జని నిక్కి,విన్నవించె నేమొ విబుధపతికి.
క. ఆమాట కులికిపడి యే,మేమీ యని తెలియ నడిగి యించుకవడి నె
మ్మో మఱినంచిసశంకము,గా మరుదాచార్యనెమ్మొగముగనుఁగొనియెఁ.
క. కనుఁగొనఁ దత్కార్యము తన,మనమున నూహించి దివిజమంత్రి సుధాంథో
వనితామణు లుండఁగ నీ,యనుతాపముఁ జెందనేల యనురాధీశా. 73
సీ. బతిమాలఁజేయరే ప్రతిసృష్టి గల్పించి యడరువిశ్వామ్మితునంతవానిఁ
బనిబంద జేయరే పరమేష్ఠి నివ్వచే నతకరించిన కణ్వునంతవానిఁ
భాలుమాలింపరే పంచేంద్రియోద్వృత్తి నడిఁచిన శౌండిల్యునంతవానిఁ
గకూర్కర్తిపఱుపరే గాఢతపోరూఢుఁ డగుమందకర్ణజునంతవాని
నితఁ డనఁగ నెంత యెంతటియతులకైన
వేరువిత్తులు గారె యీవిపులనయన
లీవెలందులలో నొక్కయిగుసఁబోణి
ననుపు మనసమాస్త్రితోఁ గూర్చి యనిమిషేంద్ర. 74
చ. మఱిచితే నీవు తొల్లి పురమర్దనుచిచ్చునికంటివెచ్చఁ బెం
పతినమరుం దదీయకరుణామృతనూతనవర్షధారఁ గ్ర
మ్మటి మొలపించి మామకసమంచితమంత్రబలాప్తి సాంగుఁడై
పరఁగఁగఁ జేసి మానిజనవంచన కుంచుట యెల్ల వాసవా. 75
క. అనుగురునివాక్యములు విని,యనిమిషపతి వనుప వేత్రహస్తుఁ డొకఁడు వే
చని యఖలంబును దెలుఁపఁగ,వనధిసూతాతనయుఁ దధికవైఖరితోడన్.
సీ. వలెవాటు వైచినవలిపెదుప్పటి పసపంటి బంగరుప్రాత నతకరింప
నొరగుఁజంద్రికయెంటిపొరగుడ్డ కెంబట్టు చెంగులుకినలయశ్రీలు నేలఁ
బేరెద నందంద నూరుఘర్మకణాలి హారమౌక్తికముల నసదుసేయఁ
దనువున రవసందిదండయొత్తులతఱుల్ కస్తూరిరేకులఁ ద్రస్తరింప
జాళువాగోణపుఁజెఱంగు నేలఁ జీరఁ,దలిరుసమ్మాళిగెలు మెట్టి లలన యోర్తు
చేరి కైదండ యీనిద్రఁదేరుకన్నుఁగవ వలరుబంతి యొత్తుచుఁగంతుఁడంత.
గీ. చావడికి వచ్చి యెసపరితీవిమెఱయఁ,గొలుపుసింగారమై వెంటఁగొలిచిచైత్ర
కాబ్జమందానిలప్రముఖాప్తు లరుగుదేరఁ [1]జనుదేరులక్ష్మీకుమారుఁ జూచి.

---

1 ఆ-దనుదేరు.

ఉ. కట్టిక వారు సారె సముఖా యన వామపదంబు కేలుపురా
మట్టిక నిల్సి గద్దెవయి [1]మార్పడ వేఱొకజాను వ్రాది యా
పట్టపువేల్పు గొంతమురిపంబున నించుక లేచి కంతుఁ జే
పట్టిటు రమ్మటంచుఁ దనపార్శ్వమున న్వసియింపఁ జేయుచున్. 79

చ. పరమకుతూహలు బడరఁ బల్కు సుఖస్థితి నీదిశాంతపా
లురు నితరామరుల్ కడుపలోపలిచల్ల దొలంకకుండ ని
ర్భరులయి దండి దాడి యనుపల్కు లెఱుంగక నీడపట్టుఁ
దొర లయి యుండు నెల్ల హరిదోర్బలశక్తిన కాదె మన్మథా. 80

చ. అతనికిఁ బట్టి పీవగుట నాపద లీసురరాజ్యవైభవ
స్థితి కితరంబు లేమి చనుదెంచిన నన్నియు మాన్పు విక్రమా
ప్రతిహత నీకునుం బడినభారము గావున రూపవిభ్రమాం
చితసురచంచలాక్షులు భజింపఁగ నేగిక వేరజాతటిన్. 81

మ. వ్రతసంపత్తిఁ దపంబు సల్పెదు భరద్వాజాఖ్యమౌని న్భవ
చ్ఛితభల్లంబులపాలుసేసి లలనాశృంగారలీలాకళా
న్వితుఁ గావించి మదీయచిత్తజనితోద్వేగంబు మాయింపు మో
యతులప్రాభవ దేవకార్యఘటనాయత్తప్రయత్నంబునన్. 82

[2]క. వినుమిఁక నేమనినఁ బ్రియం,బొనరించుట దోఁచు శక్తియుక్తుల నీయో
పినరీతిం బాటులువడి,యనిమిషరాజ్యంబు నిలుపుమయ్య మనోజా. 83

గీ. అనుచు ననునయించి యగభేది రంభాది,దివిజవనజముఖులదిక్కు చూచి
వనితలార యిందు మునినాథువలపింపఁ,బడఁతి యొకతెయేఁగుపడుఁడటన్న.

క. వారలలో నతిలలితా,కారద్యుతిసాంద్రచంద్రకళ యనుసతి జం
భారాతియెదుట నిలిచి[3]యు,దారస్మితమాధురీసుధారస మెసఁగన్. 85

చ. పలుకుల కేమి దేవ బలభంజన నీకృపపెంపున న్మహో
జ్జ్వలగతిఁ [4]జేరఁబోయి యలసన్నుతిశాలి మహర్షిధూర్జటిన్
సలలితనిష్కళంకరుచిసంపదఁ గైకొని ముజ్జగంబు "లీ
యలికులవేణి చంద్రకళ యహా" నని మెచ్చ ఘటింతుఁ బంతముల్. 86

---

1. చ-మార్కొన జానువునూఁది యంతనా. 2. ట-లోనిది లేదు. 3. ట-దారస్థితి మధురమధుసుధారసమెసఁగన్. 4. చ-మమ్మఁబ్రోవనలసన్నతి.

గీ. సభ నహంకారములు పలఁ గఁజనదుకాక,విబుధవర్యభరద్వాజవిభ్రమంబుఁ
గోరి యిప్పుడె విటపాళిఁ గూర్పకున్న,ననువిలాసిని యనుచు నెన్నంగవలదు.

సీ. చవిచూచునేకదా సావిఁ గెంజిగురులు నాలేఁదొగరుమోవిఁ గ్రోలఁడెట్లు
సరవి నుండునెకదా సైకతస్థలముల[1]నానితంబము డాయ మాను నెట్లు
తానమాడునెకదా తడయ కెప్పుడు నీటి నాకమ్మఁజెమటల నానఁ డెట్లు
కలసియుండునెకదా వలపుఁబూఁదీవెల మత్తనూసంగతి మరగఁడెట్లు
ముట్టునేకద మెట్టతమ్మలు మదీయ,చరణసంవాహనమునేయ మరగఁడెట్లు
పలుపలుకు లాడనేల మత్ప్రౌఢి నేఁడు, చిత్తగింపు మటన్న శచీవరుండు.

గీ. మలినజలజాతమేని నీలలితకరస,మృద్ధి నలరదె గడుసుఱాలేని నిన్నుఁ
గాంచినఁ గరంగవే చంద్రకళ ధరిత్రి, వ్రతుల వలపించు నెంతభారంబు నీకు.

క. అని యనిమిషపతి తను దయఁ, గని తనచేఁ బసిఁడితట్టఁ గప్పురబాగా
లునుదొడవులొసఁగి యాసతిఁ,[2]బనిచినఁ దత్కార్యభారపరుఁడైమరుఁడుఁ.

ఉ. గ్రక్కున లేచి గద్దియ డిగఁ దివిజేంద్రుఁడు తోన డిగ్గి పే
రక్కున జేర్చి నాలుగయిదడ్డులు వెంటనె యేగుదెంచి నీ
వొక్కఁడ వుండ మేము సుఖముంతుము మెప్పుడు నేఁడు ప్రోవుమీ
దిక్కయి పంచబాణ యని దీవన లిచ్చిన సంతసంబునన్. 91

గీ. అమరనాథునివీడ్కొనియాలతాంగి,మొదలుగాఁగల తెఱగంటిముదితలుదిత
ధృతులయి భజింపఁబచ్చని తేజినెక్కి, వెడలెఁగలకంఠకంఠకాహళులు మొరయ

సీ నిగనిగ మను గొప్పనిడుదయొంటులచాయ చెక్కుటద్దములపైఁ జీరువాఱఁ
జెమటచేఁ గరఁగి పూసినకదంబముచాయ యరచట్టలోఁ నుండి పరిమళింపఁ
బలుకుఁగప్రపుఁదావి వలుచుపీడెము కెంపు తేనెకెమ్మోవిపై నీనె చూపఁ
బరిజనంబులు వీచుసురటి తెమ్మెరల బంగరుఛ్వాతకుళ్ళాయి కళలు గదలఁ
జడిచెమట జిల్లుపావడఁ దుడిచికొనుచుఁ, గిరుదువాళినె పోనిచ్చ గెరల్గనీక
సంతరించుచుతనవాజినము తెఱఁగి,యెక్కియాఁపుచుఁజనియెనాచక్కనయ్య.

మ. విరిసెం బువ్వులు తేఁటిజోఁటిగమి యువ్విళ్లూర నందంద గా
డ్పరసెం దావులు చిల్వచెల్వ పదువ ఱాడంగ లేవెన్నలల్

---

1. క-మన్నితంబము. 2. చ-బనిచెఁదత్కా.

గురిసెం గోరికతోఁ జకోరమహిళల్ గ్రుక్కిళ్లు మ్రింగన్ ధను
ర్ధరుఁడై పంచశరుండు భూతలముఁ జేర దిక్కులం దొక్కటన్. 94

చ. తొలఁకులఁ దేలి పుప్పొడులఁ దూలి మరందముఁ గ్రోలి కన్నెతీ
వలవయి సోలి క్రొన్నన లవ్రాలి హిమంబుల నేలి వాసనల్
గలయఁగఁజేయఁ జాలి చలిగాలి తఱ స్మరిచూలివీఁదటం
బొలసె మరుద్రథానికటభూరుహకేళిఁ జలాళిపాళియై. 95

ఉ. క్రేవఁ గవేరకన్య లహరీవిహరద్బహుసారసారసా
రావవిశేషమాన్య నళిరాజరథాంగకరాజరాజిరా
జీవకుటీరధన్యఁ బరిశీలితవారిభరాజరాజిరా
జీవకిశోరసైన్యఁ గని చిత్తజుఁ బల్కఁ వసంతుఁ డయ్యెడన్. 96

—* కావేరీవర్ణనము. *—

మ. సుడియోదమ్మలుఁ దమ్మిపూఁబొదలు నాచున్బగ్గము ల్వాంచి న
ల్లడ సారంగపుదీము లుంచి దురితౌఘప్రౌఢ సారంగముల్
పడఁ దోడ్తోఁ దెరలెత్తి క్రమ్మాయఁ దొణఁగెం బైపై శరప్రౌఢి చూ
పుడ నీసహ్యధరాధరప్రభవశుంభద్వాహినిం గంటివే. 97

చ. ఘనలహరీనినాదములు గర్జితము ల్సవి భీతిఁబొంది పైఁ
జనుకలహంసమండలముజాడ గనుంగొను మంగజాత యీ
యనుపమపుణ్యసింధుమణి యచ్ఛజలంబుల మున్గి ధన్యు లౌ
మనుజులఘోరపాతకసమాజము వెల్వడురీతిఁ దెల్పెడున్. 98

మ. తెర సంధించి ప్రఫుల్లహల్లకశిఖాదీపచ్ఛట ల్మించి లో
గర మర్థిన్ జలమానుషీప్రతిమలం గైసేసి యీసింధుసు
దరి గంగావతరప్రసంగతకథానాట్యంబు సూప న్సురల్
సరవిన్ వైచునొసంగులో యనఁగ నంచల్ వ్రాలెడిం జూచితే. 99

సీ. కవులకు జీవనక్రమమొసంగినయట్టియీసరస్వతి నుతియింపఁదరమె
పరరాజ హంసాళి భంగంబు నొందించునీవాహినీలీల లెన్నఁదరమె
యనిమిషప్రతతికి నమృతంబు లొనఁగూర్చు నీసింధుమాళినూహింపఁదరమె
కాదంబపతతి నుత్కలికలఁ దేల్చు నీప్రాదినిమహత్త్వ మెన్నఁదరమె

సూనసాయక తా మెంత సుడులఁబడిన,సాటినేయంగఁ దగునెయసవ్యాగోత్ర
జాత లౌనన్యనదుల నీసవ్యాగోత్ర, జాతకుననంతభువన విఖ్యాత కరయ.

గీ. తను విగాహించిహతులై నజనులకొసఁగ,శంఖచక్రశతంబులీసవ్యతనయ
సంతరించినగతిఁ బొల్చె నరసశర క,నుంగొను విన్ర్శలాబ్జరథాంగతతుల.101

చ. కలమవనాళి పండి యెరఁగంబడి యెన్నుల నీరెడల్చుటల్
గలయఁగ వంక లైన మడికట్టల బీటలసందు దూఱఁగాఁ
జెలువు వహించు నెల్లెడలఁ జిత్రము పూవిలుకాఁడ వ్రేళ్లనుం
గొలుచుగఁ బండినట్లు కనుఁగొంటివె యీతటినీతటంబుల్ఁ. 102

శా. సారె న్నారికెడంపుబొండలము లీక్ష్మాఁ ద్రెల్లి తో వ్రీలుట్ఁ
నీ రేఖై తొరఁగ న్సువర్ణపటలీ నిర్యన్నవస్థూలము
క్తారాజి న్నవబుద్బుదాళి నిలిపెం గాంతారకాంతారకాం
తారంబు ల్తిలకింపు మయ్య రతికాంతా రమ్యదేశంబుల్ఁ. 103

మ. ఫలభారానతనారికేళ వనరంభావ్యూగభూజావళీ
కలమారామచయంబుచే నతతరంగత్తుంగభంగాంబుని
ర్శలవాతంబులచేఁ దటస్థులకుఁ బ్రేమన్భక్తియు న్ముక్తియుం
గలుగంజేసి తనర్చునీతటిని వక్ర్రణింపఁగా శక్యమే. 104

సీ. సరసరాజీవాజిచలరాజిరాజినినాద భేదములు సంమోద మొసఁగ
నమసమాలీనాళిసుమధూళిపాళికారామసీమములు సంభ్రమముఁగూర్ప
దరవరాళీకేళివరబాలికాళీవిహార తీరములు నెయ్యమున ముంపఁ
దటతటాకానీకపటుసైకతాకరమంజుమంజరులు సమ్మదము దన్ప
నతతతభంగసంగసంచారివారి, కరటిరటితాబ్దశబ్దసంఘాతభీత
నకలకలహంససంసత్పిచారసార, యమితమితవాతపోతంబు లందగింప. 105

క. శ్రీరంగభర్త యీనది, తీరంబున నున్నవాఁ డడె తదీయశుభా
గారంబుఁ జూడు మణిరుచి, పూరంబుల నక్కృతచిత్రములు గలదానిన్.. 106

—* శ్రీరంగపురవర్ణనము. *—

సీ. ప్రాతరాశుగమిళత్పిబలగోపురగవాక్షధ్వను లర్ల్యశంఖస్వనములు
రవిరథ్యఖురహతప్రాసాదనాదముల్ మధ్యాహ్నఘంటాసమక్వణములు

హర్మ్యతటీకులాయాయావిశత్కలరవపక్షార్భటులు సాంధ్యపటహారుతులుఁ
జంద్రద్రుతాబ్జాశ్మసౌధాంబునినదంబు లార్ధరాత్రికతమ్మతారవములుఁ
గలసి శ్రీరంగధామమంగళమహోత్స, వాచరణవైభవంబులు నతిశయిల్లఁ
బౌరసంఘాతమతిలోకభావనాస, మంచితాశ్చర్యగరిమ నాలించు నిచట. 107

లయగ్రాహి.

కాంచితీవె ప్పైబిరుదుపించెము లనం గబగు లించుకచలింపవసనాంచలపతాకల్
మించమణిఘంటలురహించఁగటిచక్రములునంచలనమానఁగనుమించుటలుగుల్దీ
పించఁగుచఛేటకములుంచిబొమసిఁగిణులునించిజయమిూప్రగననంచలరథంబుల్
పంచెమునుమున్నసురసంచయమున్నెఱసిరంచనడనిందుసతులించువిలుకాఁడా.

శా. వీరల్ తెర్థికవైష్ణవు ల్గనుఁగు ప్రూవిఁగాఁ డడ సద్భక్తిఁ గా
వేరిం దాన మొనర్చి రంగవిభు సేవింపం దమిం గాంచి యు
న్నా రున్నస్తకయుక్కరాబ్జు లయి "భో నాగేంద్రశాయి న్నమ
స్తే రంగేశ" యటంచు దేహళుల నెంతే నిక్కి వీక్షించుచున్. 109

[1]ఉ. ముప్పిరి గొన్నవేడుకఁ దముం జనము ల్గన మోఁకుచింత లో
దప్పక చేతికంచుచిటితాళపుమ్రోఁతలఁ బాయ కెవ్వడుం
జప్పటులన్ బుధోత్తములు సందడి సేయుచు మూఁక గూడ రం
గప్పను బొడుచుం జనుమహాత్ములఁ జూడుము సూనసాయకా. 110

చ. మడవ ల్మార్చుఁ దీర్చుచు స్లతలకుం బాదు ల్దగంజేసి యం
దెడ లాచోటుల నంట్లు నిల్పుచును నీరెత్తించుచుం గ్రొవ్విరుల్
దొడిమ ల్విచ్చి నరాలు గట్టుచును నెందుం దార యై పాటులం
బడుధన్యాత్ములఁ గంటివే మదన యీమాల్యార్చనాధీశులన్. 111

[2]శా. వీణావేణుమృదంగనాదముల కువ్విళ్లూరుచు న్మండప
స్థాణుల్ ప్రాఁకియు మెట్టు లెక్కియును నచ్చోఁ గేళిక ల్సల్పున
య్యేణీనేత్రలఁ జుట్టువారుకొని కంటే కాంచుచున్నారు గ్రా
మిాణుల్ నిశ్చలలోచనాబ్జులయి లక్ష్మీగర్భముక్తామణీ. 112

[3]మ. మునుముందాన మొనర్చి పుండ్రములు శ్రీముద్రాంకము ల్పూని నూ
ననికుంజావృతసైకతస్థలుల గంటల్ ప్రొయఁగాఁ గేశవా

---

1. ఇదియూ దీని క్రిందిపద్యమును క-లో లేవు. 2. ఇది ట-లో లేదు. 3. ఇదియు దీనిక్రింది రెండు పద్యములును క-లో లేవు.

ర్చనముల్ చల్పి స్వపార్శ్వపర్తులకుఁ దీర్థం బిచ్చి సేవార్థమై
చనువారిం గనుఁగొంటివే మవన సాక్షాద్వ్యసమానీశుల్. 113

ఉ. త్రోవనె దృష్టి నిల్పి తడిదోవతి మూఁవునఁ దాల్చి స్తోత్రపా
ఠావళితాస్యులై శయచయంబులఁ జెంబులఁ బూని యేగునీ
కేవలపుణ్యమూర్తుల నకించనవృత్తుల రంగనాథస
ప్తావరణప్రదక్షిణపరాయణులం గనుఁగొంటె మన్మథా. 114

సీ. అగ్రహారముల మాన్యక్షేత్రములఁ బండుగరిసెలకొలు చక్కాండు నింప
సతతంబుఁ బైరుపచ్చలుఁ దోఁటదొడ్డులుఁ గావలు లరసిరక్షణ మొనర్పఁ
గీలార్లు పెరుఁగునుం బాలు మందలనుండి వడి జేపుమాపుఁగావడులఁ దేర
బై వెచ్చమునకుఁ దప్పక రూకపాతికల్ ప్రియశిష్యతతి సమర్పించి యెసఁగ
నతిథిసంతర్పణంబె నిత్యవ్రతంబు,గాఁగ వ్యాఖ్యానమునఁ బ్రొద్దుఁ గడపిగేహ
దేవతార్చన మఱవక భావశుద్ధిఁ,దనరునచటిగృహస్థులఁ గను మనంగ.115

సీ. అక్కున వనమాలికాగతభృంగమో శ్రీవత్సమో విభజింపరాదు
జఘనసీమ సువర్ణశాటీద్యుతియొ నాభినలినపరాగమో తెలియరాదు
పదమున దేవతాపగవీచియో నఖచేందుమరీచియో యెఱుఁగరాదు
తనువున నర్చనాదత్తసూనంబులో పాఁపమేపొరలో యేర్పఱుపరాదు
కాంచితె మనోజకించిదాకుంచితాంఘ్రి),యుగ మిలారమలో త్తఁగానఁ త్తిగిల్లి
కటినొకకరంబు సాఁచియొక్కటితలాడ,నమరఁబవళించియున్నరంగప్పనిపుడు.

క. ఈరీతిఁ జెలువు మెఱసిన,శ్రీరంగాధిపునినగరిచెంత మధురసా
సారససారసమున్నత,సారససారసరుతుల్ దిశాత్తతిఁ గప్పెన్. 117

—* భరద్వాజాశ్రమవర్ణనము. *—

క. అదె కనుఁగొంటివె మదనా,మదనాగకిశోరవదనమంజులరదనా
రదనాళకమలసదనా,సదనాహతవారికరిణి శశిపుష్కరిణిన్. 118

సీ. దరనమ్రదళసముద్గతనాళసితకంజగణములు పుండరీకంబు లనఁగ
నురుమీనమస్తరం ధ్వోత్థానధారానికాయంబులు ప్రకీర్ణకంబులనఁగ
రయశాలిమారుతప్రచలత్తరంగజాలము లుత్పతద్బహులహారు లనఁగ
నంబుపూరాంతరబింబితజలకదంబంబు ఘనాఘనౌఘం బనంగ
సమదకవిరాజహంసచక్రములుచేరి, సతతము భజింపఁ దీర్థరాజప్రసిద్ధి
నెఱపునీచంద్రపుష్కరిణీసరోవ,రంబు వినుతింప శక్యమే ప్రబన్ధన. 119

క. నతిఁగనుసీసరసియదూ,రతరత్నితిఁ జూచి తే భరద్వాజమహా
యతిభవనం బతిభువనం,బతినవనంబునకుఁ బాత్ర మై కనుపట్టెఁ. 120

సీ. కలికాలవిప్రసంగతపలాశ్రేణిఁ బటుశిలీముఖములపాలు సేసి
నిర్గళ్ల్ధుమదోన్నిద్రపున్నాగాళి ధీరాశుగశ్రేణిఁ దెరలఁ జేసి
నిశితకంటకశరాన్వితమన్మథస్ఫూర్తి నమితమహాజిహ్మగముల నలమి
చటులశాఖాగదాసాంద్రశారికదళంబులఁ బత్రముఖసమాకలనఁ ద్రుంచి
చతురగుణయుక్తధర్మసంస్తిఁబొదలి,బహుమహాహవసన్నాహభరితమగుచుఁ
గనుముచెలికాఁడమునితపోవనమొనర్ప,వలసినిలిచినగతిఁదపోవనముదనరె.

చ. అలయఁజఁ డాకసంబునకు నాదరు జేమియులేమిఁ బాపుగా
నిలిపినకప్పగంబములనీటుల నధ్వరధూమము ల్దగు
న్మలినపదుండు మానులసమక్షమునఁ. శుచి యౌట నాతనిం
బొలయక పాసి పోయెఁతమోగుణపుంజము బోలె నిచ్చలుఁ. 122

సీ. పుండరీకములపెంపునఁ బొల్చుసారంగ మూహింపఁగా నిది యోగ్య మనఁగ
నకులానుబంధసంధానంబుఁ గను చక్రి దర్శింప నిది యుచితం బనంగఁ
బరఁగుఁ గౌశికయుక్తిఁ జిరజీవివర్గంబు తలఁచిచూచిన నిది తగు ననంగ
విషమసాయక యిచ్చటివిబుధవర్య్య,లలఘుతరశబ్దశక్తి నాత్మార్థగతవి
రోధములుమాన్చిమనుపనారూఢమైత్రి,యీవహిల్లుటచిత్రమేయహారహంబు.

గీ. ద్రోహదినీసక్తులై కరకాభిరాము,లై యనంతపదాధీను లై నితాంత
వారితాహంకృతులు నై నవారలిచటి,ముసులు దఁపోసిచూచినఘనులుగారె.

చ. కళికలు చాలఁ జాలుకొనఁగాఁ దగుపాళిలఁ జాలుకీలకాం
చలములు నిండ ముత్తియపుజల్లుల మొల్లమిసూపఁ బూగముల్
చెలఁగెడుఁ గంజె శంబరవిజేత్కృకాసనసుస్థితాత్ము లై
యలరెదుమానిరాజులమహాతపవారణరాజులో యనఁ. 125

సీ. శ్యామలు సౌరభ్యశాలిమధూళిచేఁ దైర్థికావళికిఁ బాద్యము లొసంగఁ
గొమ్మలు పాకానుగుణఫలప్రతతిచే నభ్యాగతులకు నాహార మిడఁగ
లతకూన లనిలలోలప్రవాళములచే వైదేశికులకు వీవనలు విసర
నహీళలు కుసుమకోమలదళశ్రేణిచే బాంథసంతతికిఁ దల్పములమర్ప

ఘనరసాశయపద్ధతులలో కలితభృంగ,ఘోషభాషల నతిథులకుశల మడుగ
నంగసంభవ నిర్భరు లగుచు నిచటఁ,దపము సలిపెడుతాపసోత్తములఁగంటె.

సీ. అజిరతోరణనులకై యుంచితినిజుమీ యతివ నీవీచిగు ళ్ళలమఁబోకు
మగ్రవేద్యర్చనకై యుంచితినిజుమీ యబల నీ వీమొగ్గ లంటఁబోకు
మబ్జనాభసపర్యకై యుంచితినిజుమీ కొమ్మ నీ వీవిరు లోర్వఁబోకు
మతిథిసాతర్పణకై యుంచితినిజుమీ తరుణి నీ వీపండ్లు దడవఁబోకు
మనుచు నొండొరుఁ బలుకుచు నలసగతులఁ
గొను లసియాడఁ గుచములు గదలఁ గురులు
చెదరఁ బనఁటులు మూఁపునఁ జేర్చి లతల
కర్థి నీరార్చువానికన్యకలఁ గంటె. 127

వ. మఱియు నీవనంబు నీవనం బుకోవర్ధితశంబరం బైశంబరప్రవాహంబులీల వి
హారమాణహంసం బై హంసబింబంబులాగున వశీకృతగోప్రచారంబై గోప్ర
చారంబుంబోలె నవలంబితవృషం బై వృషపట్టనంబుకైవడిఁ బూర్ణసుమనో
జాతి యైసుమనోజాతిచందంబునఁ బవిత్రితగోత్రం బై గోత్రధరుకారుణ్యం
బుశోవ దేవదత్తామృతం బై యమృతాకరంబుతీరున ననంతసముద్భూతో
త్కలికం బై యుత్కళికలు సుమధూళిపరంపరలఁ గురియ సుమధూళిపరం
పరలు కదళికల నెరయఁ గదళికలు విమలస్థలసారసవనంబుల మొరయ విమ
లస్థలసారసవనంబులు శిఖికలాపంబుల మురియ శిఖికలాపంబులు మరుస్థి
కరంబుల నొరయ మరుస్థి కరంబులు పున్నాగపర్ణంబులఁ బొరయఁ బున్నా
గపర్ణంబులు కసుమభారంబుల విరియ సిరి యెసంగెఁ గనుంగొను మనుంగుఁ
జెలీ! యన నవవిలుకాఁడు తత్తపోవనంబు సొత్తెంచి. 128

—* మదనసైన్యము భరద్వాజునిగదియుట. *—

సీ. సహకారసహకారసాంద్రలతావృతాభోగయూగగృహాళి పొసఁగుచోటఁ
గరకాంతకరకాంతరరసార్ద్రభూమిభూమహానిమానితతరు ల్మలయుచోట
ఘనసారఘనసారకలితానిలాకులాళిందకుందరసంబు చిందుచోట
వనజాతవనజాతవలితాపగానుగానేకకోకధ్వను ల్నెరయుచోటఁ
గేళికాశాలికాయితోత్తాలసాల,పాలికాశాలికాసారపద్మసద్మ
భూలికామాలికామదోత్తుంగభృంగ,బాలికాడోలికారతు ల్పరఁగుచోట.

గీ. తొగరువన్నె గుజ్జు చిగురుమానిడినీడఁ, జేరి కేలఁ బూలకోరికోల
మెఱయుఁద్రిప్పుకొనుచుఁ బెఱి[1]కేలఁదియ్యని,ల్లూఁతగాఁగనిలిచియుండుటయ ను.

సీ. నిడుచాలు వెనుచాయ నడకనిద్దపుఁదేటిగమి వీరజడలతో గంధవహుఁడు
చెలువంపు మైకప్పుఁగిసుఁరమా వింతవగఁజగబిరుదుతో మృగధరుండుఁ
జొక్కఁపుఁదుదితొక్కఁసోఁకుపుప్పొడిరేకపసుపుఁబావడలతోఁ బక్షి[2]కులముఁ
దొగరువన్నియమావిచిగురుమొత్తంబుక్రొంబగలుపంజులతోడమూధపుండుఁ
బ్రకటగతి వచ్చి యహమహమికల మాక
మాక యుత్తరు వనుచు సంభ్రమ మొనర్ప
వారిఁ గరుణార్ద్రదృష్టిచే గారవించి
మునివరుని మ్రోఁద సెలవిచ్చి పనుపుటయును. 131

ఉ. చొక్కఁపుఁబువ్వుజొంపములసొంపున భ్రమ్మకులు విజృంభీఁగె నల్
దిక్కులఁ సావితావి నెలదేఁటులపాటల నీటునూపెఁ బ
ల్పక్కులఁ కాకలీకలకలధ్వని మ్రోఁతెఁ జకోరికోరికల్
నెక్కొనఁ బండువెన్నెలలు నిండె యథోచితవృత్తి నయ్యెడన్. 132

క. కనుఁగవ మోడ్చి నిదిధ్యా, సనతత్పరుఁ డగుచు మస్తచంద్రసుధానే
చనమునఁదనుఁదానెఱుఁగని,మునిఁ గనుఁగొనియేముదామముందనికడఁకన్.

సీ. ఉడురాజు నిజనిశితోత్తాలకీరణసంఘముఁ బేరిబలుచివ్వఁగడలఁజిమ్మి
మధుఁడు శాఖాన్యోన్యమర్మననిష్పతజ్జాలకావళిపేరి తాలఱువ్వి
పవనుండు పేర్చెంబువాతి గంధోద్యాత భృంగనిధ్వానంబుపేరఁ బిలిచి
శుకపికాదులు గరుత్సకటధ్వనులపేర వివిధవాద్యంబుల రవళిఁజూపి
కేళవపదాబ్జచింతారసాశయాంత, రాళగతమానిహృదయశుండాల మవళ
మగుటనెలిఁ దార్పఁగాలేక హత్తియిట్టు,లమితనిజశక్తిమీఱఁబోరాడునపుడు.

సీ. తమ్ముఁడైకోనుకన్నఁ దమ్ముల శ్రుతు లవతంసాళి రుతిపేరఁ దఱచుదూఱఁ
గరకంజరమకుఁ గంకణము లంతర్ణి స్వనముల పేర నెచ్చరికఁ దెలుప
ఘనతరస్తనభారమున కుల్కఁ లేఁగౌను మొలనూలిరొదపేర మొఱలుపెట్ట
నడుగుఁదామరలకు హంసకంబులు చిఱుగంటఁమ్రోఁతలపేర గతులు దెల్ప
నడరు చంద్రకళాభిధానాప్సరోల, లామ లావణ్యవైభవాలంక్రియాభి
రామ యామన్మధునియగ్రసీమ నిల్చి, చిత్తగింపుము నన్నని సెలవుఁ బూని.

---

1. చ-చేత. 2. చ-గములు-ట-బళ్ళు.

క. మానినికడ కేగె నతఁడును, మానస మానంగబలసమాగతివలనన్
ధ్యానంబు వదలఁ గాంచెన్, నానాదిక్కులను దక్షిణంబున నదియున్.

గీ. చెలులు సేవింప రత్నకాంచికలు మొఱయ, నెల్లనల్లన[1] నతని డాయంగనేగి
గరువమునునీటుమురిపంబుఁగలికితనము, నారజంబును మెఱయఁదదగ్రసరణి.

సీ. తరులకొయ్యన నిక్కిపిరులందునెపమున బావ్హుమూలద్యుతుల్బయలువఱచి
ముంజేతిచిలుకకు ముద్దిచ్చు నెపమునఁ ద్రావికెంజిగురాకుమోవి సూపి
చెమటలార్పమలంచిచెఱఁగూనునెపమునఁనిఱిగుబ్బచనుదోయిమఱుఁగుఁబుచ్చి
యలులు మోమునఁ జేరమలఁగెడునెపముననునువాలుఁగొప్పగన్గొనఁగఁజేసి
కినుక నుడిగంపుఁజెలి నల్లి కనునెపమున
గొనబునెలవంకబొమల జంకెనలుదెల్పి
యనుఁగుబోటులతోఁ గూడి యామృగాక్షి
సముచితవిలాసముల డాయుసమయమునను. 138

శా. కేలంబంగరుగచ్చుకోల లమరన్ గీర్వాణబాలామణుల్
శ్రీలీలావతిపట్టికట్టికలవారింబోలి తజ్జైత్రవి
ద్యాలాలిత్యము లుగ్గడించి మృదులాలాపంబులం బాడుచుం
గోలాటంబులు వైచి రాయతి తమిం గుర్మిం గటాక్షింపఁగన్. 139

క. మలఁచి వలమూఁపుపైఁ గీ, ల్కొలిపిన పాదంబుమీఁదఁ గొమరగులికుచుం
బలఘూన్నాళాంభోరుహా, తలకర్ణకఁ దెగడనొకతె తాండవమాడన్. 140

[2]గీ. పాంథమృగయకుఁ జనుమరుపజ్జఁ ద్రిప్పి
భర్మమయదండబర్హాతపత్ర మనఁగ
మెఱుఁగుమెయిదీఁగ వలగొనఁ చుటుము బొదలఁ
దెలివయొక్కతె బిఱబిఱఁదిరుపుగట్టు. 141

గీ. తమిఁ గలసి యవ్వభూతు లింతకును గొనరు
వేల్పు లని తెల్పుగతి బొట్రవేల నెనయఁ
దర్జనిఁ జెఱుంగు లించి తక్కవ్రేళ్లు
మించి నిక్కంగ దేశినటించె నొకతె. 142

---

1. క-మూని. 2. ఇదియుఁ గిందిగీతమును ట-లో లేవు.

మ. ఉరుభోగోన్నతి మూరుతాశనులు సొంపూనన్ శిలామ్ర లిహిం
గరంగ న్నిర్విటపాప్తి నిశ్చలతరు ల్లాఢానురాగాంకుర
స్ఫురణం బొందంగ హంసరాజిగతి వొప్పు ల్దప్పుగా నొక్కసుం
దరి గీతంబులు పాడె నాత్తహృదయోత్సాహానుకూలంబుగన్. 143

చ. అరుదుగఁ జంద్రరేఖ యతి నప్పుడె కన్గొనినట్లు లందియల్
మొరయఁగ మేను సోలఁ గుచము ల్పొదల న్నెఱివేణి జాఱఁగా
సరభసవృత్తి నేగి యొకసంపఁగిక్రొవ్విరి మొగ్గ స్నిగ్ధనం
గరకమలంబు సాఁచి కయికానుక గాఁగ నొసంగి యత్తఱిన్. 144

గీ. ప్రసవబాణుని నీయింటి బంటుగాఁగ,నిలువఁ జేసెద ననుచు సందియముదీఱ
నానయిడి చాల నమ్మింపఁబూనినట్లు, లక్ష్మినీంద్రుని పాదంబులంటిమ్రొక్కి.

ఉ. మందసమీరలోలలతమాడ్కి నొకింత వడంకు నూనుచు
ముందటి కేగి యాజటిలముఖ్యుని డాయఁగఁ గొంకి డెందమున్
డింపువడంగఁ జేయుచు వడిం బురికొల్పఁగ బుజ్జగించుసూ
టిం దరళస్ఫురత్కచతటీఘటితాంజలి యై నయంబునన్. 146

సీ. తొడుకుబాబాకాతుజడదాల్పువాడనిపూవేలతాంగులవుట్టినిల్లు
జేజేలకఱివు మాన్పినవదాన్యునిగన్నవనధి యేలేమలజననసీమ
మున్నీటనిల్లటంబువసించు దొరయూరుకాండ మేకాంతలఁగన్నకమ్మపు
వెన్నుపొకిటితమ్మినున్న వేలుపుమానసం బేవెలందులజన్మభూమి
నలువతలకోరగల మేటినెలవు మొదలు, [1]గాఁగలపదంబులేనీలకచలయునకు
లట్టియచ్చరకులమునఁ బుట్టినట్టి, దాన ననుఁ జంద్రకళయంద్రు మానివర్య.

సీ. కమనీయతరగానగాంధర్వలాస్యతాండవకలారూఢిఁ బ్రౌఢ్ఢనగుదాన
సకలసౌఖ్యముల కాస్పదమైన దివినేలు బలభేదిసవిధంబు కొలువుచెలువు
చిత్రరేఖా ఘృతాచీ ధాన్యమాలినీ రంభాదిసతులు నాప్రాణసఖులు
శ్రీరంగనాయకు నేవింప నిటకు నిచ్చలు రాకపోకలు సలుపుచుందు
నిన్ను నేవింపవచ్చితి నేఁడు దివ్య
మానివర తావకాలోకమహిమవలన
నలఘుసాత్త్వికభావంబు గలిగె నాకుఁ
దలఁపెట్టఁగి నన్నుఁ గరుణింపవలయు ననుడు. 148

---

1. చ-గాఁగనచలంబు.

క. కదలక మెదలక పైపై, బొదలెడు గాంభీర్యధైర్యములతో యతి యు
మ్మదవతిఁ దదనుచరుల న, య్యదనం గైకొనక యచలుఁడై యుండుటయున్.

సీ. చవియెఱుంగవుగాక యవుదలచంద్రామృతంబుతోయ్యలియధరంబుసరియె
వినఁ నెఱుంగవుగాక విశదనాదానుభావంబు పైఁదలిమణితంబుసరియె
తగఁ నెఱుంగవుగాక యగణితాసననిబంధము లింతిసురతబంధములసరియె
తలఁ పెఱుంగవుగాక దహరోద్గతారవిందమ్ము భామినివదనమ్ముసరియె
కానఁ దనుయోగమునకు సమాన మగునె
కానఁ దనుయోగమునఁ జెందఁగలసుఖంబు
మదనుమత మింత తలపోసి మూని యింక
మదనుమత మాత్మ వదలక మనఁగదయ్య. 150

ఉ. తేరకుఁ దేరఁగా భవదదృష్టవశంబున నేఁడు చెంతకుం
జేరిన మమ్ము గారవముసేయ నెఱుంగవుగాక యాత్మలో
నారసిచూడు మేమిఫల మందుట కుంకువలై తనర్చునో
ధారిణిఁ జేయుజన్నములు తాపసవృత్తులు వీరకృత్యముల్. 151

సీ. వేడాకులనఁటుల నెనయుకవ్రము గల్గ బూది నెమ్మెయినిండఁ బూయ నేల
వైణవమాత్రికవ్రాతమ్ము గలుగంగఁ బటికంపుఁబేరుఁ జేపట్టనేల
పూచినగురివెందపొదరుటిండ్లు గల్గఁ గాఱాకుగుడిసెల దూటినేల
మృగనాభికాగళన్మృగనాభి కలుగంగ బిల్లవేలిమిబొట్టు వెట్టనేల
1జడనుబూని కటా సదసద్వివేక, చాతురి మనోజ్ఞమునఁ బూనవెతిగాక
తెలియనేర్చిన నీకానఁగలిగినవియె, యర్సిసుఖియింపఁగారాదె సరసులకును.

మ. అనుధావద్వరహంసమండలము మాయానంబు దాస్యావలం
బనసోత్కంఠవనప్రియప్రకరము ల్మాపాట లింతేల మా
యనుఁగుంబ లక్ష్మనుభావమాణశుక మాహాయిట్టిమాబోంట్లకా
తనిరీక్షారుచిధార కబ్రమె భరద్వాజా నినుం బ్రైకొనన్. 153

క. కిలికించితలీలాగతిఁ, దిలకింపవు మృగుమదీయదేహాస్త్రిం
బులకింపవు లేనగవులఁ, జిలికింప వి దేమి చాఁతఁ జేసిరె నిన్నున్. 154

క. అని చంద్రరేఖ యీగతి, మునిపతిఁ గొసర న్వసంతముఖ్యులు గడిమిన్
మొనసి తమతమకతమకం, బునఁ గదియుచు మరున కిదియెపో సం దనినన్.

---

1. చ-ట-జడత

ఉ. కాయజుఁ డల్లిపూబొమిడికం బిడి గేదఁగిఱేకుబోఁకుదా
రా యమరించి కల్వలజిరాపయి లేఁజిగురాకుచొక్కపుం
జాయల జాళువాకమరు చాల బిగించి ద్విజాళి శ్రేణుల జే
జే యన మందగంధవహశీతకరాదులు సందడింపఁగన్. 156

ఉ. తొక్కల తేజి నెక్కి ననఱేకుమిటారపువంకి సూటిగాఁ
జెక్కి బళీ యనం దరటుసేసి ఘుడాఘుడి రెండువీథులం
జక్కఁగ నూఁకినం జెమట జాఱి నొకించుక వన్నె సోఁకినం
ద్రొక్కినచోట్లు ద్రొక్కనిమరుం గని పల్మఱు మస్తరించుడున్. 157

ఉ. తోడన నూఁకి మల్లెననతూపులఁ గూడఁగ నేసి మర్మముల్
గాఁడఁగ మొల్లపూగొటికలం జుఱుకంటఁగ నొంచి తమ్మిపె
న్నేడెము చాఁటుచేసి తొవనేజముకొల్దికిఁ గ్రుమ్మి దికుఁ ల
ల్లాడఁగ జాజిపూసబళ మంది ఘనధ్వని మీఱి నార్చుచున్. 158

ఉ. పూవిలుకాఁడు కీరహాయము న్నుని నంటఁగఁ దోలి నిల్పి తాఁ
బోవడ లూఁది త్రొక్కి పరిపాటిగ ముందటి సాఁగి నిక్కి ముం
జేవడిఁ జూఁపి యూహనునిచిత్తము లక్ష్యము చేసి వైచె గా
క్రావళి నిర్గళన్మధుపరంపర నెత్తురు వోలెఁ గ్రమ్మఁగన్. 159

క. మారుం డంతటఁబోకస,దారుణగతి మించుమూవితలిరాకుఁగఱా
చూరిఁ గొని నఱికి పచ్చని,వారువముం డిగ్గి కదియ వచ్చి కడంకన్. 160

క. పేరెంబువాతి హల్లక,ఘోరకకుంతంబుఁ గేలఁ గొని భీషణవా
కారంబు మీఱి నదలిచి,క్రూరత నవ్మానిమది చుఱుకునఁ బొడువన్.

గీ. అంబరాంచలభాగదృశ్యంబు లగుచుఁ
దనరుతతాంతపృథువయోధరము లపుడు
లలితనవచంచలాలోకములఁ బెనంగి
పొదలి యూహాంసుఘనతమస్కరణ మడఁప. 162

సీ. అడరి జాలైనఘుర్ఘ్మాంబుపూరంబుచే వదలఁజాలనిధృతి వదలిపోయె
దట్టంబుగాఁ బర్వనిట్టూర్పుగాడ్పుచే నెడల నేరనిశీల మెగసిపోయెఁ
బెనఁగొని యుందంద యెనయుకంపంబుచేఁ జనలేనిమూర్ధన్యంబుజాఱిపోయె
వడిఁ బట్టు లేక వెల్వమపులకాళిచే విడువ నోపనిలజ్జ [1]విడిచిపోయె

---

1 చ-ట-పీటిపోయె.

నకట యంతటిలోనె యొండొకటి మాఱి
తత్తఱము మోహమును దిట్టతనము గాఁగ
నఖిలమానులు వెఱగంద నరుగుదెంచి
ధరణితలనాథ మునిఁ గఱకతి యొనర్చె. 163

క. అతనుశరవర్షధారా,హతి నిట్లు మహాజడాశయం బవిసిన నా
యతి యతులబోధనేతు,ప్రతినవయత్నమున నిల్పి పటువిస్మయుఁడై. 164

య. తనవిజ్ఞాననిరీక్షణస్మరణ నత్యంతంబు నూహించి త
ద్ధ్వనితాసన్నిధిదోషరోషభరనృత్యద్భ్రూభయుగాభీలుఁ డై
ముని[1]కన్దోయి మిడుంగుఱు ల్గురియ సంభూతక్షమాంభోనిధుం
భనగర్జాయుతహుంక్రియార్భటి జనింపం గంపమానోష్ముఁ డై. 165

ఉ. త్రాస మొకింత లేక సవిధంబునఁ గారులు పల్కఁ దేల యో
సోసి మదాంధురాల తలవోసి భవ[2]న్మతజాతిగర్వరే
ఖాసముదగ్రవైభవవికారము లిప్డ యడంతు నంచుఁ బే
రీసువడి న్మపించె నల యింతి నరాంగన యై జనింపఁగన్. 166

క. ఈకరణి నమ్మహర్షివి, భాకరునెఱిమినుకుల న్న్వబంధుర కాంతి
శ్రీకామనీయకవిభూ, న్యాకృతి యై చంద్రరేఖ యడలుచుఁజనియెన్. 167

సీ. అరయ ననగ్నికుండాహుతిస్తోమమై బూదిఁ గూడె సుమాస్త్రిపోడిమెల్లఁ
జర్చింప నూషరస్థాపితబీజ మై ధూళిఁ గూడె సమీరుహాళి యెల్ల.
జింతింప వఱిదఁ గూర్చినచింతపం డయి నీటఁగూడె హిమాంశునేర్పు లెల్లఁ
గనుఁగొన నడవినిగాచినవెన్నె లై చెల్లఁగూడె వసంతుచెల్వ మెల్ల
నకట చక్రాతిపై వాన యగుచుఁజెదరి,పఱిచెనలువంకలకుఁబక్షిబలము లెల్ల
విశ్వభూనాథ విను పదివేలమంది, మన్మథులకైనవానిదెమల్పవళమె. 168

క. ఆవేళ వాలుఁ బోవం, గావైచి లతాంతశరుఁడు కట్టా మునుము
న్నీవిధ మరయక [3]యిట్టులు, రావచ్చునె మనసుకావరంబుననన్నుచుఁ. 169

క. వెనువెనుకకుఁ జని యొకపూ, చినసంపెగతోమ్మ రెండుచేతుల నవలం
బనముగ నొనరిచి పదముల, నెనయించినదృష్టి మస్త మెత్తక తనలోఁ.

---

1. క-కన్దోన. 2. చ-భవత్సురజాతి 3. చ-ట-నాకుఁ.

క. నమదగతినిగిడిచిన వ్య,ర్థములై శతధాసహస్రధా నానాళీ
కములెల్లఁ జనియెను దళి, తములై చట్రాయి వానితలఁపు కటకటా. 171

సీ. [1]వెలవెలఁ బాఱెడువేళఁ బెన్గట్టు క్రేపులఁ బట్టికుందెడువాని నమ్మి
వనములపాలయి మునుపున్నదళముల వదలి జాతికిఁ బాయువాని నమ్మి
తనరాకపోకలు గననీక మాయ మై వడఁకుచు వర్తించువాని నమ్మి
కొమ్మలలోఁ డాఁగి కొడికి లావులు డాఁచి వంచినతల లూఁచువానినమ్మి
కటకటా దేవసభలోనఁ గండ్రొవ్వు
మాటలాడితిఁ గాని యీపాటివారె
యాప్తులనియెంచలేనైతి [2]నపజయంబు
పాల్పడితి నంచుఁ జనియె నాభావభవుఁడు. 172

క. ఆచంద్రరేఖయును ద,ద్వాచంయమిశాప మెనసి వసుధ నవసుధా
రోచి యగురుక్మబాహు, శ్మాచక్రేశ్వరునకు గుమారిక యయ్యెన్. 173

శా. ఆవృత్తాంత మశేషము న్వీబుధలోకాధీశుఁ డేతద్వయ
స్యావాక్యంబుల నాలకించి సురకార్యాపన్న కావేలుపుం
బూవుంబోణికి ధాత్రి నామరపురీభోగోన్నతు ల్గల్గఁ జే
తోవీథిం గరుణించి పంచె శుభగీతు ల్నేర్పఁగాఁ దుంబురున్. 174

శా. ఆగంధర్వుఁడు వచ్చి నాఁ టగొలె నత్యానందసంయుక్తుఁడై
రాగప్రౌఢిమ మీఱి గీతములు నేర్ప న్వేడ్క నే నమ్మహా
భాగుం గన్గొన నేగి యిప్పు డతఁ డింపన్సహ్యకన్యాతటీ
భాగావాసుని రంగనాయకుని సంప్రార్థింపఁగా నేగెదన్. 175

క. అని పలికి విజయలోలువ, చనముల నాచంద్రభానుచర్య సకలమున్
విని ముని సమ్మదయుతుఁడై, పనివినియెం బిదప సత్యభామాసుతుఁడున్.

మ. సకలశాస్త్రాతల[3]పుణ్యగణ్యపురవీశాదకుఁ డైనట్టిమా
నికులో త్తంసము వాగ్విలాసములు వింశే నెచ్చెలీ యెంచు ని
ష్టికృతార్థం గనుఁగొంటిమే యితనిసాటిం బల్క-నిద్ధాత్రిలో
నొకసిద్ధుండును లేఁడు పో యనుచు నత్యుత్క-ంఠితస్వాంతుఁడై. 177

---

1. ట-వెలవెలఁబాఱుచు వేగబెన్గట్టుక్రేవంబడి. 2. చ-ట-నపయశంబు. 3. ట-చక్ర పుణ్యపుర.

క. చెలికానికేలునం గేల్, నిలిపి కొలిచి వచ్చుజనుల నిలునిలుఁ డనుచుం
బలుమాఱు మానిచర్యలు, పలుకుచు వేఱొక్కపువ్వుఁబంది లరిగెఁ.

శా. గాంభీర్యాంబుధిరాజ రాజధరవాక్ష్వాణేశపత్రిప్రభా
శుంభత్కీర్తిసమాజ మాజనకచక్షుర్వైఖరీవంచితా
హంభావామరభూజ భూజననికాయస్వాంతభృంగావళీ
సంభావ్యాంఘ్రిపయోజ యోజకవిధాసంప్రీణితారణ్యకా. 179

క. అక్షీణయోగశిక్షా, దక్ష జగత్త్రితయసాక్షీతాదీక్షిత దు
ర్లక్ష్యచిదక్ష్మాదక్షను, దక్షపణక్ష్మమన్ను రాపద క్షాంతినిధీ, 180

తరళము. స్వీరధిరాజసదనరాజసభముఖీజనాతిభా
స్వీరశిరోజనవసరోజసరసమాజసంతతా
చరితపూజ నవిత్తతేజ జపిత్తయాజకచ్ఛటా
సురధరాజ శుచిధరాజశుభనభాజనోన్నతా. 181

గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయ యోగీంద్రచంద్రచరణారవింద వందన సమాసాదిత సరసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్యప్రణీతంబైన చంద్రభానుచరిత్రంబనుమహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

చంద్ర భానుచరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీదత్తాత్రేయ సదా, మోదితసకలాదితేయ మునిగేయ చిదా
స్వాదాప్రమేయ యనసూ, యాదేవీశుక్తివాక్తికానఘకాయా. 1

వ. అవధరింపు మాసమయంబున. 2

గీ. అచట హితుఁ జూచి హరిసుతుం డనియె మనల
కిచట మ్రొక్కంగఁ జన దేవ్రఁ డెదురయచ్చె
మునివచనభంగి రెం డొకపనియ గాఁగఁ
[1]దెలిపెఁ గుండినమునకుఁ బోవలయు మనకు. 3

క. మనవీరసేనునకుఁ గుం, డినమునఁ దుంబురుఁడు వీణ నేర్పెడునఁట యా
తనియనుజ యొకఁ తె కుముదిని, యనఁ గలదఁట కార్యసిద్ధి యగు మనకచటన్

[2]ఉ. కావునఁ బంచసాయకుఁడు గంజభవాత్మజుచేతఁ గానవి
ద్యావిదుఁ డై ప్రసిద్ధిఁ గనునంతకు మున్నుగ నేగి గేయలీ
లావిధు లెల్లఁ జాలఁ బదిలంబుగ నేర్చి యెట్టులైన నే
నావనజాక్షిఁ దెచ్చెద సఖా యట కీర్తును సంభ్రమంబునన్. 5

క. నా వెంటనె ర మ్మిక మన, మీవిధము పురంబుఁ జేర నేగి హరికి స
ద్యావనితకు నెఱిఁగించిన, [3]బోవఁగనీ రిదియ వెడలిపోఁ దతి యనినన్ 6

చ. అతఁడును నట్లకాక యన నప్పుడ వా రసహాయశూరు లై
ప్రతిదివసప్రయాణములఁ బట్టనపక్కణదుర్గదుర్గమా
యతతటినీనగీగహన లసంతము లొక్కట దాఁటి పోయి రు
ద్ధతగతి వంత నిచ్చటఁ దదాప్తచమూనివహంబు లెంతయున్. 7

చ. క్రమమున నెల్లెడ న్వేఁకకి కానక క్రన్నటిపోయి యయ్యదూ
త్తమునకు ఖిన్నవించుటయుఁ దత్ప్రమదాసుతబాంధవాప్తన
ర్మము లడ లొంది భావిశుభకార్యము నారదుచే నెఱిఁగి హృ
త్ప్రమదమునుఁ గాంచె నిచ్చట నృపాలకుమారసతంసు లొక్కెడన్. 8

---

1. చ - దెలిసి. 2. ట-లో లేదు. 3. చ - బోవఁగనీ రిపుడ వెడలిపోవుఁగ మనినన్.

క. కని రలదుర్వాసుతపో, వనము న్నతతోజ్జ్వలత్నవనముం బుణ్యా
వనము న్నంయమిపదపా, వనముక్ జనదుష్ప్రియూనివహాధావనముక్. 9

క. కనుఁగొని యానందము నె, మ్మనమునఁ దళుకొత్త ధరణిమండలపతు ల
వ్వినమధ్యము దతియఁగఁజని, కనుఁగవలకు మోద[1]మిడునొకానొకచోటక్.

ఉ. మార్గాయాసము పో నికుంజపటలీమధ్యంబు సొ త్తొంచి యం
తర్గేహంబున యంవపోలె సుఖనిద్రం జెంది రుల్లోలసం
సర్గానర్గళభానుజానిలసదాసంఘృష్టరంభావనీ
వర్గోత్తాలపలాశపీజనమునాఘార్వ్యధూతఘుర్తంబుగక్. 11

ఉ. ఆయెడ నాశ్రమైణయుగ మచ్చట నచ్చట లేఁతపచ్చికల్
మేయుచు సారె నొండొకటి మేనులు మూర్కొనుచు న్రయంబునక్
డాయఁగ వచ్చి యాధరణినాథుల [2]మానిజనభ్రమంబునక్
రాయిడిఁ జేసెఁ బైఁ బడి చిరంతనతాదృశవాసనారతిక్. 12

చ. అలయిక నిద్రవోవుతఱి నాగతి సారెకు రాయిడించినక్
దెలిసి తటాన మేలుకని దిగ్గన లేచి యదూద్వహుల్డమున్
గలఁగుచుఁ జూచి చెంగునను గంతులు వేయుచుఁ బొంచునట్టి జిం
కల బెవరించి జోడు దలఁగం గలగుండువడంగఁ దోలినక్. 13

చ. మిగుల భయార్తి నొండొకటి మించఁగ రెండును రెండుదిక్కు లై
తగ బుసకొట్టుచుం బొదలు దాఁటుచుఁ గ్రమ్మఱి చూచు చుప్పరం
బెగయుచు గాలిఁ దీవ చలియించినచైనఁ దొలంగిపోవుచుక్
దిగులున వచ్చి యమ్మునిపతిం గని యుల్కుచుఁ జెంత నిల్చినక్. 14

శా. ఆదుర్వాసుఁడు వానిఁ జూచి యపు డత్యంతారుణాపాంగవీ
క్షాధామంబులు దిగ్వటంకముల నుల్కాజాలము న్నింప ను
ర్యాదాలంఘనజాంఘికాగ్రహముతో నౌరా మదీయైణలీ
లాదాంపత్యముఁ బాపె నెవ్వఁ డని చుల్కక్ ధ్యానసంసక్తుఁ డై. 15

క. యదుసాధనంబనులఁ గా, మదినెఱిఁగి కటంబు లదర మౌని కటకటా
తుదమొద లెఱుఁగకమదమునఁ, జెదరినమదినింతసేయుఁ జెల్లునెయనుచుక్.

సీ. ఎఱుఁగరే జేవతాధీశుసంపద లెల్లఁ గడలిలోఁ గలిపినగబ్బితనము
మఱచిరే సత్యభామామురాముల బండి[3]గొడ్డులఁ జేసినగొడ్డుతనము

---

1. బ - మొసఁగఁగా. 2. చ - మౌనిభ్రమంబునన్వడిక్. 3. చ - గోలచేసినయట్టి.

తలఁపరే యరవిందధామునిల్లాలి ధాత్రికిఁ గూల ద్రొబ్బినదిట్టతనము
చూడరే రోఁకటిమూలికై సాంబుతోఁ దమునెల్లఁ దిట్టినదంటతనము
పెక్కులేమిటి కరయరే భీషణాక్షి, వీక్షణాత్యుగ్రహుతాశనకణశిఖ
శోషితజ్జ్వాలికలలోకమొక్కమొగిన, భస్మముగఁ జేయఁజాలినబంటుతనము.

క. అని శమము లోహాయన ముని, యనిశము లోనడరురోష మగ్గల మగుచుం
గనికరము మాఁపఁ జఱచుఱఁ, గని కరమున శాపజలముఁ గైకొనుసంతన్.

సీ. బహుకాలసాధ్యతపస్స్వ మేటికి మంటిపాలు సేసెద వని పలికె నత్రి
యాదవాన్వయులఁట యన్న యీతెగువ నీకనుచితం బనెఁ గర్దమాగ్ర్యజాత
సాంజలిస్సై యుపాధ్యాయ యీయొకతప్పు సైరింపు మనియె శిష్యవ్రజంబు
అంతకు నెంత నీ వటువలెఁ గోపింప నది లక్ష్యమా యని రన్యమునులు
మఱియుఁ దలకొకమాటగా మౌనినాథ, తాళుమన నవ్వ సేయక తపసినిజప్ర
గంబు లెట్లట్ల వారును గవ దొఱంగి, కలఁగ నిమ్ముని శాపోదకంబు విడిచె.

క. అట్టిమహారభసపుఁదఱిఁ, జెట్టుప డిగినట్టు లగ్రసీమ మొలచిన
ట్లుట్టిపడినట్టు [1]మౌనులు, కట్టెదుట న్యాప్యసమాని గనుఁగొనరయ్యెన్. 20

సీ. సత్యవతీమానసము నొందుహంసేంద్రు ముడిపడునిడుదకెంజడలవాని
భరతరాజాన్వయోద్ధరణుఁ డైయును సౌమ్యు విరివమ్మిపూసలసరమువాని
వాసిష్ఠవంశాప్తి వఱలుముక్తాగ్రణి పలుచన్నినిడుయోగపట్టెవాని
నలఘుభారతకళాకలితుఁ డౌనన్పతిఁ జెఱుత [2]పప్పళివన్నెచేలవాని
బ్రాకృతనవచోవిభాగవైభవధురీణుఁ, గేల మున్నీటిక్రొన్నీటిగిండివాని
నాపరాశరపుత్త్రు నుద్యత్ప్రకోప, తామ్రతరనేత్రుఁ గాంచి దుర్వాసుఁడప్డు.

క. ననసపవినయముఁ బల్కుచు, ననసకగత్రిఁ దోఁడితెచ్చి యాలిక్యంబుల్
సవరించిన నమ్మునిపతి, యవి గైకొన కనిరొ భీషణార్భటి మెఱయన్. 22

ఉ. బాలురు పుట్టుభోగులు నృపాలతనూభవు లెండకాఁకఁ జేఁ
దూలినవారు సిద్ధ్రతమిఁ దోఁగెడువా రొకతప్పు సేసినం
దాళక యేల కావరమున న్శపియించితి వోయి యిట్టిసీ
కేల మునిత్వ మేల జప మేల జటాభర మేల నేమముల్. 23

[3]సీ. మునుమున్న యపకీర్తిజనియించినటియించునామీఁదప్రాయుగంబాడనిపట
ముంగలదురితసమూహంబులుదయించునామీఁదఁబుఱ్ఱకంబులంకరించు

1. చ - తపసుల. 2. చ - పుప్పొడి. 3. ట - లోఁతేదు.

దొలుదొల్త నఖిలవిద్యలును నీరై జాఱి నామీఁద ఘుర్ణాంబు వడరు మేన
మొదటనే తపము సమూలంబుఁజలియించు నామీఁదఁ బెదవి బిట్టుచరసాగుఁ
గాన నూఱక శపియింప మానిపతికిఁ, దీరునే యోయిమానిసిదిండితబిసి
విసపుఁజెట్టున కూడలు [1]విడిచినట్లు, జడలుజనియించి చెఱిచె మస్తమున నీకు.

చ. మును నని పేరువెట్టికొని ముక్కునఁ గోపముఁ దాల్చి యీగతిఁ
జనుల శపింప దీన నొకసర్గతి గల్గునె మర్త్యమాత్రులే
పసజవళాక్షనందనులు వారలు వారలఁ జూడకున్న న
ద్దనుజవిభేదిఁ జూడవలదా ఖల దారుణ ఘూర్ణవర్తనా. 25

[2]క. అని యనితరసహ్యంబైఁ, గనగనమనుచూడ్కిఁ గోపకళ క్రాలుకొనఁ
మును మునిసి యత్రితనయుం, గని కనికర ముడిగి పలికి కటకటఁ బడినఁ.

క. రోషారుణాక్షివీక్షా, భీషణనదనంబుతోడఁ బెదవు లదర నా
దోషాకరానుజుఁడు కటు, భాషణముల వ్యాసుఁ జూచి పలికెను గలఁకఁ.

ఉ. వంచన నావనంబునకు వచ్చి మదించి దయావిహీనులై
పెంచిన యేణశాబముల బి ట్టడలించినఁ జూచి నేను గో
పించి యథోచితంబుగ శపించితి నిందుల కీవు వచ్చి గ
ద్దించఁగ నేమికారణము డొల్లఁగదోయి భవత్ప్రతాపముల్. 28

[3]క. వాకిలి దెఱచినఁ జాలుఁ, సాకిరి బలికెద నటంచుఁ జనుదెంచి కడుం
జీకాకువడఁగ నాడిన, నీకు న్వోఱుచెదమె తెలియనేరవు మమ్ముఁ. 29

చ. నను మునిపుత్రు నాడుగతి నాటఁగ నాడిన నేఁడు నీకు నే
ననునయభాషణంబులఁ బ్రియంబులు పల్కుదునే యమర్షసం
జనితనితాంతభీషణనిశాతకశాతరశేక్షణంబులం
గినుక నడంతుఁ గాక వెడగి[4]ప్పలు నాయెడ మాను మం చొగిఁ. 30

ప్రగ్ధర. క్రుద్ధుండైతే బట్వీఁడిం బల్కుదును సభుడు దృఢాంకూరితాహంక్రియాసం
బద్ధద్వేషంబుతోడం బ్రళయశిఖిగతి న్మండుదుర్వాసు వ్యాసుం
డిద్ధామర్షంబుతోఁ బి ట్టెగసి పలికె వా రిద్దఱుం దాళలే క
ల్పోర్వఁగత్యం బొప్ప ననోర్వ్యము శపనవిధాయత్తు లై యుండునంతఁ. 31

---

1. చ - వీఁగినట్లు. 2. ట - లోఁబర్వ్యమనపమాఱు ''అనిన'' అనుమాటమాత్రముగలదు.
3. ట - లో దీనితో నైనుపవ్యములయ ''ఆయిద్దఱుం బెద్దప్రొ గ్గుద్దవిడిం బిఱుతివియక పోరునెడ
నబ్బాలకవ్యాయఁబు'' అనువచనముమాత్రము గలదు. 4. చ-వెడక్కిద్దలు.

క. విఱిగె ధర జరిగె నుడుతతు, లొఱగె నభం బరిగె వార్ధు లూటాడె గిరుల్
వెఱచె జగ మఱచె దిశ ల, త్తఱి వారలరోషగద్గదధ్వానములన్. 32

ఉ. గ్రక్కున లేచి యంపసెలగల్ దగు పెన్బొదులూని సింగిణీ
లెక్కిడి చేత నాలుగయి ద్దేచ్చినతూపులు సంతరించి నల్
ప్రక్కలఁ జూచుచుం గలకలం బుదయించినత్రోవ నిల్చి యా
దిక్కునఁ బాఱుసంయములు దెల్ప నశేషము నాలకించుచున్. 33

మ. చని యగ్రావని వారు గాంచిరి జటాసంఛన్న [1]సర్వాంగులన్
జనితేర్ష్యావశులన్ మిథశ్శపనదిత్సాప్రస్ఖలద్వాక్యులం
గనదాలోకవికీర్ణపావకుల హుంకారోర్జితాన్యోన్యత
ర్జనులన్ భ్రూకుటిభీకరాకృతులఁ బారాశర్యదుర్వాసులన్. 34

[2]క. కాంచి ప్రదక్షిణవిధు ల, త్యంచితగతి నాచరించి సాష్టాంగము ల
ర్పించి యలమునుల వారు ను, తించిరి గంభీరభారతీగుంభనలన్. 35

సీ. శౌరిపాదాబ్జసంసక్తాయ ముక్తాయ సోమచూడారత్నసోదరాయ
సకలపురాణప్రశంసాయ హంసాయ బలభేదిగర్వవిభంజనాయ
సత్యవతీగర్భజాతాయ పూతాయ కర్దమజానందకందలాయ
శ్రీవసిష్ఠకులప్రసిద్ధాయ శుద్ధాయ శాంభవతేజోంశసంభవాయ
నతిరమర్త్యనుతాయసుప్రతిహితాయ, నతిరవార్యనవార్యమద్యుతియుతాయ
నతి రతివివిక్తతనయాయ తతనయాయ, నతి రశేషవిశేషమత్యతిశయాయ.

క. అని యిరువురఁ బొగడిన నం, దనసూయసుతుండు శాంతుఁడై నిజశాపో
క్తిని శాతశూలకృతశా, తనుల యదూద్వహులఁ జూచి దయతోఁ బలికెన్.

ఉ. మీ రొకరేఁడు జో డెడసి మీఁదటఁ గుండిప[3]పట్టనేందిరా
గారములోన నొండొకని గన్గొని వాంఛితవైభవంబు చే
కూరిన నింపుసొం పెసఁగ గోపవధూపతితోడఁ గూడి మీ
ద్వారవతీపురంబునకు వత్తురుగాని తలంక నేటికిన్. 38

క. అని పలికిన దుర్వాసో, మునిచేఁ బనివిని దయాసమున్నతు వ్యాసుం
గని పునరవనతి సలిపిన, ననుపమవాత్సల్యగరిమ నతఁ డిట్లనియెన్. 39

---

1. క - దివ్యాంగులన్. 2. ట - లో దీనితోఁ బై మూఁడుపద్యములకు మాఱు "చూచి ప్రదక్షిణనమస్కారంబు లర్పించి యున్నంజూచి యనసూయాసుతుండు పర్యార్ద్రచిత్తుండై" యను వచనముగలదు. 3. చ - పట్టనామరా.

చ. అభిమతకవ్యకాపటిణ్యైకకుతూహాలశాలు లై మహా
విభవవిశాలులై మనుఁడు విశ్వంధరానలయంబు మెచ్చ నో
శుభమతులారయంచుఁ దముఁ జూచి యనుగ్రహ మాచరింప వా
రభినవధైర్యశౌర్యహృదయాంబుజు లై చనుచు న్మనంబునన్. 40

[1]సీ. వనతరుల్మఱువైనఁ గనకపోదు మొ యంచుఁ దమపరస్పరవదనములు గనుచు
గెడవాయఁ దెరువున నెడసిపోదు మొయంచుననోన్యహస్తములలమికొనుచు
ఘనఝిల్లికార్భటి వినకపోదు మొ యంచు సారె మిథోవాక్యసరణి వినుచు
మదగజాదినిరీక్ష మఱిపునచ్చునో యంచు నితరేతరవిమర్శ మీయకొనుచుఁ
దఱచు వంకల ననుచుమాధవులఁ బెనచు
జమళిమల్లియ లునుచు వాసనలఁ గొనుచుఁ
బొలయుగాడ్పుల నినుచుచల్వలనె మనుచుఁ
గలయఁ దేఁటులఁ బెనుచు మార్గములఁ జనుచు. 41

క. ఈఱిములు గుబురుకొనునెడఁ, దాఱుచు వా రేగు తెరువు దప్పి చెమట మై
నేఱులుగఁ గాకి దూఱిని, కాఱడవిని బోవుచో నొకానొకచోటన్. 42

ఉ. అధ్వగదత్తతిలాక్షతగ్రహణసంకులమూషికారాజకూజితములు
శ్లథవప్రపాపాణసంధిజాతవటాననీరుహాలోలఝిల్లీరవములు
లూతాఘటితతంతుజాతాభిన్నతదారుగోపానసీ[2]నటద్ఘుణరుతములు
ప్రశిథిలప్రాసాదభాగగేహనోన్యనీడభ్రుశ్వపక్షినిస్వనములు
జీర్ణమునిమ్రోయఁ జెవరినచిత్తరువ్రలఁ, బడినగోడలనొరగుకంబములఁబట్టు
వదలుగారలతోఁ గానవచ్చె బహుశి, వాలయం బైనశూన్యశివాలయంబు.

మ. ఘనహాళిం బెనఁగొన్నబల్లిపర రేఖాచంద్రుఁ డంగంబుఁ జెం
దినజీర్ణోరగకంచుకచ్ఛటలు తాదృగ్భూష లందంద చిం
దునుసుల్ భూతిరజంబు నై తనర రుద్రుం డట్టిశూన్యాలయం
బునఁ గాఁపుండియుఁ గాంచుఁ బ్రాక్తనమహాభోగంబు లెల్లప్పుడున్. 44

గీ. ఆమిషభ్రాంతిచేఁ జించినట్టిజీర్ణ, చిత్రపటఖండములు పైనిఁ జెదరి రాలఁ
దాల్చి తగు నందు మూషికతల గణాధి, పతికుథాలంకృతానేకపములనంగ.

సీ. అన్యోన్యనాదకుప్యత్సింహహుంకృతి హోరనురొదఁ దలయేసు వొడము
భుజగభీమూలయభూమిఁ బేర్కొనిన పిచ్చిలవిషంబున నోరు చేఁదుదాల్పఁ

---

1. ట - లో లేదు. 2. చ - నదద్ఘుణరుతములు.

జటులరుంధూప్రభంజనమహోద్ధతిఁ గ్రమ్ముసురమంటఁగనుఁదద్ధిచుఱుకుఁ బూర
సమవవాహారివిషాణఘట్టనభీతి నిగుడునన్నున మేనుసగము గాఁగ
నహహాచట్రాతిఁంటివాఁడగుటనచట, శంభుఁడొకయించుకేనియుశంక లేక
నిలిచెఁ గాక మఱెవ్వఁడఁదలఁచిచేని, తోలు నెమ్ములుఁగనుపట్టఁ దూలఁ దెట్లు.

చ. మున్ను గజవైరి యం చడుగుముట్టఁగ వప్రము ద్రొబ్బి తో గజా
ననజనకత్వ మెంచియె వనద్విరదమ్ములు దమ్ముఁ గర్ణచా
లనములఁ ద్రోఁచి హస్తసలిలంబున దాఁచి ఘటించుఁ బద్మినీ
ఘనరసయోగసంతతవికస్వరపుష్కరము ల్తదీశుపైక. 47

1సీ. చీలలు చెదరి బచ్చెన చిట్లి వానలఁ గూలుకొమ్మలతోడి గోపురములు
పొరుగూరిప్రజపాడుపొలము మేఁపుచు రేలమందలాఁగినభోగమండపములు
నుసిపట్టి పడి నుగ్గునూఁచంబులై బండికండ్లు దక్కఁగ నేలఁ గలియుతేరు
లెడలేక తఱచు వ్రేలెడు జిబ్బటీలచే గబ్బులు వెడచల్లు గర్భగృహము
లోరఁగలుఁజులువడి తాపలూడిప్రాఁచి, బూరటిలినీరుగననీకపూరిమొలచు
బావులును గల్గునచట భూపాలసుతులు, చేరియొకచోట నలఁతనసించునంత.

క. భీషణతరహాయహేషా, ఘోషము వినవచ్చుటయును గుఱిఁగట వా ర
న్వేషించి కాంచి రస్రువి, శేషోజ్జ్వల మైనయొక్క చిత్రరథంబున్. 49

ఉ. కాంచి తవగ్రధీరతురగస్ఖలణంబుఁ దదీయలోహచ
క్రాంచలపాటనంబును దదస్రసమృద్ధియుఁ దత్పతాకికా
భ్యంచితకాంతియు న్నయనపర్వముగాఁ జెలికాని సూతుఁ గా
వించి ముకుందనందనుఁడు వేడుకఁ దద్రథ మెక్కి తోలఁగన్. 50

సీ. వంకరకొంకరవలుదకోఱలు మించుసెలవులపొల కీఁగ లలమిమూఁగఁ
బెలుచ బీఱనరాలు పెనఁగొన్నముస్తంకబరుసుగుత్తుకఁ బ్రేవుసరులు వ్రేల
నీచవోయినయట్టియూఁచపిఱుందుపైఁ గఱకుతోలట్టి పెన్మఱికి వలన
నిఱుకటంబుగఁగ్రుంగియుఱుపోయినగూడమూఁపుపైగదమిన్నముట్టి వెలుఁగఁ
గోఱమీసల గిజిగానిగూఁడువోసి, నోర మానిసితలలు లేనారికెడపుఁ
బొంజ్లములవలెఁబీల్చుచుభుననభయద, కాయుఁడొకరక్కసుఁడు వాఁడిగిడియవచ్చి.

2మహాస్రగ్ధర. కటినోగ్రగ్రంథిసృక్వీగ్రధితపిశితదుర్గంధసంబంధశశ్వ
చ్ఛతనాసాదేశవాసిశ్వసనవిసరసంచారఘోరాననాయుఃపి

---

1. ట - లోనిధియు దీని క్రిందిదియు లేవు. 2. ట - లోలేదు.

పిఠరప్రన్యక్తదంష్ట్రాపృథుమథనభవత్ఫేనసంతానకుల్యా
లుఠనార్ద్రోన్నిద్రజిహ్వాలుఠనభయదఫల్గుధ్వనిక్ రాఁ బలెక్. 52

ఉ. ఓరి వరాక నేఁడు మది నోడక మామక కాననాంతమున్
జేరుట యెట్లు చేరి పయిచేటు గణింపక కండఁగ్రొవ్వినం
దే రిది యెక్కఁ బెట్లు విధి ద్రిప్పుకరాఁ బొలకై కడంగునా
బారికి నగ్గమైతి విదె [1]బల్విడి మ్రింగెద నీక్షణంబునన్. 53

క. ఎచటికి నరిగెద వని రా, త్రిచరుం డాభీలశూలరేఖఁ [2]జదలఁ ద్రి
ప్పుచుఁ జటులహుంక్రియూర్ఛటి, నచలము లూటాడ నతిరయంబున వైవన్.

[3]ప్రగ్వణి. గాఢనక్తంచరగ్రామభస్మీకృతి, ప్రౌఢరుద్రేక్షణప్రాయశృంగత్రయా
లీఢఘుంటారవాళీకరాళాంతకృ, ద్రూఢగర్జాప్రజారుంతుదధ్వాన మై 55

శా. అశూలం బసుదేరఁ గ్రూరతర బాహాగర్వదుర్వారుఁ డై
యాశాభూధరకూటకోటి వడి నూటాడంగ బిట్టార్చి ధా
త్రీశోత్తంసము విల్లునంచి గొనయుం బెక్కించి చే మించి నా
నాశాతాశుగము ల్నిగుడ్పు నది సాంద్రజ్వాలికాభీల మై. 56

భుజంగప్రయాతము. కరాళాశుగౌఘుంబుఁ గైకోక పైపై
నరాళాకృతి స్రా మహాబాహువీచీ
మరాళచ్ఛటాస్ఫూర్తిమద్వ్రజ్రహేతి
త్వరాలక్ష్మీ దచూచ్ఛలదండంబుఁ ద్రుంచెన్. 57

గీ. త్రుంచుటయు నఖర్వదుర్వారకోపుఁ డై, యసుర శక్తి వైవ హరినుతుండు
దానిఁ బటుకృతాంతదంష్ట్రానితాంతశి, ఖాంతకాంతకుంతహతి నడంచె. 58

క. తనశక్తి యిట్లు వడనం, తన భక్తివహింప కసుర తత్సమరమునం
దనుశయముఁదొఱఁగిక్రమ్మఱి, ననుశయమునలీలనొకమహాగదగొనుచున్.

[4]మత్తకోకిల. రాజరాజయకాంక్ష న న్నెదుర [5]న్నరుం డితఁ డెంత యా
రాజరాజసఖుండు నోపఁ డరాతిఘాతిధృతాసిధా
రాజరాజున కస్మదస్త్రపరంపరల్ జత జంభవీ
రాజరాజముఖామరావళి నైన నే [6]నలయింపుదున్. 60

మాలినిని. అని యనితరధార్యాహార్యశౌర్యాస్పదం బై
కనకన మని నిప్పు ల్రక్కునుద్యద్గదం గ్ర

---

1. చ - ట - బట్టి మెసంగెద. 2. చ - ట - జెదరఁ. 3. ట-లోలేదు. 4. ట-లో నీక్రింది నాలుగుపద్యములు లేవు. 5. చ - ళరన్నరుఁ డెంతయా. 6. బొలియించెదన్.

క్కనఁ గనలుచు రోషాయత్తచిత్తంబుతో వాఁ
డని ననియతమార్గుం డౌచు రాచూలి నైచెన్. ౬౧

ఉ. వైచిన నమ్మహాగద యవార్యగతిం దను డాయ వచ్చినం
జూచి నృపాలుఁ డోరసిలి శూరతమైఁ బరిఘంబు సాఁచి రెం
డై చటులాకృతిం బడ రయంబునఁ ద్రుంచిన నన్నిశాచరుం
డేచినకిన్కతో నొకమహీరుహముం బెకలించి యార్చుచున్. ౬౨

క. బిరబిరనఁ గేలఁ ద్రిప్పుచు, దురదుర నేతేర ధరణిధూర్వహుఁ డతనిం
బరిమార్పఁగరా దొండొక, తెరువున నని యనుసమరదృఢసంభ్రముఁడై.

వ. ఆసమయంబునఁ బగఱపొగ రిగుర నెగుచుకతఱి సబలంబు లగుసబళంబు
లును విలిప్తహాటకంబు లగుఖేటకంబులును ముసురువిసమున నెసకమెసఁగుచి
లువపిలుకలఁ గలకల నగుతళతళనిచిలుకుములుకులును నవక్రరుచిక్రమా
క్రాంతదిశాచక్రంబు లగుచక్రంబులును బరరాజసమాజంబు నాజిం బరా
జయంబు నొందించు తేజంబులు గలనేజంబులును నిజకమణజనితవిస్ఫుటస్ఫు
లింగసంఘసంఘృష్టవియత్తలంబు లగువత్తలంబులు మొదలగునానాయుధం
బులు గల్గ నాయోధనంబులం బ్రతివీరవరదం బగునరదంబు వఱపి నిరు
పమప్రభాప్రభాతభానుండగుచంద్రభానుం డాతతకేతనాకుంభఘంటాఘణ
ఘణాత్కారంబులును రంగత్తురంగగళకలితకింకిణీక్రేంకారంబులును సధజ్య
కోదండశింజినీటంకారంబులును సైంధవతోలనాలోలవిజయలోలహుంకా
రంబులునుం గలసి యుద్వేగకలకలంబుఁ జిలుక నలుక నమిద్ధరయంబున
నెదురుపడి కదిసినఁ జుట్టుముట్టి రట్టకై మట్టుమీఱి నెట్టుకొనిన దిట్టతనం
బునఁ బుట్టు నట్టహాసంబున ధరాధరఘట్టంబులు బిట్టువియ నొక్కట నా
రక్కసుం డుక్కుమిగిలి ప్రక్కన నక్కుమారశిరోమణి కిరీటపాటనవ్యారా
పరాయణంబుగా (నుత్తాలసాలం బాఫీలగతి గిరగిరం ద్రిప్పి వైచె వైచిన
నుఱక రాజు దాని నఱకె నఱికినం బిఱికిగొనక యయ్యసుర కుప్పించి
యెగసి నుగతనంబున సారథివేరురంబున బోరన ధారాళరక్తంబులు గురియ
సురియఁగొని పఱియలువడ నడిచిన నప్పు డప్పడమితేఁడు కడువడిం దొడరి
కడలుకొను కడిమిం బొడముసిడిముడిఁ దడఁబడక గడిసేసు ననురనిడుద
గొడలు నుడివడఁ దొడివడ నలుగడలు గడగడగడ వడంకి జడిగొని
నెడలు బెదరంద వారికడిందియరంపఱ నింప నన్నిలింపారి తలంపొంచి కొంచె

( ) ఈగ్రంథము చ - లో మాత్రమున్నది.

మానమానసుం డై దరిసి మురిసియు) వివిధసవిధకుధరకూటఘూటంబులు
నిరాఘాటపాటవంబున నుత్పాటించి మించినక్రొవ్వున నవ్వీరవరేణ్యు నెడ
ఱువ్వి నవ్వుచు నార్చి కార్చిచ్చుపగిదిఁ బేర్చి వికటకటతటనికటదంష్ట్రాపుటం
బులు గిటకిట గీటుచుఁ గుటిలగతి నుడుపమండలంబు సోఁక నేకజాంఘికత
లంఘించి మిలచినం గాంచి యస్మంచు వెలుంగుకొలముదోర మెచ్చి యిచ్చం
బొగడునయ్యెడన గగనతలంబుననుండి మగిడి రథచక్రంబు లికుసులకొలఁది
దిగఁబడ నొగలిమీఁదికి దుముకి కిఱు కనకుండ సూతు నాతతకరచపేటా
స్ఫోటంబుపెల్లునఁ ద్రెళ్లి మూర్ఛిల్లుఁజేసి యుబ్బి బొబ్బ లిడునబ్బలియుని
జూచి యద్దానవరిపుసూనుండు నిజనిశితకరకరవాలధార నురంబు చుఱుకు
చుఱు కన నఱికినఁ బిఱికితనంబున వెఱచఱచి పిఱుతిగిచి యుఱికి పఱచు
టయుఁ దానును వానివెంట నంటి బంటుతనంబునఁ బృథుతరరథావతరణం
బొనర్చి యఖండకోదండపాండిత్యంబునఁ దెఱచుమెఱుంగులు గితికొన
మిఱిమిఱి మెఱయు నుఱిది గొఱిక లురవడిం గెరలి సరిపెణంబఱిపి నఱుము
చుఁ దటిమినఁ దెఱిపి గనలేక నాకిద్వేషి కాలికొలందికి నరిగియుఁ దిరిగి
మరలం బిరుదుమెఱసి తరుపరంపరల మాటుగొని సమీపశిలాశకలంబు
లదవదం బవంబుల నందికొని యనుపమానగతిఁ జిట్లుచిట్లున వైచుచు రా
చూలిం గదిసిన నతండు భీటంబు చాటుగా వెనుకనడ నడరి తేరెక్కనెడ
నెక్కుడుజవంబున నక్కటికుఁబొలసుఁదిండి గండుమీఱి యొండెఱుంగక
తదీయస్యందనంబు క్రిందికి మోరత్రోపునఁ జొరంబొటి మాలెచాఁవు గల
మూఁపుల నెత్తి నేలఁ గూలంబడనెట్టిన నట్టులు వీడి పుట్టచెండుమెండున
మిక్కుటంబుగఁ బుటంబులెగయ నిజేచ్ఛం జనుహాయంబులు తోడివడంబో
వుట చూచి రాచవారు రథికప్రమేయులు గాన బెగ్గిలి చనుయుగ్యంబులఁ
బట్టి యర్దంబు మేఱపు మెఱసినచందంబున నందంబునూప మరల్చి యే
పున నసహ్యారంభసింహనాదంబుగఁ గోవండంబు సారించి పే రెంచి యాపిశి
తాశి నాశీవిషసమానసనానానూనబాణసంతానంబుల మానంబు దూలించి
కీలాలజాలంబులఁ దేలించిన నించుకవడి బెడఁకువడి యడలున నిడుమకొను
బడలిక నొకయనోకహాంబునీడ నొఱంగి వెఱఁగుపడి పరికించుతఱి నెడమొక
పొడమి రథచోదకుం డూదటఁ గ్రుద్ధుండై బిట్టువైరంబునఁ బ్రేంఖత్కంఖాణ
బాణపుంఖసంఘాతసంజాతజ్యాతలధ్వనిళికాపాళియు నదభ్రభ్రమణవిభ్రమ
స్ఫుల్లప్రభవత్తలాతలకఠినలుఠదయోమయనేమిఘుర్ఘరనిర్ఘోషంబును దక్కనొండె

ద్వీయుఁ గనవినఁబడకుండఁ బంక్తిభోజినంత నంతకాకారుండై పంతంబుమె
ఱయ సంతమసపతీచరప్రనరుండును గరాళకరాలక్షీతకంకాళుండై హుంక
రించి యహంకారంబున నీవెందుఁ బోయెద వని యుదుటునం బొదలుమనం
బున హత్తి మొత్తుటయుఁ గత్తలానులుం బెగ్గిలి మ్రొగ్గిన సోఁగవాగీయలు
సారథి నిజభుజాయుగంబునఁ గుదియంబట్టి బి క్కెత్తినం దత్తరంబున నుత్తేజ
కాశ్వరాజీముఖరనూపురపుఁశ్చరణఖరఖురశిఖరంబు లంబరంబున బయలు
వ్రాఁక జోకఁ బితీందిపదంబులన కొంతదూరంబు తేరీడ్చికొని తమకంబునఁ
దుముకుగమకంబున వియచ్చరు లచ్చెరునడి చూడ నమ్మహీమండలాఖండ
లుండును నయ్యంతదురంతసాహసబాహాసాహాయ్యంబు నూహించి యహో
యని సంతసించి పొంగి యతండు నిండుమనంబున ఘోటకబృందంబుకం
ఠంబులు ప్రోదిగ నప్పటప్పటి కప్పళించుచుఁ జెవులు నివిరి మొగంబులు
దుడిచిన భూరిఘ్రూత్కారభూషితతాలువుల డిండీరఖండంబులు తండతం
డంబులుగ వడఁ గఱికఱిఁ గళ్లెంబులు కొఱుకుచు జోడనల వడేలంబుగా
మగుడుటయుఁ దోడన వెంబడిం బఱచి యుతరశక్తి నన్నక్తంచరుం
పితీందికి వచ్చి భుజార్గళంబున నిరుగడ నిరుసుకొన దివియంబట్టి జంగయిడి
క్రుంగి కుతికిలంబడి సాఁగనీక కూఁకలిడ నారాకొమారుండు పెడమరలఁ
దిరిగి యత్యాగ్రహంబునఁ బ్రత్యాలీఢపాదుం డై వింట నొండొంట
మంట లుమియుకుఱుగంటుములుకు లెదుకు చిమ్మినక్కైవడిఁ గణదుర్ఘగలు
మూఁగిన తెఱంగున నాదారకుం డాపాణిస్వీయతలప్రతలంబులు సూటివడ
నాట సవ్యసాచివ్వై యేసి యీసు నులుకుఁ బుట్టించినం బట్టుసడలి కళవ
ళించి నిలువరింపలేక కదలి పఱిచుటయు వెనుకనడ నడరి తేర్కొ వెంట
నంటి కవిసి మనుజపతి ప్రబలం బగుసబళంబు వక్షస్థలంబున గ్రుచ్చినఁ
జచ్చినపోల్కి వెలికిలఁబడి పొలిసెఁ బొలిసెఁ బలాశి యనుతఱిని పొరలి పడి
సడలక దిటంబున మచ్చెపుటంబు లెగయుచు బెగడునఁ గొన్నియడుగులు
నిగిడి మగంటిమి మిగుల డగరతనంబున లేచి యాచేరువ గండోపలఖండం
బుఁ గేలఁ గైకొనుతఱి సాత్రాజితీపుత్రుండు గోత్రనిభగాత్రుం డగుసీసత్రా
శనశత్రుండు శరమాత్రభేద్యుండు గాఁ డని యూహించి యూనిశాచర
వీరుపై సౌరాస్త్రంబుం బ్రయోగించుటయును. 64

క. గిరు లొరఁగఁ దరులు విఱుగ, నన్నరనిధులు గలంగఁ దరణి చాయదొలంగ
హరిదంతంబులు వగులఁగ, నురవడి సఱిచుచు నిశాటుఁ డార్చి మూకొనఁ.

ఉ. కూలినవైరిపక్ష్యం జూచి సురకోటి యమందమందబీందువుల్
జాలుగఁ గ్రొవ్విరు ల్గురిసె జంత్రపుబొమ్మలరీతి జక్కిణుల్
కేళిక చేసి రచ్చరలుఁ గిన్నరకన్యక లున్నతశ్రుతిఁ
మేళము గూడి పాడి రెలమిఁ యదువర్యుని సన్నుతించుచుఁ. 66

క. కనుపట్టి వగ్రసరణిఁ, ఘనదవహతవేత్రభసితకదళన్యాయం
బున విశిఖదగ్ధదానవ, తనువున నొకయక్షరాజతనయుం డంతఁ. 67

శా. ఆయత్నాగ్రణి విస్మితాత్మఁ డగుసత్యానందమునఁ భక్తితో
డాయన్వచ్చి నతాంగుఁ డై పటుకిరీటప్రోతరత్నాంకుర
చ్ఛాయ ల్భూమి నలంకరింపఁగ నమస్కారంబు గావించి జే
జే యంచు వ్రచియింప నాతఁ డనియెం జ్ఞాతంబు రంజిల్లఁగఁ. 68

t ఉ. ఎక్కడ నుండు దెవ్వఁడ విదేమికతంబున రక్కసుండ వై
యిక్కడ సంచరించిలివి యింతయుఁ దెల్పు మటన్నఁ గ్రమ్మఱఁ
గ్రొక్కి యతండు హస్తములు మోడ్చి ఘనాఘనధీరనిస్వన
న్యక్కరణైకతానవచనస్ఫురణంబు చెలంగ ని ట్లనుఁ. 69

వ. వెలయుం గాంతిమతీపురంబున మనోవేగుండు నా యక్షరా
ట్కులనాథుండు తదగ్రసూనుఁడ మణికోటీరకాఖ్యుండ నే
జలజాతారికళాకిరీటుఁ గొలువ న్సంప్రీతితో నొక్కనాఁ
డలఘుప్రౌఢిమ మీఱి నింద్రపురినీలాట్టకణల్ గొల్వఁగఁ. 70

ద్వి. బిందుమాధవుఁ డుండు నెం దబ్ధిరిగ్తయై ప్రకటఫేనాహికంచుకము లెగయి
నిందుమౌళి వసించు నెందుఁ గైలాసంబు పాఱై గుహాచ్ఛప్రపటలిఁ జెంప
నిర్వొందు లోలార్కుఁ డెం దుర్వీహీనమ్యమైబలుచుక్కగమిబల్లిపఱలుపూన
ఘుండాకిని తనర్చు నెందు మేరువు ఖిలంబై పచ్చరాపూరి నాసహింప
నట్టికాశీపురంబున కరుగుదెంచి, యభినవభవాయమానజనార్థరచిత
భవ్యళగీర్వాణవాహినీభ్రమదవజ్ర, శకలకట్టిమ[3]పీఠికాసరణిఁ జనుచ. 71

శా. కంజేక్షాలపచారవిందములపైఁ గైవ్రాలి లోలార్కునిఁ
డుంఠీశు స్తుతించి భైరవుని మోడ్పుంగేలుతో డాసి వై
కుంతన్వోమకిఁ జూఁగి మ్రొక్కి హిమవద్గోత్రాత్మజం జూచి యు
త్కంఠం దక్కినపేల్పులం బొగడి యంతస్సందమానంబునఁ. 72

---

1. ఈపద్యము మొదలు 10 పద్యములు ఛ-లో లేవు. 2. చ - గుంతయై. 3. చ - పాటిఫ

సీ. చికిలిచంద్రికవన్నెజీబులేఁగరకంచువలిపెదుప్పటి వల్లెవాటు వైచి
రవసందిదండజీరల దోరవాటినమెడ నింపఁ గస్తూరి మెదిచి మెత్తి
కఠినవక్షోజసంఘట్టనాంకితభుజాంతరమునఁ దుమ్మెద తాళిఁ జేర్చి
వనమాలికాప్రసూనకరంభితం బైనశిఖ నింపఁ దాయెతు చేరుఁ జుట్టి
వీట నెవ్వరిఁ గనుఁగొన్న వెకలిరీతి; నర్మసచివుని గనుగీఁటి నవ్వుకొనుచు
నారజము మీఱఁ దత్పురాభ్యంతరమున, నల్లనల్లన చనుదెంచు ననసరమున.

క. గంగా హిమగిరితటభా, గంగం బరిఫుల్లహల్లకామోదితసా
రంగ స్వధురుచిరుచిరత, రంగం గనుతమి హృదంతరంబునఁ జెలఁగన్. 74

శా. ప్రేంఖచ్చందనగంధగంధవహనిర్ణిద్రోచ్ఛలద్వీచికా
ప్రేంఖోల్లసితఫేనఖండములకుం బెన్నుద్దులై పద్మభూ
కంఖాణంబులు సంచరింపఁ దగుతద్గంగాస్రవంతీతటిన్
న్యంఖాపర్తకు గాలవాఖ్యమునిఁ గన్గొంటిం బ్రమోదంబునన్. 75

క. కనుఁగొని యనహితమతి నై, వినయంబునఁ జాఁగి మ్రొక్క వీక్షింప కతం
డనుపమమనుపరనిశ్చలు, మనస్కుఁడై యుండ వయసుమదమున నేనున్.

చ. తొడిఁబడ మాయచేత నతిధూర్తనిశాచరవేషధారి నై
యసరి ఘనాఘనౌఘనిబిడారవభైరవహుంకృతంబుతో
నుడుపథముం గులాచలము లుర్వరయుం గకుబంతసీమలున్
జడనుపడంగ నార్చుచుఁ బ్రచండగతిం గనుగ్రుడ్లు ద్రిప్పుచున్. 77

శా. కుప్పింతుం దటమానికోటి వెఱవేఁకు లూపన ఘోరార్భటిన్
నొప్పింతుం దిగధీశకర్ణములు కన్నుం గ్రేవల న్నిప్పుకల్
రప్పింతు న్వినువీథిఁ గ్రాలుకొన శూలం బుష్టలిం ద్రిప్పుచున్
విప్పింతుం జనధైర్యసంపద పృథూద్వేలాగ్రహగ్రంధినై. 78

క. ఈగతిఁ [1]ధను వెఱపింపం, గా గాలవమౌని యపుడు కన్నుఁదెఱచి మా
యాగౌరవాధిగతర, క్షోగాత్రుని నను నెఱింగి క్రోధాన్వితుఁడై. 79

[2]మహాస్రగ్ధర. అధరం బల్లాడఁగా బిట్టవుడుగఱచి సాహంక్రియానుస్నాపా
బధిరాశాభాగుఁడై భ్రూభ్రమణపటునటద్ఫాలఘర్మంబు సింపన్
విస్ఫురస్వాంతంబుతో దృగ్వితతసుచి నభోవీథి రంజింపఁ జిత్తా
త్యధికాటోపంబునం బంతము పలుకుచు దుర్ధర్షవేషంబు మీఱన్. 80

1. చ - ట - కడు.　　2. ట - లో లేదు.

శా. ఓరీ సంపదఁ గన్నఁగానక సభూయుక్తుండ వై వచ్చి మ
మ్మారా యిట్లడకింపఁ జెల్లునె దురాత్మా యంచుఁ గోపించి నీ
వీరూపంబు వహించి కాన జనతాహింసాది కృత్యంబులన్
నోరారం బొల మేసి త్రుళ్లు మని నన్నుం జూచి శాపించినన్. 81

క. గజగజ వడఁకుచు నే నా, రజనీచరవేష ముడిగి వ్రతిపతిపాదాం
బుజములపై వ్రాలి భయా, ర్తిజదీనాలాపగద్గదిక నిట్లంటిన్. 82

శా. చేతోవీథి భవన్మహామహిమములన్ చింతింపఁగా లేక యీ
రీతి న్మన్నును మిన్నుఁ గానక మదోద్రేకంబునం ద్రుళ్లితిన్
నాత ప్పొక్కటి సైఁచి శాపవచనాంతంబుం గృపం దెల్పవే
యోతండ్రీ నను బ్రోవవే యనిన నాయోగీంద్రచంద్రుం డనున్. 83

శా. నత్తా మామక శాపవాక్యములు దుర్వారంబు లౌ నైన నే
తత్సంరంభము మాని నీ [1]వడల నార్ద్రం బయ్యె నాచిత్త మీ
కుత్తానపాత్రతనూవియోగ మగు నీ కున్మాన్యదివ్యాపగా
భృత్సద్మాంతరసీమ నొక్కనిశరార్ధిం గొంతకాలంబునన్. 84

క. అనుమాట లోను వెలి గా, ఘనగర్జాతర్జనాదికస్ఫురణవచో
ధ్వని సెలఁగ రక్కసుండ నై, చనుదెంచితి నిటకు సకలజగములు బెగడన్.

ఉ. నాపిశితాశనత్వమును నాబహుపాతక హేతునిత్యహిం
సాపరతంత్రరోషపరుషత్వముఁ బాపితి వీక్షణంబునన్
భూపవతంస నీవలనఁ బూర్వ[2]శుభోన్నతి నొందఁ గాంచితిన్
నీపరమోపకారమహనీయత కేఁ బ్రతిసేయ నెర్తునే. 86

[3]క. ఇన నొకమే లొనర్తు మ, హీనాయక మాఱునలుక కియ్యకొనుము ప్ర
జ్ఞానిధులు సత్క్రియాలవ, మేనియును బహూకరింప రే మది నెందున్. 87

చ. అతులితశౌర్య నీతలఁచినప్పుడు వచ్చి సమీడ్యయంబు ల
ద్భుతముగఁ గూర్తు నీయురవమున్ దటితోడయి వచ్చు నాయదృ
శ్యతయును గామరూపతయు పంధిలఁ జేయుదుఁ గొమ్మటంచు నా
క్షితిపతి కిచ్చి యాతఁడు డరిగెం దదనుజ్ఞ నిధీశుపీటికిన్. 88

శా. ఆసత్యాసుతుఁడుం బ్రియాప్తసహితుం డై యాత్మసౌరాస్త్ర[4]వి
న్యాసోచ్ఛాసితరాక్షసావయవయశ్శోపాదితాత్యంతమై

---

1. ట - వలన. 2. చ - సుభోన్నతి. 3. ట - ళోలేదు. 4. ట - విన్యాసోద్భాసిత.

శ్రీసంపత్తికి సంతసిల్లుచు సముద్వేలాంజలీలాభవా
యాసం బాఱఁగ నొక్కనిర్మలసరఃప్రాంతంబునం జొప్పుచున్. 89

క. దరవికచసరసిజాంతర, పరిఖేలచ్చంచరీకపక్షచలితపు
ష్పరజోనితాంతశీతల, మరుత్కిశోరములు మీఁద నల్లుకొనఁగన్. 90

క. తలిరిచి దట్టముల్గా త, జ్జలజాకరశీతవాతసక్తిం బొదలి మొ
గ్గలఁబూవులఁబిందెలఁగా, యలఁబండులఁ బసరుఁబరుచయంబున నొకచోన్.

సీ. వాసంతికారసాస్వాదమత్తాంగి యై తెలిసినల్లభుఁ జేరు తేఁటి లేమఁ
బ్రణయకోపంబునఁ బఱచి నాథుఁడు మ్రొక్కఁ గేరడంబులు పల్కుకీరతరుణి
నన్యానుషంగచిహ్నము తెల్లఁ బరికించి నసుని దూఁటాడుగోరువంకబోటిఁ
దమి దొలంకఁగ సామ గమించినచిగురాకుఁ జెలువునకిచ్చుకోయిల వెలందిఁ
గనుఁగొనుచు వచ్చి యొకదివ్యకాంతియుతమ
యూరయుగళంబుఁ గని పట్టనూహ సేసి
తదనుసరణపరాయణత్వమున వార
లాత్మవిశ్లేషము గణింప కరిగి రపుడు. 92

క. అందు హరిసుతుఁడు పులుఁగుఁబ, డిం దప్పక యరిగె యది పడిం బఱవ నిరా
నందుఁ డయి తిరిగి తప్పక, విం దమ్మునిఁ గానలేక వెదకుచు న్నార్తిన్. 93

ఉ. అక్కట యున్కిఁ దెల్పు సుదుజా మనుజాగమనర్థితోర్వి నే
నిక్కడ నొంటి నైఁపఁగలనే కలనేనియుఁ బాయలేని నీ
వెక్కడు క్రూరసత్త్వ దగనే తగ వేమఱుఁ బల్కరించు నన్
మక్కువ తొంగలింపఁ గనుమా కనుమాయలు వెట్ట నేటికిన్. 94

గీ. అనుచు విపినవీథి [1]నరిగెడుగంధాంధ, కరులఁ గిరులఁ బేచకములఁ గీచ
కముల జటులఁ గిటుల ఘనదైన్యఘటితితో, ననుజుమార్గమడిగి యడిగియలసి.

చ. యతిపతిప ల్కలంఘ్య మని యాత్మ నెఱింగి నిజాంతరంగసం
గతధృతి యై యమూద్వహుఁడు కాననవాటము దాఁటి యధ్వగ
ప్రతతుల వెంట నేగి పరపట్టనగర్వవిఖండనంబు దృ
క్కౌతుకదసౌధమండనముఁ గుండినముం గనియెం బ్రియంబునన్. 96

మ. కని తత్పట్టనకేళికాననలతాగారైకవాస్తవ్యభో
జనృపాపత్యవిపంచికాభినవశిక్షాకర్ణనన్ విశ్వరం

1. ట - నసెరెడు.

జనగీతామృతతోషితద్విరదరాట్చర్మాంబరుం డుంబురుణ్
వినయప్రౌఢిమఁ జేరఁబోయి నతి గావించెం బ్రమోదంబునన్. 96

చ. అపు డమరేంద్రగాయకుఁ డనన్యజసోదరభావసూచనా
నిపుణతనూవిలాసు నతనిం గని యెచ్చటనుండి వచ్చి తే
నృపతనయుండ వేమికత మిచ్చటికిం జనుదేర నంచు స
త్కృప నడుగ న్యదూద్వహుఁడు దీపితసూనృతసూక్తి నిట్లనున్. 97

సీ. కరగతచక్రుండు హరిబలాన్వితుఁడు సన్నహితవిక్రముఁడు మామకగురుండు
ప్రాణేశకలితనురాగసంస్తుత్యసత్యాఖ్యాతగోత్ర నాయనుఁగుజనని
సరసధర్మధురీణుఁ డురుసుమనోమార్గణావలంబనుఁడు నాయగ్రజన్మ
డక్రూరసుగుణోద్ధవాధారశూరసంతానశేఖరులు మద్బంధుజనులు
పొదలురాలచ్చి యెపుడు మాయదుకులమున
మాకురత్నాకరపురోత్తమము నివాస
మట్టినే నీకు నిచట శిష్యత వహించి
వీణ నేర్వంగ వచ్చితి విమలచరిత. 98

గీ. అనుచుఁజతుర్వక్త్రుఁ డెలిపినవినితదీయ, నృత్తమఖిలమువనమున నెఱిఁగితుంబు
రుం డతని గారవించి యూరుక్తబాహు, నృపతనూభవుతో వీణ నేర్చుచుండె: 99

డు. అంత దిగంతవంతురలతాంతనిశాంతనితాంతకాంతన
న్యాంతికతాంతపాంథజనతాంతరసంతతకృంతనప్రథా
త్యంతసమంతతస్ఫురదుదంతపరంతపకాంతిసంతతి
క్రాంతదురంతకుంతరతికాంతము పొల్చె వసంత మెంతయున్. 100

[1]క.ననలక్ష్మి మాధవాగతి, కనువుగఁ బూనీట జలకమాడుటకై ముం
దనువున నలుఁగిడఁగా ను, ర్విన చిక్కన మనఁగ ధరఁ దొరిఁగెఁ గారాకుల్: 101

డు. పూని వసంతహోళికుఁడు పొంగెడురాగరసంబుచేఁ గడు
న్మానుజనాళిమానసపుగట్టులు దున్ని మనోజకందళిం
గానఁగఁ జేసి యంత నెగఁగట్టినయట్టిహాలంబులో యనం
గా నెఱిసెం బలాశకళిక ల్మునుమున్న వసాంతరంబులన్: 102

కే. ఎలఁదీవెచెలులు వలిగా; డ్పులస్తోఁ దేసియవసంతములు చల్లఁగఁ జే
తులఁ బూనినవేత్రపుఁది, త్తులు నాఁ దలిరాకుపొదలఁ దోఁచె న్మొగ్గల్: 104

1: ట - లోలేదు:

ఉ. ఆలమునఁ దిశ లెల్లిచి యాఁడఁగఁ బోన వియుక్తకక్తముల్
హాళి ననంటిపూవు పెర లబ్బలుదోనెల నించి చిల్కఁ తే
జీలకుఁ జూపఁబోలు ననసింగిణిజో దిటు గాక యుస్నచో
నేల వహించుఁ గెంపుజగి నీకదళీసుమకీతుండముల్. 105

ఉ. మావుల మావు క్రొంజిలుకమావుల వేఁడెము దిద్ద గంధపుం
దావులగాడ్పుసాహిణి లతాకశ పూని మిళించయుక్త పూ
లేవిరిగుత్తిగిల్కఁ గదలించుచు ధే యని కూఁతనైచె నా
నావిధపల్లవాశనకనత్కలకంఠకుహూకవాగ్భటిక్. 100

జీ. శాపనివృత్తికై చనుదెంచు వెడవేల్పురాచక్రాఁ చన భృంగరాజి తనర
సంగడి శాస్త్రము ల్చదివెడుశిష్యుల చెలువునఁ గెలయుకోవెలలు సెలఁగ
విన్నందుటకు మనవికిఁ డాయువింధ్యశృంగములు నాఁ బుప్పొడిగట్టు లెసఁగ
గట్టినకావికోకలచెఱంగులరీతి నెడనెడఁ దలిరాకు లెగసియాడ
నెలమిఁ దనుఁ గన్నద్విజపంక్తు లెదురుకొనఁగ
సారెఁ బెల్లుబ్బయువజనశ్రమజలాబ్ధి
నిమురుకొన దక్షిణము వాసి యేగుదెంచెఁ
గోదలునడతోడఁ బనసభూనకుంభజుండు. 107

[1]ఉ. అంతట రుక్మభాహ్వానసుధాధిపనందన యొక్కనాఁడు శ్రీ
ధ్దాంతగృహంబు వెల్వడి విహారరతింజనుదెంచె నెచ్చెలుల్
చెంతలఁ గొల్వ గుంజదళిశింజితరంజితకుంజమంజుల
ప్రాంతగళత్సలాసనరతాంగజఘూటికిఁ బుష్పవాటికిక్. 108

క. ఏతెంచి చందనాచల, శీతలతనుగంధవహవశీకృతలనలీ
చూతైలోవాసంతీ, జాతామోదములఁ దేలి సంతస మంద. 109

సీ. [2]కమ్మనిపూనీటికొల్వ ప్రీలినచోటఁ గంబూరమున సంటఁ గట్టికట్టి
వలపుతోఁ గురువేరు వాడువాటినచోటఁ బూనీరు కుండలఁ బోసిపోసి
చలిమోవిరసముల జౌకులెత్తినచోటఁ గలువపుప్పొడినించి బలసిబలసి
పరువంపుమరువంబు పదను దప్పినచోట వలిమంచు గూడల నైచినైచి
సుమములకు మూఁగుతేఁటులఁ జోపిచోపి
యీరముల రాలుతనిపండు లేఱియేఱి

---

1. ఈపద్యము ఆంధ్రకవుల చరిత్రములో ఎలకూచి బాలసరస్వతి గ్రంథములోని దనఁ తీసుకొన్నది. 2 చ - గతిఁ. 3. పన్నీటికాలువ పట్టఁబోలినచోట గంబూరమునఁ గట్టికట్టి.

గ్రక్కు-పాటున రాజవ్యకన్యఁ గాంచి
యప్పుడు వనపాలికలు రయవ్యగ్ర లగుచు. 110

క. ఒండొకతె మీఁటి నృపసుత, డండకు నేతెంచి మెట్టవమ్ములు విరిపూ
డండలుఁ గమ్మనిగొజ్జఁగి, చెండులుఁ గైకానికిచ్చి చేరి పృదూక్తిఁ. 111

చ. అచట విలాసభూధరము లచ్చటఁ గ్రొన్నెలతాలతిన్నె ల
ల్లచటఁ బరాగసైకతము లచ్చటఁ జేసియయేటినీటిజా
లచటఁ బయోమహాకరము లచ్చటఁ బూచినకన్నెమావు ల
ల్లచట లతాకృతాలయము లంచుఁ గవంబులఁ జూప వారితోఁ. 112

సీ. వింతలు గైకొన్నె యిందిందిరమ్ములు వాసంతికాప్రసూనాసవముల
దోపటి దొడుకునే ప్రేమఁ గోకిలములు పాటలసహకారపల్లవముల
బున్పేంబు గుడుచునే ప్రోదిరాచిలుకలు పరిపక్వదాడిమీఫలరసములఁ
బొ త్తారగించునే మత్తఖంజనములు చంపకప్రసవజసౌరభముల
సామెతలు సేయునే సారికాన్వయములు
గోస్తనీవల్లికా[1]ఫలగుచ్ఛకముల
నలరునలపులు గాంచునే తలిరుఁబొదలు
మలయుగిరికందరాయాతమారుతములు. 113

చ. అనుచు లతాంగి పూవుఁబొద లారసి పుప్పొడితెప్ప లెక్కి కుం
దనవమరంధవాహినుల దాఁటి సరస్తటిసీమ మట్టి పూ
చినయెలమావిజొంపములఁ జేరి [2]మెలంగుచు నంతఁ జెంగటం
గనుఁగొనియె న్లనంగలతికాపరికల్పితకాయమాసముల్. 114

క. కాంచి యచటం దదీయసు, మాంచలసంచరణచంచదళిగానకళా
పంచనచుంచువిపంచీ, పంచమనాదంబు చెవులపండువు సేయఁ. 115

[3]మ. ఖది నాయన్నవిపంచిసాద మగుఁజుమ్మీ నెచ్చెలీ యీలతా
సదనంబు ల్ప్రతినాద మూనఁదొడఁగెం జ్చెంతమే యంచు ను
న్మదకాదంబరవానుకారివిచలన్మంజీరశింజాయతం
బొవసం జేసి సహోదరుం గనియె నత్యుత్కంత దీపింపఁగఁ. 116

క. పోనలుగాఁ గమ్మనిపూఁ, దేనియతుంపురులు చల్లుతీవలలోఁ న
మ్మానవతి నిలిచి యన్నఁ, గానరతుం గాంచి తదుపకంఠమ్మోణిఁ. 117

---

1. ట - స్వీచ్ఛ. 2. చ - లొలంగుచు. 3. ట - లో లేదు.

సీ. మేసుసంగతిగేయు సారవాహినిమూఁడు తెగలాయెననఁగఁ బంత్రికలు మెఱయ
స్వేరదేవతాకోహసమునరోహణ్మోణిఁ గట్టు మెట్టికలు నా మొట్టు లణఁగఁ
గరివె ఘణంబుగా గానలోలత డాయుచిలువరా జన వెండిదొనప మీఱి
శ్రుతితంత్రికాబిసాహ్వతికి నేతెంచినకపజక్కవలు నాఁగఁ గాయ లొలయఁ
దనరువీణియఁ జేఁ బూని తంత్రి దీటి
బిరడలు బిగించి శ్రుతిఁ గూర్చి కరివె నివిరి
జాఱుగా మీటి సారెలు చక్కనొత్తి
సారేఁ బలికించుసత్వాకుమారుఁ గనియె. 119

క. కనుఱెప్ప లిడక యతనిం, గనుఁగొనియుం వనిచిచనక కామిని యస్త్రం
గనునెపమునఁ బొవ వెలువడి, [1]చని నిలిచె న్మోగులు వాయుచంద్రకళ యనఁగ. 120

శా. ఆవేళం దుగఱెప్పల న్నిలిచి [2]నేత్రాంత్రిభాగంబుల
దావై చెక్కుల జాఱి కర్ణవిచలత్తాటంకహీరప్రభ
దీన ల్నాఁగుచు నొయ్య రాకొనుపుపై నిండారె రాజన్యక
న్యావీక్షాంకురముల్ స్మరప్రథమముక్తాస్త్రప్రతానం బనఁ. 121

గీ. పూపగుబ్బఁగఁ గన సిగ్గు పొదలుమంత
రాచకూఁతుప గాన సంకోచ మడర
నన్నసన్నిధి నున్కి భయంబు నిగుడఁ
గలికి గనుఁగొనఁ దలఁచు లోనులుకు నఱుకు. 122

క. వనజాస్యకు మై నిండ, న్నినుపాఱెం బులక లపుడు నిఖలాంగములం
గనుఁగవసాటికిఁ దాయం, గవఁగఁ గటాక్షాంకురములు గ్రమ్మంచె నపుడ. 123

[3]క. తమినేత్రచకోరకోయు, గ్గము నరపతివదనచంద్రికల నటు మోహం
గమిచి యెవఁ బట్టుచాలమి, నుమిసెనో యనన శ్రుబిందులొలికెం బెలికిన్. 124

ఉ. తత్తఱిపాటుతోడఁ గనుఁదమ్ములడాలు దిగంతరంబులం
జిత్తము నింప లేఁజెమటఁ జేల కుచంబులపొంత బాఱి నా
బిత్తరి స్రూనుపాటూదవఁ బిమ్మటిఁ దా నొకకొంత గొంకి లోఁ
జిత్తము మట్టుపెట్టికొని చేరి సహోవరువంక నీవ్వఁగన్. 125

ఉ. అప్పుడు లేమపాదకటకారవము ల్నిజవల్లకీరుతిం
దప్పులు సూప వింతనినదం బిడి యెక్కడిపంచు నెల్లెడం

---

1. చ - చనియె న్మోగులవంబుఁబాయు శశికళయునఁగన్. 2. ట - నేత్రాంత్రిభాగంబుల.
3. ట - లోలేదు.

దప్పక చూచి కన్గొనియె దానవమానవిభూతిసూతి యా
కప్పురగంధిఁ గంజముఖిఁ గాంతిమతిం గలకంఠిఁ గామినిన్. 125

క. అంతటఁ గాంతావీక్షా, తాంతాత్ముని నతనిఁ దనదుఁడాయాది పగం
బంతంబునఁ గంతుఁడు విరి, కుంతంబులపాలు సేసి కో యని యార్చెన్.

క. గొబ్బునఁ బొమ్మనతమి యా, గుబ్బలు దేఱంగ రాచకొమ్మఁడపుడు లో
నబ్బురపడి యాచిటిపొటి, గుబ్బెతఁ గని చొక్కి వింతకోర్కులు నిగుడన్.

[1]సీ. బిరడలుభిగియించుకరణి నెమ్మొగ మెత్తి చొక్కుతోఁ గ్రీగంటఁజూచిచూచి
శ్రుతిమీటియాలకించు తెఱంగుతోఁ ముద్దుదనరుమాటకుఁ జెవిఁదార్చితార్చి
భాలు వల్కిన మెచ్చులీలరూపమునకు నుడివోనితమిఁ దల యూఁచియూఁచి
యలసతచే నూరుపులు వుచ్చుతీపునఁ గ్రొమ్మించుమే తావిఁ గ్రోలిక్రోలి
నిలునరింపఁగ రానిక్రొందలిరువాలు
తళుకులకుఁ డెందమునఁ జాలఁ దలఁకియుఁ బ్రియు
సఖుఁడు చెంగట నున్కి నిశ్చలుని రీతిఁ
గొంత సైరించి [2]యాయదుకుంభరుండు. 128

క. తనవీణఁ బ్రతిఫలించిన, వనజాననఁ జూచి సౌఖ్యవారిధిలోఁ దె
ప్పునఁ దేలి యాత్మగతమున, నొనరించె నివ్వినుతిఁ జిత్త ముబ్బిప్లవార్. 129

చ. పొలఁతుకవేణి కుల్కి నిశ పువ్వులపేరిటిచుక్కపోఁడులం
జలదము మూళిఁ జందిరపుఁజంచల నెప్పుడు గొల్చునట్లుగా
నిలుపుటఁజేసి చామరము నిచ్చలు తానె భజించె నన్నియుం
[3]దెలిసియకాఁడె సారెకు నుతించు నళు ల్నముదగ్రర్షుఁకృతిన్. 130

చ. నలినభవుండు కన్నియ నొనర్పఁగఁ జిక్కినమించు లీక్షణం
బుల నిషి పుండరీకదళము ల్పయి నుంచి ఘటించెఁ దారకా
చ్ఛలమున లక్ష్మిప్రలసిశంబుఁ దనర్చునె కాకయున్నఁ జా
పల మితుమేనఁ దెల్పు కనుపాపల పేరిటి రెయిత్తుబొమ్మలన్. 131

క. శ్రవణశ్రీ లింపలయం, గవయుతమిన్ సుముఖవిధుఁడు కాంతనిరీక్షా
ధసళరుచికరము లైంతయు, నవిరళగతిఁ జూపఁగా ననంతస్ఫూర్తిన్. 132

చ. జలజద్వాక్షినాస నవచంపక మా నటుగాక యున్నఁ జెం
తల నెలకొన్నచారునయనభ్రమరద్వితయంబు చాల న

---

1. ట - ల్లోలేదు. 2. చ - యాపవ. 3. చ - దెలియుట.

గ్గల మగుకాతరత్వమునఁ గ్రస్తుఁ కోమలకర్ణపాళికా
కలితవతంసపన్నవగంధవిశేషము లానఁ[1] బోవునే. 133

చ. జగములు గెల్వఁగోరి సుమసాయకుఁ డెత్తుపసింపిఁ బెక్కేములో
మగువకపోలయుగ్మ మనుమానము లే దటుగాక యున్నచో
నగణితకర్ణకుండలసమగ్రమణిప్రతిబింబదర్పణం
బగుచుఁ జెలంగునే మకరికాంకిత మై చెలువంబు సూపునే. 134

గీ. కమలసూతి సుధాకరుకందుఁగడపి, బింబమున దీనిమోమునఁ గల్పింపనట్టి
నలికమగ్రంబుపార్శ్వముల్తళుకుఁ జెక్కు, లందుబిందూధరంబుబిందూధరంబు. 135

గీ. మంజుభాషిణికంఠసామ్యము[2]వహింప, నబ్జ ముష్ణాంశుసుమనోర్వ్యామయ్యెఁగాక
వార్ధిజాతసజాతీయవస్తులుండ, నాదరము గాంచు టెట్లు తదావరంబు. 136

గీ. మధుపసంగతవిటసమాజములును, బల్లవాశిష్టనల్లికాపాళికలును
సవతువచ్చునె యీనతిసకలభువన, వర్ణనీయభుజాకల్పవల్లరులకు. 137

చ. మును పొకకృష్ణమూర్తి ఘనము ల్గురియఁ గిరినెత్తి గోవిన
ర్ధన మొనరింప నత్తెఱఁగు దా నది చిత్రమె యంచుఁ గొమ్మయో
రనియెడుకృష్ణమూర్తి మదనాశుగవృష్టిఁ దనర్చి గోవిన
ర్ధన మొనరించెఁ దక్కచఫరాధరయుగ్మము నుబ్బ నెత్తుచున్. 138

చ. సరసవయో[3]విభాతమున సారసగంధగభీరనాభి తా
మరసకుటీరము న్నెఱలు మంజులరోమలతాళిరాజి బం
ధురతరపక్షవాయువుల నూర్ధ్వతదీయపరాగమూలికల్
వరుసనె రాలి కేక లగునైఖరిఁ బొల్చు వళీవిభంగముల్. 139

గీ. సుప్రతీకోత్తమాంగ మిసుఁదతిపిఱుఁదు, గాకయున్న రత్నాకరకాంచికాప్ర
యుక్తిఁగనునేనితాంతవృత్తోరుసుకర, కాంతిసదపుష్పరస్ఫూర్తిఁ గెలుకొనునె. 140

గీ. కలమగర్భంబు లబలజంఘల జయింప, మల్లఁబడినిక్కి కడపటఁబొల్లువోయి
రాలిపడికాతికంటకాక్రాంతవిరిసెఁ, బరఁగునెవేకమిల జడప్రకృతులకును. 141

[4]క.[5] తామేటి వెన్నుఁదీవి స, తిమణిప్రపదములు దనరె దివ్యోరుదిశా
సామజకరోపరికటీ, భూమండలి యందుమీఁదఁ బొలుపగుకతనన్. 142

చ. ప్రమదపదంబులం దొరయఁ బంకజముల్ వసమధ్యసీమఁ జ
క్రములకు నింపుగాఁ దపముఁ గాంచుతఱి న్మధుపాళితోడఁ బా

---

1. చ - నోపునే. 2. ట - వహించి, యబ్జ. 3. చ - వివాసమున, ట - విభాగిమున.
4. ట - లోతేము. 5. తామరల వెన్నువిఱిచి.

యమి మలినత్వ మానియును హంసకసంగతిచేఁ బాదసా
మ్యముఁ గని మించె నేని కమలాత్ములసంగతి యిత్తమోవునే. 143

గీ. అలరె వారిజనేత్రాపదాంగుళీన, ఖాళి యీాననవనసీమ నడరునవ్య
విద్రుమలతాగ్రకోరకవితతి నాఁగ, నగ్రలాక్షారసంబు సుమాసనముగ. 144

క. అనుమాన మేల నిజ మీ; ననఁబోఁడియె యుక్కబాహునంపన యలనా
వినుకలియునుగనుకలియును, మనమునఁ[1] దలపోయ నైకమత్యముఁగాంచెఁ. 145

మ. అనుచో నాలలితాంగి నొక్కచెలి డాయన్వచ్చి యో నెచ్చెలీ
వననాసంతికకు వ్రసాలమునకు నైవాహికప్రక్రమం
బొసరింపం జనుదెమ్ము వేగ యన సయ్యో డైన మీపాటిమే
లును సైరింపఁగఁ జాలవంచు మది నాలోలత్వముం జెందుచున్. 146

క. ఆపడఁతి యప్పు డటవిరి, తూపులచే డీలుపడుట తోఁబుట్టునకున్
దీపింపకుండఁ జని పు, ష్పాపచయాసక్తిపై మనోంబుజ మడరన్. 147

సీ. క్రొలాగు జతన మీకలువరాచలువరాల్ జీకుకుల్ వారు [2]రాజీవనయన
పాదాసఘాస మీపమవంపుమరునంపుఁగనిమలదాఁటుచోఁ గంబుకంఠి
చిత్తేశు చూడు మీచిన్నారిపొన్నారికేకినీలాస్యము ల్కిరవాణి [మ్రుచు
యమచుఁవనప్రాణసఖులు నెయ్యంబుమీఱి, నెచ్చరికఁ దెల్పనిచ్చలోఁ జిచ్చవ
పెచ్చనూహ్చుఁగలఁగుచునిన్ననగుచు, రామవిహారించెఁబుష్పితారామసీమ.

[3]మ. అరుణాంఘ్రిద్యుతిసారసీకృతపుధీహార్యక్షు హార్యక్షుదో
ర్ధరణార్ధాకృతితాభృతామరకదంబాధ్యక్షు బాధ్యక్షుమా
హరణాస్తోకహృషీకచోరకనిరాసారక్షు సారక్షుమా
శరణోటీపరిపాటితాంతరరిరంస్లక్షు స్లక్షుణా. 149

క. సంసారదూరసరణరి, రంసాధిగతప్రశంసరాగహారిణవై
తంసికసంసన్నాసస, హంస మహోహంస పరమహంసవతంసా. 150

ప్రగ్వేశి. ధ్యానకృశేసధీ దంభవిచ్ఛేదధీ, దానలక్ష్మీనిధీ దాంతహృత్సన్నిధీ
మానభూపాపిధీ మంజుభాషానిధీ, జ్ఞానసంమోదధీ సత్త్వసామోదధీ. 151

గద్యము.—ఇదిశ్రీమద్దత్తాత్రేయయోగీంద్రచంద్రచరణారవింపవందనసమాసాది
తసరసకవితారసోదాత్త దత్తనామాత్యసోదర్య మల్లనమంత్రివర్య ప్రణీతం
బైనచంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

---

1. చ - ట - వివరింప. 2. రాజీవగంధి. 3. ట - మేలుప్పరంబిరసాలరసాలంబు పొదరెండ్లు దూఱుచో. 4. ట-లోలేదు.

శ్రీరస్తు.

చంద్రభానుచరిత్రము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీధర శుభావతార ప, యూథారాధారదృగ్విహార సకామస
శ్శోధన నయబోధన వి, ద్యాధనలక్ష్మీసహాయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున. 2

క. ఈరీతిసంచరించుచు, నారామనిహారకేవలాలసమతి యై
యారామ యంతఁ జెంగట, మారుబిడారంబు లైనమూవులచండన్. 3

చ. చలునలు చన్గుగొజ్జఁగులసందులఁ దుమ్మెదతొక్కసోకులన్
వలిపిరివచ్చు తేనె లిరుపంకల జో రనుచోట దట్టమై
బలితపుఁదావు లీనువిరిపందిరి క్రిందటఁ గ్రమ్ము తెమ్మెరల్
తొలఁకెడు కప్రపుంజపికెలో నసియించినఁ దోడినెచ్చెలుల్. 4

క. వినయమున ననునయించుచు, నెనరునఁ జేపట్టికుముదినీకన్యకఁ దో
డ్కొని యేగి కేళికావన, వినుతవిశేషములు [1]విన్నవించుచు వేడ్కన్. 5

చ. చిలుకలకొల్కి చూచితివె చెంగట మ్రోయుచుఁ దేంట్లు చుట్టిరా
నలపువునీరు గ్రమ్ముజలయంత్రప్రోగంబములందుఁ బైపయిం
బొలయుచు వ్రాలుచు న్లికుచము ల్దగు నీనలక్ష్మి గాజూచా
లులియఁ జెమర్చు కేలఁ జెలువొందఁగ నమ్మసలాడుకైవడిన్. 6

చ. కను లవమాత్రనిష్పలవికాసతృణాకృతు లిక్షువంశముల్
గనుపుల మ్మైతెముల్ గురియఁగాఁ దృణరాజము లై ఫలోన్నతిం
దనరిన పూగము ల్దమయుదారతకుం దగఁ బెక్కుమూలమై
ల్చినికిసరీతిఁ బొల్చుఁగుహళీసిపతత్కళికాసహాప్రముల్. 7

చ. మనుఁ డనుకౌతు రాచిలుకమావులకు న్వేఱి మానుసల్లుగా
నురవడిఁ దేటిక్రొంబొగల హూరను కెంజిగురాకు మావుల
న్బిరుసులదిక్కుఁజూపి నడపించినఁ ద్రొక్కుచు వచ్చి శంకలే
కిరుగడనిల్చె మంజురుతహేషలు మీఱఁ లతాంగి చూచితే. 8

---

1. చ - ట - విన్నవించిరి.

ఉ. డూయెఁ నూఁగు లేమ పదమూనినమాత్ర నవీనరాగల
స్నేయుతమై ముదశ్రువులు సీధుకణంబుల పేరఁ జిల్కుచుం
బాయక భృంగగీతిఁ దనభాగ్యము మెచ్చుకొనం దొడంగెఁ బ
ద్మాయతనేత్ర చూడు మిది యర్హ్యము కాదె యశోకసంజ్ఞకున్. 9

చ. ముదిత యొకర్తు తేంట్లు తను మూఁగిన నెచ్చెలిఁ [1]గాన కార్తయై
కుదురు మెఱుంగునిబ్బరపుగుబ్బలనొత్తినఁ దత్స్వేయంగ్రహా
భ్యుదితరసానుభూతిఁ జెలువొందుచుఁ గ్రోవి తదాప్తిహేతుష
ట్పదతతి కిచ్చు మెచ్చి నిజబంధురగంధరజోవిశేషముల్. 10

ఉ. సామజయాన యీచిఱుతసంపఁగిసొం పరువయ్యె నంచుఁ సో
ళీమణి యెచ్చరింప నొకలేమ ముఖాంబుజ మెత్తి చూడఁగా
నామహిజంబు వూనె సుమనోఽధికరాగసమృద్ధిఁ గాన నె
చ్చోమహితాళిసంగ్రహణశూన్యల కిట్టి తెఱంగు చోద్యమే. 11

చ. రమణియొకర్తు నవ్వుచు మరందముఁ బుక్కిట నించి బోటిపై
నుమియఁగ నేగె సమ్మగవ యొండొకచెంతకుఁ బోక కేసర
ద్రుమము మెఱుంగుఁజేరె నది తోడన తన్ముఖసీధుసిక్తమై
యుమియక మానెనే యభినవోపగతప్రసవాసనంబులన్. 12

చ. వనిత యొకర్తు కేళి ననవాటి గతాగతభిన్నయై కరం
బునుపఁగఁ దత్కరగ్రహమహోజ్జ్వలమై ముదితద్విజావళీ
ఘననినదంబు మీఱ [2]సహకారశిరోమణి వేల్చెఁ గంఠె నూ
తనకిసలానలంబున నుదారమరుచ్ఛ్వతసూనలాజముల్. 13

ఉ. ఏలకితీవయుయ్యెలపయిం జెలి[3]యూఁగ నొకర్తు లీలతో
నాలతి సేయఁగా విని ప్రియాళము పూవులవాన నించి యు
న్మీలిత సీధుబాష్ప మయి మెచ్చులఁ దేలఁ దదగ్రసీమ మ
త్తాళియుఁ బాడెడు న్వీను మదాంధులచెయ్వులు హాసయోగ్యముల్. 14

చ. అసదృశధీరతాధికమదాప్తి సుదృఙ్మణి లిబ్ధ ముల్లస
ద్రసకళికోపలబ్ధికయి రాయుచుఁ బల్క సమీరణోన్నమ
[4]త్ప్రసవితశోఖికాంచలకరంబున వాద మడంచె గోఁగు వె
క్కస మగు ఱింతుసైఁ తురె యగంధసునర్ణసమగ్రతానిధుల్. 15

---

1. ట - గూడకార్త. 2. చ - ఘనసార. 3. చ - నూఁచుచునోర్తు. 4. ట - త్ప్రసవ
వికాశికాంచల. 5. ట - సుగండ.

చ. చిలువలుచల్లునీడల నిజశ్రమ మార్చిన మెచ్చి చూచుతో
య్యలి నలరించె వెండియు శుకాలపనాలఘులాలనోక్తిసం
కలనముతో మనోజ్ఞతిలకంబు మృదుచ్ఛదవీజనంబులన్
లలితమరందసేచనములన్ ఘనసారపరాగచర్చలన్. 16

ఈ. కేకిసకొట్టి యోర్తు గిలిగించిన నొక్కవిలోలనేత్ర లీ
[1]లాకలకంఠకూజితముల న్నగఁ జెంగట నున్నపొన్న లీ
లాకలకంఠకూజితముల న్నగుచు న్నునునోవిజృంభితా
నేకవిలాసము ల్దెలిపె సిట్టివిలో పురుషానుభావముల్. 17

ఉ. సారెకుఁ బూల కోర్తు తను సన్నలఁ దిట్టి నొకింత వుచ్చుని
ట్టూరుపు ధూపము ల్నుకపికోత్కరనాదము పంబ్రోఁతయుం
గా రతిరాజు సేర నవగంధవహోకులసిందువారశ్రా
ఖారుచిరాక్షి లోలదళికైశికయై సివమూడెఁ గంటివే. 18

క. అని పలికి కురులు బిగియం, బనుపటిచి చెఱింగుఁ జెక్కి పయ్యెద లొడిగా
నొనరిచి యొండొరు మీటిక, వనజాతులు కుసుమహరణవాంఛావర లై.

పీ. కొమ్మ యొక్కతె చేరి కొమ్మ వంచినఁ గోసె నలరుఁ గొన్న నలొక్కయులరుఁబోఁడి
కలికి యొక్కతె తేఁటి కళికి గొందులు దూఱి నతివర్ణ్యగతి నవ్వె నతివ యోర్తు
బాల యొక్కతె పూవుఁబాళకై గీలించి యూన నొక్కతె దాని నూనయిడియె
ముదితయై మొగడలుముదితయొక్కతె గాల్పఁ జెలువందఁగాఁ నేఱెఁ జెలువయోర్తు
వెలఁదిగురి వెంపపోవ లొక్కవెలఁదిసూప, రామణీయకనిధి యొక్కరామపఱిచె
నిట్లు వనకేళిఁ దేలుచు నిందుముఖులు, సరసవాచావిలాసంబు నెరపువేడ్క.

రగడ. నెలఁత [2]నెమ్మి నెమ్మిఁజూపె నీకు నీకుజాళినీడ
నలయకమ్మ కమ్మఁదావి నలరు నలరుబంతులాడఁ
గలయ నీడ నీడగాదు కదలి కదలికడకు రము
వెలఁది నన్ను నన్నువిరులు వేఁడి వేఁడిమాటచిమ్ము
వనిత రాదు రా దువాళి వలదు వల దుపవననీమ
ననలు గోర గోరఁ జీర నాన నానవెట్టి లేమ
తమ్మికంటి కంటిఁ బొదలఁ దారుదారుచుండ ముందు
కొమ్మ మావి మావినలు గోయకోయటంచు నిందు

---

1. చ - ట - లల్లోనిపూఁబోఁడిలేరు. 2. చ - ట - నెమ్మినెమ్మిఁజూపెనాకునీకుజాళినీడ.

కొలఁది గాదు గా దురాశ కొమ్మ కొమ్మవంచుఁజోకఁ,
గలఁకఁదిట్ట దిట్టువైతి కన్నె కన్నెఱుంగ లేక
రమణి ననకు ననకుఁ జేర రాఁగ రాఁగవగుచుఁ జేడి
నమరుతావి తావిదా గయాళి యాళి గొల్లలాడి
ముదిత మూలమూలఁ జాల ముడువు ముడువనువగల పూలఁ
బదరనేల నే లతాంగి పట్టుపట్టు జీనువాలఁ
గనిరి లలన లలనవాఁ మ్రుకలిక కలికచ ల్గడంగఁ
గనలు కలికి కలికితేల కావికావికనఁ గడంగఁ
గొఱలి వీడవీడనేల గుట్టుగుట్టు నలులమొనల
నెఱియ నింపునింపు నిచట నెలఁత నెలఁత తళుకుననలు
అలివ వట్టి వట్టివేరు నాడనాడ నైచె దేల,
సతులతరమె తరమెఱుంగ సరస సరసముడిగి బొల
సావి నిక్క నిక్కగాదు చాలుఁ జాలు [1]దటుగువళులు
తావిసంప దండమాకుఁ దమకతమకమూనువళులు
క్రోవు లేమి లేమిఁజెలులు గుంద గుంపరదనయులుకఁ
ద్రోవగట్టు గట్టుచాయ తోఁపుతోఁపుమక్కచిలుక
నంగమలయ మలయపవన మానిమానిని వడఁదేరెఁ
జెంగునీకు నీకు ముద్దుచిలుకఁ జిలుకఁబలుపునారె
కింక మాను మానుషంబు గెంట గెంటసంబులేల
కొంక కేల కేలఁబూని కొంఱె కొంఱె పూవుఁబాల
జగడ మొల్ల మొల్లకెట్టు చనవు చనవు బలిమితోన
నగిన మేల మేల యని పెనంగ నంగభవునియాన. 21

జలక్రీడావర్ణనము.

క. అని చెలులు సుమావచయం, బొనరించి మరందకణము లొలికెడులతలో
యనఁ దనువుల ననుజెమగులు, చినుకఁగ జలకేళిసక్తచిత్తాంబుజలై. 22
క. [2]వరసీధుచిత్తమధుకర, దరశీర్ణనవీననళినదళమిళనకళా
చిరశీలితశరశీకర, భరశీతలసరసిఁ బటిసి ప్రమదలు తమలోఁ. 23
క. గరువనిలాహతి సుమరజ, మిరుగడ రా నడుము భృంగ మెసఁగె న్సరసీం
దిర దాల్చి కమ్మబంగరు, సరిపెణఁ దగు తేఁటితాళిచాడ్పున సుదతీ. 24

---

1. చ-పగిదుపథులు ట-దరుగుదియలు. 2. ట-లో నీరెండుపద్యములు లేవు.

చ. చిఱునునుజెందొవల్ చికిలిచంద్రిక పై పఱపు, ల్పరాగముల్
పఱిచినపైఁడిప్రాఁతవలిపంబులు, పాయని జంటజక్కనల్
కుఱుచతలాఁడబిల్లలుగఁ, గోమలి యిచ్చటఁ గాననయ్యె నె
[1]త్తఱి లలరాజ[2]హంసనసితాతతి దూఁగెడుడోలలో యనఁ. 25

క. [3]బలిసస్మద్వారేంద్రో, పలఫలకకవాట మనఁగఁ బరఁగె సరసి యూ
స్మలు గంధపట్టియలుగాఁ, జెఱఁగు సరోజములు బిగువుచీలలు గాఁగన్. 26

క. అలిగర్భకుముదముకుళము, వలిజక్కవమేనుసోఁకి వడఁకుచు నంత
ర్వ్రీలసితతద్రుతినలరెన్, గొలంకుసిరిచంట సకినె కులికె ననంగన్. 27

క. సూనయుతనాళమానస, మానం గ్రేంకార మొక్కహంస మొసర్చెన్
మానిను లట రా జలఖగ, సేనలకెఱఁగింప నఫిరిసేసె ననంగన్. 28

చ. అని కొనియాడి కొస్మలు శయంబులఁ బూని సనర్మవాక్యముల్
పనుపడఁ గోక లూడ్చి [4]కరపావడ లంట బిగించి సొస్మ్ము లొ
య్యన సడలించి యొండొరులయంసము లూఁతలు గొంచుఁ జొచ్చి రిం
ఫున సరసి స్నరుం డొఱలు పుచ్చిన కత్తులఁబోలి బిత్తరుల్. 29

గీ. చెలువ లప్పుడు నెలకొన్ననిగ్గుచేత, వటిములఁ జేకచిరి కరస్వస్తికముల
నెగసిచనుజక్కవలఁగూడియేగుననుచుఁ, బదరిచనుజక్కవలనంటఁబట్టిరనఁగ. 30

ఉ. కొండొకపాయపుంగొమరుగుబ్బత యోర్తు కొలంకు డిగ్గుచో
నండకు వచ్చినట్టి చెలియంసము చేతులఁబట్టి వ్రేలె లో
• నిండినభీతి నాత్తకళ నేర్పుటకై వలరాచయొజ్జ కో
దండము వైచెనాఁ దఱిటుదారొకనుకైవడి వేణి తూలఁగన్. 31

క. చెలువలు సరసీజలముల, నిలిచిన లోఁ గన్నుఁగవలనీడలు దోఁచెం
దెలిచెక్కఁజందురులకై, తలఁకుచు నడుగంటు నచటితమ్ములరీతిన్. 32

గీ. చెలులు కొందఱు తమమీఁద జలముఁ జల్లఁ
మగువ లొకకొంత అవి కేల మగుడ నాని
రలఘుజఘనాభిఘాతార్తి నరుగుడెంచు
సలిలముల కిచ్చి రభయహస్తంబు లనఁగ. 33

చ. నెలఁత యొకర్తు నెమ్మొగమునీడ నవాంబుజమంచుఁ గైకొనం
దలఁచి కరంబుసాఁచుటయుఁ దత్కరముం బెఱతమ్మిరీతి నం

---

1. చ-తరగలు. 2. ట-హంసకవితానము. 3. ఇదియుఁ బైదియుఁ ల-ల్లో లేవు.
4. క-కసెపావడలు.

దలరిన నొండు రెం డగుట యద్భుత మం చొకప్రోడనెచ్చెలిం
బిలిచి యెఱుంగఁబల్కె నది మేలమునం దనుఁ గేరి నవ్వఁగ. 34

సీ. కల్లోలమున వన్నుఁ గదిసి యీఁదుటకు నోయు ద్వోలకచజాల యోలయోల
సూటిఁగొ మ్మూని నాసాటి ప్రేయుటకు నోయుల్లోలకరనాళ యోలయోల
చేపట్టి నావెంటఁ జేరి పట్టుటకు నోయుద్దామకటిసీమ యోలయోల
వగలేక నాతోడఁ దడవుగ్రుంకుటకు నోయుజ్జృంభకుచకుంభ యోలయోల
యోయువిద యిందు రాకున్న నోలయోల
యోచెలియ యూఱకుండిన నోలయోల
యోసకియ యెందుఁబోయిన నోలయోల
యనుచు నుద్దులు గూడి పోరాడి రపుడు. 35

చ. తరఁగల డాయుచుఁ మొగడతమ్ములు గోయుచుఁ గేరి లిట్టుచుం
గరములు పట్టుచు మ్మునిఁగి గ్రక్కునఁ దేలుచుఁ జాల సోలుచుఁ
దరులకుఁ జేరుచుం దఱుముదంటల దూఱుచు నీట ఱువ్వుచుఁ
దొరకొని నవ్వుచుం జెలులు తోయవిహారనితాంతతాంత లై. 36

సీ. కరిహస్తసాదృశ్య మిరవుకొల్పుటఁ జేసి తొడ లార్ద్రభావంబుతోఁ జలింపఁ
గదళీచ్ఛదాభమ్య మెుదవఁ జేయుటఁ జేసి నిలువున నుదరము ల్నిక్కుఁ జూప
హైమవర్ణసామ్యమలవరించుటఁ జేసి మెఱుఁగుఁ జెక్కులు కెంపుమిసిమిఁ బూన
జలద[1]సాధర్మ్యంబు నవదరించుటఁ జేసి విస్పగొప్పలు పయోవృష్టి నెఱప
హస్తికుంభోపమానంబు లగుటఁ జేసి
చన్నులు నఖాంకురాంకుశక్షతులఁ దాల్పి
నంబుకేళిక చాలించి యలసగతుల
సరసి వెలువడి తత్తీరధరణి నిలిచి. 37.

చ. చలువలుగట్టి తొంటి సుమసౌగభము ల్నలుచక్కిఁ గ్రమ్మఁగా
నలకలు చిక్కు[2]వుచ్చి తడియూఱిచి కొప్పులువెట్టి పువ్వుదం
డలు గయిసేసి చాలమృగనాభి తనూలతలందుఁ బూసి సొ
మ్ములు ధరియించి లత్తుకలు మోవులఁజేర్చి వయస్య లందఱున్. 38

క. [3]లీలావన[4]జలవిహరణ, కేళీకృత్యంబు లెట్టకేలకుఁ గలఁకం
జాలించి యుచితరచనలఁ, గూలంబున నున్నయట్టికుముదినితోడన్. 39

---

1. చ-సౌందర్యంబు. 2. చ-దీర్చి. 3. ట-లో నీపద్యము లేదు. 4. చ-విహరణజల.

కుముదిన్యాదులు మన్మథపూజఁ గావించుట.

గీ. ఓలతాతన్వి యీవసంతోత్సవమునఁ
గోరి మదనుని బూజించుకువలయాక్షి
తనకు వనుకూలుఁడైనట్టి ధవునిఁ గూడి
చెలఁగి మనుఁగాన మనము పూజింత మనుచు. 40

సీ. వలగొన్నగొజ్జంగియెలదీవెమగులున కసదుమొగ్గలు[1] పిల్లనసులుగాఁగ
గొప్పకప్రవనంటిగుమురుటుప్పరిగెకుఁ దెమలునాకులు కేతనములుగాఁగ
బ్రబలినసురపొన్నభవనేశ్వరమునకు సుమపాంసువులు వితానములుగాఁగ
బొదలినగురివెందపూఁబొదచవికెకు సమదభృంగములు ధూపములుగాఁగ
దవరు విరిదోఁటనగరిలోఁ దావిమూవి, జగమాజారంబునెడ ఘనసారవేది
కర్ణికాసింహపీఠిపైఁ గలువత్రోకు, పట్టుజముకాళ మనువందఁ బఱచి యందు.

గీ. చిగురుపటమునఁ బూఁదేనె మొగడకణికఁ
గొలుపుమెఱసిన మరు వ్రాసి కోపులంది
రతివసంతుల వ్రాసి తత్పాంతసీమ
భ్రమరకీరపికామల వ్రాసి నిలిపి. 42

క. ద్రాక్షామధురాధర ల, య్యిక్షుశరాసుం బ్రసూనహేతిదళితషా
లాక్షు నుచితోపచారవి, చక్షణలై పూజసల్పి సమధికభక్తిన్. 43

ఉ. దండము నీకు సామిరచితప్రమదేశశరీర మోడ్పుఁగే
లండజరాజగామిహృదయంగమవిక్రమ వందనంబు దో
ర్దండయశస్సమాశ్రయపితామహవక్త్ర జోహారు సూనకో
దండవిలాసవీక్షణవిధానధురీణసహస్రలోచనా. 44

ఉ. సాయుధుఁడైన త్రిపుండ్రధరుఁడైన నిటలాక్షుఁడు గాడ్పుసోకులం
బోయెడు నొండఁ రెండు[2] పురము ల్దగ నేయు టిదేమివింత యే
యేయెడ నేకపుండ్రమువహించి సమస్తజగత్ప్రపంచముల్
మాయఁగఁ జేయు నీయెదుట మన్మథ మానవతీభయంకరా. 45

గీ. చెలువమున నీకుఁ దమ్ముఁడై[3] చెలఁగువాని, ననఘవిక్రమహారిసూతి యైనవాని
గనుఁగవకుఁజంద్రభానువైతనరువానిఁ, గుముదినికిభర్తఁగాఁ జేయుకుసుమవిశిఖ
క. అని ప్రార్థించుచుఁ గుముదినిఁ, గనుఁగొని మదనునికి వినతి గావింపుమనన్
మనమున లజ్జయు నలఁతయుఁ, బెనఁగొన నొకరీతి మ్రొక్కి బిత్తరికలఁకన్.

---

1. చ - ట - పిల్లిపసలు. 2. ట - పురమల్వగనేయు. 3. చ - ట - యలరువాని.

కుముదినీవిరహవర్ణనము.

చ. కలయఁగ మ్రోయుకోయిలల కాకలికాకలనాద మచ్చటఁ
నిలిచి సహింపలేక బలునెవ్వగ నుల్లము తల్లడిల్లఁగా
నలసకటాక్షపాతముల నాళిజనంబులవంకఁ జూచుచున్
నిలయముఁ జేరి యేమియు[1] మనీషకు నింపమిఁ జింతఁ గుందుచున్. 48

చ. గొడఁగెడుపావురాలరొదఁగూడి ప్రతిధ్వను లిచ్చుకెంపుతా
గొడిగెల వ్రేలుబంగరపుగూఁడులఁ బల్కెడుచిల్కచాలుచే
నడరు పసిండియోవరులయంత్రపుబొమ్మలు మీఁటు కిన్నెరల్
గడుసుతిఁ గూడి గమ్మునఁగాఁ దగు సౌధముఁ జేరి యచ్చట. 49

చ. చికిలిపసిండిచాయపని చిత్తరువన్నియవేల్పురాచతా
సకినెలకోళ్లతోఁ దళుకుఁజాయల గుజ్జరినేఁతపట్టెతో
రకమగు నింపుచంద్రిక ఖురాళముతో హరుమంజిపాన్పుతోఁ
జకచకలీను కప్పురపుఁ[2]జప్పరమంచమున న్వసించుచున్. 50

సీ. పలుమాఱు రాచూలిఁ దలపోసి బెడిదంపునిట్టూర్పుగాడ్పులు నిగుడఁజేయు
నిట్టూర్పుగాడ్పుల నిగుడఁజేసి మెఱుంగుకన్నుల బాష్పము ల్రస్మఁజేయుఁ
గన్నులబాష్పము ల్రస్మఁజేసి యనంతకంతురాజ్యంబేలఁ జింతసేయుఁ
గంతురాజ్యంబేలఁ జింతసేసి మనోంబుజమునఁ గోర్కులు కొనసాఁగఁజేయు
సరవిమై గోరకులు గొనసాఁగఁజేసి, కలయ వలనంతఁ నంతంతఁ గళవళించు
నిట్లు కుముదిని యానంగహేతిహాలహా, లార్చి సైరింపఁగాలేక యాత్మలోన.

ఉ. ఆయెలమావియోనరుల నాననమాధవికాలతాగృహా
చ్ఛాయల నాసితాభ్రకృతశయ్యల నాకమనీయదేవతా
నాయకరత్నకేళిసదనంబుల నా[3]విరిచప్పరంబులం
బాయక యాతనిం గదిసి భావజకేళి సుఖింపఁ గల్గునే. 52

సీ. పాదాబ్జముల తోత్రుపాటు నేమనవచ్చుఁ జెఱిచె గొబ్బునఁ జెంతఁ జేరనీక
నినుపారఁ బొలుకన్నీటి నేమనవచ్చు నొంచెఁ గన్నార వీక్షించనీక
వడఁకొందు మై పరవశత నేమనవచ్చుఁ గనలించె బలుకులు వినఁగనీక
[4]యుజ్జగింపఁగరాని లజ్జ నేమనవచ్చు నడచెఁ గేలునుగేలు నంటనీక

---

1. ట - యునునింపులుగామిని. 2. క - మంచముపైనహోన్నతిక్. 3. ట - వలి చప్పరంబులక్. 4. ట - బుజ్జగింపఁగరాని.

మన సెఱుంగనిచెలియ నేమనఁగవచ్చుఁ, బిలిచెమటికొంతతడవందునిలువనీక
యనితలంపఁగఁ జింతాల తాధిరూఢ,దర్పకదశాంకురమ్ములు దలముకొనియె.

చ. తనువున నిండి కాలుకొను[1] తాపముసోకు సహింపలేక జీ
వన మతిశైత్యకాంక్ష నిజవాసము వెొప్పడి కర్ణకూపశీ
లనసరసప్రఫుల్లకమలద్వితయంబున విశ్రమింప వే
గనటకువచ్చెనో యనఁగఁ గన్నులఁ బ్రాణము నిల్చె[2] లేమకున్. 54

శా. ఆలజ్జావతి [3]నంత నొక్కచెలి డాయ నవ్వచ్చి యాశ్చర్యదో
లాలీలాలసచిత్తయై యకట యేలా వచ్చె నీ[4]వంత యీ
నాళీకాయతనేత్ర కంచు మదిఁ జింతం జెంది తద్వీనదీ
నాలాపంబులచే లతాంతశరబాహాప్రౌఢి నూహించుచున్. 55

చ. అలకలు గూడదిద్ది సరు లల్లన చిక్కడలించి జాలుగా
నొలికెడు బాష్పము ల్తుడిచి యొయ్యనఁ బయ్యెదకొంగుఁ జేర్చి సా
మ్ములు సనరించి ఘర్మజలము ల్దొలఁగం దడియొత్తి యొత్తి తో
య్యలి నెదఁ జేర్చి చేర్చి కరుణాకులగద్గదనిస్వనంబునన్. 56

చ. చెలియ యిదేమి నేఁడు గడుఁజిత్రము నీదు తెఱంగుఁ జూచినం
దలఁపఁగరాని బెట్టిదపుఁదాపము గ్రహపము వింతకోపమున్
నెలకొనినట్లు తోఁచె నిది నిక్కము దక్కులు నల్కనేల నీ
కలఁకకు నొండు కారణముఁ గానముగా మదిఁ జింతసేసినన్. 57

సీ. దగరతేఁటులకప్పుపగఱనీటులఁ గప్పు నలుదపెన్నెఱికొప్పు వదలెనేల
మెఱిపునక్కులఁ జిక్కువఱిపు కెక్కులనిక్కు లలఁతినిద్దపుఁజెక్కు లడలెనేల
చలువ[5]చాయలఁ జేర్పు కలునపూవులనేర్పుఁ దెగడుకమ్మనియూర్పు దెరలెనేల
పసిమి తీవలమించు [6]మిసిమితేవలమించు వలపుమోఁ గ్రొమ్మించు వాడెనేల
మొగడతమ్ముల జిగినేలి పొగడఁజాలి, నిగుడుచన్నులఁ జెమటలు నిండెనేల
తళుకు బేడిసకవచాయఁ దళుకుఁజేయ, నేర్చుకన్నులఁ గెంజాయ నిలిచెనేల.

ఉ. గో మగునీమొగంబు గనుఁగొన్నను గ్రొన్ననవింటిదంటచే
బాములు నోమినట్లు గనుపట్టెడు నిట్టియెడ స్మఱుంగు లిం
కేమిటికే మిటారి తలఁ పెల్లను డెల్లమి గాఁగఁ దెల్పవే
యామకరాంకు నైనను జయంతునినైనను దెత్తు నిత్తటిన్. 59

---

1. చ - తాపము సైఁపఁగ లేకయంత. 2. ట - నొయ్యనన్. 3. ట - నొక్కనాఁడు.
4. చ - ట - చింత. 5. చ - పూవుల. ట - తావుల. 6. క - ట - నుసిమి.

చ. అన మది మట్టు పెట్టికొని యల్లన పయ్యెదఁ జేర్చి దీర్ఘలో
చనములఁ జాల [1]జాలుకొని జాఱెడు నశ్రులు గోర మీటుచున్
వినతముఖాబ్జయై మిగులవ్రీలిన కొప్పొక కేలఁ జెక్కి చి
క్కనిసెగఁజల్లు నూరుపులు గ్రమ్మఁ బదాంగుళి నేల వ్రాయుచున్. 60

ఉ. ఏనుఁదెయొకో యెఱుంగఁ జెలి యే మును గేళివనంబులోనికై
యామనిసొంపుఁ [2] జూడఁ జనినప్పటినుండియు డెంద మాకులం
బై మనసీని కాఁక కిర వయ్యె నటన్న నొకింత నవ్వుచుం
గోమలి యిప్పుగా మనసు కోరికి తెల్లమి యయ్యె నెంతయున్. 61

[3]చ. అని చెలి వెండియుం బలుకు నంబుజనేత్ర వనంబులోన నీ
కనుఁగొనినట్టి యాకుసుమకాంచనమానుఁడు వీరసేనునిం
బెనఁగొని యుండునెచ్చెలిసుమీ యిది యేమి దురాపకృత్యమే
మనమున దీని కేల పలుమాఱును గుండెద వేనుగల్గఁగన్. 62

చ. వనిత తలంపులోని వలవంతఁ దొఱంగగదమ్మ యివ్వు డే'
జని మనవీరసేనుచెలి జన్మము వంశము నూరుఁ బేరు నె
ల్లను సవిశేషరీతిఁ బదిలంబుగ నారసి వత్తు నింక నీ
వనిపినఁజాలు నంచుఁ గమలానన నూఱడఁ బల్క నత్తెఱన్. 63

సంధ్యాకాలవర్ణనము.

క. పగటిసెగ నదలి పడమరఁ, డిగియె ద్రవిమండలము నడి ద్రన్మ్రులు సై
నిగుడ నలవిష్ణుపదమున, దిగదిగయని [4]వ్రేలు తూఁగుదీవియ వోలెన్. 64

చ. ఇనుఁ డపరాద్రియం దొఱగ నేగెడిచోఁ బయిరాజు వచ్చుటల్
[5]గనుఁగొనుఁ డంచు నున్నతతలంబుల నంచులఁ గోవురంబుగా
నునిచినయట్టి యాత్మబలమో యన భూధరశృంగసీమలన్
వనతరుశాఖలం [6]దొగరువన్నియయెండలు నిల్చె నయ్యెడన్. 65

మ. దినలక్ష్మీజనకాత్మజాపహరణోద్వేలస్థితిం బొల్చు న
స్తనగేంద్రక్షణదాచరేశ్వరుని భాస్వన్మౌళిబృంబంబు నూ
తనతారావరకాలకీశపతి యూర్ధ్వత్యంబుచే నుర్జినం
గినుకం బర్వితదక్షి [7]రాగములమాడ్కిన్ నించె సంధ్యారుచుల్. 66

---

1. క - జాలుకొనఁజాలెడు. 2. ట - జూడఁగాఁ జనినయప్పటి. 3. ట - లో నీపద్య మునకు మాఱుగా ''అనిన'' యని వచనము గలదు. 4. చ - వ్రేలతూలదీవియ. 5. చ - తనుఁ గొనునంచు. 6. చ - ట - దొరఁగువన్నియయు. 7. ట - రాగమనుమాడ్కిన్.

1సీ. పరిణతాసమప్రతపాతనపరనగంబునఁ బుట్టిన ప్రవాళపుంజ మనఁగ
3విరహార్తిఁ జల్లార్ప వేగ రమ్మని యినుఁ బ్రార్థింపఁ జనుచక్రపంక్తి యనఁగఁ
దొవలచ్చి విభుఁడు వేడ్క వరింపరా మ్రోలఁ బన్నిన కెంపుచప్పర మనంగ
నలఘుమహాతపాత్యయమునఁ బొడసూపు తరుణసౌదామనీధామ మనఁగ
విష్ణుపదసక్తుఁడును దమోద్వేషియు నగు
హంసుఁ డలవారుణీస్పృష్టి నైనదోష
మడఁప నంభోధిలోఁ దాన మాడఁ జనుచు
దరిసిడిన 4కావిశాటి నాఁ దనరె సంధ్య 67

చ. 5తమము లివన్నపాయపటుదర్పముతో యుళిక్కైతనంబునం
దమఁ గదియంగవచ్చి యుచితధ్వనితో నిజకర్ణికాకలా
పమునను మాఁగఁ బద్మినులు బద్ధదళాంబుదముష్టిఁ బట్టెఁ దే
జముగల షేటిబోటులు వెస న్మలినాత్ముల నాఁపఁజాలరే. 68

సీ. సామినస్తాబ్జకేసర మూను మదినిండి వెలెఁ బుస్వతాపాగ్నిఁ దెలుపుకరణిఁ
దమ్మిచెంగట మ్రోయుఁ దావకాత్మజుఁడిట్టు తూలించె మమునని దూఱుకరణి
వనజాంతిరాళి ముక్కున గ్రుచ్చు మైకాఁక నానఁజాలక విష మానుకరణి
మగనిఁజేసుచునారె మొగడదామరయొక్క వలరాజునలుఁగుపై వ్రాలుకరణి
సరసబిసినీవలాశంబు చాటుపూని, నిలుచు నానంగసాయకానీకహతికి
లోఁగిఫలకాంతరంబున డాఁగుకరణిఁ, గాంతు నెడఁబాసి యొక్క జక్కవ వెలంది.

సీ. ఘనపరంపర లివిగాఁబోలుఁ గాకున్న హంసమండలము మున్నడుగు టెట్టు
గహనమాలిక లివి గాఁబోలుఁ గాకున్న ఋక్షసంఘము సంచరించు టెట్టు
గంధేభఘట లివిగాఁబోలుఁ గాకున్నఁ బేచకంబులు విజృంభించు టెట్టు
గరలకూటము లివి గాఁబోలుఁ గాకున్న నార్తిఁ జక్రములెల్ల 6నలఁచు టెట్టు
లనఁగ హరితనుహరతనుహరిహయమణి, హరితహరిగుణహరిహవిరశనసరణి
హరిణధరగళహరరిపుహలికవసనం, హసనపటుగుచిరదిమిరములలముకొనియె

చ. ఘనపదకాయమానమునఁ గ్రమ్మి తలిర్చు విభావరీవినూ
తన7తరగోస్తనీలత యుదగ్రతమోమయధూమదోహదం
బున నలరారఁగాఁ బొడము భూరితరప్రసవంబులో యనం
దనరె నతిప్రశస్తరుచిధామములై తగుతారకావళుల్. 71

---

1. ట-లో-లేదు. 2. చ-పరిణతాసమప్రతపాతనగంబునఁబుట్టినట్టిప్రవాళపుంజమనఁగ. 3. చ-విరహాగ్ని. 4. చ-కావిశాటి. 5. క-తమముదినవ్యాపాయ 6. ట-నడలు 7. క-వరగోస్తనీ,

చ.. ఘనకరతాపతప్త యుగునింద్రదిశాసతికాక దీజి మో
మున నిడుసూతనామృత సముజ్జ్వల సూ పటికంపుగిండి1లా
గు నెలదోచే దోచే బయిగ్రొందొగ రప్పుడు నెమ్మిగో 2సశా
వత మఱుంగుపట్టిన యవారపుం జంద్రికపావడో యనన్. 72

మ.తొలుగెంప న్నలఁ గింపుమై సలఁచి తోడ్తో బ్రాగ్దిశాతిస్వ గ్రో
న్నెలయఁ పాపని దానమార్వ మును గన్నీ రుబ్బెనా నూన్నర
శ్మ్మలు మించెం బినప న్వీరుద్ధసలిలంబు ల్పర్వెనా వెన్నెలలో
న్నలువొంచెం బయి దృష్టిబో ట్టనఁగఁ జిహ్నం బొప్పె నీలద్యుతిఁ. 73

సి. విభుడొంట లోకైకవేద్యంబు గావింప శ్రీవత్సచిహ్నంబుఁ జేర్చెననఁగ
సోమాభిధానంబు సువ్యక్తమొనరింప నఱుతఁ గప్పుధరించి వఱలెననఁగ
బద్మాసనుం డొలఁ బ్రకటంబు గావింపఁ 3గలహంసఁ జెంగట నిలిపెన ఁగ
ద్విజరాజవిభ్రాంతి నిజముగానొనరింప హోమపావకరక్ష నూనెననఁగ
సబ్జనామంబు సార్థమై యతిశయిల్ల, మత్తమధుపంబుఁ జెంత నమర్చెననఁగ
నంకసంయుక్తుఁడై చెలువొందె నప్పుడు, కమల 4గర్వావిదారి రాకావిహారి. 74

చ. నెలకొని రాజు లేడములు నించుమఱాఁ గుమువ 5ప్రచారముల్
దళములు విచ్చియుం బొగడుదాల్చె దళంబులు వేయు గూర్చియుఁ
విలసనమొంద వయ్యె నవవింవగణంబు లినుండు నిల్వమిం
దలఁప బలప్రచారములు భూవణి నీశ 6గుణానురూపముల్. 75

చ. విరహులపైఁ గరాస్త్రముల వే నిగిడింపఁ గడంగి కంపు చ
క్రవిలుకాఁడు వెక్కసపుఁగ్రక్క దొలంక మృగాంకబింబముఁ
బినిలుమట్టుగా విపిచు వేమఱు రాఁ తదీచుపీఠుఁ
కరములకైవడిం దొఱఁగె గాఢతుషారతుషారవారముల్. 76

సి. కలువనొప్పులడక్క వయూర్పుసెగఁ గ్రాఁగుసులివెచ్చ 7పూఁదేనెజలకమూసి
తఱి గడుజాబిల్లి తెలుఁ బొక్కసముగోపల మించువలిమంచు 8వలుపఁబూని
విరిబొంకమల్లెపూబాణులనెత్తావి జఱియు పుప్పొడిగందనడి యలంది
9 చిలుకనీరుదొలంకఁ దెలువొందు నెలచల్లుసల్లింబులక్రమోల బంతిసాఁగి
యలుకఁబోవరిండ్లముంగిళ్లనలఁపుకలన, 10నలయుజవరాంద్రకాల్గన్ను చెఱలఁ
బెండువెన్నెలచిలువాలపాయసఁబు,లారగించేజకోరరాజాన్వయంబు [గూడి

1, చ-ట-భాగున. 2. క-చిశావనిత. 3. చ-నలహంస. 4. చ-గర్వా
పహారి. 5 చ-ట-ప్రతానముల్. 6, ట-రణాసురూపముల్. 7, చ-ట-పూనీట
8. చ-చలువలూని. 9. ట-చినుకునీరు. 10. చ-నలరు.

సీ. బలిధామమెనసినఁ బట్టి బంధింపదే చీఁకటి దళమేది చెదరెఁగాక
యడపులు బలసిన నడఁపదే నీడ ప్రకంపశాకులవృత్తిఁ గాంచెఁగాక
రాజు చేరినఁ గావరము మాన్పదే యంక మవినిశ్చితాకృతి యయ్యెఁగాక
దుర్గేశుఁ డంటినఁ దునుమదే యలకప్పు మదమేది కదలక యొదిఁగెఁగాక
రోడసీపూర్ణవిధుపాదరోచమాన, విమలధాత్రీవిశేషమై వెలయునీవి [చె
మహీమచేదూల వెయశేష మలినగుణము, లనఁగ వెన్నెలకగమెల్లనాక్రమిం

— వెన్నెల వచనము —

వ. వెండితుుం బుండగీకభవాండంబునం దండతండంబుగా నిండు పండువెన్నెల
2బికుటు కస్తూరిశోడఁ జుక్కలను జొక్కపుటరవిరులు వలగొన నునిచితావి
గట్టిన నిశాకాంతుఁ డనుదంతపుబరణి నిర వగు తెల్లగందవడిఁ బగలు
గగనమణి నిగిడిచిన సెగలఁబొడమిన బడలిక నడలి బిసకుసురసమును
జమరిపురగోదసియనుచెలువఁచలువ నెలకొన మైనెల్లఁ జల్లికొనిన మొల్లం
బున నుల్లసిల్లి మతీయు నాస్త్రీమనూతనదశాసముచితంబుగా శీతలతరశీతకర
శిలాతలంబులఁ బాటి జీకుకలాడుచు మందపవమానకందళస్యందమానేం
దీవరమరందధారాసందోహంబులం దేలి యోలలాడుచు నెల్లెడ వెల్లివిరియు
నుల్లోలతల్లజంబులఁ 'బిల్లదీవు లాడుచు, నుత్పల్లమల్లికామత్తల్లికా వేల్లిత
పల్లకీఖండుంగంబులఁగడంగి డాఁగిలిమూచ్చ లాడుచుం బిసాళించి మ
తీయు నలుకం గలయికలకుఁ దలపడని చెలువ 5 కీలితములు గిలుబందలంచు
చెలువున జాలకంబుకన్నఁబులఁ బ్రవేశించి తలిరుగుమురుల నిరపగు నిరులు
పిరియించు వెరవున నీరములసందులు దూఁతి గగనావతరణశ్రమంబు నపన
యించుచడువునఁ జంద్రశాలావిహారకలోలబాలాకపోలఫలకంబుల నధివసించి,
కనయెడలి యిడలుజక్కవచెలువలయారు సెగల నొగిలి 6 సెగమాన్పు
తెఱంగునఁ బుంభావసంభావనాపరిశ్రాంత కాంతాకుచాంత నిర్వ్యాంత స్వే
దంబులాని, మతీయు, నింద్రనీలమణిమయసౌధవిటంకంబులకు ధవళపా
వత్రనజంబై సాపిగల తీవగుంపులకుఁ బూపుజొంపంబై కాసారతీరంబులకు
మించుగల యంచపిండై, బంగరుముంగిళ్లకు రంగవల్లికయై, మతీయుఁ గఱ
కుదొర తెఱంగునఁ దమ్ముల నొగిలించుచు, డైష్టికునిపోలిక దెసలుగడచుచు
భోగివడువునఁ గడిపోనిచలువలు దాల్చుచు నారదుని 7 వడువున జగడాలు

---

1. ట-లో నీపద్యము లేదు 2. చ-గుఱుతు 3. చలువలలములకొన.
4. చ-బిల్లదిప్పాడుచు 5 చ-శీతములు నిలుపుండటంచు 6. చ-జలమూను.
7. చ-రీతిని.

పచరించుచు నెఱుకు తెఱంగున నిర్ల నుర్వఁ ద్రోయుచు నామనిగోమునఁ గొమ్మల నలరించుచు మానిని [1]యనువునఁ నుడువుల నాఁగుచుఁ [2]గాకములకు నభిసారి కానీకములకు నడలు నేంచుచుఁ దరంగసతీతీరంబులకుఁ గురంగేక్షణావారంబులకుఁ గలువసొంపులు [3]నింపుచు, మఱియు నొక్కయెడ లలితమణిమయసౌధతలంబులఁ బ్రసవశరకేళికై మల్లాడు నిజవల్లభు లల్లన హాఁకముడి [4]కేల సడలించినఁ దెగడువడి వెగ్గలంబుగ బెగ్గిలి డిగ్గన లేచి వాతాయనాయాతశీతకరకరాంకురంబులఁ దారి గనఁబడకునికి నుసంబునం బెనఁగొనిన నాన నానతవదనలై కెళవులు గనుఁగొను నవోఢాంగనలు మెఱుంగుకన్నులచాయఁ దుఱంగలించుచు, మఱియు నెల్లెడఁ బాలవెల్లి వెల్లివిరిసినచందంబున నందంబు చూపు బయట చిట్టకంబులకుఁ[5] బట్టువడని ముగుదలఁ దదీయాంగంబులు బయలుపఱుపఁబడనీ నితరుచ్ఛాయాతలంబులకుఁ దార్చి పేర్చినతమిఁ గట్టువాదిట్టమగలు వలరాచకయ్యంబులఁ దేలించిన నెలవులఁ జెలువార నెరసిన హారమౌక్తికంబు లని పొడ వెన్నెల లేఱంబోవుసకియల వికావికనవ్వు నవ్వీటివిటుల దంతకాంతి ప్రకాండంబుల దండి చూపుచు, మునుపు ననుపుగల మగనియనుపున ననయము ననునయించి వెండియు నొండొకతె యుండనుండఁ గని చేరి నాకెను గూఱి మగిడి చనునెడ పెను గటసి ప్రియంబులు వలికి పదంబుల వ్రాలిన భర్తల నెగనెత్తి మొగంబులు మగిడించి చేఁబట్టి సదలించి కరంబులు విదుచుచు జగజంతి దిగజమగునల కంకణంబుల సంకీర్ణంబులైన పీఠంబుల కాంతిపూరంబుల నీరుకలెత్తుచు నమునుఁజెలుల వచనంబులు విని యన్యాంగనాసంగం బారోపించి క్రొంముదనంబు గల్పించుకొని పొలయలుకల కలఁకల నుడికి నిజప్రాణనాయకులు మగిడి చనిన నిగిడిన నెవ్వగఁ బశ్చాత్తాపంబునుం బొంది జాలు కన్నీరు నాకెకు నీటునఁ బోవిడాలు సారసాక్షుల గోరుల కాంతితీరు చూపుచు, నొండొరువు లుద్దులుగూడుకొని తుఱుములు విరియఁ జిలుపచెమటలు దొలఁక సలయికలు దలంపక గోడల నీడల నిజోరోజకుంభపరిమాణంబుఁ దెలుపువిధంబునఁ జెన్నగు వెన్నెనకుప్పలు వోసి యురయుటకుఁ గడువఁడినడకు నీషన్ముక్తకౌశవ లైన కప్పురగంధుల యురఃస్తలంబులఁ బింపిల్లు గుఱియు ముత్తియపుఁ బేరులడాలుతోఁ బొత్తు గలియుచుఁ బ్రకాశించి య

1. ట–మొదుపున. 2. చ–కోరకములకు నభిసారికానికరములకు. 3. చ–నింపుచు విజృంభించి. 4. చ–దొడివి. 5. చ–మొట్టువడని.

మృత్ప్రదుం డగువిభుండు దయార్ద్రిహృదయుఁడై యఖిలభువనంబు సస్యాస్ర
ధానంబు గావించె నన మించు రోదసీవలయంబు కర్పూరఫలకకల్పితం
బను శంక నంకురింపఁజేయుచు విజృంభించె నట్టిసమయంబున. 79

క. కంతునకుఁ దోడు రాకా, కాంతుఁడు కరకాండముల వెగడుపడఁజేయుం
గాంతాలలామ కంతట, వంతఁతకు మేని కాఁక యగ్గలమైనన్ 80

— మన్మథాద్యుపాలంభనము —

క. నెచ్చెలి వెచ్చగ నూర్చుచు, విచ్చలవిడిఁ బెచ్చుపెరిఁగి వెగడుపఱుచు నా
పచ్చవిలుకానిజైత్ర మ, రుచ్చంద్రుల నసియె నత్యరుంతుద ఫణిభృ. 81

సీ. రాజమండల మాత్తనాజిసంభరణసాత్రము చేసె నేజగత్ప్రాణమూర్తి
బహువాహినీభర్తఁ బ్రబలాత్మ కేతుచయంబు మోయించె నేయసమశరుఁడు
దుర్గాధిపతిమాళి దొరయించె నాత్మపాదవిజృంభణంబు నే కునలయాప్తుఁ
డతిగంధతులచే నాత్మానుగశ్రేణిఁ బూనించె నే సుమనోనిధానుఁ
డట్టిదాక్షిణ్యశాలియు నట్టియతనుఁ, డట్టిసన్మార్గనత్తనుఁ డట్టిసురభి
కీర్తినుండును నీరీతిఁ గెరలిభీకు, మానన మొనరింపఁ గడఁగి రేనునఁగఁగలఁడు.

సీ. అంధకక్రియసూతి నై విషపంకసంకలితాంకము వహించు ఖలుఁడ వీవ
యుసియుమ్మ నెత్తమ్ములనె మాఱుకొని సత్ప్రధానత లెచ్చుచునీమేనమామ
ధరణి నెల్లెఱఁ బ్రసూతిప్రసవఖ్యాతి వహించుంచి తిరుగు నీసహచరుండు
భాసుర ద్రుసదృజా పాండుచ్ఛదాపకర్షణచంచలుండు నీసహజమిత్రుఁ
డకట దర్పక మీకు కృష్ణాలకాస. కాఁ టైరస్యమున ధర్మదూరులగుట
భీమవిజయాహితగుణాభిజ్ఞవృత్తి, ననని దుష్టచతుష్టయం బగుట యకుఁదె.

చ కసుగలవిల్లు సంటకయె [2]ఖంగసి మ్రోయుగుణంబు గంటిలే
కన యిటునేఁ గాఁడిచనుకొండములుం గలయట్టిమేటి జో
దున కితనుప్రభావ్యున కెదుర్పడ లక్ష్యముగారు భీరువుల్
మనసిజ దోస మాఁడుకొల మానఁగదయ్య తలంచి మ్రొక్కెదన్. 84

సీ ఒసఁగఁగాఁబోలుఁ గల్పోద్రగహారమూర్తి పుష్పచాపము పేర భ్రుకుటిలతిక
దయసేయఁగాఁబోలు లయకాలశిఖి యటిస్తోమశింజిని పేర భ్రూమరేఖ
సంఘటింపఁగఁబోలు సంవర్తసమవర్తి టంకారముల పేర హుంకృతములు
కరుణింపఁగాఁబోలుఁ గల్పాంతరవి హాల్లకాస్త్రసంఘము పేర నంశువితతి

---

1. చ-నిధానమట్టి. 2. చ-ఖంగునునారియగంటిలేక గ్రక్క-న.

యుపథ వెట్టఁగఁబోలు మహోగ్రకాళి, వాయుపథ మ్మనుపేర నిశ్వాసపం క్తి
కాక యుండిన వాగ్రూపికయు వసింపఁ, నీవిపుడు లోక మేస్తవే భావజన్మరి
సీ. లోక స్తనియటుంచుఁ గుందింపఁజూచితే తరుణచకోరాక్షి యరయరాదె
యిరవిందపద యంచుఁ బొరపొచ్చెమించితే కువలయామోదగైకొనఁగరాదె
తిమిరకైశిక యంచుఁ దెగువమై జూచితే కౌముదీవరహాస కావరాదె
యహీ రోమలత యంచు నలయింపవచ్చితే తారకానఖ దయఁదలఁపరాదె
యహీతగుణశాలినిష్ఠటఁగచువనక గూప్త, నివహలీలాభిరామమున్నింపరాదె
చాలఁ జెప్పెడిదేమి యీ చంద్రవదనఁ, బ్రోవఁగాశాదె పౌర్ణమాసీనిలాపి.
సీ. జింక పేటిఁ గందఁజేసె నింతియకాని హరుషాలశిఖి చాల నంటదయ్యె
మించు పేటిఁ గరఁగించె నింతియకాని బాష్పబళిఖి క్రిందుపఱువదయ్యెఁ
గాంతి పేటి నీఱు గప్పెనింతియకాని రాహుచ్ఛంష్టాగ్ని మై బ్రాకదయ్యె
నవయరాగము పేరఁ[1]బొదిగెనింతియకాని ప్రాగద్రిదవమాత్ర బఱపదయ్యె
నకట నీనోషధీశుఁడ వగుటఁజేసి, సంతప్తించితినో శిఖిస్తంభనంబుఁ
గాకయుండిన నవినిన్నుఁగ్రాచకున్నె, పాంథగుంతతిపుణ్యా మాపాటి చంద్ర.
సీ మొదల మహాబిలంబునఁ దేజరిల్లుట కుండలాకృతిని నిండుండపగుట
విషముఁగోఁగూడ నావిర్భవ మందుట బహుపాదవిసర్పి భాఁతిగొనుట
సకలనీక శేషంబుఁ గడిమిమ్మెగోఁగొంట యూబాల్యకౌటిల్య మందుగొనుట
రాజితపిక్షణశ్రవణాంచితుఁడనౌట తిరుణమద్దాసితనువ్రఁగొనుట
నీవు పెనుభాఁపఁజేఁడవై సలిచితివయఁ, బ్రగూఢభావంబు నీకసాధారణంబు
భయదవిషధారి తలక్రిందుపఱువఁజాలఁ, డీతఁడు నీలీల నీలకంఠాన్వితంస. 88
చ ఎలమి శుకాదికద్విజసమూహహితనివ్య ఫలప్రదుండ వై
చలరుచుఁ గాలకంఠనుతి శిష్టుండవై సుమనోమనోజ్ఞ వై
యలఘుమ[3]దున్నమాశ్రయుఁడ వై తగుమాధవ నీవు నీసుదృ
క్కులఁ నలయింతువే మధుపకోటులఁ బంచి దయావిహీనతఁ. 86
చ. అలులు మధువ్రతంబులు సుమాస్త్రుఁ డనంగుఁడు పక్షపాతి చు
క్కలదొర లోకలంబు బలుకాకుల పెంపుడుగున్న ప్రాప్తస
త్ఫలదశేషం బొనస్పుశుకపం క్తి యివన్ని యుఁ ద్రోచి పోవఁగాఁ
దలఁచిన నోసదాగతి సదాగతివీవసు మీ లతాంగికిఁ 90
సీ. ప్రత్యగ్రవక్రదంష్ట్రాశిఖాచయ మమపట్టు కాఱుల సారెఁ బట్టిపట్టి
శ్వాసభాస్త్రికమధుద్వలమానవిషము లక్ కఱికుమంటలసారెఁ గాఁచికాఁచి

---

1. చ-బొదలె. 2. చ-ట-లలో లేదు. 3 చ-మదున్నఖా. 4. క-దంష్ట్రాశుగ.

యాలోలసృక్వాగ్రలాలాద్రవం బనునలంతినీరునసారె నద్దియద్ది
యత్యంతభయదజిహ్వాంచలం బనునాకులాతిచే సారెకు రాచిరాచి [నతనుఁ
ద్రాఁచువాఁగొల్మియందుఁగంధంపుఁగొండ, యోజనిన్మాళుగముఁజేసి సొనఁగ
జేయుఁగాఁబోలుఁ బవనకాదేని సకల, జీవనం బగునీపింత సేయు టెట్లు. 91

చ. అని మనుబాణచైత్రపవనాబ్జుల నెచ్చెలి దూఱునంతలోఁ
దనువున హెచ్చినట్టి పరితాపము సైఁపఁగలేక యప్పుడ
వ్వనరుహపత్రనేత్ర నెఱవా డెనుద్రొక్కఁగనుదోయి దెప్ప తా
మ్మినఁ గదియించి సంజ్వరభరాలసయై పొరలాడునంతటన్. 92

చ, చెలి కలఁకం దలోదరికిఁ జెందినతాపముఁ [1]బాపునేర్పునం
జలువలు నింపఁగాఁ దలఁచి సారెఁ బటీరతుషారనీరముల్
తెలికలఁ గ్రమ్మ లిమ్ముదితతామరసంబులు నించి మైందవో
పలకృతివేదికాతలమునై మృగలోచన నుంచి రొబ్బురన్. 93

క. విలువ యిడరాని చలువలు. చెలువకు నొనరించి [2]పయిచుశీరవ్యజనో
చ్చలనజనితమందానిల. వలనంబునఁ గొంతకొంత వాడెడలింపన్. 94

క. తనుపొందిన యొయ్యారొయ్యన. కనుదమ్ములు విచ్చిచూచి క్రమ్మఱకన్ని
రనయము దెప్పలఁ గ్రుక్కుచు, ననయం జెలితోడ ధైర్య మవలంబముగాన్

సీ. చెలియ నేఁబెంచిన యెలమావిమోకకు సేవంతికకుఁ బెండ్లి సేయవమ్మ
సుదతి నేసాఁకిన శుకసారికల దేవతామునివరములకుఁ దార్పవమ్మ
మగువ నేఁబెంచిన మరువంపుమడికట్టు లెప్పటిప్పటికిఁ బెంపరయవమ్మ
[3]సఖియ నేనడపిన బాలసారంగంబు ఋషినివాసముల కర్పింపవమ్మ
యబల నాతోడఁ గెడఁగూడి యాడుచుట్టి, నెచ్చెలుల నెల్లనీవు మన్నింపవమ్మ
భావిజవిదైన నాతఁడె భర్తయగుట, కింతి మగనకు నే నప్పగింతుఁ గాన.

చ, అనుచు నశింగడంగి కుముదాప్తుపక్షి యెదు రేగునంతలో
ఘననిభవేణి ప్రేలుటయు గ్రక్కునఁ బువ్వులు రాలెఁ దోనురం
బునఁ జొరఁబాఱెనట్టి యలపూర్ణశశాంకమయూఖపంక్తి నె
న్నునవెనమున్నె పాఱ నన నూత్నసరోరుహపత్రనేత్రకున్. 97

క. అక్కటికి సఖులు డగ్గఱి యా, బిత్తరిఁ దనబాహులతల బిగియించి కడున్
మెత్తని మేచెమటలు వడి. నొత్తుచు విధుమణివితర్ది నునిచినయంతన్. 98

చ. కలఁక తలంక నేత్రములకాఁకఁ దెరల్పఁగఁ జేరవచ్చెనో
పలుమఱు నేత్రరాజ మనఁ బయ్యెదకొంగు మెఱుంగుఁగన్నులన్.

---

1. చ-మాపు. 2. క-చెలులుశీర. 3. చ-వనిత.

నిలిపి లతాంగి యేడ్చె మది నిన్నుఁ గోరి గురరీపరంపరా
కలితనవీనదీనతర కాకలికాకలనిస్స్వనంబునన్. 99

క. ఈరీతి నెమ్మనమ్మునఁ, గూరిన వగ నేడ్చునట్టి కుముదిని నెదపైఁ
జేరిచి చెక్కుల డిగుక, న్నీరు కరాబ్జమునఁ దుడిచి నెచ్చెలి పలికెన్. 100

చ. వదలుదురమ్మ యాత్మకులవర్తన మీలువు దూలి సారెకున్
బనరుదురమ్మ లేఁదలికుఁ బ్రాయపుమేని నలంతురమ్మ యి
ట్లనరుదురమ్మ మందుశశికైనఁ దలంకక పండువెన్నెలన్
గదియుదురమ్మ యుత్తలఁగు కన్నెకుఁ జెల్లునటమ్మ నెచ్చెలీ 101

మ. మెలఁతా నీవిఁకఁ జింతసేసెదవు సుమ్మీ వీరసేనుండు నీ
లలితోద్యానముఁ బాసి వచ్చి నిజలీలాగేహముం జేరె నా
చెలువుం డచ్చట నుండఁబోలు నిఁక నీచేకంకణం బిమ్ము నే
నల కేళీవని కేఁగి యీక్షణమె నీప్రాణేశుఁ దెల్పెదన్. 102

—♦ తరళిక చంద్రభానుకడ కేగుట ♦—

క. అని తెలియఁ బలికి యపుడా, వనితకుఁ గ్రమ్మఱఁగ శిశిరవస్తువు లెల్లం
బనుపఱిచి యాకెవలయము, తన చేఁ గొని కూర్మిబోటి తరళిక యంతన్

ఉ. చెంతఁ దనర్చు కేళివనిఁ జేరి నికుంజము లెల్లఁ గాంచి యు
ద్యాంతసుగంధబంధురలతాంతసితాంతవిలోలనుచ్ఛకా
క్రాంతసరిన్మరందరి ససంగతభృంగతతాంతరాన్వితా
కాంతల తావితానకలికాలయ మొక్కటి డాయవచ్చెనన్. 104

క. ముదు తావిని విహరించుమఁ, గనుఁగొన్న లతాంగి రూపుకన్నుల యెదుటన్
గనుపట్టఁ జంద్రభానుఁడు, మనసిజశరధూతమానమానసుఁ డగుచున్.

ఉ. నీపవనీనవీనమలినీమకరందమిళన్మిళిందగ
ర్జాపటుఝంకృతుల్ సయిఁపఁజాలక నీలకచాకుచాంతరా
రోపిత మైఁ దెందము మను ల్మగిడింపఁగ లేక చిక్కి లీ
లాపరికల్పితైందవశిలాతలశీతల వేదికాస్థలిన్. 106

క. పవళించి చందనాచల, పవమానకిశోర [1]చలితఫలగళితరసా
సవమత్త [2]కీరశారీ, రవములు బెట్టుగ హృదంతరం బెరియింపన్ 107

క. తలపోయుఁ దలఁకు నలుకుం, దలవంచుం, దత్తఱించుఁ దహతహపడు లోఁ
దిలకించుం బులకించుం, బలికించు న్పట్టబయల భామా యనుచున్. 108

---

1. చ-జనితఫల. 2. క-కీరశారికారవములు.

చంద్రభానుని పరిహాసము.

సీ. హృదయవాసిని యైనమదిరాక్షి లేనవ్వు లభినవపాండిమం బలవరింప
స్వాంతసంగత యైన కాంతలేఁజూపులు తనువునఁ జాంచల్య మనువుపఱుపఁ
జిత్తచారిణి యైనమత్తకాశినిమోవి కన్నుల నెఱిసంజ గడలుకొలుప
సంకల్పగత యైనపంకజాననకౌను తానవం బంతకంతకు నిగుడ్వ
మానసావాసయైనభూజానిపుత్రి, పిఱుఁదు కోర్కులకెంతయుఁ బెంపు నెఱపఁ
బలవరించుచు నాచంద్రభానుఁడపుడు, నిలువరింపఁగలేక కన్నియుఁదలంచి.

చ. చుఱుకుచుఱుక్కునం దనువు సోఁకెడు వెన్నెల కాలుకొల్పుచుం
జఱనఁగఁజొచ్చెఁ దెమ్మెరలు చక్కనిజోదు శరమ్ము లేయఁగోఁ
గఱకరియయ్యె నిట్టియెడఁ గౌఁగిట నన్దయుఁజూడ కక్కటా
తెఱవ యెటింగితే నెగులు దీర్పఁగదే [1]తగవే కలంపఁగన్. 110

ఉ. కన్నుల దోరచాయ లలికంబున లేఁజెమ రుబ్బుగుబ్బలన్
గ్రొన్నెలవంకసొమ్ము లఱగ్రొమ్ముడిజాఱినపూలు వాతెఱం
జిన్నిమెఱుంగుకెంపు లెదఁజిట్టిన గంధము గల్గునట్లుగాఁ
గన్నియ 111

ఉ. రాణమెఱుంగువెన్నెలఁ గరంగిన గ్రొన్నెలఁబాలమేడలం
బ్రాణసమా ....
వీణయముట్టి పంచశరవిక్రమము ల్పచరించుగీతముల్
గాణతనంబుమీఱఁ బలుకం గలభాగ్యము నాకుఁగల్గునే. 112

చ. పలుచనిమేను లేఁగొసరు[2]పల్కులు ముద్దులమోము చిన్నిగు
బ్బలు జఘనూడు వెండ్రుకలు బంగరుచెక్కులు చేరఁడేసికన్నులు ననుముత్తెఱుల్ మినుమినుక్కనుకౌను మెఱుంగువెన్నెలల్
కులికెడు నవ్వునుం [3]గులుకుకోమలి నిన్నదిఁ [4]జర్చచేసెదన్. 113

క. కలువా కనుఁగవ గొఱనెల, చెలువా నెన్నొసలు కప్పుఁజిలువా జడ యో
చెలువా పదివే లైనను, విలువా నినుఁజూచి గారవిలువారలకున్. 114

క. తుహినకరవదన నీగతి, బహుభంగులఁ బలికి చంద్రభానుండు ముహు
ర్ముహురుపహితవిరహార్తిం, దహతహపడి యాత్మచర్యఁ దలఁచి కలంకన్. 115

---

1. ఆ - తగదే. 2. చ - పల్కులముద్దులమోము. 3. చ - ట - గలుగుకోపగి.
4. చ - ట - చింతసేసెదన్.

సీ. ఉన్నట్లు యుండి ప్రద్యుమ్నుతోఁ గలహించి విద్యార్థినై యేల వెడలవలసె
నలసెఁబో త్రోవ దుర్వాసుశాపంబున విజయలోలుం డేల విడిచిపోయెఁ
బోయెఁబో నేను నీ[1]పురిసొచ్చినది మొద లీ[2]కుముదినిరూపమేలవింటి
వింటిఁబో వనములో వీణవాయించు-చో నే తెంచునాకన్నె నేలకంటిఁ
గంటిఁబో యంతలోనన నె కమ్మవింట
గొనయ మెక్కించి మరుఁ డేలకూఁతసేసె
నకట శౌరికి సత్యకు నవతరించి
నట్టినాకును దైవమీ[3]యడలు దెచ్చె. 116

సీ. తరియింతు నెటువలెఁ బరవాది విరవాది నెటివాదిశౌవుల[4]మెటియుగాడ్పు
భరియింతు నెటువలెఁ బరువంపుమరువంపుగరువంపువిలునింపుశరచయంబు
మలఁగింతు నెటువలె నెలదీవియలదీవి నలదీవియలనీఁతులతలిరుడాలు[దలు
దొలఁగింతు నెటువలెఁబలుమాఱుఁబోలిమీఱు బలుమారుబాబాలకలికిరో
సారిది నేత్రాబ్జములు విచ్చి చూతు నెట్లు
సాంద్రమోహాతమంబుతో సైఁతు నెట్లు
ప్రౌఢశశిమాంత్రికవికీర్ణపథికహానన
భసితసితసాంద్రచంద్రికాపాటవంబు. 117

మ. అనిపల్క స్వీని యంత నాతరళికాబ్జామోద యత్యంతసం
జనితాశ్చర్యముతోడ నాత్త నతని స్నుతాస్యసుతుం జంద్రభా
నునిగా నెన్నుచు నాకుమారకుపయి న్నాలోకన్న యాత్మీయస
ఖ్యనురాగం బుచితోపయుక్త మని యత్యానందముం జెందుచున్. 118

సీ. చంద్రభానుఁడు కాన సనుధికంబై మించు వెల్లఁదనంబున వెలయువాని
గృష్ణపక్షంబున నెసఁగినరాజౌట నంతకంతకుఁ గార్శ్య మడరువాని
బ్రద్యుమ్నరుచిగాన భరియింపఁగారాని గాటంపుఁగాఁకచేఁ గరఁగువాని
నిత్యానిరుద్ధసస్నేహదీపకుఁడౌట మలయానిలమునకుఁ దలఁకువాని
నరయ సత్యాత్మసంభవుఁ డైనకతన
నతనుశరవర్ధితాంగుఁడై యలసువాని
నాకుమారవరేణ్యు డాయంగ నరిగి
వినయవినమితవదనయై వనజగంధి. 119

---

1. చ-ట - పురిఁజేరినది. 2. క - కుముదినిరూపంబు గుఱుతువింటి. 3. చ - యుడరు.
4. చ - నొరయుగాడ్పు

తరళిక చంద్రభానునకుఁ గంకణము నిచ్చుట.

గీ. దేవ [1]చిత్తేశు సార్వ్రాజితీతనూజ, కాంతకుముదిని నిజకరకంకణంబు
ననిపె దేవర కిదె దీని నవధరింపు, మనుచుఁ బ్రాంజలియైన నయ్యవనిభర్త.

క. వితతాశ్చర్యతరంగిత, మతియై యాలేమచేతి మణిమయవలయం
బతిమోదంబునఁ గైకొని, స్మితమంజులవాక్యసరణిచే నిట్లనియెన్. 121

శా. రాగాంకూరలతాలవాలమవో దార్ఢ్యగ్రహక్షేపణో
ద్యోగాధిష్ఠితకుండలాకృతివో [2]హృద్యక్తాంగనాధైర్యసం
ధాగాఢాంగజదత్తవాగురవో లేదా మత్తమో [3]రాహువుం
బ్రాగల్భ్యంబునఁ [4]ద్రుంచుచక్రమవో భామాకంకణగ్రామణీ. 122

క. మణిబంధబంధురస్థితి, మణిబంధనవాధివాసమహిమ మెఱయు నిం
బ్రణుతించెద ననుఁ గన్యా, మణిబంధుం జేయవే సమంచితకరుణన్. 123

క. చెలువన మతి తెఱఁగు నాతోఁ, బలికి కలఁక నడఁతు ననుచుఁ బఱతెంచితివో
వలయ ప్రకోష్ఠవాసికి, [5]నలవడు నీమదికిఁ దెలియు నంతర్వార్తల్. 124

చ. అగణితమన్మథాశుగమహాజ్వలితానలమామకీనహృ
ద్విగుణితతాప మెంచదొ మది స్నహిభృద్వరజాత యీసమ
గ్రగుణకలాప సింధుమణి గానియెడఁ ఘనసారయుక్తిఁ జె
న్నగు వివలోర్మికం బనుప కంపుచె ని న్నొకకంకణాకృతిన్. 125

చ. తొలువలఁ దాచకయ్యమునఁ దొయ్యలి నీవికి నెగ్గు వేఁ దమిం
• దలఁచిన నడ్డగించుకరతామరసంబునఁ గూడునిన్ను నే
· నలఁకున బెట్టఁ గంకణమ నమ్ము భవద్రుచిం కాంతయంగమున్
దెలియఁగఁ జేయుమేలు మదినిల్పెదఁ గీ లెడలింప నొక్కెడన్. 126

మ. చెలిసంతోషముఁ గాంచునే సఖులకు స్నేమంబు సంధిల్లునే
లలనాపోషితశారికాశుకమరాళంబు ల్సుఖం బుండునే
సిలుగు ల్సూపుచె పంచసాయకుఁడు రాజీవాక్షిపై రత్నభా
నిలయం బావలయంబ తెల్పు మని కన్నీరోడిక ల్గట్టఁగన్. 127

గీ. వివశుఁ డైయున్న యమ్మహీవిభుని జేరి, శిశిరవస్తులచేఁ గొంత సేదఁ దేర్చి
తలిరుకెంజాయసురటిచేనలవరించి, యెయ్యవిసరుచుఁ దరళికాయువతివలికె.

---

1. చ - ట - చిత్తేశ. 2. చ - హృద్యోషాదృఢ్భావముద్రా గాఢోద్యమనం పాశమవో. ట. హృద్వేషాదృఢ్భాగముద్రా గాఢోద్యమనంగపాశమవో. 3. చ - ట - వైఖరిన్. 4. చ - బాహుచక్రమవో. 5. చ-ట-నలవడు నేనీకుఁ దెలియునంతర్వార్తల్.

క. జననాథచంద్ర యేమని, విసిపించెద మున్ను నిన్ను వీణ్ాారతునిం
గనుఁగొని కుముదినియట వో, యినమొదలుం దాల్మి దూలి హెచ్చినకూర్మి.

సీ. మలయానిలంబు పైఁబొలసిననీభుజాపన్నగంబుల మది నెన్నునయ్య
కమలకాండములు పైఁగ్రమ్మిన నీయూన నేందుమండలము నూహించునయ్య
వరుతుమ్మెవలు పైవ్రాల నీనాసికావికచచంపకము భావించునయ్య
రాయంచపదువు లాఁడివెట్ట నీకుంతలఘనాఘనములఁ దలంచునయ్య
బ్రమసి యూరక పనిలేనిపనికిఁ గూర్మి, చెలియఁజీరెదనని నిన్నుఁ జీరునయ్య
చిత్రఫలకంబుపై నలచిత్తజాతు, వ్రాయఁదలపోసి నీరూపు వ్రాయునయ్య.

ఉ. చక్కెరబొమ్మ కొమ్మ యెలజవ్వని యచ్చట నిట్లు గుంద నీ
విక్కడ నుందువయ్య చెలి యీలువుదూలి మనోజుగాసిచేఁ
జిక్కెఁగదెయ్య యింతపనిసేయుదు రయ్య యిఁ కేమిసేయునో
చుక్కలరాజు వేఁడితలనూపెను రాగదవయ్య మ్రొక్కెద. 131

[1]మ. అని పల్క స్వేని చంద్రభానువనుధాధ్యక్షుండు సంతోషనీ
రనిధిం దేలుచు నోలతాంగి యిపు డేఁ బ్రచ్ఛన్నవేషంబుతో
నునికిం జేసి యథేచ్ఛఁ [2]జేర నది నీవూహించి యేవేళ నీ
కనుకూలం బగు నట్టివేళ ననుడాయ స్వేచ్ఛి పల్కించిన. 132

క. హరి రుక్మిణిఁ బలె నేనుం, దరుణీమణిఁ గొంచు శత్రుదమనుఁడనై మా
పురికేగెద మది నీవొం, డరయక పరికింపు మట్టియవకాశంబున్. 133

చ. అని పతి వెండియుం బలుకు నంగన నాతెఱఁ గానుపూర్వగా
వనితకుఁ దెల్పు మేను దనవాఁడ నుమీ యనిపల్కు నాపయిం
దనదయ యుంపనిమ్మనుము డైవికమై యితరేతరంబు హే
చ్చినతమి నెట్లులైన దరిఁజేర్చునదృష్ట మటంచుఁ జెప్పుమీ. 134

చ. తరళిక నీవు వచ్చి కడుఁ దామసమయ్యెను దమ్మికంటి లో
విరహదవానలంబు కడువెగ్గలమైన సహింప కేగతిం
బొరయుచునున్నదో మగిడిపో మ్మనియూర్కిఁ జేతికిచ్చినన్
దరుణి జోహారు దేవ యని తన్నణిముద్రికఁ గొంచు గొబ్బునన్. 135

శా. ఆలీలావనవాటిఁ బాసి తరుణీహార్దంబు సొత్తొంచి యా
నాళీకాక్షీకి లేమ తాఁ జనినచందం బంతయుం దన్మహీ

---

1. ట - లో నీపద్యమునకు మాఱుగ "అనినవిని" యని వచనముగలదు. 2. వ - రాఁ జనఁగ.

పాలోదంతముఁ బంచసాయకునివోఁపాండిత్యముం జెల్పి కెం
గేల వ్రంజిలు ముద్దుటుంగర మొసంగె స్మందహాసంబునఁ. 136

చ. ఒనఁగినఁ బొంగి యచ్చెలువ యొయ్యన నేత్రయుగంబుఁ జేర్చి సం
తసమునఁ గేలఁదాల్చియుఁ బునఃపునరుక్తసఖీసనర్మ వా
గ్విసరరసంబు చిప్పిలుచు వీనులవిందులుసేయుఁ గొంతచిం
తసడలి యున్నయంతటఁ గనం దగియె న్మశి ధూసరచ్ఛవిఁ. 137

గీ. భార్గవుఁడు గానఁ బరుసంపుఁ బస బలిర్ప
రాజజృంభణ మాత్మ నోర్వంగలేక
తవపకర్షంబుకొఱకు నభ్యుదయమందు
చొప్పుతోఁ దూరుపున వేగుఁజుక్కతోఁచె. 138

మ. కమలాప్తుం డిట బ్రహ్మయై యఖిలముం గల్పింపఁగా నిమ్ము హా
ర్తము బ్రాహ్మంబనఁ బొల్చు నేతదనుసంధానంబు నించు న్నిశా
ర్ధములంచుఁ జనకోటికిం దెలుపుచందంబొప్ప ఘూషించెఁ ప
త్నమయారాధనజాతవాజ్మహిమమించం దామ్రచూడోత్తమున్. 139

చ. చెలియలి యిల్లు మందటిలఁ జేసిన దోషము సద్వసూత్కారం
బులు గిలుబొడనైనయఘమునుఁ బదాంచక్రవిమర్దనంబునం
గలిగినదుష్కృతంబుఁ దొలఁగఁ భృగుపాతమొనర్చెనో యనఁ
గలువలఱేఁడు వ్రాలెఁ దుదిగట్టుననుండి కలావిహీనతఁ. 140

క. అర్కుఁడపరాద్రికేగుచో నతనికాంతిఁ
గొల్లగొని యాతఁ డేతేరఁ గొఱులుభీతి
నప్పగింపఁగ నెదురుగా నరిగికాచి
యున్న శిఖియనఁ బ్రాచిఁ జెన్నొందెసంధ్య. 141

[1]ఉ. కాలపయోదమూర్తి పయిఁ గ్రమ్మి మహాబిలమండలంబు త
త్పాలకుఁడైన ఋక్షవరుబంధుయుతంబుగఁ గూల్చి తత్ప్రభు
త్వాలఘుకాంతిలక్ష్మిఁగొని యయ్యరుణద్యుతిరత్నరాజముం
జాలసముద్ధరించె హితచక్రముఖాబ్జము లుల్లసిల్లఁగన్. 142

[2]మ. మునుదానేగెడువేళఁ జీఁకటులఁ బైముక్కాఁకగాఁబంచి వే
చనుదేరం దము [3]గామినింబలె గుహాసద్మంబుల న్వానిలోఁ

---

1. ట - లో లేదు. 2. ట - లో లేదు. 3. చ - కానివింబలె.

గొని యుండంగని తచ్ఛిఖాగ్రహణ మక్కుం డల్కఁ గావించెనో
యనఁ బైపై నిగిడెం గరంబు లగకూటాభోగభాగంబులన్. 143

మ. నరవిం దామర బాసవాళ్గున భాస్వద్రామపాదాప్తి భా
గ్యరమోత్కర్షము కల్గి గర్కశమహాగ్రావస్థితు లోవ్వే ముఖ
స్ఫురణల్వాల్చి సముజ్జ్వలావయవయై సొంపూనఁ దత్ప్రాప్తదు
స్తరశాపాపకరపంక్తినా వెడలె నంతర్మగ్నరోలంబముల్. 144

గీ. అట్టియెడఁ గాల్యకృత్యంబు లలసగతులఁ
గడపి నెవ్వగఁ గుముదినీకాంతయాత్మ
నెలకొనిన తాప మొరులకుఁ దెలియనీక
విభుని వరియింప సమయంబు వెదకుచుండె. 145

మ. అలఘుజ్ఞానతరంగరంగదళికస్యందిద్రవేందుస్పృహా
చల[1]షట్కంజభుజంగ జంగమగుణాంచత్కాంచనోర్వీధరో
జ్జ్వలలక్ష్మీ[2]వశగాంగ గాంగరుచి[3]వైశద్యాస్పదాభంగని
ర్మలచిత్తోజ్జితసంగ సంగరజయప్రాప్తిప్రహృష్టార్జునా. 146

క. అత్రిమునిపూర్వపర్వత, మిత్ర జగన్మిత్రబల[4]సమిత్రస్తగుహా
చ్ఛాత్రోష్మవీతిహోత్రధ, విత్ర యసత్త్వగణలవిత్ర వినయపవిత్రా. 147

[5]మాలిని. ఉదయదవహారసద్మాభ్యుద్గతోన్నిద్రపద్మా
పదయుగచిదమోఘూపాతిదివ్యామృతౌఘూ
విదితశయనయోగావిష్కృతోదోబ్ధనాగా
హృదయ[6]నిటలసీమాహిండితాఘుర్మధామా. 148

గద్య. ఇది శ్రీదత్తాత్రేయయోగీంద్రచంద్రచరణారవిందవందనసమాసాదిత
సరసకవితారసోదాత్తవత్తనామాత్యసోదర్యమల్లనమంత్రివర్యప్రణీతంబైన
చంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందుఁ జతుర్థాశ్వాసము.

---

1. చ - షట్కాబ్జ. 2. చ - శుభ. 3. చ - వైపద్యాస్పదా. 4. చ - సమి
ద్ధవ్యాసరుచ్ఛాత్రోష్మ. 5. ఈపద్యము ట - లో లేదు. 6. చ - నికటసీమా.

శ్రీరస్తు.

చంద్ర భానుచరిత్రము.

పంచమాశ్వాసము.

క. శ్రీయోగ [1]స్త్రీయోగప, ణాయితరోమాంచభూషణనిరీక్షణ యుగా
మ్నాయమయభాషణ కృతా, ధ్యాయస్మృతసూపధేయ దత్తాత్రేయా. 1

వ. అవధరింపు మాసమయంబున. 2

సీ. పరవాహినీనిజృంభణము మానుచుమేటి నిర్నిద్రశీరసమున్నేషపేది
చనుదెంచురాజహంసముల నేలెఁజేఁదు కువలయామోదానుకూలన్మృత్తి
కమలాధివాసమై కనుపట్టుగుణశాలి మిత్రనిర్వ్యాజలక్ష్మీవిధాయి
సత్పరంపరకుఁదేజంబు గూరుచుపెద్ద యతులవిభుప్రసాదైకపాత్ర
మఖిలభువనంబుపంకంబు లడఁచుసుకృతి, సకలఫలనైభవంబు లొసంగుదాత
చంచలారంభములు లేనిచారుమూర్తి, జగతి మించె శరత్కాలచక్రవర్తి. 3

చ. సరసవనాంతరాళవికసద్విషమచ్ఛధూళికాపరం
పరలు మరుత్ప్రచారములఁ బైపయి నంబరవీథిఁ బర్వి పాం
డరజలదప్రకాండము లనంగఁ గనుంగొననయ్యెఁ గానిచో
గరిమ వహించునే యవి జగజ్జనమూఢసితాభ్రసంజ్ఞలన్. 4

చ. సరసిజపాంసుసంవలితసైకతము ల్విలసిల్లునేఱులన్
శరదృతుభర్త నీరమయశాటిఁ దెరల్చినఁ జంద్రకావియ
స్తమలమఖింగులం దగునితంబములో యనఁ బ్రాంతసీమఁ ద
త్కరనఖరాంకరేఖ లనఁగాఁ దెరతాఁకుడుజాడ లింపగున్. 5

మ. అకరు ల్నిష్పులు తావిపుప్పొడి సముద్యద్ధూపచూర్ణంబు కే
ళికరాళీప్రకరంబు ధూమము మరాళీపక్షము ల్తాలవృం
తకము ల్గాఁ దగు రాజహంసతతిచెంతం బట్టిను ల్వానుధూ
పకరండంబులువోలె సామిదళితాబ్జంబుల్ సరోవీథులన్. 6

క. శరములు గాఁపున మీఁద, న్నురువులు నెలకొల్పె ననఁగ నుతిఁగని హరిదం
తరములఁ బూచినకనుములు, వరఁగె న్వేలరాజు జల్లిబల్లెము లనఁగన్. 7

---

1. చ-ట-శ్రీయోగ.

గీ. దసలనిచ్చినకపురంపుఁవరులపొరల, నురలుగంబూరములుఁగాలికుప్పరంబు
లెగయుఁదగునేప్లతమనీటికగుకలంక, లడఁచుమానికి నుడుగరలనిపె ననఁగ.

చ. అలయతిమాత్రవృష్టిసమయంబున నెప్పటియట్ల ధాత్రిపైఁ
గలయుఁగఁ బర్వలేక శశికాంతి నభస్థలియందపేరి యా
జలనపువేళ రూపతిన స్వచ్ఛతనుచ్ఛట గాననయ్యె నా
నలరె శరచ్ఛనంబులు సితాంబుజపారదనారదచ్ఛవిఁ. 9

ఉ. బాహుల మీగతిఁ ధరణిభాగమున న్నెఱిఁ జూపుచుండ వై
వాహికలగ్న మోగ్యశుభవాసరము ల్చనుదెంచిన స్నహో
త్సాహముతోడఁ జైద్యవసుధాపతి యాత్మకుమారమౌళి కు
ద్వాహముసేయఁ బూనిక ముదంబు హృదంబుజసీమఁ దోఁపఁగఁ. 10

1గీ. ఆప్తవర్గంబుతో రహస్యంబుగాఁగఁ, గొంతసేపు విచారించి కుండినమున
రుక్మబాహుప్రభునిపుత్రి రుక్మగాత్రి, కుముదినీకన్య యునికి భావమునఁ దెలిసి.

చ. తమకుఁ బురోహితుం డగుపితామహసన్నిభు గాలవాఖ్యసం
యమిఁ గదియంగఁ బిల్చి విమలాత్త విదర్భధరిత్రి కేగి సం
భ్రమమున రుక్మబాహునరపాలశిఖామణిపుత్రి యైనయా
కుముదిని ధృష్టకేతువునకుం దగవేఁడుము పొమ్ము గొబ్బునఁ. 12

చ. అనవుఁ నట్లకాక యని యమ్మని కుండినరాజధానికిం
జని తనదాఁ భీమనృపచంద్రతనూభవుఁ డైనరుక్మబా
హున కెతిఁగింప నాతఁడు సముత్సకుఁడై యెదురేగి యగ్రపూ
జన మొనరించి తెచ్చి మణిసాంద్రహిరణ్మయపీఠి నుంచినఁ. 13

గీ. కుశల మర్థించి యమ్మునికుండజుండు, కువలయాధీశ నీపుత్రిఁ గుముదినీల
తాంగి శిశుపాలనృపతినిజాత్మజునకు, నడిగి రమ్మని ననుబంచె నాదరమున.

2మ. జననాథాగ్రణి యేమిచెప్పుదు భుజాస్తంభోరుకుంభీనసా
భినవశ్రీశిఖాయితాసిముఖనిర్భిన్నారియా నాకువా
రుని3యౌదార్యము రూపు రేఖయును నోర్పు న్నేర్పుఁ గారుణ్యవ
ర్తనముం గీర్తనము న్బలంబు చలము న్రాదెట్టిరాచూలికిఁ. 15

---

1. టలో 11–12–13 పద్యములకుబదులుగా; వ. విచారించి రుక్మబాహునిపుత్రి యున్కిఁ దెలిసి నిజపురోహితుం డగుగాలవాఖ్యునిం బంచిన నతండునుం జని భీమనృపతనూభవుం డైనరుక్మబాహునిం గని. అనుపచనము గలదు. 2. ట-లో నీపద్యము లేదు. 3. చ-యౌదార్యమవార్య ధైర్యమును.

క. కావున సీపుత్రికి వసు, ధావలయమునందు వాఁడె తగు వరుఁ డింక నీ
వేవిధమును దలఁపక పృ, థ్వీవల్లభ యతని కిమ్ము వే యేమిటికిఁ. 16

చ. అనుటయు రుక్మబాహువసుధాధిపుఁ డాప్తసుహృజ్జనంబుతోఁ
దనయవివాహకృత్య ముచితస్థితి నెంతయుఁ దెల్పి వారిచే
ననుమతుఁడై ప్రమోదమున నమ్మునినాథునివెంటఁ జేదిరా
జునకు నిజాప్తమండలికి శోభనలేఖలు పన్ప సచ్చటన్. 17

[1]క. చేదిధరాధవుఁడును స, మ్మోదము రెట్టింప బంధుముఖ్యుల మగధే
శాదివసుధాధినాథుల, నాదరమునఁ బిలువనంపి [2]యతివేగమునన్. 18

గీ. శుభముహూర్తంబునం దాత్మసుతయుతముగ
ధారిణీసురమంత్రము ల్పేరఁటాంద్ర
ధవళముల నాదములును వాద్యములరవళి
బోరు మని మ్రోయ నాతీయపురము వెడలి. 19

[3]సీ. పాదాతకరికుంతపటలఘుర్ణధూతరథ కేతువాహ్నికవ్రాతరజము
కూబరఘుర్ణకూర్ణవారణఘంటికాపద్మరాగనికాయధూళి
నవ్యకటాహ్యఘుర్ణప్రోత్థహయగళార్పితధామమరకతరేణువితతి
పల్యాణఘుర్ణప్రస్ఖలద్ఘటమౌళిరత్నగోమేధికవ్రజపరాగ
[4]మలమఁజిత్రాకృతిఁదనర్చనంబరంబు, తనకుదిక్పద్మనయనలెత్తినమెఱుంగు
లడరుమంజిటివన్నెయుల్లడయనంగఁ,దనరనొయ్యనఁగుండినమునకుఁజనియె.

ఉ. అంతకు మున్న భీమవసుధాధిపసూతి చమూసమేతుఁడై
యెంతయు వేడ్కతోడ నెదురేగి రయంబునఁ దోడితెచ్చి గే
హాంతికకేళికావనమునందుఁ దగ నివ్వడియించి వారికిఁ
సంతస ముప్పతిల్ల నుపచారవిధు ల్సవరించుచుండఁగన్. 21

ఉ. ఆవిధ మెల్లఁ బ్రాణసఖు లారసి వచ్చి యెఱుంగఁబల్కఁ జిం
తావిలచిత్త యై కువలయాధిపునందన కూర్మిబోటిచే
నావనజాక్షసూతికిఁ దదన్యకరగ్రహణానపేక్షయుం
గేవలసాహసైకనిజకృత్యముఁ దేటగఁ దెల్పి పంచినన్. 22

గీ. జనవరేణ్యునియత్నంబువిని నితాంత, దుఃఖితుండయ్య నతఁడు వధూపయస్య
వచనములచేతఁగొంతయూఁహ్వాసమంది, చైద్యబలసంకులారామసరణి వెడలి.

---

1. ట - లోనీపద్యము లేదు. 2. ఖ - యతిమోదమునన్. 3. ఈపద్యము ట - లో లేదు. 4. చ - మఱులచిత్రాకృతి.

క. ఆపృథ్వీరమణుండు పు, రోపాంతంబునకు వచ్చి యొకచక్కటి ల
ష్మీపద్మముఖీసద్మము, లోపల నున్నట్టివిజయలోలుని గనియెన్. 24

చ. కనుఁగొని బాష్పపూరకలిక ల్కనుఁదమ్ముల నిండ డాయఁగాఁ
జనుటయు నాతఁడుం గదిసి చాఁగిలి మ్రొక్కిన గ్రుచ్చియెత్తి నె
మ్మనమున హర్షచిత్రములు [1]మల్లడిగొట్టుచునుండ నొక్కచో
ననితరవాస మైనవిమలావనియందు వసిం[2]చె నత్తఱిన్: 25

శా. శైనేయాత్మజుఁ డామురారిసుతు సాశంకంబుగాఁజూచి యో
యీ నిట్టూరుపు లేల పెల్లడరె మే నేలా కృశంబయ్యెఁ గ
ళ్లోనల్ కెంజిగిఁబూనె నేమిటికి నాకుం జూడ నీతీరు విం
తై నేఁడిచ్చటఁ దోఁచె నీదువిధ మాద్యంతం బెఱింగింపుమా. 26

సీ. అనఁజంద్రభానుఁడిట్లనియెనాఁడుమయూరములఁబట్టుటకుమనముచనియడవిఁ
గవవాసి యొండొరుఁ గానంగలేక పోయిన నంతఁ జింత నే నిచటఁ జేరి
వీణారహస్యంబు వీరసేనునిగూడి తుంబురుచే విరితోఁటలోన
నభ్యసించుచునుండ నచటికిఁ గుముదిని యే తేరఁ గంటి నాయిందుముఖియు
ననువరించెద ననుచునుండఁగఁ దదీయ, జనకుఁ డాచైద్యసూతికి సంభ్రమింప
వారు నే తెంచి యీవనవాటి విడియ, నేనచటువాసి వచ్చితి నిటవయస్య.

గీ. అనుచు నాద్యంత మేర్పడఁ దన తెఱంగు, దెలుప నాశ్చర్యవారధిఁ దెప్పఁ దేలి
యీమురాంతకసుతునితో నాశ్చర్య, విజయలోలుండు వలుకు సవిస్తరముగ.

మ. అటు లాబ్రహ్మణము ల్చనం దదనుయాత్రారంభము ల్మాని యు
చ్చట నిన్నుం గనలేక ఖేదదళితస్వాంతంబుతోఁ గుంది యు
ద్భటహార్యక్షమృగాదనంబు లగుకాంతారంబుల న్దైవసం
ఘటనం బొంఁదులఁగూడి యొయ్యనఁ జనంగాఁ గొంతకాలంబునన్. 29

వర్షాకాలవర్ణము.

శా. హంసోచ్చాటనమంత్ర మంగభవసాహాయ్యంబు కాదంబినీ
సంసద్వైశసనంబు భాస్కరతిరస్కారంబు ఘర్మచ్ఛటా
సంసారాపగమంబు పంకజతమిస్రావేళ విశ్వంభరా
పాంసుధ్వంసన మంబుదాగమము దీప్తంబయ్యె నుర్వీస్థలిన్. 30

---

1. చ - మల్లడిఁబెట్టుచు. 2. చ - వసింప.

చ. సమదమయూరికాగణము శంబరవైరిసినంబు లాడఁగా
సమయపుజక్కులీఁడు హరిచాపపుగోణముఁదాల్చి మబ్బుబొం
పములను బెట్టిదంపుటురుమల్హాయించుచు మ్రోలనిల్వఁ బ్రా
థమికపయఃకణార్ద్రసుధాతలవిస్ఫురదూష్మధూపముల్. 31

[1]మ. అలజీమూతకిశోరకుండు నవవర్షాశ్రు ల్దిగం బాఅ గ
ర్జిలుదంభంబునఁ బోరువెట్ట గగనశ్రీధాత్రి క్రొమ్మించుచే
తులచే నుగ్గిడ నొల్కి తచ్ఛకలసందోహంబు వర్షోపల
చ్ఛలన మ్రాలెనొ కానిచోఁ గరఁగునే సంతప్తభూసంగతిన్. 32

మ. స్తనితంబు ల్విసి భీతినభ్రతటినీచక్రాంగము ల్లెంకికిం
జనుచోఁ దద్రయవాతజాతహతపర్జన్యావళీసంధులం
గనుఁగోనైన తదీయహేమమయపక్షచ్ఛాయలో నాఁగఁ బై
కొనియె న్దట్టముగాఁగ నెల్లకడలం గ్రొమ్మించు లక్కారునన్. 33.

చ. తొలుకరి నంబుదాళి శరభోరణి నింపుచు రాజహంసమం
డలముల నాక్రమించిన వడంకి ధరంగలరాజహంసమం
డలములు [2]క్రొంచగర్భమునఁ డాఁగె ఘనార్తి జనించె నేని నీ
చులకడకేగరే నిజవిశుద్ధతఁ జూడక యెట్టివారలున్. 34

చ. హరిహాయుఁ డభ్రవీధిఁ జెలువారెడు పచ్చనివిల్లు పాంథభీ
కరముగ నెత్తి తానసమకాండమహోన్నతిఁ జూప ధాత్రిపై
హరిహాయహూఢిఁబూనిన యనంగుఁడు పచ్చనివిల్లు పాంథభీ
కరముగనెత్తి తానసమకాండమహోన్నతిఁ జూపె నీసునన్. 35

క. ఎచ్చటఁ జూచినఁ దఱిచై, పచ్చిక కన్పట్టె ధాత్రి బహుళాంబుదని
ర్యచ్చటులజలమయంబున, నచ్చగు శైవాలరేఖ లడరె ననంగన్. 36

[3]చ. సమధికనక్రలీలల దిశాతతిపైముఖఫేనకందళం
బుమియుచు [4]సింధువుత్పటురవోద్ధతి మీఱి నవాగమాలికా
దమనమొనర్పఁగా నపుడు ధాత్రి వహించెఁ గదంబనూతనో
ద్గమకమనీయసూనకళికానికురుంబకకౌప్రకాండముల్. 37

చ. విడువనివేలమై ఫణుల వ్రేలఁగఁగట్టినరీతి వర్షముల్
జడిగొనఁగానుచుం గుతికిలంబడి యొక్కలువిచ్చి పడ్డలన్

---

1. ఇదియుఁ బైమూఁడుపద్యములును "ట" లో లేవు. 2. క - క్రొంగప్రగిబుద
3. ట - లో నీపద్యము లేదు. 4. చ - సింధుబాలలుదహోద్ధతి.

వడఁకెడు పిల్లలం బొదివి [1]వత్తులుగట్టినయట్టిమేనఁ దు
ప్పుడుగరుపాఱఁ గోటరపుఁబొంతల డాఁగెఁ బతంగసంఘముల్. 38

[2]సీ. అసటిలో దిగఁబడి విసికి వెల్వడలేక యెలుఁగెత్తిపొలమర్లఁ బిలుచువారుఁ
గఱియ రేవడిఁబడా గ్రములుజిఱ్ఱినజాఱఁ భ్రాంతభూజము లూఁతపట్టువారు
నెదురువానకుఁ దలయెత్తక యేగుచో ముందఱిగానక మ్రొగ్గువారు
గొబ్బున జల్లు వైకొన్నఁ జెట్లనుజేరి వంగుళ్లు ఘనమైన వడఁకునారు
నయి ముదురుజంబుగూడలఁ బయి ధరించి
మొక మొకించుక గానరా ముసుఁగువెట్టి
కేలనోరచ్చు [3]మడత్రాళ్లుత్రేలుచుండ
నమ్రగతి నధ్వగులు త్రోవ నడచిరపుడు. 39

తిరుమలయాత్రావర్ణనము.

గీ. వార్షికదినంబు లిట్లు దుర్వార లీల, ధర విజృంభించువేళఁ బాంథప్రతాన
సహితముగ నేను బెక్కుదేశములుగడచి, యంతఁబోవంగమార్గమధ్యంబునందు.

[4]సీ. అనశనవ్రతముచే నతులకార్శ్యంబునఁ గనుపట్టునోరిబీగములవారు
మ్రొక్కుఁదీర్చుటకునై మూఁకమూఁకలుగూడి యేతెంచుతలమోపుటింట్లవారుఁ
బ్రాణముల్ పిడికిటఁబట్టుకయిట్టట్టు దెమలని [5]శిరసుకోడములవారు
దైహికాయాసంబు దలఁపక దొర్లుచు నడతెంచుపౌరలుదండములవారు
నామటామటమ్రొక్కువారడుగునడుగు, దండములవారుమిగులసందడియొనర్ప
నడరి పన్నగసార్వభౌమాచలేంద్రుఁ, గొలువఁగోటానకోట్లు పెన్గూటమరుగ.

గీ ఏను వారలతోఁ గూడి యెలమి దిగువ, తిరుపతికి నేగి యాళ్వారితీర్థవారిఁ
దానములుసల్పియుచితకృత్యములుదీర్చి, సంతసంబుననప్పురాభ్యంతరమున.

సీ. పైఁ బొల్చుతోలుద్రాఁచుపడఁగయూరుపుఁ బొగలాభిపంకజమిళిందములు
ఘనతటగ్రావభాగంబున కాజానుఘటితహస్తం బజగరముగాఁగ [గాఁగ
మలఁచి తలాడగా నిలిపినవలకేలినఖరుచు ల్తాళికుందములుగాఁగ
నోరగాఁ గుడివంక కొఱుగుకాస్తుభరుచి శ్రీవత్సఘనతటిద్రేఖగాఁగ
రాత్రిఁ బవలును జారునేత్రద్వయంబు, పాదసంవాహనక్రియాపరవశకమ
[6]లోరుతలకుముదాబ్జధీకారిగాఁగ, వేడ్కఁబవళించియున్నగోవిందుఁగొలిచి.

---

1. చ - వత్తులుపొత్తులుగట్టిమేన. 2. ట - లో నీపద్యము లేదు. 3. చ-వెడవాళ్లు.
4. ట - లో నిదిమొదలు 45 - వ పద్యమువఱకు లేవు. 5. చ - సిరసుకొండెములవారుఁ
6. లోరుతరకుముదధీకన్యకారిగాఁగ.

క. చకచకలు గలుగు నలిమే, చకకచ లిరుగడలఁ గలుగు సౌధశిఖావీ
థికలు గనుఁగొనుచుఁ దత్పుర, నికటోర్వికి వచ్చి యుపవనీభాగమునన్.

సీ. చేమాకుతాళములెల్లఁగరొండులఁ జేతులుంచియందఱి వెక్కిరించికొనుచుఁ
బజ్జధూపమున దీపపుఁగోల రాఁజ హస్తముసాఁచి జగంట చఱచికొనుచుఁ
దల యోరగిలఁగ్రుంగి తప్పెట గతికి వాయించి గంగెడ్ల నాడించుకొనుచుఁ
దిరువడిసానుల బెరసి గంటలుమ్రోయ బోడచప్పరముల నాడికొనుచుఁ
ద్రోనఁ గూర్చుండి [1]బొంతలు మ్రోలఁబఱచి
ముదురుచెండల కోరగా ముసుఁగుఁజేర్చి
పల్టెదండలు మొఱయించి పాడుకొనుచు
నలరు దాసుల్ల వీక్షించి యాక్షణమున. 45

గీ. పంకజేక్షణు మురవైరి భక్తసులభు, వేంకటస్వామి వీక్షించువేడ్క హృదయ
పద్మమునఁ దొంగలింప సంభ్రమముమెఱసి, యామహీధరమెక్కితినట్టివేళ.

[2]సీ. చెక్కుల మకరికాచిత్రము ల్గరఁగంగఁ గలయనూర్చుచు సారె నిలిచినిలిచి
కటులభారమున వెన్కకువీఁగి యందంద [3]పతులయంసము లూఁతపట్టిపట్టి
తరులనీడలు చేరనరిగి నెచ్చెలివీచు సురటి తెమ్మెరలకుఁ జొక్కిచొక్కి
పాదాబ్జములుతో ట్రుపడఁగజానువులూఁదియెక్కుడుదగ మెట్టు లెక్కియెక్కి
వలుదగుబ్బలఁ జెమటలు వడియఁబయట
లుబ్బనొత్తుచు నుస్సని యూర్చియూర్చి
యలఁతఁ దూలుచు వ్రాలుచు నలఘుహర్ష
జలధిఁ దేలుచు సోలుచు జలజముఖులు. 47

ఉ. మందలుగూడి యెక్కి రతిమంజులవంజులకుంజమంజరీ
బృందమరందబిందులహరీబహురీతిసగీతినందదిం
దిందిరవందితుందిలనతిప్రతికూజదళిందకందరా.
మందసరజ్ఝరీఘుమఘుమధ్వనిజాలము శేషశైలమున్. 48

క. తళతళన వెలుఁగు నిందూ, పలఫలకవనీపతత్పబలబహులహరీ
సలయఝరీవలయదరీ, నిలయసరీసృపఫణామణిద్యుతు లచటన్ 49

గీ. శబరకాంతాకుచాగ్రసంసక్తగైరి, కాంకనంబులు జనుల నట్టాఁచు నచట
ధాతుకృత్యంబులాట చిత్రంబె వాని, కతనుభావ్వారకర్షశక్యప్రవృత్తి. 50

---

1. చ - బట్టలు. 2. ట - లో లేదు, 3. చ - వరులయంసము.

సీ. నాళీకక్షాసారకేళీకలితసారనాళీకనత్తీరనాళికేర
మాలీనమకరందధూళీనతమిళింద కేళీనవానందశాలికుంద
మేలాలతాలోలదోలాలసమరాళ బాలాలఘుముదాలవాలసాల
మాలాపయుగనంగఖేలాపరవశాంగలీలాపరవిహంగజాలరంగ
మమరవరతనుకరతనునమితసుమిత, ముదితకలరవకులరవముఖరశిఖర
తిలకసురుచిరతరుచరగళితలలిత, మధురమధురసపాళి యాకుధరమాళి. 51

చ. ఉరుతరకందరానిపతితోత్పతదంబుఝరీలనంబులం
బరఁగు నుదగ్రఘోషమయి పాపవినాశన మానగంబు సొం
పరయఁగఁగోరి యేపతితులైన జడాకృతు లేగుదెంచినఁ
బరసత నూర్ధ్వలోకము లొసంగుదు నేనని తెల్పుకైడికిఁ 52

సీ. కమలాకరతఁ దామ యమరు నింతియకాని క్రుంకువారికి సిరు ల్గూర్పఁగలవె
కువలయోద్ధతిఁ దామ కొఱలు నింతియకాని చేరువారికి ధరఁ జేర్పఁగలవె
యుత్కళికలఁ దామ యొప్పు నింతియకాని కనువారికిముదంబు లొనుపఁగలవె
యమృతసంగతిఁదామయలరునింతియకాని తలఁచువారికిముక్తిఁదార్పఁగలవె
యితరతీర్థంబు లెందైన నీసరంబు
పగిది నని విశ్వభూజను ల్వొగడ నన్న
గమునఁ [1]జెన్నొందు స్వామిపుష్కరిణియచటఁ
దానమొనరించి యుచితకృత్యములఁ దీర్చి. 53

క. [2]వారాహమూర్తికి నమ, స్కారంబొనరించి సంతసంబునఁ దత్కా
సారంబు వెడలి మురహరు, నారాధింపంగఁ దలఁచి యటఁ జన నెదుటన్.

సీ. ప్రాకారఖచితహీరప్రభాచయదేవతాధునీబుద్బదత్తారకంబు
గోపురేంద్రోపలాంకూరవిభాజాలయమునారథాంగదహస్కరంబు
కేతుగోమేధికద్యోతసరస్వతీహ్రదినీశైవలదభ్రతలము
శిఖరాబ్జరాగరోచిఃప్రతానహిరణ్యవాహోత్పలన్నీలవారిదంబు
భక్తలోకైకభరణంబు పరమమౌని, కలుషసంతానహరణంబు ఘటితసుజన
నిచయసంసృతితరణంబు నిర్జరశర, ణంబు వేంకటపతిశరణంబు దనరె. 55

గీ. అట్టిమురవైరినగరికి నరుగుదెంచి, వితతభక్తిఁ బ్రదక్షిణవిధు లొనర్చి
యావరణదేవతలనెల్ల ననుసరించి, గర్భగృహమునకేగి యుత్కంఠమెలయ.

---

1. చ - చెలువొందు. 2. ట - లోనిదియుఁ బైపద్యమును లేవు.

సీ. ఇలఁజూపులచేయి వెలిదమ్మికనుదోయిఁ జెలఁగువానిఁబయోధిమెలఁగువాని
దట్టిఁజేర్చిన వంకి గట్టుమీఁదటికెంకిఁ దనరువానిఁ బురారి నెనరువాని
నెడమ పెందొడఁగేలు నెడఁజేరిచినయూలు నెసఁగువానిశుభంబులొసఁగువాని
నిండుబంగరుపట్టు కొండవంచినమెట్టు వెలయువాని శుక్లాత్త నొలయువాని
చికిలిజిగిచుట్టుకత్తి జేజేలుబత్తి, నెఱపువాని సురారులఁ బఱపువాని [గి.
/ వేంకటస్వామిఁగనుఁగొనివినయవినమి, తాంగవైఖరిమెఱయసాష్టాంగమెఱఁ

శా. కాల స్మృత్తెగజాలు వేఁడిచలువల్ గ్రమ్మించుకన్దాలు కెం
గేలం బట్టినచుట్టువాలు నెడచక్కిం గల్మిప్రాయాలు నే
వేళ భక్తులఁబ్రోచుమేలు తెలిదీవిం బొల్చుపెనోబ్రలు ని
శ్శేలం బాయనివేల్పుచాలు గలసామిక వెన్నునిం గొల్చెదఁ. 58

శా. ఆర్తత్రాణపరాయణాయ భువనైకాధారభూతాయ సం
వర్తాంభోనిధిమగ్నభూభరణకృద్వారాహరూపాయ దో
ర్వీర్తాభీతమహీసుతాయ శిశుతావ్యాపారనశ్యత్తృణా
వర్తక్రూరనిశాచరాయ దివిషద్వంద్యాయ తుభ్యం నమః. 59

చ. అని కొనియాడి తత్పదయుగాబ్జపవిత్రితతీర్థవారి లోఁ
గొని గతకల్మషుండనయి కోవెలవెల్వడి [1]బిల్వపాండవా
దినిఖిలతీర్థపంక్తుల ఋతిత్రిదశోదితరీతి భక్తి మ
జ్జనమొనరించి యర్వాధి సల్పి క్రమంబున నేగి చెంగటఁ. 60

సీ. రేరిక్కరాత్రాల నూరిననీ రేఱులై తూఱి నీరికలైనచోటఁ
గ్రేళ్లుబ్బి సెలలు దాఁకిననుగ్లనెత్తాల నలరుకానలఁదారు తలిరుఁగత్తి
తేని [2]బాబాలేతతెక్కసోఁకులసారెఁ దలఁకునీరంబుల నొలుకుతెలిసి
రంబుతోఁ దనరనొరలుకన్నెక్రొన్నన తేనెసోనల నసలైన నేలఁ
దొలఁకుకొలఁకుల కెలఁకులఁదళుకుగులుకు, నున్నతిన్నెలఁదరలకనూలుకొనిన
[3]కిన్నెరకలకలంబుల కేకికరుతు, లూనుచుండెడు తుంబురుకోనడాసి. 61

లయగ్రాహి.

రేవగలు తీవిగల తీవననదీవిలయ కైవెఱచి పోవుటిరు లేవలనఁబ్రోవం
[4]గేవలముతీవిఁగను కావియెలమావితలి రోవరుల సావిఁదగులేవియలలోనం

---

1. చ - ట - భీల్లపాండవాది. 2. చ - బాబాచాలు. 3. చ - ట - కిన్నరీకలకలములకేకి కురక, కోకరతులూను తుంబురు కోనలోన. 4. చ - ట - గేవలముతీవిగను.

దానలమునగావదరుపూవిలుతుమూవుల విరావముల[1]తావులగుక్రోవులకుఁగ్రేవం
దావిత్రొవబావిచలిరేవులసమీపమధుపావళివళావళులచేవెలయుత్రోవన్.
క. [2]కంజరజఃపింజరతరు, కుంజరటదలిస్వనానుకూలనిగుంజ
న్మంజీరపుంజరంజిత, మంజులసింజారవంబు మల్లడిగొనఁగన్. 63
శా. రావే యోవనమాలికా పొదలు చేరంబోకువే మల్లికా
యేవే బంతులు పద్మినీ యిచటలేదే తేన వాసంతికా
తీవల్దూఱికు చంద్రికా యఱవిరుల్దె మ్మిందిరా యీంచువ
న్యావీథి న్విహరించు తోయ్యలుల వాక్యంబు ల్వినన్వచ్చినన్. 64
శా. ఆనాదంబు హృదంబుజాతమున కాహ్లాదంబుఁగల్పింప నే
నానానూతనకుంజపుంజములలోనం దూఱి యచ్చోటన
మ్లానామందమరందబిందురతిలీలాడోల బాలాళినీ
గానాధీనవీనసూనలతికాగారాంతరాళంబునన్. 65
శా. కర్ణాంతాయతనేత్రకోణరుచు లగ్రక్షోణిరా[3]ణింప సౌ
వర్ణాంభోజముఁ గేలఁ ద్రిప్పుచు నటద్వక్షోజయై బాలికా
తూర్ణాందోళితడోలికాంతరమునం దూఁగాడు చొక్కింత సౌ
ఖ్యార్ణోరాశిఁ జెలంగఁ గంటి ననియత్యానందముం జెందుచున్. 66
క. ఏలాయతడోలాయత, లీలాయతనంబుకడ నళిభ్రమకరశో
భాలాలసఖేలాలస, బాలాలసమాన దృష్టిపథమున నిలువన్. 67
క. వనితాజనతావినుతా, ననతామరసంబు మలఁచి నను నాచెలి భా
వినితాంతావనితాంతా, వనతాంతాపాంగకోణవైఖరిఁ గనుచున్. 68
సీ. పలుచనిచెమటగుబ్బలనంటిమూఁపునఁ [4]దొలఁకుపయ్యెదఁజక్కఁద్రోచిత్రోచి
పిఱుఁదునూయెలలూఁచు తెఱవలకై మోముమలఁచినిల్వమటంచుఁబలికిపలికి
చేరులంటఁగఁ బట్టిచికిలిమట్టెలు మ్రొయ్యనుర్వరమునివ్రేళ్ల నూఁదియూఁది
కొనునిక్కఁగ నొండుకరమున వేనలిసవరించుచును దిగజాఱిజాఱి [లు
తత్తఱింబునఁబదములుతడఁబడంగఁ, బిఱుఁదువ్రేగునఁజిఱుదొడల్బెళుకదిశ
చెవరిచూచుచునూగ్పులుచెదరడిగ్గి, యలరుకెలమావిపొదదండకరిగినిలిచి.
చ. అలరులతేనెఁ [5]గ్రోలి తమి నాడెడుతేఁటుల జొక్కసోకుచే
నలఁతిగఁ బాయ్తలైన తలిరాకులసందులఁ జ్జొజల్లుగాఁ

---

1. చ - తావులకు. 2. కంజరజఃపింజరతర. 3. చ - రాజింప. 4. ట - దొలఁగు పయ్యెద. 5. చ - గ్రోలుతమి.

బోలయుఁగ నాపయిం జిగురుఁబోఁడి కటాక్షచయంబు నించే బూ
విలు గొని పంచసాయకుఁడు వెంటనె క్రొవ్విరితూపులేయఁగన్. 70

క. మఱువెట్టి చూచు నేఁగ్ర, మ్మఱిఁజూచినడాఁగుఁ జెంత[1]మగువలఁ గని నా
తెఱఁ గడుగు మగుడఁ గనున, త్తఱి నాకలకంఠి మన్మథవశాకృతి యై. 71

ఉ. [2]ఆయలివేణికిఁ లెఱిఁగి యంతట నెచ్చెలి చేరి యక్కటా
యో యెలనాఁగ యింతతడ వొంటిమెయిం దరుణు ల్వినంబులో
నూయెలలూఁగు వేడుకల నుందురటే మనవారలెల్ల న
ల్లాయెడ నున్నవారు పదనూ యని పల్కఁగ నాక్షణంబునన్ 72

గీ. సామిసందష్టశశియైనసైంహికేయు, నగ్రమునఁబూనితనరుమహోబ్ధమనఁగఁ
గ్రాంతదంతనితాంతోగ్రకరముతోడఁ, గరముభీకరముగ[3]నొక్కగంధకరటి. 73

[4]సీ. కటనిస్రుతమదాపగావీచికణములకరణిఁ బైపైభృంగగణము లడర
గాఢఘూత్కారవే[5]గవిశీర్ణకుంభముక్తారీతి హస్తశీకరము లొలుక
సౌరభునీమధ్యసంభిన్నయమునానుకారియై రదయుక్తకరము దనర
సకలజంతుక్షోభపంథాయిధూమకేతుస్ఫూర్తితో నెత్తుతోఁక యసుర
నోరమై శైలములఁ జెక్కులొరసి కొనుచుఁ
జేఁగఱచి సాఁచి నలుగుచు వేగ నరిగి
తరువు లగలించి యెత్తుచు దరివొడుచుచుఁ
గ్రూరగతిఁ దద్వినక్షోణిఁ జేరుటయును. 74

సీ. తప్తనాఘనఘనౌద్ధత్యవిస్ఫూర్తికి హింసకప్రచయ మందంద తూల
నామహోదారసారంగంబురవళికిఁ గర్ణికాజాలంబు కంపమొందఁ
దద్దుష్టకుంభినీధవమూలిదుర్దోగ్రతకు రత్నాకరరశన దలఁక
నామత్తమాతంగభీమవృత్తికి నగ్రహారనాయకమణు లవిసి చెదరఁ
గొను లసియాడ జఘనము ల్గదలఁ బొద
పద్మములు దొట్రుపడఁ [6]గచభరము లులియ
నూరుపులు సందడింపంగ నుత్పలాక్షు
[7]లెడనెడన పాటి పటివ నయ్యిందుముఖియు. 75

---

1. చ - ట - మగువఁబిలిచి. 2. చ - ఆయెలనాఁగ. 3. ట - వచ్చెగంధకరటి.
4. ట - లో నీపద్యము లేదు. 5. చ - వేగక్షురత్క్షుంభ. 6. చ -గచభరములూడ్పులు,
7. చ - ఎడనెడఁబఱవనంత.

చ. ననుఁగని మున్ను కొంత నమినాటఁగఁ జూచుటఁ జేసి లాఁతివా
డనక మృణాలనాళమృదుహస్తము లెంతయుఁ జూచి కౌఁగిట
న్నినిచి యొకింతయుం జెలుపనేరనితత్తఱిపాటుతోడఁ గో
పనమదహస్తి హస్తి యని పల్కఁ బలంకుదొలంకుపల్కులన్. 76

ఉ. ఆపువుఁబోఁడి యీగతి భయంబునఁ గౌఁగిటఁజొచ్చి పల్క నే
నేపరిపాటియైనవగ నెంచక కేవలతన్మయానుమో
దోపచయంబుఁ గంటి మఱి యున్నదె ధాత్రి హితాదవాప్తయో
షాపరిరంభసంభ్రమజసౌఖ్యముకంటెఁ బ్రమోద మేరికిన్. 77

క. అడ లెడలఁబలికి యప్పుడు, జడియకు మని సారె వెన్నుఁజఱిచియెలమి న
ప్పుడఁతుక నెత్తికొని రయం, బడరఁగ నేనొక్కకడకు నరుగుచు నెదుటన్. 78

ఉ. వామనతీర్థతీర మునివారణవారణవారణత్రుణో
చ్ఛామహితప్రచార ముపసారససారససారసంభ్రమో
ద్దామతరంగవారము సదానవదానవదానవర్జిత
శ్యామలమాస్థ్యదారము శుభావనభావనభావనారమ్ము. 79

క. కని యుత్కలికోజ్జ్వలమై, ఘనరససంభరితమై ప్రకంపనయుతమై
వనితాహృణిచిత్తముగతిఁ, దనరెడు నాసరసిఁదఱిసి తత్తీరమునన్. 80

సీ. పయినాడు తుమ్మెదపదువు క్రొంబొగలతోఁ బాటలకుసుమదీపములు వెలుఁగ
నానందనిభృతకీరాదిచిత్రములతోఁ బాయనిచిగురాకుపటము లెసఁగ
వ్రాలెడు గెలబోఁదెకీలుదామరలతో స్థూలరంభాతరుస్థూణ లలర
సకృదాగతార్కభాస్వర్ణశృంఖలలతో నలతెలిదీవయుయ్యెలలుదనర
నరుణకాంతాగ్నిపతితసితాభ్రధూప,ములవలుచునొక్కపొదరింటలలనఁదార్చి
కురులెనయదువ్విచెమటార్చిసరులుదీర్చి,బుజ్జగించిముదంబునఁబొదలునపుడు.

ఉ. ఆగజరాజ మన్యవిపినాంతవశావశచిత్తమై నిజే
చ్ఛాగతి నేగఁ దత్సఖులు చంద్రముఖి న్వేదకంగ వచ్చి త
ద్భాగమునందుఁ గన్గొని ముదంబునఁ దోడ్కొనిపోవ నావనా
భోగమునందు నిల్వ కెడఁబొక్కుచు నంగజు బారిఁ జిక్కుచున్. 82

సీ. తలిరుటాకులమోఁద నొలుకు తేనెలఁజూచి పల్లవాధరి లేఁతపలుకుఁదలఁచి
మెట్టుతమ్ములమోఁద మెలఁగు తేఁటులఁజూచి సరసిజవదన ముంగురులుదలఁచి

---

1. చ - నమరు. 2. చ - అగజరాజుమధ్యవిపినాంతవశావశ చిత్తమై.

యపదుపీచియుమీఁద నలరుక్రొవ్విరిఁ జూచి నతలతామధ్యమనాభిఁ దలఁచి
పువ్వుగుత్తులమీఁదఁ బొలయుపుప్పొడిఁ జూచి గుచ్ఛవక్షోజపైకొంగుఁ దలఁచి
తగులు నెగులును దిగులును దత్తఱంబు, నలుకును లుకును దలఁకును నాదరంబు
మనమున జనింపఁ దద్వనీమధ్యసీమ, నంగనామణి వెదకి కానంగలేక. 83

ఉ. వేగిరపాటుతో నపుడు వెల్వడి యొయ్యన శేషభూమిభృ
ద్భాగము డిగ్గి యాకులత దార్కొనుచిత్తముతోడఁ గుందుచున్
దోఁగెసఁగూడి యధ్వగులు దోడ్కొనివచ్చిన నప్పుడేను ని
న్నీగుడిలోనఁ గాంచితిఁ జెలీ యని యంతయుఁ జెప్పి వెండియున్ 84

సీ. గాజుకుప్పెలవంటి గబ్బిగుబ్బలుగోర నంటిన ప్రీలుఁగా యనుచుఁ గొంకి
దిరిసెనపూవంటి తిన్ననిమై కేలనలమిన వాఁడుఁగా యనుచుఁ గొంకి
కంపచక్కెరవంటి కమ్మనివాతెఱ నానినఁ గరఁగుఁగా యనుచుఁ గొంకి
చికిలియద్దమువంటి చిన్నినెమ్మోమూర్పు లడరినఁ గందుఁగా యనుచుఁ గొంకి
తళుకు నెలకూన లునుపక తనివితీఱఁ, గౌఁగిలింపక కెంపులు గలుగ నిడక
నలరువలపులు గ్రోల కంపందకనుచు, నూరకే మోసపోయితి నోవయస్య.

క. అని యాద్యంతం బేర్పడఁ, దనవృత్తాంతంబుఁ దెలుపఁ దమ్ముఁడుఁ దానున్
జననాథమౌళి యొండొరు, ననునయమునఁ గలఁకఁ దేఱునంతటిలోనన్.

సాయంకాలవర్ణనము.

మ. కలయ న్నీడలు తూర్పుపాఁగె నళినుల్ కంజాతముల్ వాసెఁ గొం
దలమందెన్, కనజక్కవల్ తరణికాంతశ్రేణి చల్లారె మి
న్నులనేగెం బులుఁగుల్ చకోరికల అంతుల్గాంత దీపించె ను
త్పలముల్ విచ్చె నినుండు పశ్చిమకుభృద్భాగంబున న్నిల్వఁగన్. 87

క. జలరాశి యనెడుబోయల, తలవార చరమాద్రి పేరి తడికెమఱువునన్
నిలిచి కిరణంపుటురి గో, లలఁ దిగిచెఁ బతంగమండలంబ వ్వేళన్. 88

సీ. తొలుదొల్త వినవచ్చె నలఘుకోలాహలం బామీఁదఁ దోఁచె వాద్యములరవళి
తరువాత నెఱిఁ జూపె దంతిఘీంకారంబు నంతటఁ బులకించె నశ్వహేష
పిమ్మటఁ దలమయ్యెఁ బృథుకంచుకధ్వను లావెన్కఁ దనరెఁ దొయ్యలులపాట
పెద్దమ్రోసెను వారభీరుసూపురరుతు లాపైనెగడె వయస్యానులాప
మప్పుడాయాదవాస్వయు లారవంబు, సారెనాలించి లగ్నమాసన్నమైన
ధరణినాథుండు తనయ నిందిరకు మ్రొక్క, ననిచె నోయని భావింపనాయణమున.

కుముదిని లక్ష్మీమందిరమునకు వచ్చుట.

చ. ధరణితలేంద్రనందనవిధంబు గనుంగొనఁగోరి మున్ను కి
న్నరవరుఁ డిచ్చినట్టిభువనస్తుత మైనయదృశ్యవిద్య న
య్యిరువురు గుప్తమూర్తు లయి యిందుసహోదరిమందిరంబునం
దరలక యుండి రట్టియెడఁ దన్వీయుఁ జేరఁగవచ్చి యచ్చటన్. 90

గీ. జనులఁ గంచుకినిచయంబు జడియ వేత్ర
ధరలతాంగులు కొంద తెచ్చరికఁ దెలుప
[1]బాల లిరువంకఁ గరములఁ బంజు లూనఁ
బొలఁతుకలుమ్రోలరాఁగ గోపురము సొచ్చి. 91

చ. జిలిబిలికమ్మఁదేనియలు చిల్కఁగఁ బల్కెడుపంచవన్నెరా
చిలుకలపంజరాలగమిచే నలరారెడు రంగమండపం
బలసత నెక్కి కూర్మిసఖు లందఱు వెంటనెరాఁ గరంబునఁ
నిలుఁడని యడ్డగించి తరుణీమణి గర్భగృహాంబులోనికిన్. 92

గీ. సారెనియమరహస్యపూజాచ్ఛలమున, నొంటినే తెంచివిజనమైయునికిఁ దెలిసి
రత్నమయ మగుతద్గృహారరముఁ జేర్చి, నళినగేహాకు సాష్టాంగనతియొనర్చి.

క. ఈనళినగేహతనయుఁడు, కా నను వలవంతఁ గుందఁగాఁ జేసెఁ గటా
యేనీనతి కిందులకై, ప్రాణము లర్పింతు ననుచు బద్ధోద్యమయై. 94

పీ. భనదాత్మజశిలీముఖవివర్ణితం బని తలఁపక కర్ణికోత్పలముగాఁగఁ
ద్వత్కరూభవపృషత్కమలీమస మనియరయక లీలాముకురమ్ముగాఁగ
భవదపత్యశరవృష్టివిచారితం బని కనక కెంగేలిపంకజముగాఁగఁ
ద్వత్కుమారాశుగధైర్యాకులం బని తెలియక పెంచినతీవగాఁగ
నవధరింపఁగనన్యలోకైకజనని, కనుఁగవయుగంపతలమునాననముఁదనువు
[2]పార్థివావయవములపాల్పడకయుండఁ, బ్రీతి నసువులు నీకు నర్పింతుఁగాన.

చ. అని యురిగాఁగఁ బయ్యెద నతాననమై నిజకంఠసీమఁ జే
ర్చినఁ గరుణార్ద్రచిత్త యయి చెందొవరాసయిదోడు చెల్లఁబో
నను సపక్ష్యిఁబాల్పడ నొనర్పఁగఁ జూచితి వంచుఁ గేలు కే
లునఁ గదియంగఁ బట్టి మదిలోని తలం కెడలంగ నిట్లనున్. 98

---

1. చ - బాలకియుడిగ్గి జతగాని పంజులూని. ట - పాలకీడిగ్గిజతగాలిపంజులూని.
2. క - పార్థివావయవవయములుపడకయుండఁ.

శా. నాళీకాంబకు సారె దూఱుకొనుచు న్నాత్రోల కేతెంచి [1]నీ
వీలా గేల వహింప నేఁటి కకటా యేఁజెల్ల నీసాహసం
బేలా వూనెద వమ్మ లాఁతి[2]వలె నీయిష్టంబుఁ జేకూర్చెదం
జాలుంజాలుఁ గలంక మాను మని యాశ్చర్యక్రమిశ్రీంచినన్. 97

క. గ్రమ్మన నగ్రధరిత్రిని, దమ్మునితోఁ గూడినచ్చు తననాయకునిన్
సమ్మోదజలధిఁ దేలుచు, [3]నమ్ముద్దియ చూచి యవనతానన యైనన్. 98

ఉ. కోమలి నీదు నెమ్మనము కోర్కి ఘటిల్లెఁ గదమ్మ భూవర
గ్రామణి నీమనోఽంబుజము కాంక్షిత మబ్బెఁ గదయ్య యంచు ల
క్ష్మీమృగనేత్ర యొండొరులచిత్తము రంజిలఁబల్కి భక్తర
క్షామహనీయదృష్టి నలసాత్యకిపుత్రుని జూచి నెమ్మితోన్. 99

క. ఓవిజయలోల యిప్పుడ, తావకహృదయాబ్జవాంఛితము సేకుఱుఁ జిం
తావిలత వలవదని పూ, ర్వానస్థితి నుండె నంబుజాలయ యంతన్. 100

చ. చతురతరాంతరంగుఁ డయి సాత్యకిసూనుఁడు వల్క నన్న యీ
యతివయు నీవుఁ గిన్నరవరాత్తమనోజ్ఞరథంబుచేత ను
[4]ద్ధృతగతి నేగి వీరడవి రుద్రగృహంబున నుండు మేఁ దద
ర్పితనవకామరూపకళ పెంపున బిత్తరి నై శుభోన్నతిన్. 101

ఉ. పాలకి నెక్కి యేగెద నృపాలనిశాంతముఁ జేరఁ బోవుచోఁ
జాల నదృశ్యవిద్య మెయి జాఱెదఁ గ్రమ్మఱి మిమ్ముఁ జేరెదన్
శ్రీలలనాప్రసాదమునఁ జింతిలుకార్యము సంఘటించె నిం
కేల విలంబ మంచు నలయిర్వుర వీడ్కొని సంభ్రమంబునన్. 102

క. కాంతాకారముఁ గైకొని, యంతర్గేహంబు వెడలి యల్లనచెలువల్
ప్రాంతమునఁ గొల్వఁ బాలకి, యెంతయు ముదమొప్ప నెక్కి యేగెడువేళన్.

విజయలోలుఁడు పద్మినితోఁ భాషించుట.

ఉ. అంత నవంతిదేశపతి యౌాననువిందునిపుత్రి పద్మినీ
కాంత తదంబుజాననకుఁ గాదిలినెచ్చెలి గానఁ జెంగటన్
సంతసమొప్ప నేగుచుఁ బ్రసంగవశంబునఁ బల్కరించి యే
కాంతమున న్నృపాలసుత యంచున [5]సాత్యకిపట్టి కిట్లనున్.

---

1. చ - ట - నీలాగార్తివహింప నేటికకటా యేఁగల్ల. 2. చ - వశై. 3. చ - నమ్ముని తేము. 4. బుఱులకువడి. 5. చ - సాత్యకినూను కిట్లనున్.

[1]చ. చెలియ సృష్టావిచారమునఁ జిత్తము నొంపఁగనేల యిట్లు ఁగా
విలగతి నున్కి మేలె శుభవేళ మదిం గలవంత యేరికిఁ
[2]దెలియకయుండు టొప్పదె సతీమణికిఁ న్మతియెవ్వరేని యుం
గలకల నవ్వకుందురటె కామిని సీచరితంబుఁ గాంచినన్. 105

చ. సరసిజపత్రనేత్ర వెడచంపము మానుము సీదుకోరికల్
తరళిక తెల్వ వింటి నిది ధర్మమె కూగిమి తల్లిదండ్రులే
వరున కొసంగిన [3]న్నుతలు వాఁడె విభుం డని [4]భక్తియుక్తమై
పరిణయ మాటగాక తమభావమునం గలవాఁడు గల్గునే. 106

ఉ. ఇన్నియుఁ బల్క నేల వినవే నిను నొక్కఁ తె దూఱనేటికిఁ
మున్ను మదీయచిత్త మొకమోహనరూపవిలాసధన్యమై
గన్నవిరాళిఁ జిక్కి రతికాంతుని బారికి నగ్గమయ్యె నో
కిన్నరకంఠి నీకు నెఱిఁగించెద నత్తెఱఁ గాలకింపుమా. 107

సీ. ఒక్కనాఁ డే వార్షికోత్సవంబునఁబొల్చి హరిఁగొల్చుటకు శేషగిరికి నేగి
యచటివినోదంబు లరయుచు నెచ్చెలుల్ గొలువఁగాఁ దుంబురుకోనఁ జేరి
[5]యెఱపైన యాచెంత గురివెందపొదరింట్ల లీల, దోలాకేళిఁ దేలుచుండి
గ్రక్కున న్మతిఁ గమ్మవిల్తునిగెల్వఁ జాలిన యొక్కరాచూలిఁ గాంచి
పరమసమ్మోదమును జెంది మరలియేగు
వేళ మదహస్తిఁ గనుఁగొని వెఱచి యతని
నలమికొని యుండఁగా బోటు [6]లంతవచ్చి
పిలుచుటయుఁ బాసి వచ్చితి నలరుఁబోఁడి. 108

గీ. నాఁటనుండియు నతని గానంగలేక
చింతఁ గుందెద నన మహీకాంతసుతుఁడు
బాపురే యగు నిదియ యా [7]పన్నగాశ
యనుచుఁ గృతనిశ్చయుం డయి యబల కనియె. 109

క. ఆకాంతుఁ డిపుడు వచ్చినఁ, గైకొందువె యనినఁ దరుణి కనుఁగవనీర్లన్
వ్యాకీర్ణముగా గద్గది, కాకులనిస్వనముతోడ నలసాలసయై. 110

ఉ. అక్కట చాలు నన్ను నీక నాఱడివెట్టకు నమ్మ యాతనిం
జిక్కని కోఁగిటన్ బిగియఁజేర్పఁ బురాకృతపుణ్యవాసనం

---

1. ట - లో నీపద్యము లేదు. 2. చ - దెలుపక. 3. చ - ట - సతులు. 4. చ-ట-భక్తియుక్తిమై. 5. చ - ట - గుబురైన. 6. చ - ట - లరయవచ్చి. 7. చ - పద్మగంధి.

యిం దొకటియైనఁ గానరా దేమొ కాని
పూనుకొని మేలుదెల్పెడు వీనితెఱఁగు
లనుచుఁ దనుఁజూచి ముదిమంత్రు లాడుకొనఁగఁ
దనరుకక్ష్యాంతరంబుల దాఁటి యేగి. 125

కృష్ణుఁడు చంద్రభానున కెదురుచనుట.

ఉ. కమలదళాయతాక్షుసముఖంబునకుం జని మ్రొక్కి విన్నప
త్రము లిడఁ దత్కరారలిఖితస్వీశుభోత్తరవాచికంబులం
బ్రమదముగాంచి వానికి నపారధనంబు లొసంగి యూరమా
రమణుఁడు పుత్రదర్శనపరత్వర నప్పుడ తేజి నెక్కినన్. 126

సీ. విడిగాల శౌరిత్తడివెన్క నేతెంచె సగతులఁ జేఁబూని చారుచంద్రుఁ
డందంబుగాఁగ నైదాఱుగుజ్జములతోఁ గదలె వేగమున సంకర్షణుండు
వడిఁ దెమ్ము తెమ్మని యడిదమ్ముఁ గైకొని పరువున నరిగె జాంబవతిపట్టి
పడివాగె హరిమ్రోలఁ బట్టి కీరపతాణి నెక్కి ముంగల నేగెఁ జక్రనయ్య
వెలుపటిహజారమున నుండి వెలినె వెలినె, చేత బెత్తంబుఁ గైకొని సేనసెల్ల
వెడలు పనిచెప్పి పంపుచు వెన్ను నెదుట, హరిగెనీడల నడచె [1]గదానుజుండు.

మ. హరి యిట్లేగినమాటవింట తడ వాత్మావాసము ల్వోల్వఁడం
ద్వీరసామ్రాణుల సాదు లడ్డముగఁ ద్రోవం బట్టి రా నెక్కి యొం
డొరుల [3]నీఱి హుటాహుటిం గదలి రత్యుత్కంఠ నల్లుండ్రు సో
దరులుం బుత్రులు చేర నచ్యుతుని గోత్రాపాంసువుల్రమ్మఁగన్. 128

[2]సీ. ఎదురైనవారల నేత్రోవ హరియేగె నని సారె కడుగుచు నరుగువారు
గ్రక్కునవీథులఁగన్గొనికోలువు మ్రొక్కులు మ్రొక్కి వెనువెంట [3]వెలలువాఁడుఁ
దమవారిఁ బొడఁగన్న దట్టికైదువులు గైకొని తెమ్మనుచుఁ గూడఁ [4]జనెడువారు
రాజేగెనేమొ రారా నీవు రమ్మని యొండొరుఁ బిలుచుచు నుఱుకువారుఁ
ద్రాళ్లునివైవక దంతులఁ దఱుముచువారు, సిడెము లెత్తక రథముల నడపువారుఁ
బల్లణింపక హయములఁబఱుపువారు, నైనబలములు తోఁకచాలగుచుఁ గదలి.

క. చనఁ జన నటఁ దోడ్తోవెను, గొని [5]కోట్లుం గొండలగుచుఁ గూడుచునడచెన్
వనమాలివెంట వాద్య, ధ్వనిఁ గులశైలములు వడఁక ధర యూటాడన్.

---

1. చ - బలానుజుండు. 2. ట - లో నీపద్యమును దీని క్రిందిపద్యమును లేవు.
3. చ - కూడువారు. 4. చ - గునుకువారు. 5. చ - కోటులు కొండలగుచు.

శా. శ్రీకాంతుం డిటు లేగుదెంచె నని సంప్రీతిన్ హితు ల్వ్రాల్పు ను
ల్లోకానందముతోడ నావిజయలోలుం గూడి సత్యాసుతుం
డాకంజాక్షు నెదుర్కొన [1]న్వోడలి డాయనవ్వచ్చెఁ దో శౌబరా
నీకంబు ల్నలునంకలన్ బలసి యున్నిద్రస్థితిం గొల్వఁగన్. 131

ఉ. వచ్చి వినీతితో దనుజవైరికిఁ జాఁగిలి మ్రొక్కి-సీరికిం
బచ్చనివింటివానికి నమస్కరణం బొనరించి భక్తితో
నచ్చట నున్న పెద్దలపదాంబురుహాంబుల వ్రాల నందఱున్
గ్రుచ్చియుఁ గౌఁగిలించికొని కూరిమి దీవన లిచ్చి రయ్యెడన్. 132

మ. నతరత్నౌనిధిశౌరి పక్కణము చెంత న్వోలమ్ము డించి యు
న్నతదివ్యాంబరమండపాంతరమున న్సద్బాంధవశ్రేణితో
నతులస్ఫూర్తి వసింపఁ దత్సకలవృత్తాంతంబు చారు వ్రయో
ద్ధతులై తెల్పిన రుక్మబాహుఁ డనువిందాస్వీకుఁడై చెచ్చెరన్. 133

క. ప్రియబాంధవవర్గముతోఁ, బయనం బై వచ్చి దనుజభంజను బల్కన్
వయుతుం బొడఁగని మ్రొక్కుచు, నయమంజులఫణితి నాజనార్దనుతోడన్.

ఉ. ఏమఖిలంబునుం దెలిసి యిచ్చటికిం జనుదెంచినార మిం
కేమియు నానతీవలవ దిప్పుడు మామన వాలకించి దే
వా మముఁబ్రోవు పుత్త్రులవివాహ మొనర్పఁగ నేగుదెమ్ము గా
రామడర న్మదీయనగరంబున కేమిట లాఁతివారమే. 135

[2]క. అని [3]నయము నెనరు దొరలం, దనకును విన్నప మొనర్చు ధరణీశుల మ
న్ననఁజూచియపుడుసాత్యకిఁ, [4]గనుఁగొనియాతండునట్లకాఁదెల్ఁపుటయున్.

గీ. సకలసేనలు గొలువ నాశార్ఙ్గపాణి, రాజసంబునఁ గుండినరాజధాని
డాయవచ్చినమునుమున్నపోయిరుక్మ, బాహుఁడుబిడారములునులుపాలమర్చి.

[5]సీ. అపరంజివాకిళ్ల ననఁటులో యిడుపుల నెసఁగుపచ్చలడాలో యెఱుఁగరాదు
బంగారుటిండ్ల దీపంబులో గోడల వెలుఁగుకెంపులడాలో తెలియరాదు
జాళువాలోవలజల్లులో రొంపిగెల నలరువజ్రపుడాలో యరయరాదు
పసిఁడియోవరుల ధూపంబులో సోరణగంట్లనీలపుడాలో కానరాదు
మేలిమిహాజారముల వన్నెమేలుకట్లో, చిత్రమణికాంతులో విభజింపరాదు
అనఁగఁ జనునొక్కనగరున [6]నపుడులీల, వనజనాభుని విడియించె మనుజభర్త.

---

1. చ-దలఁచి. 2. ట-లో నీపద్యమునకుమాఱుగ "అనిన" అను వచనము గలదు. 3. చ-ప్రియము. 4. చ-గనుఁగొనినాతండునట్లకానిమ్మనియె. 5. ట-లో లేదు. 6. చ-నధివులీల.

.చ కళగలజీవరత్నములు గంధపుమ్రాఁకులు పంచవన్నెచి
ల్కలు పయిగోవకస్తురి కళాచి పుసుంగు జవాది చాఁదుప
ట్టులు పలువన్నెకోకలు పటీరము నిండ మెఱుంగుజాళువా
పలకలు నించియున్న యులుపా పొలుపారఁగ నాదరించుచున్. 139

[1]క. వనమాలి యాశ్రితులు వెను, కొనిరా మోదమునఁ గొలువ్రకూటంబునకుం
జని కూరుచుండి వారల, కనియె న్మందస్మితంబు లంకూరింపన్. 140

క. వైవాహికలగ్న మొకటి, యీవేళం గలుగునేమొ యిప్పుడ తెలియం
గావలయు ముహూర్తజ్ఞుల, రావింపుఁ డటన్న వారు రప్పించుటయున్. 141

క. బ్రాహ్మణులు కొంత అపుడా, జిహ్మగపర్యంకుని గదిసిరి "యో వైతాం
బ్రహ్మణ" యనుమంత్రమున న, జిహ్మతమంత్రాక్షతములు శిరమునన్నిడుచున్. 142

క. వారలకున్ భక్తి నమ, స్కారం బొనరించి గరుడగమనుఁడు మీరీ
చేయువ లగ్నమొకటి వి, చారింపుఁ డటన్న వారు సంతసమెసఁగన్. 143

క. విని కొంతతడవు తమనె, మ్మనములఁ నూహించి నేఁడు మా పొకలగ్నం
బనువైనవి గల దది యో, వనజేక్షణ దంపతులకు వాంఛిత మొసఁగున్.

క. అని తనకుఁ దెలుప విప్రులఁ, బనిచిన ననువిందరుక్మ బాహులు హరిచే
ననుమతులై వేగమ తమ, తనయలఁ దోడ్కొనుచుఁ జనిరి తత్సమయమునన్.

వైవాహికయత్నము.

సీ. ఈడాపునీలాలగోడలమృగనాభికోదారచర్చ సహోక్తిఁ దెలువఁ
గలువడాల్గలకెంపుమళిగెల మాల్యరక్తోత్పలంబులు విశేషోక్తిఁ దెలుప
వయస సూత్రపురాల[2]వలలెత్తుసౌధవీథుల కేతుపటము లత్యుక్తిఁ దెలుపఁ
బుష్యరాగపుహర్మ్యములమీఁదికలశంపుటుదిరిచాయలు స్వభావోక్తిఁ దెలుప .
నధికృతులు రుక్మ బాహుని యాజ్ఞరాజ, ధానిఁగైసేసి రప్పు డెంతయుఁ దదీయ
లక్ష్మి మేనఁ జతుర్వేధాలంకృతులను, దానుహరిఁగాంచు వేడుకఁ బూనెననఁగ.

ఉ. కంసవిరోధి యానతిని గర్గమునిప్రముఖు "లద్దేవల
గ్నం సుదినం తదేవ" యనఁగా శుభకాంచనపీఠినుంచి యు
త్తంసముఖాచ్ఛభూషణకదంబ మెఱల్చి మృదంగకాహళీ
సంసదుదారనాదము లెసంగ సతు ల్కవగూడి పాడఁగన్. 147

---

1. ట-లో నీపద్యము లేదు. 2. చ - లేరలెత్తు.

మ. వలయవ్రాతము పైకిఁ ద్రోఁచి పదము ల్వాటంబుగా [1]నూఁది తే
జిలుఁగుం బయ్యెదకొంగుఁ జెక్కి యలఁతం జేమార్చుచు న్నమ్రయై
బెళుకుంగాను గురు ల్చలింపఁగ సరుల్పింపిల్లఁగూయం దమిం
దలయంటెం జెలి యోర్తు వేడ్కనటఁ గంటం జొక్కు రాచూలికిన్. 148

ఉ. కెలన నొకర్తు బంగరపు గిన్నియఁ జందన మూని నిల్వఁగాఁ
గలయఁగఁ బెన్నెఱు ల్పులిమి గందము పైఁజిలికించి గోరుమ
క్కల దిగదువ్వి చేఁ బిడిచి కోమలి యోర్తు కరాంబుజద్వయీ
లలితసువర్ణకంకణకలధ్వని వీనులవిందు సేయఁగన్. 149

మ. తళుకున్బయ్యెద జాఱఁ జన్నుఁగవచెంత న్నించుడాలీను కు
చ్చెల కొంగు ల్గుదియించి తంబుగఁ జేచేఁగొంద అందీ నొడల్
కలయన్వేపథుపూన నూర్పు లడరంగా వేడ్కతో నొక్కనె
చ్చెలి కంసాంతకసూతికిన్ జలకమార్చెన్ [2]గాంగతోయంబులన్. 150

క. కడకొంగు ముడిచి తలపా, వడ యొక చెలి చుట్టె నొక్కవనిత తనువునం
దడి యొత్తెఁ జలువదుప్పటి, పడఁతి యొకతె యొసఁగె నాన్రుపాలాగ్రణికిన్.

ఉ. ఒక్కలతాంగి కైయొసఁగె నొక్కవధూటి కిరీటిపచ్చఱా
ముక్కలిపీఁటవెట్టె నొకముద్దియ కుంచియవైచె వెండ్రుకల్
చిక్కెడలించె నొక్కకలశీకుచ తొయ్యలి యోర్తు జాళువా
చక్కని బెజ్జపున్ బరణినందుల ధూపముగొల్పె మెల్పునన్. 152

సీ. కుఱుచకచంబులు గూడఁగూడఁగదువ్వియొఱపుగా సిగవైచె నొకవధూటి
వలుదెఱంగులకదంబపుఁబూవుటెత్తులు చుట్టెఁ జుట్టుగ నొక్కసూనగంధి
జీవరత్నంబులు చెక్కినసంపెంగ[3]మొగ్గతాయెతు లొక్కముదిత చేర్చెఁ
బన్నీటఁ బదనైనపైగోవకస్తూరితిలక మొయ్యన నొక్క తెఱవ దీర్చెఁ
వెలఁది యొక్కతె కుంకుమకలప మలఁదెఁ
దరుణి యొక్కతె గొజ్జంగిసురటి విసరె
మగువ యొక్కతె జిలుఁగుధూమ్రంబుఁ జలికె
ముదిత యొక్కతె మహుసోఁగయొంటు లిడియె. 153

క. చెలియొకతె పచ్చపట్టెల్, బలసిన బిదుహెళిసెసరిగెపనిపై తానీ
చలువయుఁ జట్టఁ దొడిఁగెన్, సలలితగతి నొకతె కడకశలుముడివైచెన్. 154

1. క - మెట్టుచున్. 2. చ - గంధతోయంబు. 3. చ - తాయితు మొకతెవింతగనమర్చె.

గీ. రమణి యొక్కతె పీతాంబరపుఁగుళాయిఁ
బెట్టె దంతంబుదబ్బ చేఁబెట్టె నొక్క
చెలి నెఱుల్ చక్కఁగాఁ ద్రోఁచె లలన యోర్తు
కేల నపరంజిగొలుసులు గీలుకొలిపె. 155

క. నీలంపుమేను సూత్రపు, రాలకనుంగవయుఁ బుష్యరాగపుఁదేనుల్
గ్రోలెడి చొక్కపుఁదమ్మెద, తాళియ నొకలేమ పేరెద న్నెలకొలిపెన్. 156

గీ. కట్టికమ్మగేఱుణ ల్నముఖా యనంగ
నొకతె గొబ్బునఁ గైసండ యొసఁగ లేచి
నిలుచుటయుఁ బైటచెఱఁగుల జిలుఁగుచంద్ర
కావిపచ్చడ మతనికిఁ గట్టె నొకతె. 157

క. క్షితినాథుని ముంగల నొక, యతివయుఁ దా మంచినీరుఁబుట్టమ్ము నిలిపెన్
లలకూన యొకతె యాదవ, పతిసుతునకుఁ గప్పురంపుబాగా లొసఁగెన్. 158

గీ. ఈవిధమున నుచితశృంగారములు దాల్చి
యలరుసుతుని బిలువ మనుచు సపుడు
దానవారి వేడ్క నానతీ నందంద
చెలులు సంభ్రమమునఁ బిలువఁ బిలువ. 159

చ. కులుకుమెఱుంగు క్రొంబికిలికుచ్చుల దంతపుఁ బావ లొక్కతో
య్యలితొడిగింప మెట్టి మణిహంసకనాదకు మించ నొక్కపై
దలి కయిదండఁ బూని వనిత ల్నముఖంబొనరింప నిండుచు
క్కలదొరలీలఁ బెండ్లిచవికం గదియం జని కూరుచుండినన్. 160

క. ఆరాజన్యకుమారుని, [1]కారాదభిలోలకంకణాంకురితరుచి
వైరాజ్యరాజితంబుగ, నీరాజనమెత్తి రసితనీరజనయనల్. 161

ఉ. లోలవిలోచన ల్విజయలోలుని నట్టుల శ్రీరియూనతిం
జాల నలంకరించి రతిసాంద్రశుభోన్నతి నంత నచ్చటన్
బాలికలం దదీయనరపాలు రలంకృతినేయఁ బంచినన్
నీలకచామణు ల్కొముదినీసతిఁ గొండలుచేరి రింపుగన్. 162

సీ. చెలువ మున్నేఁచిన యలులసంపెఁగ తేనె నానుచుగతి నోర్తునూనె యంచుఁ
గలికి యొక్కతె మరుకైదువు జల్లికూఁకటిగిండ లిడుగతి నటకలిడియె

---

1. చ - కారాధనమంజుకంకణాం.

గనపబంగయశలాకను జాజువట్టించు పగిది నొక్కతెమేనఁ బసుపుఁబూసెఁ
నెలదీవెఁ బాఁదున నిలిపి నీరాఱ్చులాగున నొక్కలేమ మజ్జన మొనర్చె
[1]నెలమిఁ గుముదిని నూరార్పి వలసి జిలుఁగుఁ
జంద్రికలఁ జేర్చుగతినోర్తు చలువ లొసఁగెఁ
గలికిపురి నెమ్మినిమిసోఁగ గఱులునివురు
చెలువున నొకస్తుపెన్నెఱు ల్చిక్కువుచ్చె. 163

క. తెలిగను నెలపులుఁగుంబిలు, కలుపొదలఁ మేతఁ[2]మరపఁగా నడుమం గ్రొ
న్నెలమొలకనిలిపెనో యనఁ, దిలకము కపురమున నొకతె దీర్చెం జెలికిఁ.

క. లీలావతి యొకతె శ్రుతి, శ్రీలు సుముఖవిధునికెత్తఁ జేకొనునుము
త్యాలారతులో యనఁగా, బాలికకు మెఱుంగుఁగమ్మపంజులు చేర్చెఁ.165

క. మెలపున నిశ్శ్వాసమును, ముకుల మధరామృతముఁ జేఁదికొనుటకు జాళ్వో
గొలుసులఁదీర్చిన పటికపుఁ, గలశంబన నొకతె నాసికామణి యిడియెఁ.

గీ. మెఱుఁగుఁదీఁగెతళుక్కసఁ చుంచు కంధ
రాంచలంబున నుండి శైలాగ్రమునకు
జాఱు నాసారములు వోనిసపులు వైచె
నువిదయఱుతఁ గుచంబుల నొరయు నోర్తు. 167

క. చెలిమో మనుకలునలచెలి, యలకావళిపేరి రజని నలమికొనఁ గరం
బులు సాఁచెనో యనంగాఁ, గలికి యొకతె యునిచె బొసికపుఁబూదండల్.

గీ. ముదితయొక్కతెవిధుమణిముకురమెదుట,నిలుపనచ్చటఁదొయ్యలినీడయడరి
విమలదుగ్ధపయోనిధి వెడలునట్టి, లచ్చిరూపంబు నచటఁ దలంపఁజేసె.

క. ఈరీతిని ననువిందుకు, మారికఁ గైసేయఁబనిచి మోహోర్తికవా
క్ప్రేరితుఁడై సైవర్భను, హీరమణుఁడు వచ్చి లగ్నమెఱిఁగించుటయున్.170

ఉ. అండజరాజవాహనసుతాగ్రణి పాండురవర్ణభవ్రవే
దండమునెక్కి కల్పకలతాంతసరగ్రథితాతపత్రముల్
నిండిన తారకేందుతతి[3]నింగి ఘటింప మృదంగభేరికా
చండధణంధణధ్వని దిశాకుహరంబుల నాక్రమింపఁగన్.

సీ. గంధతైలాపూర్ణకరదీపకోటితో నరనాథమకుటరత్నములు వెలుఁగ
హైమరథోత్కీర్ణ యంత్రపుత్రికలతో వైమానికాంగనావళి నటింపఁ

---

1. చ - కుముదినీకాంతనలరింపఁగోరి. 2. చ - బెట్టఁగా. 3. చ - తారకేందురుచి.

బ్రసవతోరణరణద్భ్రమరగీతములతోఁ బుణ్యసాధ్వీగానములు సెలంగ
వందివైతాళికవ్రాతసన్నుతులతో యతికృతాశీర్వచరుతు లెలర్వ
ననఘ శుభవస్తుపూరితకనకపాత్ర, పాలికలతో సువాసిను లోల నడువ
నుద్ధవాక్రూరబలముఖ్యయుక్తుఁడగుచు,యదుకులాధీశ్వరుఁడు వెంటనరుగుదేర.

క. అలఘుతరశ్రీఁ గదిసిన, నెలమి నెదుకొ్కని విదర్భనృపుఁ డతని పదం
బులు గడిగి భర్మమయని, గ్గలపీఠికనునిచి యెసఁగె మధుపర్కంబున్. 173

చ. గవిసెనఁ బూనినట్టిరతికాంతునికాగ్గుకవల్లిరీతి యనం
బవిరిముసుంగు వెట్టి నలుపడ్డఁ జెఱుంగులు కూడఁబట్టుచుం
గువలయలోచన ల్చవికకుం గొనితెచ్చిరి వెంట నైదువల్
ధవళముఁ బాడ భోజవసుధావరరాజతనూజ నగ్గజోక్త. 174

గీ. కుముదినీచంద్రభానుమధ్యమున నపుడు, తళుకువెన్నెలపగిది బాంధవచకోర
కోటియుప్పొంగశ్యామానిగుంభనమున, దీపితంబైన వెలిపట్టు తెఱయెసంగె.

ఉ. సంవిదపారగౌరవవిచక్షణులైనధరాసురేంద్రులే
వంవిధభద్రవేళ శుభవస్తుఁ బేరొ్కనుచు ‘‘నద్ధూవరా
భ్యంవరదాభవం’’ తనుచు హర్షమునం బులకాంకురావళీ
సంవృతగాత్రుఁ డైననృపచంద్రున కెంతయు నెచ్చరించుడున్. 176

శా. శ్రీరామారమణాత్మజన్మునకు లక్ష్మీసందనాకారకే
ఖారమ్యాబ్జవిలగూపధేయునకుఁ దత్కన్యాశిరోరత్నము
ధారాపూర్వముగా నొసంగె నలవైదర్భుండు కంసారి కం
భోరాశీంద్రుఁడు లచ్చినిచ్చుపగిదిం బూర్ణానుమోదంబునన్. 177

శా. నారీరత్నము చారుహస్తకమలాంతఃకర్ణికా కేసరా
కారంబు ల్గుడజీరకంబు లిడియంగాఁబట్టి మంజీరముల్
గేరఁగ్రక్కున నిక్కి భర్తతలపైఁ గేల్సాఁచి నిల్పెఁ ‘‘ధ్రువం
తేరాజావరుణోధ్రువ’’ మ్మనుచు ధాత్రీనిర్జరు ల్పల్కఁగన్. 178

క. గాంగేయగాత్రిగళమున, మంగళసూత్రంబుఁగట్టె మాధవసుతుఁ డా
నంగాధిరాజ్యమున కెసఁ, గంగట్టిన తోరణంబు క్రమము దలిర్పన్. 179

మ. చరణంబు ల్ధరినత్తమిల్లఁగ నుదంచన్మధ్యనీవీపరి
స్ఫురణ న్నాభి యొకింతదోఁపఁ గుచము ల్పొంగార దోర్మూలభ
ర్మరుచు ల్మించులమించ నించెఁదలఁబ్రా ల్రాజాస్య తత్తన్ననో
హరతాదర్శన నమ్రుఁడైన పతిపై యత్నానపేక్షంబుగన్. 180

శా. ప్రఖ్యాతాగమ[1]మంత్రరాజములు పైపైఁ గుంభినీదేవతా
ముఖ్యల్వీన్న వరుండు తన్నృదుపదాంభోజాతసంస్పర్శభూ
సౌఖ్యశ్రీ నడిపించె సప్తపదము ల్సారంగశాబేక్షణ
"సఖ్యం సాప్తపదీన" మన్నలుకు డెందాన న్వీచారించుచున్.

181

ఉ. రాజతనూజయుక్త యయి రంజిలి వేలిమి వేఁడివేల్పులో
లాజలు వేల్చె భోజసుత లాలితసాంధ్యగభస్తిఁ దారకా
రాజిఘటింప బాలదినరాజసమేతవిభాతలక్ష్మికిం
దాజతయై ప్రఫుల్లముఖతామరసస్ఫురణంబు మించఁగన్.

182

సీ. దివ్యసేవ్యాయంధతీవసిష్ఠాదిదంపతులు దీవన లిచ్చి రతులఫణితిఁ
బ్రార్థితసాంగవేదాక్షలక్షితిసురోత్తము లభీష్టముగాంచి రమితగరిమ
యదువిదర్భాన్వవాయవిధేయబంధువర్యులు వీక్షించదివించి రుచితవృత్తి
మహితోత్సవాయాతబహుదేశరాజచంద్రులు విందులుభుజించి రలఘులీలఁ
బ్రబలగాయకనర్తకపాఠకాద్య, నేకవిద్యాధురీణు లీహితముఁ బడసి
రుర్వి లక్ష్మీశ్వరుఁడు సేయునుత్సవంబు, సకలభువనాద్భుతోన్మేషశాలి గాదె.

క. ఈమాడ్కిన యనువింద, క్ష్మామండలనాథునింట సాత్యకితనయ
గ్రామణిపాణిగ్రహణ మ, హామహితోత్సవము సాంగమై విలసిల్లెన్.

184

ఉ. ఆతతి రుక్మబాహువిభుఁ డాత్మసుతాకరపీడనోత్సవా
యాతసమస్తదేశవసుధాధిపచంద్రుల నంచె సత్క్రియా
జాతవినూతనప్రమదసాంద్రులఁ జేసి యనూనదానవి
ద్యోతితపంచశాఖి విజయోత్సనతేజితపంచశాఖియై.

185

సీ. మణిరాజధరవంశ్యమండనంబునకునీమణులయోగ్యములంచుఁ బ్రణుతిసేయఁ
గరివరావనవిచక్షణసత్క్షేంద్రున కర్ఘ్యంబులీకరు లనిగణింపఁ
హరిమహోదయనూతనాసమహరికి నీహారు లుచితంబులం చభినుతింప
నగణితకాంతాప్రియకుమారమదనున కనుకూపలీకాంత లని తలంప
నసదృశామూల్యరత్నగంధాంధహస్తి
మల్లసాత్రాణికాశ్వీరంభానిభాభి
రామరామాతతుల నిచ్చి మామ యహీమ
భానుసమభానునకుఁ జంద్రభానునకును.

186

---

1. చ - మంత్రనాదములు.

గీ. మఱియు బహుమణిభరత్నసంపద లొసంగి
యుచితు నిజకన్యఁ బ్రియుఁడంటి కనుపఁడుఁచి
రాజమణి బుజ్జనమునఁ జేకంగఁ బిలిచి
యాదిరో దాఁ మృదులవాక్యములఁ బలికె. 187

క. శ్రీభర్త మాము యలస, త్యాభినుతగమాఖ్యయత్తియఁట తప్పైవా
వైభవ మెప్పుడుఁ గలదఁట. నీభాగ్యం బేమిసెప్ప నీరజనయనా. 188

ఉ. చిన్నటనాఁటి నీ కరకుశేశయముం గని పెద్దలెల్ల లో
కోన్నతదివ్యజాతిమహిమోజ్జ్వలయౌ నసి పల్కఁ-పల్కఁ నే
మెన్నిక కెక్కి సర్వభువనేశ్వరుఁడైన యుపేంద్రు[1] కోడఁగై
కన్నియ పారిజాతకలికానహినా ర్హ్వత నీవు గాంచుటన్. 189

గీ. ఇనవిముఖవృత్తి కలనైన నెసయకమ్మ. యెందుదోషాభిముఖ్యంబుఁ జెందకమ్మ
కన్నవారికి నతిచిత్తగరిమగలుగఁ,గుముదిని హితాళులకు విందుఁగూర్పనమ్మ190

క. అని పలికి నృపతి కన్నియ. ననుసమతరవైభవమున ననుపఁ బ్రియసుహృ
ద్వినుతహ్యసయాఁవిధిం, డనువిందుఁడు నట్ల యనిచె నాత్మనగతిన్. 191

మ ప్రమదాయుక్తకువారరత్నములతోఁ బ్రత్యగ్రగంధేభవా
హనహాస్యాదనవస్తుసంపదలతో నానందసందీప్తబం
ధుమహీధృన్నివహంబుతోఁ గతిపయాదూరప్రయాణంబులం
గమలానాథుఁడు వచ్చె ద్వారవతికిం గౌతూహలాన్వీతుఁడై. 192

క. ఏవేళఁ జంద్రభానుని, దేవేరిం జూచువేడ్క దీపింపఁ బురీ
కేవలమధ్యలు మణిసం, భావితసౌధంబు లెక్కి పలికిరి తమలోన్. 193

చ. పొలఁతుక ఁ జూడరమ్మ గడిమోవనిచక్కఁదనంబు తెమ్మచెం
గలువల కోరికాని కయికానిక ముద్దులగుమ్మ నిండు చం
ద్రకలదొరనిగ్గుతోఁ గరుపుగట్టినపుత్తడిబొమ్మ వాసనల్
గలవికొమ్మ యిట్టి నవలా నవలా యొక బాల పోలునే. 194

చ. తలవలచుట్టువచ్చుఁ గనుఁదమ్మిలు తమ్ములు గండుమీలకుం
జళితళవొల్చు నంగముల తావులు తావ్రులు కమ్మపూలకుం
గళ తులకించు పెందుఱుముకప్పులు కప్పులు మబ్బు రేలకున్
మెలఁతుకగుబ్బచన్నుఁగనమించులు మించులు బొమ్మరాలకున్, 195

---

1. క - కోళ్ళనై.

చ. కలువల నేలవే వెడఁదకన్నులు చన్నులు పైడికుండలం
గెలువఁగఁజాలవే చికిలికెంజిగి క్రొంజిగురాకు రేకులేఁ
దళుకులఁ దోలవే మృదుపదమ్ములు [1]దమ్ములునించుచొక్కపున్
వలపులఁబోలవే వదనవాసన లీ సునయప్రచారికన్. 196

సీ. కోకముల్ శశిమ్రోలఁగూడ లేవను టెట్లు శశిమ్రోల నిదె కూడెఁ జక్రయుగము
చీఁకటుల్ రవిదీప్తిఁ జేరలే వనుటెట్లు రవిదీప్తి నిదె చేరెఁ బ్రబలతమము
అళులు సంపెఁగలచెంతలఁ జేర వనుటెట్లు సంపెంగ నిదె చేరె షట్పదములు
కమలముల్ కరికేలఁ గడునొప్ప వనుటెట్లు కరికేల నిదె యొప్పె సరసిజములు
ఆననము చన్నుగవయు సీమంతమణియుఁ
అలకము నాసయుఁ గనుదోయి తొడలు చరణ
పల్లవంబులు నను పేరఁ బరిఢవిల్లెఁ
జూడరే యింతు లిదియెంత చోద్య మరయ. 197

చ. అని పొగడ న్మదుప్రవరుఁ డాత్మకుమారుల నా నవాబ్జలో
చనల గృహప్రవేశశుభసంపదఁ బెంపువహింపఁ జేయ వా
రును గురుదేవతాభజనరూపమహోచరణం బొనర్చి త
ద్ఘనతరభద్రసూక్తుల సుఖస్థితిఁ గైకొని రంత నొక్కెడన్. 198

సీ. [2]వకుల నెంతయుఁ బెన్కువలఁ దేల్చు ప్రతిమలకు కువిదూరజయుచుల్ తెరలుగాఁగ
జెలువల మ్రోల దేశికట్టించు ప్రతిమల [3]కరుణాశ్మదీప్తి దీపార్చిగాఁగ
గిమములకో నసంతములాడు ప్రతిమల కలఘువజ్రమరీచి కొలనుగాఁగఁ
గాంతుల సన్మసంగతిఁ జిలుక్కు ప్రతిమల కింద్రనీలచ్ఛాయ లిరులుగాఁగ
సఖిపుల నటించు ప్రతిమల కమితహరిత
మణిగభస్తుల్ దూర్వాంకమాల్యములుగ
నొనరు కేళీగృహంబున నున్న యయ్య
దూద్వహకుమారకుని యుల్లముల్లసిల్ల. 199

క. కడుఁ బ్రాప్తి సఁగఁ దగు జను, లడుగడుగున కెత్తు లిడఁగ నలఁతిదివిషఁగా
వెడవిల్తుతేరు నడచిన, వడువున సతివచ్చెఁ గనకపస నావృతయై 200

చ. నతలఁబాటునన్ శుభనివాసము చొచ్చి మఱుంగు చేరి ని
ల్చినయది గావునం దరలలేమి యధీశుమ్రోల సిగ్గునం

---

1. క- దేహమునిందుకాంతితో, 2. క- పరులచెక్కులకళల్వలదెల్పు. 31క.
కరుణాశ్మరింభోళికళలుగాఁగ.

జనవుఁబట్టుచు నాన యిడఁజాలమిఁ గన్యక కన్నుసన్నలం
బెంగఁగఁగఁ గార్యగౌరవముపేరున నేగిరి బోటు లయ్యెడన్ 201

సీ. రాజమండలజయప్రౌఢిఁ జెంపొందు నీ వదనాబ్జ మున్నతిఁ బొదలఁడగదె
యతనుకళారూఢి నడరు నీ కనుదోయి నవపద్మసశ్రీ లొనర్పఁదగదె
సరసపానరాగసంపత్తి నలరు నీ ననుమోవి మినుకుల ననుపఁదగదె
పటుగిరీశఖ్యాతిఁ బరఁగు నీ కుచయుగ్మ మపగతాంబరవృత్తి సమరఁదగదె
మృదులతాలక్ష్మి నెసఁగు నీ[1] మే న్మదీయ
వాంఛితఫలార్పణంబున నలరఁదగదె
యనుచు సతిమంజులోక్తుల ననునయించి
సమధికోత్కలికాంచితస్వాంతుఁ డగుచు. 202

చ. అనుగుణరాగసంఘటన మాలికి చెందకయుండ శోభనాం
కనసుకరప్రవాళరుచిఁ గాసిలకుండ గ్రహించి యొయ్యనొ
య్యనఁ గలభాషిణిం దిగిచి యంకము సేర్చి ప్రవీణుఁ డాతఁడా
పున సడలించెఁ గంచుకము బోడున మించె నలంక్రియాంకముల్ 203

శా. భావోజ్జృంభణమున్ రసోదయపరీపాకంబు నవ్యచ్ఛవి
శ్రీవిస్ఫూర్తియు మించె నాతిదృఢసంశ్లేషైకబంధాప్తిశో
నా వైదగ్ధ్యప్రసన్నవృత్తి మృదుశయ్యాం గూర్చె సాహిత్యమ
ర్యావిర్భావధురీణుఁడై యలరె సత్యానందనుం డెంతయున్ 204

సీ. రత్నహర్మ్యములజంత్రపుబొమ్మలనుఁగుచెయ్వులొనర్పఁగాఁ బుట్టునొక్కకినుక
నవవసంబులఁ దీవలివురు కేల్సాఁచి శుకోక్తిఁ బిల్వఁగఁ బుట్టు నొక్కకినుక
కేళీగిరుల నభ్రపాళితటిద్రేఖ లొలుపుచూపఁగ బుట్టునొక్కకినుక
దీర్ఘికాంతములఁ బద్మినులు తుమ్మెదచూపు లొనరింపఁగాఁ బుట్టునొక్కకినుక
తక్కఁ దక్కనకినుకలఁ జిక్కఁబడక
మమతలఁ దలంపు లీడేర్చుకుముదినీవి
శాలలోచనఁ దాఁ గూడి చంద్రభానుఁ
డనుపమానందసామ్రాజ్య మనుభవించె. 205

శా. ఈమాడ్కిం గుముదిన్యరాళగమనాహేలామహోల్లాసియై
భామానందనుఁ డొక్కనాఁడు హరియుం బ్రద్యుమ్నుఁడు న్మెచ్చఁవీ

---

1. చ - కుసుమదభి

ణాపహానిం బచరించి తుంబురుసినల్లం గన్న గాంధర్వవి
ద్యామాహాత్మ్యమం జూపి శౌరినుతుండై తాల్చెం గృతార్థత్వమున్ 206
మ. విశతధ్యానమదాలసాతనయనిర్వ్యాపాయవిప్రాయన
క్షతశంకాకరభక్తశోభనవిరాజన్మాయజన్మా యతి
ద్యుతికామప్రతిసంధుటితయోగోపాయ గోపాయనో
ద్యతిమూర్తాగ్ర్యనఖండభాగ్యసముదాయచ్ఛాయ యచ్ఛాయదా 207
శ. విశ్వనుతశశ్వదణిమా, ద్వైశ్వర్యవిశేషధుర్య యఘపాదపపా
రశ్వధికవర్య సాక్షా, ద్విశ్వంభరతాకృతార్యవిస్మయచర్యా. 208
భుజంగప్రయాతము. భవాద్యాభిగద్యాత్మపద్యానవద్యా
నవాద్యాత్మవిద్యాసిషద్యాప్తవేద్యా
యవిద్యారిపైద్యాయపిద్యాయహృద్యా
భవోద్యాపసద్యాభవద్యాంబుపద్యా.
గద్యము. ఇది శ్రీమద్దత్తాత్రేయయోగీంద్ర చంద్ర చరణారవింద వందనసమాసా
దిత సరసవిచారసోదాత్త దత్తనార్యసోదర్య మల్లనమంత్రివర్యప్రణీతం బైన
చంద్రభానుచరిత్రం బనుమహాప్రబంధంబునందు సర్వంబును బంచమా
శ్వాసము

---

1. చ- తద్వినుతుండై.

132

REH01C130

	మానసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	R2401C130
పుస్తకం పేరు	చందమామ కథలు
తారీఖు	8/10/23
ముందు అట్ట	Yes
వెనుక అట్ట	Yes
మొత్తం పేజీలు	149
పెద్ద సైజు పేజీలు	No
ఖాళీ పేజీలు	12,131,B,
లేని పేజీలు	No 117, 118
తయారు చేసినది	Manasa
పేజీలు విడదీసినది	Manasa
స్కాన్ చేసినది	Hema
పరీక్ష చేసినది	nandhu
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	
పరిస్థితి	